సమావేశము - VIII
నాల్గవ విడత సమావేశం
వాల్యూము - I
నెం. 7

వెల : రూ. 50-00
12 ఫిబ్రవరి, 2023
ఆదివారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. ప్రశ్నోత్తరాలు	...	1
2. సభా సమక్షంలో ఉంచే పత్రం	...	32
3. ప్రభుత్వ ప్రతిపాదన	...	33
4. వాయిదా ప్రతిపాదనలు	...	33
5. ప్రభుత్వ బిల్లులు :	...	33

(a) **2023,** తెలంగాణ ద్రవ్య వినియోగ బిల్లు (**2023** సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. **4**)

(b) **2023,** తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం. **2**) బిల్లు (**2023** సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. **5**)

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి
		శ్రీ ఇ. సంజీవ రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి యస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్య శ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(ఎనిమిదవ సమావేశపు నాల్గవ విడత సమాగమం - ఏడవ రోజు)

ఆదివారము, ఫిబ్రవరి 12, 2023

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- అందరికీ నమస్కారాలు. ప్రశ్నోత్తరాలు ప్రారంభించుకోబోతున్నాము. క్వశ్చన్ అవర్ పూర్తయిన తరువాత అప్రాప్రియేషన్ బిల్లు సభ ముందు ఉంచి ఆమోదింపజేసుకోవాలి. ఇవన్నీ కూడా నిర్ణీత సమయంలోపల పూర్తి చేసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉంది కాబట్టి, క్వశ్చన్ అవర్ పైన మరొక్కసారి రిక్వెస్టు. సుదీర్ఘమైన ఉపన్యాసాలు కాకుండా, క్వశ్చన్ అడగండి, మంత్రులు సూటిగా జవాబులు చెబుతారు. సమాధానాలను విశ్లేషణ చేస్తే అది స్పీచ్ అయిపోతుంది. కాబట్టి మంత్రులు మరియు శాసన సభ్యులు దయచేసి సహకరించవలసిందిగా విజ్ఞప్తి.

ప్రశ్న నెం. 1205 (31)

పట్టణ ప్రాంతాలలో బస్తీ దవాఖానాలు

సర్వశ్రీ కె.పి. వివేకానంద్, బిగాల గణేష్, కోరుకంటి చందర్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన ఆర్థిక, ఆరోగ్య మరియు వైద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పట్టణ పేద ప్రజలకు ఉచిత, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో బస్తీ దవాఖానాలు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ ఆసుపత్రులలో రోగులకు అందిస్తున్న సేవల వివరాలేమిటి;

(ఇ) రాష్ట్రంలోని జీహెచ్ఎంసి పరిధులు, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల సంఖ్య ఎంత;

(ఈ) ఈ బస్తీ దవాఖానాలను పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఉ) అయితే, ఆ వివరాలేమిటి, ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయడమవుతుంది?

గౌరవనీయులు ఆర్థిక, ఆరోగ్య మరియు వైద్య శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు):- (అ) అవునండీ.

(ఆ) ఈ బస్తీ దవాఖానాలలో ఈ క్రింది వైద్య, రోగనిర్ధారణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

(i) అవుట్ పేషెంట్ సర్వీసులు.

(ii) ఉచిత రోగనిర్ధారణ (డయాగ్నస్టిక్) సర్వీసులు.

(iii) ఉచిత మందుల పంపిణీ.

(iv) రిఫరల్ సర్వీసులు.

(v) స్పెషలిస్టులతో టెలీ కన్సల్టేషన్.

(vi) హెల్త్ అండ్ వెల్నెస్ కార్యకలాపాలు.

(ఇ) (i) జీహెచ్ఎంసి ప్రాంతం ... 264

(ii) హైదరాబాద్ పట్టణ పరిధిలో (హెచ్‌యుఎ) ...36

(iii) ఇతర మున్సిపాలిటీలు . 45

(ఈ) మంజూరైన మొత్తం బస్తీ దవాఖానాల సంఖ్య 496. వీటిలో 345 నిర్వహణలో ఉండగా, మిగిలిన 151 పురోగతిలో ఉన్నాయి.

(ఉ) 2023, మార్చి చివరినాటికి ఏర్పాటు అవుతాయి.

మిస్టర్ స్పీకర్:– హరీష్‌రావు గారు చాలా సూక్ష్మంగా, క్లుప్తంగా చెప్పారు. థాంక్స్. ధన్యవాదాలు.

శ్రీ కె.పి. వివేకానంద్:– అధ్యక్షా, బస్తీ దవాఖానాల్లో ఎన్ని మందులు అందుబాటులో ఉన్నాయి, ఎన్ని రకాల టెస్టులు చేస్తున్నారు, జీహెచ్ఎంసి ప్రాంతంలో జనాభా పెరుగుతున్నది కాబట్టి అందుకు అనుగుణంగా ఈ ఆశా పోస్టులు ఉన్నాయా, లేకపోతే వాటిని ఎప్పటివరకు పెంచుతారు, ఎప్పటిలోగా ఆశా వర్కర్ల ఖాళీలను భర్తీ చేస్తారు, భర్తీ చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. లిపిడ్ ప్రొఫైల్ మరియు థైరాయిడ్ ప్రొఫైల్ లాంటి టెస్టులు ఖరీదైనవి కాబట్టి, బస్తీ దవాఖానాల్లో చేస్తున్నారా తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను. 57 రకాల టెస్టులు చేస్తున్నారని నేను విన్నాను. ప్రభుత్వం 134 రకాల టెస్టులకు పెంచాలని ఆలోచన చేస్తున్నదని తెలిసింది. ఆలోచన చేస్తున్నట్లయితే ఎప్పటిలోగా ఈ 134 టెస్టులు అందుబాటులోకి వస్తాయని అడుగుతా ఉన్నాను.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అందరూ పనిచేసుకునే వాళ్లే కాబట్టి అందరికీ ఆదివారం సెలవు ఉంటుంది కాబట్టి ఈ బస్తీ దవాఖానాలు ఆదివారం రోజున కూడా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఈ బస్తీ దవాఖానాలు పెరిగిన తరువాత ఉస్మానియా, గాంధీ, ఫీవర్, నీలోఫర్ ఆసుపత్రులలో ఓ.పి. పేషెంట్ల సంఖ్య ఏమైనా తగ్గిందా, ఏమైనా ప్రయోజనకరంగా ఉందా చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా 9 జిల్లాల్లో న్యూట్రిషన్ కిట్లు ఇస్తున్నారని విన్నాను. మా మేడ్చల్ జిల్లా పరిధిలో ఎప్పుడు వీటిని పంపిణీ చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రులలో చాలామటుకు సీసీటివి కెమెరాలు, బయో మెట్రిక్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ విధానం బస్తీ దవాఖానాల్లో కూడా అమలు చేసే ఆలోచన ఉందా, ఉంటే ఎప్పటినుండి అమలు చేస్తారని నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. చివరిగా మా మేడ్చల్ జిల్లాకు మెడికల్ కాలేజీ లేదు. ముఖ్యమంత్రిగారు ఇస్తామని చెప్పారు. దానికి అవసరమైన 20 ఎకరాల స్థలం కూడా HMDA భూమిని కూడా తీసి,పెట్టాం కాబట్టి మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి బస్తీ దవాఖానాలు చాలావరకు ప్రారంభమైనాయి కాని, ఇంకా గాగిలాపూర్‌లో రాలేదు. బిల్డింగ్ కూడా రెడీగా ఉంది. అక్కడ బస్తీ దవాఖానా వెంటనే ఏర్పాటుచేయాలని కోరుతూ, థాంక్యూ అధ్యక్షా.

శ్రీ బిగాల గణేష్:– అధ్యక్షా, ఈ బస్తీ దవాఖానాలు ఢిల్లీలో విజయవంతమైన విషయం మన ముఖ్యమంత్రిగారు గమనించి, ఇక్కడ పెట్టినటువంటి విషయం మనందరికీ తెలుసు. ఒక బస్తీ దవాఖానాలో ఎంతమంది స్టాఫ్ ఉంటారు, డాక్టరుగాని, నర్సుగాని, అలాంటి వాళ్లు ఎంతమంది ఉంటారు అనేది ఒకటి, మందులు, అదే విధంగా డయాగ్నస్టిక్ కూడా ఉచితంగా చేస్తారని మంత్రిగారు చెప్పారు. ఇన్‌పేషెంట్ సేవలు వీటిలో అందుబాటులో ఉన్నాయా అనేది ఒక ప్రశ్న, అలాగే హైదరాబాద్ నగరం కాకుండా, ఇతర నగరాల్లో వీటిని ఎక్కడెక్కడ పెట్టారు అనేది మరొక విషయం, అదే విధంగా మొన్న మున్సిపల్ పద్దుల మీద నేను మాట్లాడుతూ గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారికి ఒక సూచన చేశాను. అన్ని మున్సిపాలిటీలకు కూడా బస్తీ దవాఖానాలను విస్తరిస్తే బాగుంటుంది అని వారిని నేను కోరాను. అలాంటి ఆలోచన ఏమైనా ఉన్నదా? ఇది జనాభా ప్రాతిపదికన ఉంటుందా లేకపోతే ప్రాంతాల వారీగా ఉంటుందా? స్లమ్స్‌లో ఎక్కువగా ఉంటాయా అనేది ఒక ప్రశ్న. నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి ఇప్పటికే 3 బస్తీ దవాఖానాలు ఇచ్చారు. వారికి ధన్యవాదాలు. నిజామాబాద్ జనాభా నాలుగు నుండి ఐదు లక్షల మధ్య ఉంటుంది. స్లమ్స్ కూడా చాలా ఉన్నాయి.

మరికొన్ని బస్తీ దవాఖానాలు ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోరుకంటి చందర్:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ బస్తీ దవాఖానాలు తెలంగాణ రాష్ట్రచరిత్రలో ఒకగొప్ప చరిత్రగా లిఖించబడేటటువంటి పట్టణ పేద ప్రజలకు ఉచిత వైద్య, ఆరోగ్య సేవలను అందించే దవాఖానాలు. మా రామగుండంలో రెండు బస్తీ దవాఖానాలు ప్రారంభం చేసుకోవడం జరిగింది. వాటిని పి.కే. రామయ్య అనే స్లమ్ ఏరియాలో ప్రారంభం చేసుకున్నాము. అలాగే 39వ డివిజన్ మాతంగి కాలనీలో కూడా ప్రారంభం చేసుకున్నాము. గతంలో ప్రైవేటు ఆసుపత్రులకు పోవాలని అనుకునే వాళ్లు ఐదొందలు, ఆరొందల రూపాయల కన్సల్టేషన్ ఫీజు కట్టలేని నిరుపేదలకు ఈ బస్తీ దవాఖానాలు చాలా ఉపయోగపడు తున్నాయి.

10.10 ఉ. రామగుండం నియోజకవర్గం ఎక్కువగా స్లమ్స్ ఉండే ప్రాంతం కాబట్టి అనేక ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల ప్రత్యేకంగా మరో ఐదు బస్తీ దావాఖానాలు స్లమ్ ఏరియాల్లో ఏర్పాటు చేయాలని

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! میں سب سے پہلے آپ کا شکریہ ادا کرنا چاہتا ہوں کہ آپ نے مجھے بولنے کا موقع دیا۔ حکومت تلنگانہ نے جو بستی دواخانے شروع کئے ہیں، وہ سب سے بہترین چیز ہے۔ جی ایچ ایم سی میں 264 بستی دواخانے شروع کئے گئے ہیں جن کو جی ایچ ایم سی چلارہی ہے۔ جی ایچ ایم سی کے علاوہ ہیلتھ ڈپارٹمنٹ بھی بستی دواخانوں کو دیکھ رہا ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ جتنے بھی میونسپلٹیز ہوں چاہے وہ نظام آباد کارپوریشن ہو یا عادل آباد، کریم نگر وغیرہ میونسپلٹیز ہوں، جتنے بھی بستی دواخانے کھولے گئے ہیں، وہ تعداد میں کم ہیں۔ ہم چاہتے ہیں کہ آپ ان دواخانوں کی تعداد میں اضافہ کیجئے کیونکہ لوگ آج اپنی اور اپنی اولاد کی صحت کے بارے میں بہت فکرمند ہیں۔ یہ اسکیم واقعی بہت اچھی ہے۔ میں امید کرتا ہوں کہ وزیر صحت اس پر غور کرکے تلنگانہ کے ہر ضلع میں ایک بستی دواخانہ کھولیں تو بہتر ہوگا۔ ایک اور اہم بات یہ ہے کہ موجودہ جی ایچ ایم سی میں بستی دواخانے چل رہے ہیں جیسا کہ میرے حلقہ میں آصف نگر، ملے پلی اور ریڈ ہلز میں ہیں۔ وہاں پر ڈاکٹرس نہیں آرہے ہیں۔ میں میری پارٹی کی جانب سے ایک آخری مشورہ یہ دینا چاہتا ہوں کہ بستی دواخانوں میں جو ڈاکٹرس کام کررہے ہیں، آپ ان کو باقاعدہ کردیجئے۔ اگر انہیں کسی خانگی دواخانہ میں کوئی اچھا موقع مل رہا ہے تو وہ لوگ ادھر چلے جارہے ہیں۔ ایسی صورت میں کسی نئے ڈاکٹر کو بستی دواخانوں میں بھیجنے کے لئے تکلیف ہورہی ہے۔ ہمیں بستی دواخانے ایک طویل مدت تک چلانا ہے، یہ عارضی نہیں ہیں، اس لئے اگر آپ ان ڈاکٹرس کو باقاعدہ کردیں گے تو بڑا اچھا ہوگا۔ بہت بہت شکریہ۔

డా.వి.ఎమ్.అబ్రహాం:- అధ్యక్షా, పల్లెలు, పట్టణాలలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి చేసిన కార్యక్రమమే ఈ పల్లె దవాఖానాలు, బస్తీ దావాఖానాలు. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి, వైద్య, ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఫస్ట్ ఫేజ్‌లో ఈ దవాఖానాల నిర్మాణం కొరకు రూ.16లక్షలు ఇచ్చారు. రెండవ ఫేజ్‌లో రూ.20 లక్షలు ఇచ్చారు. ఫస్ట్ ఫేజ్‌లో ఇచ్చిన రూ.16లక్షలలో ఆ బిల్డింగ్ కట్టడానికి చాలా ఇబ్బందవుతుంది. చాలా మంది ఆ భవన నిర్మాణం చేయడానికి ముందుకు రావడం లేదు. కొన్ని పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. దయచేసి మొదటి ఫేజ్‌లో చేపట్టిన నిర్మాణాలకు కూడా ఏమన్నా రేటు ఎక్కువ చేసి, రెండవ ఫేజ్‌లో ఉన్నట్లుగా రూ.20లక్షలు వర్తింప చేసినట్లయితే చాలా మంది ఆ భవనాన్ని కట్టడానికి ముందుకు వస్తారు. మేలు జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కంచర్ల భూపాల్ రెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా వైద్య, ఆరోగ్య శాఖమంత్రిగారికి నల్గొండ జిల్లాలోని రెండు సమస్యలను గురించి తెలియజేస్తున్నాను. నల్గొండలో ఎమ్‌సిహెచ్ ఆసుపత్రిలో విపరీతమైన డెలివరీ పేషెంట్లతో రద్దీగా ఉంటున్నది. సుమారు నెలకు 750 నుంచి 800 వరకు డెలివరీలు అవుతున్నాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారు వచ్చిన తర్వాత ఆ ఆసుపత్రిలో అన్ని రకాల వసతులు కల్పించినందున ప్రజలకు విపరీతంగా నమ్మకం ఏర్పడి ఆ ఆసుపత్రిలో పెద్దఎత్తున రోగులు వస్తున్నారు. డెలివరీకి ముందు డెలివరీ అయిన తర్వాత రోగులను కారిడార్‌లో పడుకోబెట్టాల్సి వస్తున్నది. అక్కడ 150

పడకలు మాత్రమే ఉన్నందున దానిని 300 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయమని మంత్రిగారిని కోరుతున్నాను. ఓల్డ్‌సిటీలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు సంబంధించిన బిల్డింగ్ అద్దె బిల్డింగు అయినందున స్వంత భవనం స్థలం కోసం చాలా సంవత్సరాల నుంచి అడుగుతున్నప్పటికీ స్థలం దొరకడం లేదు. ఇటీవలే 600 గజాల స్థలం ఇవ్వడం జరిగినందున వెంటనే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఆ పనులు మొదలు పెడితే అక్కడ ఉన్న రోగులకు లాభదాయకంగా ఉంటుందని కోరుతున్నాము. నల్గొండ మెడికల్ కాలేజీలో అల్ట్రా సౌండ్, డిజిటల్ ఎక్స్‌రేకు సంబంధించిన మిషన్లు వచ్చాయి కానీ సంవత్సరం నుంచి ఇప్పటికీ మూడు, నాలుగుసార్లు నేను కంటిన్యూగా అక్కడకు వెళ్లి పరిశీలించి వచ్చినా వాటిని బయటకు తీసి వాడడం లేదు. వెంటనే మంత్రిగారు దాని మీద చర్య తీసుకుని ఆ మెషీన్లు రన్నింగ్ చేయిస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను.

శ్రీ టి.హరీష్ రావు:– అధ్యక్షా, నేను ఎంత క్లుప్తంగా మాట్లాడుదామంటే ఆరుగురు ఎమ్మెల్యేలు 22 ప్రశ్నలు వేశారు. నేను ఏమి చేయాలో నాకు అర్థం కాని పరిస్థితి ఉన్నది. మీరేమో క్లుప్తంగా చెప్పమంటున్నారు. క్లుప్తంగానే ప్రశ్నకు సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తాను.

ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన నుంచి పుట్టికొచ్చిందే ఈ బస్తీ దవాఖానాల కార్యక్రమం. పట్టణాలు విపరీతంగా పెరగడం, ఆ స్లమ్స్ ప్రజలకు ఎక్కడ కూడా వైద్య సదుపాయాలు లేక వారు స్థానికంగా ఉండే ప్రైవేటు డాక్టర్ల దగ్గరకు ఆర్ఎంపి, పిఎంపిల వద్దకు వెళ్లడం రకరకాల పరీక్షల పేరట చిన్న దగ్గు, జ్వరం, జలుబు చేస్తే కూడా వేలాది రూపాయల డబ్బు పేద ప్రజలు కోల్పోతుండేవారు. అది దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు నేడు ఈ బస్తీ దవాఖానాలను తెచ్చి బస్తీ ప్రజలకు సుస్తీ చేసినప్పుడు వారి బస్తీ లోనే వారి ఆరోగ్యాన్ని నయం చేయాలనే ఉద్దేశంతో బస్తీ దవాఖానాలను తేవడం జరిగింది. ఈ బస్తీ దవాఖానాలు అద్భుతమైన విజయాన్ని సాధించాయి. ముఖ్యంగా బస్తీ దవాఖానాలు పేద ప్రజల సుస్తిని నయం చేస్తూ దోస్తీ దవాఖానాలుగా మారాయని ఈరోజు లెక్కలు చెబుతున్నాయి, ప్రజలు కూడా చెబుతున్నారు.

గౌరవ సభ్యులు వివేక్‌గారు ఈ బస్తీ దవాఖానాలో ఎన్ని రకాల పరీక్షలు చేస్తారని మొదటి ప్రశ్న అడిగారు. 57 రకాల పరీక్షలు ఈ బస్తీ దవాఖానాలలో చేస్తున్నాము. రెండవ ప్రశ్నగా మేడ్చల్ జిల్లాలో ఆశా పోస్టులు భర్తీ చేయండి, మాకు కొంత ఇబ్బంది ఉంది, మా జనాభా విపరీతంగా పెరిగిందని చెప్పారు. వారు చెప్పింది నిజమే. రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అతి ఎక్కువగా అవసరం మేడ్చల్ జిల్లాలోనే ఉంది. అందుకే ఈ మధ్యనే మేము నిర్ణయం తీసుకున్నాము. జీహెచ్ఎంసి పరిధిలో ఉన్న 1,540 ఆశా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తామని మీ ద్వారా వివేక్‌గౌడ్‌గారికి తెలియజేస్తున్నాను. అందులో మేడ్చల్ జిల్లాలో 974, హైదరాబాద్‌లో 323, రంగారెడ్డి జిల్లాలో 243 పోస్టులు మొత్తంగా జిహెచ్ఎంసి పరిధిలో 1,540 ఆశా పోస్టులను ఈ నెలలోగానే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేస్తాము. లిపిడ్, థైరాయిడ్ టెస్టులు ఏమన్నా చేస్తున్నారా అని వారు అడిగారు. ఇవి ఎక్కువ ఖర్చుతో కూడిన టెస్టులు. ప్రైవేటులో ఈ టెస్టులను చేయిస్తే రూ.800లు ఖర్చు అవుతుంది. ఈ టెస్టులను మీరు ఏమైనా చేస్తున్నారా అని గౌరవ సభ్యులు అడిగారు. వాస్తవమే. ఈ లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్‌ను కార్పోరేట్ ఆసుపత్రిలో చేసుకుంటే రూ.800లు తీసుకుంటారు. అదే విధంగా థైరాయిడ్ టెస్ట్ చేయించుకుంటే కూడా రూ.800లు తీసుకుంటారు. గౌరవ సభ్యులు అడిగినట్లు ఈ రెండు టెస్టులు బస్తీ దవాఖానాలో పేద ప్రజలకు ఉచితంగా చేస్తున్నాము. లిపిడ్ ప్రొఫైల్ టెస్టులు ఇప్పటివరకు ఒక లక్షా నలభై ఎనిమిది వేల మందికి చేశాము. ఈ టెస్టుల ద్వారా మనం లెక్కబెడితే దాదాపు రూ.12కోట్లు పేద ప్రజల ధనాన్ని ఉచితంగా మనం టెస్టులు చేయడం ద్వారా ఆదా చేయగలిగామని చెబుతున్నాను. సభ్యులు థైరాయిడ్ టెస్టు

గురించి కూడా అడిగారు. ఒక లక్షా ఎనిమిది వందల అరవై ఎనిమిది మందికి థైరాయిడ్ టెస్టులు ఉచితంగా చేశాము. దీని వల్ల దాదాపు ఎనిమిది కోట్ల రూపాయల పేద ప్రజల డబ్బును మనం ఆదా చేయగలిగాము.

సభ్యులు అడిగిన మూడో ప్రశ్న ఏమంటే, బస్తీ దవాఖానాలలో మొత్తం 57 టెస్టులు చేస్తున్నారు కదా ఇంకా కొన్ని టెస్టులు లేవు. దీన్ని 134 టెస్టులకు పెంచుతారా? ఎప్పటిలోగా పెంచుతారని అడిగారు. దానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఎక్విప్‌మెంట్‌ను ప్రొక్యూర్ చేస్తున్నాము. త్వరలోనే ఆ ఎక్విప్‌మెంట్ అంతా పెట్టి మార్చి నెలాఖరు నాటికి బస్తీ దవాఖానా ప్రజలకు 134 రకాల పరీక్షలు ఉచితంగా చేసుకునే అవకాశాన్ని అందుబాటులోకి తెస్తాము.

ఆదివారం నాడు కూడా బస్తీ దవాఖానాలు పని చేయాలని సభ్యులు చెప్పారు. ఈ మధ్యనే మేము ఈ విషయంపై నిర్ణయం తీసుకున్నాము. మన యువ శాసనసభ్యులు చాలా మంది ఈ విషయాన్ని మా దృష్టికి తెస్తే శనివారం రోజు సెలవు దినంగా ప్రకటిస్తూ, ఆదివారం బస్తీ దావాఖానాలు పని చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఆదివారం అందరికి సెలవు కాబట్టి కార్మికులు కానీ, పేద ప్రజలు కానీ ఈ వసతులను ఉపయోగించుకుంటారని శనివారం రోజు సెలవు దినంగా ప్రకటిస్తూ, ఆదివారం పనిచేసే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో లోడ్ ఏమైనా తగ్గిందా అని సభ్యులు అడిగారు. ఈ బస్తీ దావాఖానాల వల్ల ఏమైనా ఉపయోగం జరిగిందా అన్నారు. అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఈ బస్తీ దావాఖానాలు లేకముందు 2019వ సంవత్సరంలో ఉస్మానియాలో 12 లక్షల ఓపి ఉంటే, 2022వ సంవత్సరంలో ఆ ఓపి 5 లక్షలకు తగ్గిపోయింది. గాంధీ ఆసుపత్రిలో 2019వ సంవత్సరంలో ఆరున్నర లక్షల ఓపి ఉంటే, 2022వ సంవత్సరంలో మూడు లక్షల డెబ్బై వేలకు తగ్గిపోయింది. నీలోఫర్‌లో 2019వ సంవత్సరంలో ఎనిమిది లక్షల ఓపి ఉంటే 2022వ సంవత్సరంలో అయిదు లక్షల ముప్పై వేలకు తగ్గింది. ఫీవర్ ఆసుపత్రిలో 2019వ సంవత్సరంలో నాలుగు లక్షల ఓపి ఉంటే 2022వ సంవత్సరంలో లక్షా పన్నెండు వేలకు తగ్గింది. ఎందుకు తగ్గిందంటే ప్రజలకు అందుబాటులోకి బస్తీ దవాఖానాలు వచ్చాయి. బస్తీ దవాఖానాలు పేద ప్రజల బస్తీలోనే అందుబాటులోకి రావడం వల్ల వారు సుదూర ప్రాంతమైన ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ ఆసుపత్రుల వరకు వెళ్లాల్సిన అవసరం లేదు.

10.20 ఉ. మేము చూశాం అధ్యక్షా, ఇప్పటిదాకా బస్తీ దవాఖానాల్లో ఒక కోటి మంది... ఒకాయన రెండు సార్లు గాని, మూడు సార్లు గాని రావచ్చు గాని బస్తీ దవాఖానాలను ప్రారంభం చేసినప్పటి నుండి ఇప్పటి వరకు కోటి మంది ప్రజలు ఈ బస్తీ దవాఖానాలకు వచ్చి వైద్య సదుపాయాన్ని పొందారనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా గౌరవ సభ్యులు వివేక్ గారు న్యూట్రీషన్ కిట్లు మా మేడ్చల్ జిల్లాలో ఎప్పుడిస్తారని అడిగారు. నిన్ననే కొత్త బడ్జెట్‌లో దాన్ని పొందుపరుచుకున్నాం. ఈ న్యూట్రీషన్ కిట్లను గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 9 జిల్లాలతో గత సంవత్సరం ప్రారంభం చేసి ఈ సంవత్సరం 33 జిల్లాలకు కూడా పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీనికోసం బడ్జెట్‌లో రూ.200కోట్లను కూడా మనం ఏర్పాటు చేసుకున్నాం. 2023 ఏప్రిల్ నెలలో రాష్ట్రంలోని మీ మేడ్చల్ జిల్లాతోపాటు 33 జిల్లాలలో కూడా న్యూట్రీషన్ కిట్ పథకం ప్రారంభమవుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులు వివేక్ గారికి తెలియజేస్తున్నాను. వారు ఇంకో ప్రశ్న అడిగారు.

ఎనిమిదో ప్రశ్న – సిసి బయోమెట్రిక్ విధానం బస్తీ దవాఖానాల్లో ఎప్పటి నుంచి పెడతారన్నారు. ఇప్పటికే మేము టీచింగ్ హాస్పిటల్స్‌లో బయోమెట్రిక్ విధానం తెచ్చాం. పిహెచ్‌సిలలో సిసి బయోమెట్రిక్ విధానం తెచ్చాం. రాబోయే రోజుల్లో వీటిలో కూడా తీసుకువచ్చి సమయపాలన పాటించే

విధంగా, మెరుగైన సేవలందించే విధంగా బయోమెట్రిక్ విధానాన్ని బస్తీ దవాఖానాల్లో కూడా తీసుకువస్తాం.

9వ ప్రశ్న – మా మేడ్చల్ జిల్లాకు మెడికల్ కాలేజీ ఎప్పుడిస్తారు, HMT దగ్గర 20 ఎకరాల జాగ చూశామన్నారు. తప్పకుండా ముఖ్యమంత్రి గారి లక్ష్యం 33 జిల్లాల్లో 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని, గౌరవ సభ్యులు వివేక్‌గౌడ్ గారు కోరినట్లు, త్వరలోనే వారు చెప్పిన HMT ల్యాండ్‌లో మంజూరు చేస్తాం.

10వ ప్రశ్నగా వారు అడిగింది, మా గాగిల్లాపూర్‌కు అదనంగా మరొక బస్తీ దవాఖానా శాంక్షన్ చేయాలన్నారు. తప్పకుండా ఈరోజు, రేపట్లోనే గాగిల్లాపూర్‌కు బస్తీ దవాఖానాను మంజూరు చేస్తూ ఉత్తర్వులిస్తామని వివేక్‌గౌడ్ గారికి తెలియజేస్తున్నాను. ఆయన 10 ప్రశ్నలు అడిగితే పదింటికి సమాధానం చెప్పాను. ఇకపోతే మా గణేష్ బిగాల గారు దీంట్లో ఎంత మంది ఉద్యోగులుంటారని ప్రశ్న వేశారు. ఒక డాక్టరు, ఒక స్టాఫ్ నర్సు, ఒక అసిస్టెంట్ మొత్తం ముగ్గురు సిబ్బంది ఈ బస్తీ దవాఖానాలో ఉంటారు. ఎన్ని రకాల మందులిస్తారని గణేష్ బిగాల గారు అడిగారు. 158 రకాల మందులు, 57 రకాల పరీక్షలు ఉచితంగా ఈ బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు ఇస్తాం. 3వ ప్రశ్నగా వారు హైదరాబాద్ బయట ఎన్ని పెట్టారు అని అడిగారు. హైదరాబాద్ బయట 103 బస్తీ దవాఖానాలు పెట్టాం, 93 నగర పాలక సంస్థలు మున్సిపాలిటీలలో 93 పట్టణాల్లో ఈ హైదరాబాద్ బయట కూడా బస్తీ దవాఖానాల సేవలు అందించడం జరుగుతోంది. ఏ ప్రాతిపదికన పెడతారని అడిగారు. స్లమ్‌లు ఎక్కువగా ఉన్న చోట, ఆసుపత్రులు దూరంగా ఉన్న చోట జనాభా ప్రాతిపదికన ఈ బస్తీ దవాఖానాలు మంజూరు చేయడం జరుగుతుంది. చివరి ప్రశ్నగా గణేష్ బిగాల గారు మాకు మూడు బస్తీ దవాఖానాలిచ్చారు, ధన్యవాదాలు, ఇంకో రెండు కావాలన్నారు. మీరు ప్రతిపాదనలివ్వండి, మేము పరిశీలించి ఒకవేళ అవసరముంటే తప్పకుండా వాటిని మంజూరు చేస్తాం. అయితే కోరుకంటి చందర్ గారు వీటిని కొన్ని స్లమ్ ఏరియాలలో పెట్టాలన్నారు. మీ సూచన పరిగణనలోకి తీసుకుంటాం.

جعفر حسین صاحب نے مزید بستی دواخانوں کے لئے گزارش کی۔ اگر کہیں کی ہو تو آپ ہمیں لکھ کر بھجوایئے، ہم examine کریں گے۔ اگر ضرورت ہو تو ہم ضرور وہاں پر بستی دواخانہ کے لئے منظوری دیں گے۔ آپ نے کہا کہ آصف نگر، ملے پلی اور ریڈ ہلز میں ڈاکٹرس نہیں ہیں۔ ہم نے ایک مہینہ پہلے 900 regular Doctors کا تقرر کیا۔ ان کے selection کے بعد وہ بستی دواخانوں میں خدمات انجام دے رہے ہیں۔ ہم دوبارہ نوٹیفکیشن دے چکے ہیں۔ جتنی بھی جائیدادیں خالی ہیں، ہم جلد سے جلد وہاں پر ڈاکٹرس کو بھرتی کروا دیتے ہیں۔

అబ్రహాం గారు ఏఎన్ఎం బిల్డింగులకు ఫేస్–1లో రూ.16 లక్షలు, ఫేస్–2లో రూ.20 లక్షలు ఇచ్చారు, ఆ రూ.16 లక్షలు ఇచ్చినవి పూర్తికావడం లేదు, ఎట్లా అని వారు అడిగారు. ఈ రూ.16 లక్షలు ఇచ్చిన చాలా చోట్ల భవనాలు పూర్తయ్యాయి. ఒకవేళ ఎక్కడైనా పూర్తికాకపోతే, వాటికి రూ.4 లక్షలు యాడ్ చేసి, వాటిని కూడా రూ.20 లక్షలు ఇచ్చే కార్యక్రమం చేశాము. మీ గద్వాల్ జిల్లాలో 34 రెంటెడ్ ఏఎన్ఎం సబ్‌స్టేషన్స్ ఉంటే, 34కు ఒక్కొక్క దానికి రూ.20 లక్షల చొప్పున ఇచ్చాం. మీరు, కృష్ణమోహన్ రెడ్డి గారు చొరవ చూపి వీటిని త్వరితగతిన నిర్మాణం చేయించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని మీద్వారా వారిని కోరుతూ సెలవు.

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న నెం.1169

తెలంగాణ రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు మరియు కళాశాలలు

ప్రశ్న నెం.1169(32)

సర్వశ్రీ/శ్రీమతి గాదరి కిషోర్ కుమార్, నోముల భగత్, హరిప్రియ బానోత్, ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నైవాసిక పాఠశాలలు, కళాశాలల సంఖ్య ఎంత;

(ఆ) కేటగిరి వారీ వివరాలేమిటి;

(ఇ) ఇప్పటి వరకు ఈ పాఠశాలలు, కళాశాలల్లో నియమితులైన బోధన, బోధనేతర సిబ్బంది సంఖ్య ఎంత;

(ఈ) పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత;

(ఉ) సదరు ఉద్దేశానికి ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

(ఊ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి):– (అ) తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం 709 నైవాసిక పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేసింది.

(ఆ) వివరాలను అనుబంధం–I రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

నైవాసిక పాఠశాలు, కళాశాలల కేటగిరి వారీ వివరాలు :

వరుస సంఖ్య	నైవాసిక సంస్థలు	విభజన ముందు			విభజన తర్వాత		
		పాఠశాలలు & జూనియర్ కళాశాలలు	ఇంటర్ స్థాయికి పెంచినవి	డిగ్రీ కళాశాలలు	పాఠశాలలు	ఇంటర్ స్థాయికి పెంచినవి	డిగ్రీ కళాశాలలు
1.	సాంఘీక సంక్షేమం	134	0	0	0	104	30
2.	గిరిజన సంక్షేమం	61	30	0	0	70	22
3.	మైనారిటీ సంక్షేమం	12	0	0	0	192	0
4.	బిసి సంక్షేమం	19	0	0	133	142	16
	మొత్తం	**226**	**30**	**0**	**133**	**508**	**68**

పైన పేర్కొన్న 3 పిజి కళశాలలకు అదనంగా (అంటే 1. ఫార్మసీ, 1. లా మరియు 1 పిజి)

(ఇ) వివరాలను అనుబంధం–I రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

నియమితులైన బోధన, బోధనేతర సిబ్బంది సంఖ్య :

		విభజన ముందు		విభజన తర్వాత	
వరుస సంఖ్య	నైవాసిక సంస్థలు	బోధన సిబ్బంది	బోధనేతర సిబ్బంది	బోధన సిబ్బంది	బోధనేతర సిబ్బంది
1.	సాంఘిక సంక్షేమం	407-రెగ్యులర్ 776-ఒప్పంద 1236-పార్ట్ టైం	387-రెగ్యులర్ 705-పొరుగు సేవలు	3391-రెగ్యులర్ 3662-పార్ట్ టైం	52-రెగ్యులర్ 1385-పొరుగు సేవలు
2.	గిరిజన సంక్షేమం	457-రెగ్యులర్ 699-పార్ట్ టైం	314-రెగ్యులర్ 447-పార్ట్ టైం	1008- రెగ్యులర్ 1358-పార్ట్ టైం	95- రెగ్యులర్ 1036-పార్ట్ టైం
3.	మైనారిటీ సంక్షేమం	228- రెగ్యులర్	156-పొరుగు సేవలు	3389- రెగ్యులర్ 3159-పొరుగు సేవలు 31-ఒప్పంద	1344-పొరుగు సేవలు
4.	బిసి సంక్షేమం	242-రెగ్యులర్	25-పొరుగు సేవలు	2325-రెగ్యులర్ 7486-పొరుగు సేవలు	4180-పొరుగు సేవలు
	మొత్తం	4,045	2,034	25,809	8,092

(ఈ) వివరాలను అనుబంధం–I రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ పాఠశాలలు, కళాశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థుల సంఖ్య :

		విభజన ముందు	విభజన తర్వాత	పెరుగుదల
వరుస సంఖ్య	నైవాసిక సంస్థలు	విద్యార్థుల ప్రవేశాలు	విద్యార్థుల ప్రవేశాలు	విద్యార్థుల ప్రవేశాలు
1.	సాంఘిక సంక్షేమం	82,063	1,55,863	73,800
2.	గిరిజన సంక్షేమం	31,391	73,559	42,168
3.	మైనారిటీ సంక్షేమం	5,760	1,25,218	1,19,458
4.	బిసి సంక్షేమం	8,000	1,65,160	1,57,160
	మొత్తం	**1,27,214**	**5,19,800**	**3,92,586**

(ఉ) మొత్తం రూ.9480.30 కోట్లు.

(ఊ) వివరాలను అనుబంధం–I రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ పాఠశాల & కళాశాలలపై ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం :

		విభజన తర్వాత
వరుస సంఖ్య	నైవాసిక సంస్థలు	ఖర్చు చేస్తున్న నిధులు (రూ.కోట్లలో)
1.	సాంఘిక సంక్షేమం	2,616.64
2.	గిరిజన సంక్షేమం	1,954.24
3.	మైనారిటీ సంక్షేమం	2,638.20
4.	బిసి సంక్షేమం	2,271.22
	మొత్తం	**9480.30**

సదరు పాఠశాలలు, కళాశాలలకి అదనంగా, 5,280 విద్యార్థులు, 471 మంది సిబ్బంది పెరుగుదలతో 33 తెలంగాణ నైవాసిక విద్యా పాఠశాలలను ఇంటర్మీడియట్ స్థాయికి పెంచడమయింది.

శ్రీ గాదరి కిషోర్‌కుమార్ :- అధ్యక్షా, ఆశ్రమ పాఠశాలలు తెలంగాణ రాష్ట్రంలో అద్భుతంగా పని చేస్తున్న మాట వాస్తవమే. దాంట్లో రకరకాల సొసైటీస్ సోషల్ వెల్ఫేర్‌గాని, ట్రైబల్ వెల్ఫేర్‌గాని, మైనారిటి వెల్ఫేర్‌గాని, బీసీ వెల్ఫేర్‌గాని ఈ నాలుగుతోపాటుగా రెగ్యులర్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ ఉన్నది. దీనికి విద్యా శాఖ మంత్రి గారే ఛైర్‌పర్సన్‌గా ఉంటారు, మిగతా వాటిని మంత్రి కొప్పుల ఈశ్వర్‌గారు చూస్తున్నారు. దీంట్లో ప్రధానంగా సొంత భవనాలు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్న పరిస్థితి కనబడుతోంది. మన పాఠశాలలకు ఎన్ని సొంత భవనాలున్నాయి? దాంతోపాటుగా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్‌కి ఇన్‌చార్జ్ సెక్రటరీ గారిని పెట్టారు. ఆయన ఆఫీసుకి సరిగా రావకపోవడం వల్ల చాలా ఇబ్బందవుతోంది. చాలా ప్రతిష్ఠాత్మకంగా కేసీఆర్ గారు చేపట్టిన ఈ యజ్ఞం ముందుకు సాగాలంటే దయచేసి ఒక రెగ్యులర్ సెక్రటరీని పెట్టి పూర్తి సమయం కేటాయించే విధంగా ముందుకు తీసుకుపోతే బాగుంటుంది. ఎందుకు చెబుతున్నామంటే, సొంత బిల్డింగ్స్ లేకపోవడం వల్ల రెంటెడ్ బిల్డింగ్స్ తీసుకున్నప్పుడు ఆ రెంటెడ్ బిల్డింగ్స్‌కి రెంట్ ఫిక్స్ చేసి పంపించిన ఫైల్స్ దాదాపు సంవత్సరం దాటిపోయింది. వాటికి కనీసం రెంట్ ఫిక్స్ చేసి పంపించకపోతే ఆ బిల్డింగ్స్ ఓనర్స్ మేము తాళం వేసుకుంటాం, అందులో ఉన్న పిల్లలను ఖాళీ చేయిస్తామంటున్నారు. ఆ పరిస్థితి గనుక వస్తే ఎవరు బదనామైతారో దయచేసి ఆలోచన చేయాలి. కింద ఉన్న రెవెన్యూ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ వారందరు రెంట్ ఫిక్స్ చేసి ఇక్కడికి పంపిస్తారు, ఇక్కడ టెక్నికల్ ఓఎస్‌డిగా ఒక రిటైర్ అయిన పర్సన్‌ని పెట్టుకున్నారు, ఆయన ఇక్కడ పెత్తనం చేసి ఉన్న రేట్లను ఇష్టం వచ్చినట్లు కట్ చేసి, ఇట్లా కాదు, అట్లా కాదని కిందికి మీదికి తిప్పి విపరీతంగా కష్ట పెడుతున్నాడు. దానివల్ల పిల్లలు ఇబ్బందిపడే పరిస్థితి వస్తోంది. దయచేసి ఈ ఇష్యూని సీరియస్‌గా తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

2014 సంవత్సరంలో ట్రైబల్ వెల్ఫేర్‌లో 4 పాఠశాలలను కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశారు. 2017 సంవత్సరం తర్వాత మళ్లీ అప్‌గ్రేడ్ చేశారు. 2017లో కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసిన వాళ్లకేమో శాంక్షన్ పోస్టులిచ్చారు. దాంట్లో నా తుంగతుర్తి నియోజకవర్గంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ కూడా ఉన్నది. 2014లో అప్‌గ్రేడ్ చేసిన రెసిడెన్షియల్ స్కూల్‌కి సంబంధించిన జూనియర్ కాలేజీకి పోస్టు మాత్రం ఈరోజు వరకు శాంక్షన్ లేదు. మరి వాళ్లు గాలిలో వెళుతున్నారో, వారు స్కూల్‌ని ఎట్లా నడిపిస్తున్నారో. అప్పుడు నాలుగు స్కూల్స్ శాంక్షన్ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్‌కి సంబంధించి మొత్తం శాఖ ఆ జి.ఓ.నే మర్చిపోయింది. చాలా సందర్భాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలందరూ బాగానే ఉన్నారు. అగ్ర వర్ణాల్లో కూడా పేదవాళ్లు ఉన్నారని, వాళ్లకు కూడా స్కూల్స్ కావాలని చాలా మంది అడుగుతున్నారు. సిఎం గారు కూడా ఈ సభా సాక్షిగా మాట్లాడారు. గతంలో కూడా నేను రిక్వెస్ట్ చేశాను. రెగ్యులర్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీలో నేను చదువుకున్న సర్వేల్ స్కూల్, ఫస్ట్ వచ్చిన స్కూల్ అదే. దాని తర్వాతనే మిగతా సొసైటీలు వచ్చాయి. ఆ విధంగా సర్వేల్ తర్వాత పొందిన 35 స్కూల్స్, 2 కాలేజీలు ఉంటాయి. ట్రైబల్ వెల్ఫేర్ తర్వాత బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ ఏర్పడ్డప్పుడు ఆ సొసైటీల నుంచి 19 స్కూల్స్ బీసీ వెల్ఫేర్‌కు, 14 స్కూల్స్ మైనారిటీ వెల్ఫేర్‌కి ఇచ్చారు. రెగ్యులర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా ప్రతి నియోజకవర్గానికి ఒకటి పెడితే అగ్ర వర్ణాలలో ఉన్న పేదలకు కూడా ఉపయోగమవుతుందని గతంలో కూడా నేను రిక్వెస్ట్ చేశాను. ఆ 119 గనుక పెట్టగలిగితే ఆ సొసైటీ కూడా బాగుంటుంది, మిగతా వారికి కూడా లాభం జరుగుతుంది. దాన్ని గమనించాల్సిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రింద సర్వేల్‌ని గుర్తించాలని, దానితోపాటు 50 సంవత్సరాల వేడుకను నిర్వహించాలని గతంలో ఇదే అసెంబ్లీలో నేను సిఎం గారిని, మినిస్టర్ గారిని కోరాను. Golden Jubilee Survail School గా చేస్తామని చెప్పారు గాని ఇప్పటి వరకు దానిమీద చర్యలు

జరుగలేదు. ఎందుకో మా రెసిడెన్షియల్ స్కూల్ మీద వారికి కనికరం వస్తలేదు. ఆ భవనం పూర్తి కావొచ్చింది. ఆ భవనం పూర్తయ్యే సందర్భంలోనైనా 50 సంవత్సరాల వేడుకను నిర్వహించి, దానితోపాటుగా పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు డైట్ చార్జీలు కూడా పెంచాల్సిందిగా కోరుతున్నాను. రెగ్యులర్ పోస్టులు శాంక్షన్ అయిన వాటిలో చాలా చోట్ల పార్ట్‌టైమ్ మరియు కాంట్రాక్టర్ వాళ్లున్నారు. వాటిని రెగ్యులర్ వాళ్లతో ఫిలప్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను, ధన్యవాదాలు.

10.30 ఉ. **శ్రీ నోముల భగత్** :- ధన్యవాదాలు అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేదేంటంటే ముఖ్యమంత్రి కేసిఆర్ గారి అధ్యక్షతన ఒక పాజిటీవ్ అప్రోచ్‌తోటి మన రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకువెళ్లే ప్రక్రియలో "బీఆర్ఎస్" పార్టీ వచ్చిన తరువాత దాదాపు 709 స్కూల్స్, కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టుకున్నామని మంత్రిగారు తెలియజేశారు. మంత్రిగారు చెప్పినట్లు ఏఎన్ఎమ్ ద్వారా గ్రామాలలో ఏవిధంగా హెల్త్ ప్రొఫైల్ తీసుకుంటున్నారో అదేవిధంగా స్కూల్స్ అండ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా పిల్లల హెల్త్ ప్రొఫైల్ మనం నిర్వహణ చేయగలిగితే, కచ్చితంగా ఈతరం, రేపటి భవిష్యత్తు తరం పిల్లలకు ఉపయోగపడుతుంది. ఇది రాష్ట్ర భవిష్యత్తు కాబట్టి వాళ్ల హెల్త్ ప్రొఫైల్ నిర్వహణ చేస్తే చాలా ఉపయోగపడుతుంది. అది ఏమైనా అందుబాటులో ఉందా? లేకపోతే ఈ విషయంలో కొత్తగా ఏమైనా ప్రవేశపెట్టవచ్చా ? కొంతమందికి ఏరియాలను బట్టి విటమిన్, ప్రోటీన్ సంబంధించిన లోపాలుంటాయి అవి తీర్చడానికి కూడా వీలుంటుందని ఈ విషయాన్ని ఆలోచించాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీమతి బానోతు హరిప్రియ:- అధ్యక్షా, ఆశ్రమ పాఠశాలలు వచ్చిన తరువాత విద్యా ప్రమాణాలు చాలా మెరుగైనవి. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. పెరిగిన ధరల కారణంగా ఇప్పుడున్న మెస్ చార్జీలను అందుకు అనుగుణంగా ఏమైనా పెంచే అవకాశం ఉందా అని గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను. ఏ విధంగానైతే ప్రభుత్వ ఉపాధ్యాయ బదిలీలు చేపడుతున్నారో ఆ విధంగా గురుకుల, ఆశ్రమ స్కూల్స్‌లో ఉండే ఉపాధ్యాయు బదిలీలను ఏమైనా చేపడుతున్నారా అని అడుగుతున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజెస్ వర్కర్లుగా పని చేస్తున్నవారందరూ కూడా మహిళలే కాబట్టి వీరందరూ చాలా సంవత్సరాల నుండి తక్కువ వేతనాలకే పనిచేస్తున్నారు. ఈ సమస్య మీ దృష్టికేమైనా వచ్చిందా ? వస్తే వారి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నారా? ఎంతోమంది వేతనాలు పెరిగి వారు బాగుపడ్డారు కాబట్టి మాకు కూడా వేతనాలు గౌరవ ముఖ్యమంత్రిగారు పెంచాలని కోరుతున్నాను.

అలాగే సబితా ఇంద్రారెడ్డి గారు సమాధానమిస్తున్నారు. నేనూ బాధితురాలినే కాబట్టి వారికి చెబుతున్నాను. ప్రైవేట్ స్కూల్స్ ఏవైతే ఉన్నాయో అందులో చాలా వరకు లో బడ్జెట్ స్కూల్స్ ఉన్నాయి. లో బడ్జెట్ స్కూల్స్ వాళ్లకి రికగ్నిషన్ పది సంవత్సరాలకొకసారి చేసుకునేలా అవకాశం ఇచ్చారు. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి ఒకేసారి రికగ్నిషన్ ఇచ్చే విధంగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అదేవిధంగా లోబడ్జెట్ స్కూల్స్ వాళ్లు కమర్షియల్ టాక్స్ బిల్లును ఎదుర్కోవలసి వస్తుంది. కమర్షియల్ కాకుండా సర్వీస్ మోడ్‌లో ఉన్న టాక్స్‌లు ఇస్తూ వారిని ఆదుకొనే అవకాశమేమైనా ఉందా అని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య:- అధ్యక్షా, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యా వ్యవస్థలో భారతదేశంలోనే గర్వపడే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ నెలకొల్పడం జరిగింది. 508 సోషల్ వెల్ఫేర్, గిరిజన, మైనారిటీ, బీసీ వెల్ఫేర్‌లో 68 ఇంటర్ కళాశాలలు, డిగ్రీ

కళాశాలలతోబాటు, ఒక ఫార్మసీ, ఒక లా కాలేజ్, పీజీ కళాశాలలు నెలకొల్పి అన్నీ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేసిన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అందులో ఉన్న డైట్‌గాని ఇవన్నీ కూడా ఎక్స్‌లెంట్‌గా వారానికి ఏ రకమైన ఆహారం అందించాలో అంత అందిస్తూ పనిచేస్తున్నాయి. ఇంత గొప్పగా సోషల్ వెల్ఫేర్ వ్యవస్థలు నెలకొల్పుతున్న ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. ప్రస్తుతం 5 లక్షల మంది పిల్లలు ఇందులో చదువుతున్నారు. తొమ్మిది వేల ఐదు వందల కోట్ల రూపాయల పైన ఈ గురుకులాల మీద ఖర్చు పెడుతున్నందుకు మన ముఖ్యమంత్రి గారు అన్ని వర్గాల ఒక బహుజన బాంధవ్యుడిగా ఈ యొక్క పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్స్, గురుకులాల మీద ఖర్చు పెడుతున్న సందర్భంగా మంత్రిగారిని రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. ఒకటి ఏ నియోజకవర్గంలో మంజూరవుతున్నాయో అక్కడ స్థలాలు లేవని వేరే చోట్లలో పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్కూల్స్‌కాని, కళాశాలలు గాని ఏ నియోజకవర్గంలో మంజూరైనవో ఆ నియోజకవర్గంలోనే పెడతామన్నారు. ఇవి ఎన్ని మిగిలి ఉన్నాయి. వాటి మీద ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారనే విషయం గురించి అడుగుతున్నాను. రెండవది కేజి టు పీజి విద్యలో భాగంగా వెల్ఫేర్ రంగంలోనే ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయి కాబట్టి వెల్ఫేర్ రంగంలోనే ఒక యూనివర్సిటీని పెట్టాలని చాలా రోజుల నుండి డిమాండ్ ఉంది దానిని ప్రభుత్వం పరిశీలన చేయాలని కోరుతున్నాను. ప్రైవేట్ అద్దె భవనాలలో ఉన్న చోట వసతులు లేని భవనాలను తీసుకుంటున్నాము మరి ఈ వసతులు మెరుగుపరచేందుకు, ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చెప్పాల్సిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر تعلیم سے یہ کہنا چاہتا ہوں کہ میرے حلقہ کاروان میں اقلیتی طلبہ کے لئے ایک جونیر کالج اور ہاسٹل کی عمارت کی منظوری دی گئی تھی۔ اس میں مرکزی حکومت کا فنڈ بھی استعمال کیا جاتا ہے۔ اس کا سنگ بنیاد بھی رکھا گیا تھا۔ وہ اوقافی زمین ہے اور وقف بورڈ اس کے لئے این او سی بھی جاری کرچکا ہے مگر اے ایس آئی کی جانب سے اس کام کو روک دیا گیا ہے۔ کئی مہینوں سے وہ کام رکا ہوا ہے۔ میں آپ کے ذریعہ وزیر تعلیم سے یہ بتانا چاہ رہا ہوں۔ اسی طرح نئی منظوریوں کے لئے بھی ہماری جماعت کی جانب سے نمائندگی کی گئی ہے۔ خاص طور پر حلقہ نامپلی میں بازار گھاٹ کالج میں محکمہ تعلیم کی جانب سے این او سی کے اجرائی کی ضرورت ہے۔ اس کالج کے کام کو بھی شروع کرنے کی ضرورت ہے۔ یہ میں آپ کے ذریعہ وزیر تعلیم کو بتانا چاہتا ہوں۔ ایسے ہی وجئے نگر کالونی میں بھی ایک اسکول اور ایک کالج کی ضرورت ہے، وہاں پر بھی منظوری دی جاچکی ہے۔ اس پر بھی غور کرنے کی ضرورت ہے۔

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాను. కొన్ని నోట్ చేసుకున్నాను, కొన్ని గౌరవ మంత్రివర్యులకు విన్నవిస్తాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్ని గురుకులాలు ఏర్పాటు చేశామనేది ప్రధాన ప్రశ్న. తెలంగాణ రాకముందు ఎన్ని ఉన్నాయి, తెలంగాణ వచ్చాక ఎన్ని ఏర్పాటు చేశామని సభ్యులు అడిగారు. తెలంగాణ రాక ముందు దాదాపు 226 గురుకుల పాఠశాలలు ఉండేవి, తెలంగాణ వచ్చిన తరువాత 706 గురుకుల స్కూల్స్ గాని, కాలేజీలు గాని, ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాకముందు 6000 మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేసే వారు, తెలంగాణ రాష్ట్రం వచ్చాక టీచింగ్, నాన్‌టీచింగ్‌లో 25 వేల పైచిలుకు టీచింగ్ వాళ్లు, 6000వేల మంది ఉపాధ్యాయులు నాన్‌టీచింగ్ చెందిన వాళ్లు పనిచేస్తున్నారు. తెలంగాణ రాకముందు ఒక లక్ష మంది విద్యార్థులు ఉంటే, తెలంగాణ వచ్చాక ఐదు లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల మంది విద్యార్థులు ఉన్నారు. దాదాపు మూడు లక్షల తొంభై వేల మంది స్టూడెంట్స్‌ని జాయిన్ చేసుకోవడం జరిగింది . అదేవిధంగా బడ్జెట్ కూడా వారు అడిగారు. గతంలో చూస్తే రూ.700 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. తెలంగాణ వచ్చాక రూ.9,480 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ సంవత్సరం రూ.3000కోట్ల ప్రతిపాదించుకోవడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారు పేద విద్యార్థులు చదువులో ముందుండాలంటే అది

గురుకులాల విద్య ద్వారానే సాధ్యపడుతుందని విశ్వసించారు కాబట్టి గురుకుల విద్యకు పెద్ద పీట వేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా గురుకుల కాలేజ్‌లు, స్కూల్స్ అప్‌గ్రేడ్ చేయడమనేది చాలా గొప్ప విషయంగా చెప్పవచ్చు. సాధారణంగా 10th వరకు అని మొదలు పెట్టినా కూడా వాటన్నింటిని అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. దాదాపు గురుకులాలతోబాటు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా ఒక 33 స్కూల్స్ అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కస్తూరిభా గురుకుల పాఠశాలలు కూడా విద్యాశాఖ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ స్కూల్స్ కాబట్టి దాదాపు 476 పాఠశాలలు అప్‌గ్రేడ్ చేసుకున్నాము. రెసిడెన్షియల్ కాలేజ్‌లు విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కాలేజీలను దాదాపు 709 అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. 68 డిగ్రీ కాలేజీలను అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. 68 లోకూడా 53 డిగ్రీకాలేజీలు ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల మహిళల కోసం అప్‌గ్రేడ్ చేశాము, ఇది చాలా గొప్ప విషయం. 22 డిగ్రీ కాలేజీలు ఎస్టీలకోసం అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. సైన్స్ స్కూల్స్ అండ్ కాలేజెస్ కూడా ఎస్టీలకు ఒకటి, ఎస్సీలకు ఒక గురుకులం ఏర్పాటు చేయడం జరిగింది. అంతేగాకుండా ఐదు పీజీ కాలేజీలు కూడా ఏర్పాటు చేశాము. రెండు లా గురుకులాలను కూడా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఈ విధంగా ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇస్తూ విద్యకు పెద్ద పీట వేస్తూ ముందుకు పోతున్నాము. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ ఇబ్బంది లేకుండా ఈ గురుకులాలను ముందుకు తీసుకువెళుతున్నాము. గౌరవ శాసన సభ్యులు కిషోర్‌గారు తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సొంత బిల్డింగ్స్ అడిగారు. కొన్ని ఎక్కడైతే పెండింగ్ ఉన్నాయో అక్కడ ప్రపోజల్స్ పెట్టాము. రెండవది భవనాలకు సంబంధించి రెసిడెన్షియల్ బిల్డింగ్స్ ఎక్కడైతే రెంట్ ఫిక్స్ చేశామో అక్కడి రెంట్ జాప్యం జరుగుతుందని అన్నారు. వెంటనే రెంట్ ఆలస్యం జరుగకుండా చర్యలు తీసుకుంటాము. ఎక్కడ జాప్యం అవుతుందనే విషయాన్ని వారు మెన్షన్ చేశారు కాబట్టి గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం చేస్తాము.

ట్రైబల్ వెల్‌ఫేర్‌కు సంబంధించి 2014 కు ముందు అప్‌గ్రేడ్ చేసిన పోస్టుల గురించి చెప్పారు. అప్‌గ్రేడ్ చేసిన పోస్టులు కూడా ప్రాసెస్‌లో ఉంది. త్వరలో మంజూరు చేయడం జరుగుతుంది. టీచింగ్ స్టాఫ్‌కు ఇబ్బంది లేకుండా పార్ట్‌టైమ్ టీచర్లను తీసుకొని ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసుకోవడం జరుగుతుంది. ఇంకొక విషయం అడిగారు గోల్డెన్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలన్నారు, డైట్ చార్జీలను కూడా ఆలోచించాలన్నారు, వాటి గురించి కూడా మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాము. నోముల భగత్ గారు మాట్లాడుతూ స్టూడెంట్స్‌కు హెల్త్ ప్రొఫైల్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆ దిశగా అడుగులు వేసిఉంటారు. హెల్త్ ప్రొఫైల్ అనేది చాలా ముఖ్యం. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజలందరిది కూడా తీసుకోవాలన్నారు అందులో విద్యార్థులది ముఖ్యం కాబట్టి తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటాము. బాసరలో ఎగ్జామిన్ చేస్తే హెల్త్ ప్రొఫైల్ చేయడం జరిగింది అలాగే మిగతా వాటిలో కూడా తీసుకోవడం జరిగేలా చూస్తామని తెలియజేస్తున్నాను.

10.40 ఉ. హరిప్రియగారు మాట్లాడుతూ.. మెస్ ఛార్జీల గురించి మెన్షన్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు ఎలా చేస్తున్నారు, ఇందులో కూడా ఏమైనా చేస్తారా అని అడిగారు. తప్పకుండా వారి దృష్టికి తీసుకువెళ్తాము. వేతనాల గురించి, బడ్జెట్ స్కూల్స్ గురించి మెన్షన్ చేశారు, 10 సంవత్సరాలకు ఒకసారి ఇస్తున్నారు, అది పర్మినెంటుగా ఇస్తే బాగుంటుందని అన్నారు. కానీ ఆ బిల్డింగ్‌కు పర్మిషన్ ఇచ్చిన తర్వాత స్ట్రెంగ్త్ పెరుగుతుంటే అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేవా అని చూసుకోవాల్సి వస్తుంది. కాబట్టి 10 సంవత్సరాలకు ఒకసారి ఇస్తున్నాము, వారు చెప్పింది తప్పకుండా పరిశీలిస్తాము. కమర్షియల్ ట్యాక్స్‌ల గురించి కూడా సిటీ సరౌండింగ్స్, సిటీలో ఉన్నవి అన్నీ గతంలో

చెప్పారు. కమర్షియల్ ట్యాక్స్ కాకుండా మధ్యస్తంగా వేస్తే బాగుంటుందని అంటున్నారు, తప్పకుండా పరిశీలిస్తాము.

సండ్ర వెంకటవీరయ్య గారు చెబుతున్నట్టు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. గురుకులాలు మంజూరు అయిన అదే నియోజకవర్గాలలో ఏర్పాటు చేసేటట్లు చూడమని చెప్పారు. ఎవరి వింగ్‌లో వాళ్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీకి సంబంధించిన మంత్రివర్యుల ఆధ్వర్యంలో అది ఎగ్జామిన్ చేస్తున్నారు, షిఫ్ట్ చేస్తున్నారు. ఇంకా యూనివర్సిటీ అప్‌గ్రేడ్ అయితే బాగుంటుందని చెప్పారు, గౌరవ ముఖ్యమంత్రిగారు తప్పకుండా ఆలోచిస్తారు, ఆ ఆలోచన ముఖ్యమంత్రిగారికి ఉంది. కెజి టు పిజి ఉచిత విద్య అందించాలనే సంకల్పం గౌరవ ముఖ్యమంత్రిగారిది, ఆ దిశగా తప్పకుండా అడుగులు వేస్తారనుకుంటాను. అదేవిధంగా కౌసర్ మొహియుద్దీన్ గారు బిల్డింగ్ పెండింగ్ ఉందని చెప్పారు. దాని గురించి కూడా వివరాలు తీసుకుంటాము. నాంపల్లిలోగానీ, విజయనగర్ కాలనీ స్కూల్‌లో కూడా గతంలోనూ మెన్షన్ చేశారు. ఒకసారి వారిని మీటింగ్‌కు పిలిచి దానికి సంబంధించిన ఎన్ఓసి ఇవ్వడం జరుగుతుంది.

ఈ రోజు దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకులాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తున్నారు. దాదాపుగా మూడు వేల మంది విద్యార్థులు మంచి కాలేజీలల్లో, మెడిసిన్, ఇంజినీరింగ్ విభాగాల్లో సీట్లు పొందడం జరిగింది. ఉదాహరణకు ఎస్సీ గురుకులాల్లో ఐఐటీలో 207 మంది, నీట్‌లో 350 మందికి, మెడికల్‌లో 733 మందికి, సెంట్రల్ యూనివర్సిటీలో 958 మందికి.. అంటే ఓవరాల్‌గా రెండు వేలమంది విద్యార్థులు ఈ రోజు విజయం సాధించడం జరిగింది. నిజంగా ఇది ఒక అద్భుతమైన కార్యక్రమం. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక్కొక్క స్టూడెంట్ మీద లక్ష ఇరవై అయిదు వేల రూపాయలు ఖర్చు పెట్టి తీర్చిదిద్దుతున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ.. తప్పకుండా అప్‌గ్రేడ్ అయిన కాలేజీలలో ప్రతి చోట కొన్ని సీట్లు మిగిలిపోతున్నాయి, కాబట్టి దాని కోసం ప్రత్యేకంగా గౌరవ శాసనసభ్యులు చూసుకొని మిగతావారికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

ప్రశ్న నెం: 1165 (33)

హరిత వనాల విస్తీర్ణం పెంపుదల

శ్రీ క్రాంతి కిరణ్ చంటి, శ్రీ మనోహర్ రెడ్డి దాసరి, శ్రీమతి అజ్మీరా రేఖ ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన అడవులు & పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగిపోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఇప్పటివరకు పెరిగిన పచ్చదనం వివరాలు ఏమిటి;

(ఇ) రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింతగా పెంచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఈ) ఆ వివరాలేమిటి?

అడవులు & పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) ద్వైవార్షికంగా "ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్టు" (ఐఎస్ఎఫ్ఆర్)లలో ప్రచురితమైన సాటిలైట్ రిమోట్ సెన్సింగ్ డేటాను ఉపయోగిస్తూ ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా చేసిన అంచనా ప్రకారం, 2015-2021 సంవత్సరాలలో తెలంగాణలో 7.70 శాతం పచ్చదనం (జిసి) పెరిగింది.

(ఇ&ఈ) రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడానికి ఈ క్రింది చర్యలను చేపట్టడమవుతున్నది.

(i) అడవుల లోపల, వెలుపల తెలంగాణకు హరితహారం కార్యక్రమం క్రింద పెద్ద ఎత్తున మొక్కలను పెంచడానికి 2023 (19.29 కోట్ల నారు మొక్కలు) 2024 సంవత్సరంలో (20.02 కోట్ల నారు మొక్కలు) పెద్ద ఎత్తున మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్ణయించడమయింది.

(ii) అటవీ ప్రాంతాలలోపు, సిఎఎంపిఎ భూసార తేమ పరిరక్షణ (ఎస్ఎంసి) క్రింద 6.7 లక్షల ఎకరాల విస్తీర్ణానికి అంతరించిపోతున్న అడవుల పునరుజ్జీవన కార్యకలాపాలను పెద్ద ఎత్తున చేపట్టడమవుతున్నది. పచ్చదనాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున పనులను కూడా చేపట్టడమవుతున్నది.

(iii) నాటిన మొక్కల పరిరక్షణ, మనుగడపై ప్రత్యేక శ్రద్ధను చూడడమయింది. నాటిన నారు మొక్కలు మనుగడ ఉండేలా చూడడానికి, 85% మొక్కల మనుగడను తప్పనిసరి చేస్తూ రాష్ట్రంలో పంచాయతీరాజ్, మునిసిపల్ చట్టం రెండింటిని తగు విధంగా సవరించడమయింది.

(iv) గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలలో మొక్కల పెంపక కార్యక్రమాలను చేపట్టడానికి గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీలకు బడ్జెటులో 10 శాతం గ్రీన్ బడ్జెటుగా కేటాయించడమయింది.

(v) నాటిన వారు మొక్కలకు సక్రమంగా నీటిని అందించేలా చూడడానికి ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్‌ను సమకూర్చడమయింది.

(vi) సక్రమ పర్యవేక్షణ జరిగేలా చూడడానికి జియో ట్యాగింగ్ ఆఫ్ ప్లాంటేషన్స్‌ను చేపట్టడమవుతున్నది.

(vii) అడవుల వెలుపల & లోపల పచ్చదనాన్ని పెంచడానికి వరుసగా పంచాయతీ & గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల ద్వారా నిశిత పరిశీలనను చేపట్టడమయింది.

శ్రీ చంటి క్రాంతి కిరణ్:– అంతరించిపోతున్న అడవుల పునరుజ్జీవానికి మన కెసిఆర్‌గారి నాయకత్వంలో తీసుకున్న హరితహారం లక్ష్యాన్ని సాధిస్తున్నందుకు ముందుగా నేను అభినందనలు తెలియజేసుకుంటున్నాను. పర్యావరణం అంతరిస్తే మానవ మనుగడకే ప్రమాదం ఉంటుంది గనుక దానిని గ్రహించి ఒక యజ్ఞంగా, ఒక మహోద్యమంగా ముందుకు తీసుకువచ్చి మన ముఖ్యమంత్రిగారు హరితహారాన్ని ప్రవేశపెట్టారు. అయితే లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ కూడా ఇంకా అమలులో కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణ స్థాయిలో గ్రామీణాభివృద్ధి శాఖను, పంచాయతీ రాజ్ శాఖను ఇన్వాల్వ్ చేసి మొక్కల పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పినప్పటికీ.. అనుకున్నంత స్థాయిలో జరగడంలేదు. మనం కార్యక్రమం మొదలు పెట్టిన తర్వాత ప్రతి ఇంటికి ఐదు మొక్కలను సరఫరా చేయడం జరిగింది. కానీ ఆ మొక్కల సస్టైనబులిటీ ఎంతవరకు ఉంది అనేది కూడా మనం ఒకసారి పరిశీలిస్తే బాగుంటుంది. ఎందుకంటే నాయకులకు ఉన్నంతగా, కింది స్థాయిలో కూడా అంతా చెట్లను పెంచాలి, వాటిని పరిరక్షించాలనే అవగాహనను తీసుకుపోతే బాగుంటుందనేది నా సూచన. అట్లాగే గ్రామాలలో నర్సరీలు బాగానే ఉన్నాయి, హైవేల పక్కన ఇక్కడ నుంచి నాందేడ్ వరకు ఉన్న హైవే చాలా పెద్ద హైవే. అట్లాంటి హైవేల పక్కన కృత్రిమంగా అర్బన్ ఫారెస్ట్‌లను ఏమైనా క్రియేట్ చేయడానికి, ఆలోచిస్తే బాగుంటుందని మీ ద్వారా నేను మంత్రిగారికి సూచిస్తున్నాను. ఎందుకంటే అడవుల పునరుద్ధరణ అంటే, అడవులలో నరికివేసిన చెట్ల స్థానంలో కొత్త చెట్లను పెంచడం. కానీ మనం కృత్రిమంగా అడవులను క్రియేట్ చేస్తే బాగుంటుందని నా ఆలోచన. అట్లాగే గ్రామాలల్లో మొక్క పరిరక్షణ కోసం వాటర్ సప్లై ఎలా చేయాలనేది కొద్దిగా ఇబ్బందికరమైన పరిస్థితి కొన్ని గ్రామాల్లో ఉంటుంది. ఎందుకంటే బోర్లు వేయకూడదని ప్రభుత్వం చెబుతోంది, మిగతా డిపార్టుమెంటు అధికారులు సైతం అనుమతించడం లేదు. బోర్లు లేకుండా మొక్కలకు నీటి సరఫరా ఎలా చేయగలుగుతారు, ప్రత్యామ్నాయ మార్గాలు ఏమైనా ఉన్నాయా, హరితహారం నుంచి బోరు వేసుకునే ఆప్షన్‌ను మీరు గ్రామాలకు ఇస్తారా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను. హరితహారం కార్యక్రమానికి తీసుకువెళ్లాలనే ఆదరాబాదరా, తొందర్లో కోనోకార్పస్ అనే మొక్కలను పెట్టడం జరిగింది. ప్రతి టౌన్‌లో కూడా జోగిపేట్, ఆంథోల్‌లో చాలాబాగా మొక్కలు పెట్టారు. కానీ కోనోకార్పస్ మొక్కల వల్ల ఆస్తమా వ్యాధి వస్తుందని కొన్ని పత్రికల్లో,

అక్కడక్కడ చదువుతున్నాము. అటువంటి మొక్కలను నివారించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నామా, తీసుకుంటే ఇంకా దాని ప్లేస్‌లో వేరే మొక్కలు నాటే అవకాశం ఉందా అనేది చూస్తే బాగుంటుందని నేను ఈ సందర్భంగా మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. మరోసారి హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉద్యమంగా తీసుకొని గ్రీన్ ఛాలెంజ్ పేరుతో ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఉద్యమంగా నడిపిస్తున్న ఎంపీ సంతోష్‌గారికి కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి:– అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రిగారికి, మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు, దేశంలో ఎక్కడా లేని విధంగా అడవుల విస్తీర్ణాన్ని పెంచాలి, పచ్చదనాన్ని పెంచాలి, పర్యావరణాన్ని కాపాడాలి, వాతావరణంలో ఆక్సిజన్ శాతాన్ని పెంచాలన్న ఆలోచనతో ఇవ్వాళ గొప్పగా హరితహారం కార్యక్రమాన్ని తీసుకొని అడవులను పెంచే కార్యక్రమాన్ని తీసుకొని చేయడం జరిగింది. ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగానే మొక్కలు నాటుకోవడం జరిగిందని గణాంకాలు తెలియజేస్తున్నాయి. అయినప్పటికీ ఇదివరకు మన రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం ఎంత, హరితహారం కార్యక్రమం చేపట్టకముందు అడవుల విస్తీర్ణం ఎంత, హరితహారం కార్యక్రమం చేపట్టిన తర్వాత అడవుల విస్తీర్ణం ఎంత అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

10.50 ఉ. గ్రామాలకు వచ్చిన కోతులు వాపస్ పోవాలనే లక్ష్యం కొరకు అడవులలోని హరితవనాలలో ఏ రకమైన మొక్కలు నాటుతున్నారు పశు పక్షాదులకు పనికొచ్చే మొక్కలు ఎన్ని నాటారు? దాని వలన ఎంత ఉపయోగం జరిగిందనే విషయాలన్నీ గౌరవ మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. పెద్దపల్లి జిల్లాలో అడవుల విస్తీర్ణం ఎంత ఉన్నది, అందులో నాకు తెలిసి నా చిన్నప్పటి నుంచి నేను చూసిన దాని ప్రకారం మా దగ్గర పెద్దగుట్ట అనే ప్రాంతం ఉన్నది, అక్కడ కేవలం టేకు మొక్కలు మాత్రమే బాగా విస్తీర్ణంగా పెరిగేవి. కానీ, ఇప్పుడు అక్కడ టేకు మొక్కలు పూర్తిగా పలచబడిపోయి కేవలం పుల్లలుగా మాత్రమే కనబడుతున్నాయి. అక్కడ ఆ మొక్కలు సమృద్ధిగా పెరగడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారని గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు క్రాంతికిరణ్‌గారు, మనోహర్‌రెడ్డిగారు హరితహారం కార్యక్రమంపైన మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అటవి విస్తీర్ణమే కాకుండా పూర్తిగా తెలంగాణ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం రెండు కోట్ల డెబ్బై ఏడు లక్షల పది వేల నాలుగు వందల పన్నెండు ఎకరాలలో, అటవీ విస్తీర్ణం అరవై ఆరు లక్షల అరవై నాలుగు వేల నూటా యాభై తొమ్మిది ఎకరాలు విస్తరించి ఉన్నది. ఈ భౌగోళిక విస్తరణలో 24శాతం వాటాను కలిగి ఉన్నది. మన రాష్ట్రంలో జాతీయ సగటు 21.34 కంటే స్వల్పంగా మెరుగుపడింది. ముఖ్యంగా ISFIR 2015 నుంచి ISFIR 2021 వరకు అటవీ కవరేజ్‌లో, అదే విధంగా ISFIR 2015 నుంచి ISFIR 2021 వరకు చెట్ల కవరేజీలో 14.51, హరిత కవరేజీలో 1721 చదరపు మీటర్లల్లో 1,72,100 హెక్టార్లు 4,25,259 ఎకరాలలో 7.700 పెరుగుదలకు వచ్చింది. 2031నాటికి అటవీ విస్తీర్ణం 33శాతానికి పెంచాలన్న లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు తెలంగాణకు హరితహారం క్రింద విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరాయంగా చేపట్టడం జరిగింది. ఇప్పటివరకు అటవీ ప్రాంతాలలో ఒకకోటీ నూటా ఇరవై కోట్ల మొక్కలు, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ ప్రాంతంలో పది కోట్ల మొక్కలను, అటవీ ప్రాంతం లోపల ప్రత్యక్షంగా 20కోట్ల మొక్కలను నాటడం జరిగింది. పునర్జీవన కార్యక్రమం క్రింద 80కోట్ల మొక్కలను, మొత్తం కలిపి 220 కోట్ల మొక్కలను నాటాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతున్నది. స్వంతంగా పెద్దఎత్తున మొక్కలను నాటడం, సురక్షపరచినందుకు సాధారణ ప్రజల నుంచి అత్యధికంగా

మద్దతు వస్తున్నది. వ్యక్తిగతంగా మొక్కలు నాటడానికి చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. చదువుకునే పిల్లల దగ్గర నుంచి కూడా మొక్కలను పెంచాలనే దృఢ సంకల్పం హరితహారం కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి రావడం జరుగుతున్నది.

మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో 85శాతం సర్వైవల్ అంటే మొక్కలను కాపాడుకోవాలని చట్టం చేసిన తర్వాత చాలా మంది ప్రజాప్రతినిధులు, అధికారులు 85శాతం నాటిన మొక్కల సర్వైవల్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 14,905 నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి గ్రామపంచాయతీకి ఒక నర్సరీ ఉందంటే అది తెలంగాణ రాష్ట్రంలో తప్ప మరే రాష్ట్రంలో ఇన్ని నర్సరీలు లేవు. అదే విధంగా జీహెచ్ఎంసి, హెచ్ఎండిఏలో, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్లలో కూడా నర్సరీలు ఉన్నాయి. ఇవన్నీ పెద్దఎత్తున మొక్కలు పెంచే కార్యక్రమంలో భాగంగా తీసుకోవడం జరుగుతున్నది. మొక్కల సంరక్షణ కొరకు ప్రత్యేక గ్రామపంచాయతీకి ఒక ట్రాక్టర్‌తోబాటు ఒక ట్యాంకర్‌ను కూడా ఇవ్వడం జరిగింది. మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలో గ్రీన్ బడ్జెట్ కొరకు 10శాతం నిధులు వెచ్చించడానికి చట్టంలో రూపొందించడం జరిగింది. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడు సంవత్సరాలలో రూ.10,417కోట్లు హరిత హారం కార్యక్రమం కోసం ఖర్చు చేయడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణకు హరిత నిధి ఏర్పాటు చేయాలని సంకల్పించిన తర్వాత అందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని, విద్యార్థుల నుంచి మొదలుపెట్టి ప్రభుత్వోద్యోగులు, ప్రజాప్రతినిధులందరి సహకారంతో ఈ (గ్రీన్ ఫండ్) హరిత నిధిని ఏర్పాటు చేసిన తర్వాత ఇప్పుడు ముప్పై రెండు కోట్ల రెండు వందల ఎనభై అయిదు లక్షల రూపాయలు ప్రస్తుతం డిపాజిట్లలో ఉన్నాయని గర్వంగా తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో ఎనిమిదవ విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 273.324కోట్ల మొక్కలు నాటడం జరిగింది. ఇందులో 53.84 కోట్ల మొక్కలు అడవుల పునర్జీవనం మరియు ప్రతి ఒక ఇంటికి అయిదు మొక్కలను ఇచ్చే కార్యక్రమంలో భాగంగా నాలుగు కోట్ల మొక్కలు ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగింది. పచ్చదనంలో హైదరాబాద్ నగరానికి ప్రపంచ స్థాయి గుర్తింపు రావడం జరిగింది. ఇక్కడ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్‌కు సంబంధించిన అర్బన్ డేఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌ను "ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా" గుర్తించడం జరిగింది. హైదరాబాద్‌కు దక్కిన గౌరవం చాలా గొప్పది. అదే విధంగా దక్షిణ కొరియా ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చరల్ ప్రొడ్యూసర్స్ మన హైదరాబాదు నగరానికి 2022 సంవత్సరానికి గాను వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డును కూడా ఇవ్వడం జరిగింది. ఈ విధంగా అవార్డులు రావడమనేది ఎంతో గొప్ప సంకల్పంతో చేపట్టిన ఈ హరితహారాన్ని బ్రహ్మాండంగా చేయడం జరుగుతున్నది. అడవుల లోపల మరియు కృత్రిమం దాంట్లో భాగంగా 24 కోట్ల మొక్కలను, అడవుల పునరుద్ధరణ జీవనం కార్యక్రమం కింద 53 కోట్ల మొక్కల చొప్పున కలిపితే మొత్తం 273 కోట్ల మొక్కలను ఇప్పటివరకు జీహెచ్ఎంసి, హెచ్ఎమ్‌డిఏ ఆధ్వర్యంలో పెంచడం జరిగింది. ఈ విధంగా పెంచిన మొక్కలన్నింటిని సురక్షితంగా పెంచడానికి వర్షాలు సమయానికి ఎక్కువగా కురిసి ఎండ తీవ్రత తగ్గుతున్నప్పటికీ ఈ హరితహారం వలన తెలంగాణ రాష్ట్రంలో గ్రీనరీ బాగా పెంపొందించి ఏ గ్రామానికి వెళ్లినా పచ్చని మొక్కలు కనబడుతున్నాయి. ఈ మధ్య మేం కూడా మహారాష్ట్రకు వెళ్లి అయిదారు రోజులు అక్కడ ఉన్నప్పుడు ఏ గ్రామానికి వెళ్లి చూసినా హరితహారం మాదిరిగా ఎక్కడా మొక్కలు నాటలేదు, రోడ్లకు ఇరుపక్కల మొక్కలు లేవు, తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెట్టగానే పచ్చదనం కనబడు తున్నది గాని మహారాష్ట్రలో మాత్రం పచ్చదనం కనబడటం లేదు. నేషనల్ హైవే రోడ్లకు ఇరుపక్కలా త్రీ లేయర్స్ విధానంలో మొక్కలు పెంచడం జరుగుతున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న ఈ

హరితహారం కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారంటే ఇది మన గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పం బలపడి వారు అనుకున్న 33 శాతం గ్రీనరీకి అతి తొందరలోనే చేరబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Question No.1186 Minister for Energy.

పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం

ప్రశ్న నెం. 1186 (34)

సర్వశ్రీ గువ్వల బాలరాజు, కోరుకంటి చందర్, కె. మహేష్ రెడ్డి ..ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన ఇంధనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

(ఆ) ఈ విషయంలో ఫలితాలను సాధించడమయిందా;

(ఇ) గత ఏడు సంవత్సరాలలో రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన సౌర, పవన విద్యుత్తు పరిమాణం ఎంత;

(ఈ) రాబోయే రెండు సంవత్సరాల కోసం నిర్దిష్టపర్చిన లక్ష్యాలు ఏమిటి;

(ఉ) వాటి వివరాలు ఏమిటి?

గౌరవ ఇంధన వనరుల శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి) :– (అ) పునరుత్పాదక ఇంధన వనరులయిన సౌర, పవన, వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి పెంచడానికి, వినియోగించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది.

రాష్ట్ర సౌర విద్యుత్తు విధానం వినూత్నమైంది. సోలార్ టెండర్ల పంపిణీ, ఆన్‌లైన్ దరఖాస్తులు, సౌర పైకప్పుల కనెక్షన్ల ట్రాకింగ్, నెట్ మీటరింగ్ వినియోగ సౌలభ్యం మొదలైన సదుపాయాల పునరుత్పాదక ఇంధన సామర్థ్య జోడింపులలో రాష్ట్రాన్ని అగ్రగామిగా మార్చడానికి దోహదపడ్డాయి.

(ఆ) అవునండీ. రాష్ట్రంలో 31-01-2023 తేదీ నాటికి పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 6159 మెగావాట్లుగా ఉంది. ఆన్‌లైన్ ట్రాకింగ్, సాధన పర్యవేక్షణ ద్వారా ప్రారంభించబడిన పారదర్శక మరియు వినియోగదారు స్నేహపూర్వక సాధన ప్రక్రియ ద్వారా పైకప్పు పై సోలార్ జోడింపును చురుకుగా రాష్ట్రం ప్రోత్సహిస్తుంది. ఇది 287 మెగావాట్ల సౌర పైకప్పు సామర్థ్యాన్ని సాధించడానికి టిఎస్ డిస్కాంలకు సహాయపడింది.

(ఇ) 31-01-2023 తేదీనాటికి గత ఏడు సంవత్సరాలలో రాష్ట్రంలో సౌర, పవన వనరుల ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్తు పరిమాణం.

మెగావాట్లలో సౌర విద్యుత్తు	5748
మెగావాట్లలో పవన విద్యుత్తు	128.10

(ఈ) రాబోయే రెండు సంవత్సరాలలో 2500 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ప్రారంభించబడతాయి.

(ఉ) సౌర విద్యుత్తు: 2500 మెగావాట్లు.

11.00 ఉ. **శ్రీ కోరుకంటి చందర్**:– అధ్యక్షా, తెలంగాణ చరిత్రలో భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌ను రైతులకు అందిస్తున్నది మన ప్రభుత్వం. పరిశ్రమలకు పవర్ హాలీడే లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తుంది. అత్యధికంగా విద్యుత్ వినియోగం అవుతున్న అంశాన్ని నిన్న గౌరవ విద్యుత్ మంత్రివర్యులు కూడా ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. ఎన్‌టిపిసి ద్వారా విద్యుత్‌ను అందిస్తామని కేంద్ర ప్రభుత్వం మాట ఇచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేయకపోవడం వల్ల మనకు భారం పడుతోంది.

అందుకోసమే ఈ సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. దేశంలోనే అతి పెద్ద సాగునీటి ప్రాజెక్టు అయినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టుపైన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసేటువంటి అవకాశం ఉందా? తెలియజేయాలని మీద్వారా

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, దీనివల్ల విద్యుత్ పొందే అవకాశం ఉంటుంది, అదేమాదిరిగా భారం కూడా తక్కువగా ఉంటుంది. మా దగ్గర ఉన్నటువంటి ఎన్‌టిపిసి యాష్ పాండ్‌లో ఈవిధంగానే ఒక సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల భవనాలపైన రూఫ్‌టాప్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం వద్దా ఉందా తెలియజేయాలని కోరుతున్నాను. దళితుల కోసం దళితబంధు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నది. అదేవిధంగా దళితబంధు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వద్ద దళితులకి సోలార్ ప్యానెల్స్ అందించే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా తెలియజేయాలని కోరుతున్నాను. మున్సిపల్ కార్పొరేషన్స్‌కి, మున్సిపాలిటీలకి, మరియు గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు మున్సిపల్ కార్పొరేషన్స్‌లో, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లోని భవనాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసే ప్రణాళికలేమైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా? తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. మహేష్‌రెడ్డి:– సోలార్ విద్యుత్ మరియు పవన విద్యుత్ గురించి గౌరవ మంత్రివర్యులు చాలా స్పష్టంగా తెలియజేయడం జరిగింది. దాదాపు 100 మెగావాట్ల పవన విద్యుత్ నా నియోజకవర్గంలోనే వస్తుంది. దాంతోపాటు 27మెగావాట్ల సోలార్ విద్యుత్ కూడా వస్తుంది. దీనిద్వారా అక్కడ లోకల్‌గా ఉన్నటువంటి ప్రజానీకానికి కూడా ఉపాధి లభిస్తోంది. అలాగే దీనిని రాబోయే 2 సంవత్సరాల్లో 2,500మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు పెంచుతామని ప్రభుత్వం చెబుతుంది. దాంతోపాటు రాబోయే కాలంలో పవన విద్యుత్‌ను కూడా పెంచుకునే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే ప్రాజెక్టుల మీద, రిజర్వాయర్ల మీద ఫ్లోటింగ్ సోలార్ ఎనర్జీని ప్రవేశపెట్టే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? ఒకవేళ ఉంటే అవి ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్నారా? ప్రైవేట్ పరంగా ఏర్పాటు చేస్తున్నారా? తెలియజేయాలని కోరుతున్నాను.

మా జిల్లాలో అత్యధిక సాగు ఉన్నటువంటి నియోజకవర్గం నాది. అక్కడ ఉన్నటువంటి పవర్ లోడ్ ద్వారా కొత్తగా ఆరు సబ్‌స్టేషన్స్ మంజూరు అయినప్పటికీ, పనులు ఇంకా ప్రారంభం కాలేదు. జాఫర్‌పల్లి, బల్సూర్‌కొండ, గోవిందాపూర్, బుద్లాపూర్, అన్నారెడ్డిపల్లి మరియు కుసుమ సముద్రం. ఈ ఆరు సబ్‌స్టేషన్స్ పనులు వెంటనే ప్రారంభిస్తే రైతులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని కోరుతున్నాను. కాబట్టి, ఈ విషయంపై మంత్రిగారు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ చందర్ గారు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఫ్లోటింగ్ సోలార్ గురించి ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైననే కాకుండా ఇతర ప్రాజెక్టుల్లో కూడా చేయవచ్చు. కానీ, అక్కడ మత్స్య కారులకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయి. కొద్ది ప్రాంతంలోనే ఏర్పాటు చేసుకుంటాం, మిగతా ప్రాంతమంతా ఖాళీగా ఉంటుందని టెక్నికల్‌గా ఆ విషయాన్ని ముందుకు తీసుకువచ్చారు. కానీ, మత్స్యకారుల నుండి వస్తున్న అభ్యంతరం ఏమిటంటే, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లగానే, చేపలకు ఎక్కడ సేఫ్టీ ప్రాంతం ఉంటుందో వాటికి అర్థం అయిపోయి, వెంటనే ఆ ఫ్లోటింగ్ ప్యానల్స్ కిందనే చేపలు ఉండటంతో మాకు చేపలు పట్టుకోవడానికి ఇబ్బంది అవుతుందని మత్స్యకారులు అభ్యంతరాలు చెప్పడం జరిగింది. వారు అన్నట్లుగా యాష్‌పాండ్‌కు సంబంధించి గానీ, ఇతర వనరులు ఏవైతే ఉంటాయో వాటిని చేపల పెంపకం లేని చోట ఎక్కడైనా పెట్టుకోవచ్చు. కాలువలపైన కూడా పెట్టుకోవచ్చు, అలాంటి అవకాశాలు ఎక్కడున్నా మేము అనుమతించడానికి సిద్ధంగా ఉన్నాం.

అదేవిధంగా మన ఊరు – మన బడి గురించి ప్రస్తావించారు. ఇప్పటికే 1521 పాఠశాలల భవనాలపైన ఈ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి

పాఠశాలలపైననే కాదు, ఇండ్లపైన కూడా ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటికే ఈ పద్ధతిలో 287 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఇండ్ల పైకప్పుల్లో గానీ, హైదరాబాద్‌లోని అన్ని కార్యాలయాల పైకప్పులపై ఏర్పాటు చేస్తున్నారు. ఆ రకంగా ఎవరు పెట్టుకున్నా ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉంది. దళిత బంధుకు సంబంధించి కూడా అడిగారు. దళితబంధు తీసుకున్న వారే కాకుండా, ఇతరత్రా ఎవరైనా ఇండ్ల పైన పెట్టుకోవడానికి net metering system ద్వారా ప్రోత్సహిస్తున్నాం. గ్రామ పంచాయతీల్లో గానీ, మున్సిపల్ కార్యాలయాల్లో గానీ, కార్పొరేషన్స్‌లో గానీ రూఫ్‌టాప్‌లు ఎక్కడైనా, ఎవరు పెట్టుకున్నా ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నాం.

అదేవిధంగా మిత్రులు మహేష్‌రెడ్డి గారు సబ్‌స్టేషన్లకు సంబంధించి అడిగారు. అనుమతించిన సబ్‌స్టేషన్స్ అన్నింటినీ కూడా తొందరలోనే ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాం. పవన విద్యుత్‌కు సంబంధించి కూడా అడిగారు. వాస్తవానికి అది మన దగ్గర అంత ప్రోత్సాహకంగా లేదు. పెట్టిన మిగతా రాష్ట్రాల్లోనే దీనికి ఇబ్బందులు వస్తున్నాయి. భారతదేశంలో అత్యధికంగా తమిళనాడు రాష్ట్రంలో ఈ పవన విద్యుత్ ప్లాంట్స్ ఏర్పాటు చేశారు. Fluctuations ఎక్కువ రావడం వల్ల, వాళ్లే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే, విద్యుత్ గురించి మనకు తెలుసు. ఒక యూనిట్ ఎక్కువైనా సరే, ఒక యూనిట్ తక్కువైనా సరే ఇబ్బందులు వస్తుంటాయి. గ్రిడ్స్ ఫెయిల్యూర్ అవుతున్నాయి. దానికి సరిపోయే పద్ధతిలో మన వాతావరణం కూడా అనుకూలించేట్లుగా లేదు. కాబట్టి, దానిని మనం పెద్దగా ప్రోత్సహించడం లేదు.

సమీకృత వ్యవసాయ మార్కెట్లు

ప్రశ్న నెం.1085(35)

సర్వశ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి, అంజయ్య యెల్గనమోని, దుర్గం చిన్నయ్య ఎం.ఎల్.ఏ.లు:- గౌరవనీయులైన వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల సంఖ్య ఎంత;

(ఆ) ఆ వివరాలు ఏమిటి;

(ఇ) ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణానికి గుర్తించి, సమకూర్చిన ప్రదేశాల సంఖ్య ఎంత;

(ఈ) ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ఎస్.నిరంజన్ రెడ్డి):- (అ) వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, రాష్ట్రంలో మూడు(3) ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను అభివృద్ధి చేసింది.

(ఆ) ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను (1) గజ్వేల్ (2) సిద్ధిపేట్ (3) తూప్రాన్ పట్టణాలలో నిర్మించడమయింది.

(ఇ) రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణం కోసం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మరో మూడు(3) పట్టణాలను గుర్తించింది.

(ఈ) ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణం కోసం గుర్తించిన పట్టణాలు 1. సూర్యాపేట 2. వనపర్తి పట్టణం 3. గద్వాల్.

11.10 ఉ. **శ్రీ ఆశన్నగారి జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, ఈ సమీకృత మార్కెట్ల విధానం చాలా అద్భుతమైనది. గతంలో ప్రజలు తమ నిత్యావసర సరుకుల కోసం ఒక్కొక్క వస్తువు కోసం ఒక్కొక్క ప్రాంతానికి వెళ్ళేవాళ్ళు. అది కూడా హైజీనిక్‌గా ఉండేది కాదు. అలాంటిది అన్ని రకాలైన సరుకులను ఒకే ప్రాంతంలో చేర్చి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేయాలనే ఒక గొప్ప ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. అటువైపు రైతులకు, ఇటువైపు ప్రజలకు గొప్ప సౌకర్యవంతంగా ఉండే విధానమే సమీకృత మార్కెట్ విధానం. మేము స్వయంగా వెళ్ళి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నియోజకవర్గంలో గజ్వేల్‌లో ఈ సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని చూసి వచ్చాము. చాలా అద్భుతంగా ఉంది. జనరల్ మార్కెట్ కాకుండా మార్కెట్లో పండ్లు, కూరగాయలు,

పాలు, పూలతో పాటూ వెజ్-నాన్‌వెజ్‌తో పాటూ మెడికల్,కిరాణా షాపులు ఏర్పాటుచేసే విధంగా ఆరు ఎకరాలలో గొప్పగా నిర్మాణం జరిగింది. మేము చిన్నప్పుడు విదేశాలకు వెళ్ళినపుడు అక్కడ వన్ స్టాప్ షాపు అని ఉండేది. తాజాగా ఉండే కూరగాయల నుంచి మెడికల్ మందుల వరకు ఆ మార్కెట్ యార్డులో దొరికేవి. ఆ మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు గజ్వేల్‌లో నిర్మాణం చేశారు. ఈ సమీకృత మార్కెట్లను తెలంగాణ వ్యాప్తంగా అంతటా కూడా ప్రతి నియోజకవర్గంలో ఉంటే బాగుంటుంది. మన బి.ఆర్.ఎస్ ఇప్పుడు అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు వెళుతోంది కాబట్టి రైతులకు మేలు జరుగుతుంది, ప్రజలందరూ కూడా ఒకేచోట అన్నీ .. పిల్లలకు పార్కులు కూడా ఏర్పాటు చేశారు. ఇప్పటికి మూడు సమీకృత మార్కెట్లను ఏర్పాటుచేశామని మంత్రిగారు చెప్పారు, ప్రతి నియోజకవర్గంలో.. ప్రత్యేకంగా ఆర్మూరు ప్రాంతం పెద్దఎత్తున వ్యవసాయ ప్రాంతం కాబట్టి ఆర్మూరులో కూడా ఒక సమీకృత మార్కెటు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. అంజయ్య:- అధ్యక్షా, సమీకృత మార్కెట్‌లో మాంసం, చేపల విక్రయంతోపాటూ అత్యధికంగా కూరగాయల విక్రయాలు జరుగుతాయి. ఈ మధ్య మా నియోజకవర్గంలో ఒక వ్యవసాయదారుడు కూరగాయల విత్తనాలను తీసుకుపోతే అవి ఫెయిల్ అయ్యాయని తెలిసింది. మా దగ్గర అనువైన ప్రాంతాలు ఉన్నాయి కాబట్టి కొన్ని గ్రామాలను ఎంచుకుని మీరే ఏ కూరగాయలకు ఏ భూమి అనువుగా ఉంటుందో మీరే నిర్ణయించి, సమీకృత మార్కెట్లో ఒక షాపును పెట్టి విత్తనాలను విక్రయిస్తే కొంత నమ్మకం ఉంటుంది. ఎందుకంటే నాణ్యమైన విత్తనాలు దొరకాలి., కొన్ని సమీకృత మార్కెట్లను మునిసిపల్ శాఖవారు ఏర్పాటు చేస్తున్నారు. భవిష్యత్తులో వాటిని మీరే ఏర్పాటు చేస్తారా? లేదా వారు ఏర్పాటు చేస్తారా తెలియజేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, మనదేశంలో, రాష్ట్రంలో కూడా కూరగాయలు విక్రయించే పద్ధతులు ఏవైతే ఉన్నాయో చాలా అనాగరికంగా, ఎక్కువ బ్యాక్టీరియాని ఆకర్షించే పద్ధతిలో భూమిమీద పెట్టి విక్రయించే పరిస్థితే ఉండేది. మోరీల పక్కన, భూమిమీద, పాత గంజ్ అని అంటారు, ఉర్దూ పదం అది, ఆ గంజ్‌లల్లో అమ్మేది. హైద్రాబాదు సిటీలో కూడా చాలా ఆశ్చర్యపడేది ఏంటంటే -ఒక శాస్త్రీయ దృక్పథం తీసుకుని ఎంత జనాభాకు ఒక మార్కెట్ ఉండాలి అనే అవగాహన లేకుండా చాలా బాధ్యతారహితమైన వ్యవహారం జరిగింది ఈ విషయంలో. దానికి సంబంధించి రెవ్యూ చేసినపుడు దాదాపు రెండు కోట్ల జనాభా ఉండే హైద్రాబాదులో కేవలం ఆరు,ఏడు మార్కెట్లే ఉండేవి. రెండు లక్షల మందికి ఒక మార్కెట్ ఉన్నా కానీ 100 మార్కెట్లు ఉండాలి. అలాగే తాలూకా కేంద్రాలలో కూడా ఎక్కడ చూసినా మనందరికీ తెలుసు ఆ పాత గంజ్‌లలో చాలా ఇరుకైన ఏరియాలలో అన్నీ ఒకరిమీద ఒకరు పడే పరిస్థితిలో, దుమ్ము, ధూళి భయంకరమైన పద్ధతి ఉండేది. వాస్తవానికి మోండా మార్కెట్ నిజాం ప్రభుత్వంలో కట్టినటువంటి మార్కెట్లు. నేను దాన్ని చూసినపుడు ఆశ్చర్యపోయాను. చాలా విషయాలు చాలా మందికి అర్థం కావు. Conceptualisation of Veg and Non-veg Market రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేసిందంటే, డైనింగ్ టేబుల్ కాన్సెప్టు ఉంటుంది. జనరల్‌గా డైనింగ్ టేబుల్ దగ్గరకు వెళితే కాళ్ళకున్న చెప్పులు కానీ, బూట్లు కానీ వదిలిపెట్టకుండానే భోజనం చేస్తుంటాము. అదే గతంలో మనిళ్ళలో భోంచేసే పరిస్థితి అయితే మనకొక అతిధి వస్తే ఖచ్చితంగా మెయిన్ గేటు దగ్గరే ఆ చెప్పులను వదిలేసి, గంగాళంలోని నీళ్ళు ఇస్తే కాళ్ళు కడుక్కుని ఇంటిలోకి వచ్చే నియమాలు అప్పట్లో ఉండేవి. భోజనం చేసేప్పుడు కూడా క్రింద కూర్చుని ముందు ఒక పీట పెట్టుకుని నీళ్ళను చుట్టూ చల్లి మనం భోజనం చేసేవాళ్ళం. బ్యాక్టీరియా మనం తినే పదార్థాలకు రావద్దని దాని కాన్సెప్టు. అలాగే ఇంగ్లీషు వాళ్ళు చాలా తెలివిగా ఈ డైనింగ్ టేబుల్ కాన్సెప్టు తెచ్చారు. వాళ్ళే

కనిపెట్టారు. అంటే ఎన్ని ఫీట్ల ఎత్తులో ఉంటే బ్యాక్టీరియా రాకుండా ఉంటుందని శాస్త్రీయంగా నిర్ధారణ చేసుకుని రెండున్నర అడుగుల ఎత్తు తరువాత అనేక లక్షల బ్యాక్టీరియాలు రాకుండా ఉంటుంది, కాబట్టి ఆ రెండున్నర అడుగుల ఎత్తులో డైనింగ్ టేబుల్ పెట్టుకుంటే సేఫ్‌గా ఉంటుందని వారు డైనింగ్ టేబుల్ పద్ధతిని పెట్టుకున్నారు. దానివల్ల ఇప్పుడు కాళ్ళకున్న బూట్లు విడవకుండానే భోంచేస్తున్నారు. ఆ కాన్సెప్టులోనే కూరగాయలు కానీ మాంసం కానీ చేపలు లేదా ఇతర వస్తువులు పర్టిక్యులర్లీ మనుషులు ఆహారంగా తీసుకునేవి ఖచ్చితంగా రెండున్నర అడుగుల ఎత్తులో ఉండాలి. నిజంగా ఈరోజు మోండా మార్కెట్.. తమరు కూడా (స్పీకరుగారిని ఉద్దేశించి) సమయం దొరికినపుడు ఒక్కసారి వెళ్ళి చూడండి. అది సమీకృత మార్కెట్ అధ్యక్షా. అటు మాంసం అమ్ముతుంటారు, ఇటు చేపలు అమ్ముతుంటారు, కూరగాయలు అమ్ముతుంటారు అన్నీ ఉంటాయి. ఇంత వాసన కూడా రాదు. ఆరోజుల్లో కట్టింది అంత సైంటిఫిక్‌గా, పూర్తి వెంటిలేషన్‌తో ఉంది. ఆ 120 ఏళ్ళ క్రిందట కట్టిన జాలీలు ఇప్పటికీ ఉన్నాయి, even today, I was surprised. మొత్తం అమ్మకానికి పెట్టిన పదార్థాలు రెండున్నర అడుగుల ఎత్తులోనే ఉంటాయి. ఇలాంటి సంస్కారవంతమైనటువంటి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేటువంటి అధునాతనమైన కూరగాయలను ప్రతి నియోజకవర్గంలో తీసుకురావాలని ప్రభుత్వం ఒక ఆలోచన చేసింది.

నిజామాబాద్ పట్టణంలో రెండు మార్కెట్లు కడుతున్నారు. వరంగల్‌లో రెండు కడుతున్నారు. హైదరాబాదులో చాలా చోట్ల కడుతున్నారు. ప్రతి మునిసిపాలిటీకి ఒకటి చొప్పునైనా కడుతున్నారు. మంత్రిగారు చెప్పినదేమో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా తీసుకున్న ఆరు మార్కెట్ల గురించి వారు చెప్పారు. దాని తరువాత ఈ చర్చోపచర్చలు జరిపి నేనే స్వయంగా జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సు పెట్టినపుడు ఛీఫ్ సెక్రటరీగారిని ప్రత్యేకంగా రిక్వెస్టు చేసి జిల్లా కలెక్టర్లందరికీ మోండా మార్కెటును చూపించడం జరిగింది. చూస్తే బాగా చేస్తారని అందరు కలెక్టర్లకు మోండా మార్కెట్ సందర్శించేట్టు చేసి, మీ ప్రాంతాలలో కట్టే మార్కెట్లు ఈ పద్ధతిలో కట్టాలని ఒక ప్రయత్నం చేశాం అధ్యక్షా.

నేను చాలా సంతోషపడుతున్నాను, కొన్ని చోట్ల శాసనసభ్యులు ఇంట్రెస్టు తీసుకొని వీటిని ఏర్పాటు చేశారు. మా నారాయణపేట ఎం.ఎల్.ఏ రాజేందర్‌రెడ్డి గారు చాలా సుందరంగా కట్టారు, వారికి నా కృతజ్ఞతలు. మున్సిపల్ శాఖా మంత్రిగారు వెళ్లి ఆ సమీకృత మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ మధ్యనే ఖమ్మంలో మంత్రి అజయ్‌గారు ఆయన నియోజకవర్గంలో సమీకృత మార్కెట్‌ను పూర్తిచేశారు, చాలా గొప్పగా ఉంది అది. నేను ఊహించిన దానికంటే కూడా ఇంకా మంచి పద్ధతులు పెట్టి.. ఇప్పుడు జీవన్‌రెడ్డిగారు చెప్పినట్టు కొన్ని ఆట వస్తువులతో children's cage కూడా పెట్టమని చెప్పాము. తల్లిదండ్రులతోబాటు మార్కెట్‌కి వచ్చే పిల్లలను ఆ కేజ్‌లో అప్పజెప్పి మళ్లీ వెళ్లేటపుడు సేఫ్‌గా తీసుకుని పోయేలా ఏర్పాటు చేస్తున్నాం . ఏదైనా మంచి పని అనేది చేస్తూ, చేస్తూ పోతూ ఉంటే మనకు వస్తుంది. ఈ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లు రెండు లక్షల మందికి ఒక్కటైనా రావాలనే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం సిన్సియర్‌గా చేస్తుంది. తప్పకుండా దాన్ని పూర్తి చేస్తాము. వందశాతం చేస్తాము.. చాలా విజయవంతంగా ఆ ఏర్పాట్లు జరుగుతున్నాయి. వేరే రాష్ట్రాల వారు కూడా చూసి ఆశ్చర్యపడుతున్నారు. మేము కూడా ఈ పద్ధతిలో చేసుకుంటామని చెబుతున్నారు. తమరి నియోజక వర్గంలో కూడా పనులు ప్రారంభానికి ఉన్నాయి. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా జరుగుతావుంది. బ్రహ్మాండంగా ఆయా జిల్లాల మంత్రులు, అధికారులు ఇంట్రస్టు తీసుకుని చేస్తున్నారు. తొందరలోనే పూర్తవుతాయి.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ అంజయ్యగారు కల్తీ

11.20 ఉ. విత్తనాల గురించి చెప్పారు. పాత మహబూబ్ నగర్‌లోనే ఆ దరిద్రం ఎక్కువ. పి.డి. యాక్ట్ పెట్టి చాలామందిని లోపల కూడా వేసినం. అయినా వాళ్లకి ఇంకా బుద్ధి వస్తున్నట్లు లేదు. తప్పకుండా, మంత్రిగారి సొంత జిల్లానే కాబట్టి కల్తీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాము. ఇండియాలో ఏ రాష్ట్రంలో కూడా పి.డి. యాక్ట్ లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా మమ్మల్ని చాలా సతాయించింది. కల్తీ విత్తనాలకు పి.డి. యాక్ట్ ఎందుకండీ అంటే, మాకు అవసరముంది, మా దగ్గర దుర్మార్గం ఎక్కువుందని చెప్పి, ఫైట్ చేసి, రెండు,మూడు నెలల ఆలస్యమయినా సరే, మంత్రిగారు ఒక ఐదు సార్లు, పదిసార్లు దిల్లీకి వెళ్లి, వారు స్వయంగా లాయర్ కాబట్టి ఈ కారణాల రీత్యా మాకు అవసరం అని ఆ మినిస్ట్రీని, లా మినిస్ట్రీని కన్విన్స్ చేసి తీసుకుని రావడం జరిగింది. చాలామందిని పి.డి. యాక్ట్ క్రింద అరెస్టు కూడా చేసినం. డెఫినెట్‌గా చాలా కఠినమైన చర్యలు తీసుకుంటాం. ఎట్టి పరిస్థితుల్లో వాళ్లని ఉపేక్షించే ప్రశ్నే ఉండదు. తప్పకుండా కల్తీ విత్తనాల యొక్క బెడదను మన రాష్ట్రానికి లేకుండా, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తా ఉన్నాను అధ్యక్షా.

మామిడి కాయల మార్కెట్ల ఏర్పాటు

ప్రశ్న నెం.1116 (36)

సర్వశ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిగాల గణేష్, నల్లమోతు భాస్కర్ రావు, ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా...

(అ) రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొత్త మామిడి మార్కెట్ల సంఖ్య ఎంత;

(ఆ) ఆ వివరాలు ఏమిటి;

(ఇ) కొల్లాపూర్ నియోజక వర్గంలోకొత్తగా మంజూరైన మామిడి మార్కెట్‌లో ప్రాథమిక సదుపాయాలను కల్పించడమవుతుందా;

(ఈ) అయితే, ఎప్పటిలో సదరు పనులను చేపట్టడమవుతుంది?

గౌరవ వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ సి. నిరంజన్ రెడ్డి) :– (అ) రాష్ట్రం ఏర్పడిన తరువాత కొల్లాపూర్ ఎఎంసిలో ఒక కొత్త మామిడి మార్కెట్‌ను ప్రకటించడమయింది.

(ఆ) కొల్లాపూర్ ఎంఎంసి క్రింద కొల్లాపూర్ మండలం, రాంపూర్ గ్రామంలో సర్వే నెం.113/3లో 12.00 గుంటల విస్తీర్ణం గల భూమిని మామిడి మార్కెట్ అభివృద్ధి కోసం కేటాయించడమయింది. కొల్లాపూర్ ఎఎంసి నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉంది.

(ఇ) అవునండీ.

(ఈ) కొత్త మామిడి మార్కెట్ యార్డులలో పనులను త్వరలో ప్రారంభించడమవుతుంది.

శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి:– అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు వ్యవసాయ శాఖామాత్యులకు రాష్ట్ర ప్రభుత్వానికి మా నియోజకవర్గం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మాకు మామిడి మార్కెట్ మంజూరు చేసినందుకు వారికి ఈ సభ ద్వారా, మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా కొల్లాపూర్ మామిడి చాలా ప్రసిద్ధి. సుమారు 33 వేల ఎకరాల్లో మామిడి పంట మా దగ్గర సాగు జరుగుతుంది. ఎంతో రుచికరమైన మామిడి మా ప్రాంతంలో ఉంటుంది. బంగినపల్లి రకంలో బెనిషా అని ఉంటుంది. నేను తమరి ద్వారా అడుగుతున్నా అధ్యక్షా, ఈ మామిడి మార్కెట్ యార్డుని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, ఎప్పుడు క్రయవిక్రయాలు ప్రారంభిస్తారు, అలాగే కొత్త మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు ఏమైనా అనుసంధానంగా ఏర్పాటు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر زراعت سے کہنا چاہتا ہوں کہ آپ نے ابھی آم کی مارکٹ کے بارے میں کہا۔ وہ اچھی بات ہے۔ آپ نے بارہ ایکڑز میں رام پور، کولہاپور منڈل میں دیا جہاں ایک علحدہ آم کی مارکٹ کا قیام عمل میں آرہا ہے۔ یہ ایک اچھی بات ہے۔ اسی طرح میں یہ کہنا چاہتا ہوں کہ کتہ پیٹ میں ایک فروٹ مارکٹ تھی، جس کو ہم نے دواخانہ کے قیام کے لئے خالی کروادیا اور عارضی طور پر باٹا سنگارام میں اس کو منتقل کیا۔ چونکہ ہم کوہیڈہ میں انٹرنیشنل standard کی ایک مارکٹ بنا رہے ہیں، باٹا سنگارام کا جو مارکٹ ہے وہ عارضی ہے۔ اسی طرح یہاں باٹا سنگارام میں جگہ کافی نہ ہونے کی وجہ سے ہماری پارٹی کے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے سی ایم صاحب سے نمائندگی کی، جس کے بعد پہاڑی شریف کی بارہ ایکڑ اوقافی زمین جی او جاری کرتے ہوئے فروٹ مارکٹ کے لئے دی گئی۔ وہ فروٹ مارکٹ وہاں پر الاٹ ہونے کے بعد set ہو رہی ہے، مگر مارکٹنگ فیس ابھی وصول نہیں کی جارہی ہے۔ میں منسٹر صاحب سے یہ گزارش کرنا چاہ رہا ہوں کہ آپ licence holders کو یہاں پر کاروبار کا موقع دیتے ہوئے ان سے مارکٹنگ فیس وصول کیجئے۔ جس دن کوہیڈہ میں permanent fruit market بن جائے گا اس دن وہ تاجر کوہیڈہ منتقل ہو جائیں گے۔ یہ جو بارہ ایکڑز میں الاٹ ہوئی ہے، آپ اس کو بھی آم کی مارکٹ میں تبدیل کیجئے کیونکہ آم کے لئے readymade market مل جاتی ہے۔ آج تلنگانہ میں آم کی پیداوار زیادہ ہو رہی ہے جو بہت اچھی بات ہے۔ میں اس کے لئے حکومت سے نمائندگی کرنا چاہتا ہوں اور خاص طور سے سی ایم صاحب اور وزیر زراعت سے کہنا چاہتا ہوں کہ یہ مارکٹ آپ ہی کے جی او جاری کرنے کی وجہ سے اوقافی زمین پر set ہو چکی ہے۔ آپ اس پر غور کیجئے۔ بہت بہت شکریہ۔

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, ధన్యవాదాలు. బెల్లంపల్లి నియోజక వర్గంలో సుమారుగా పదివేల ఎకరాలలో మామిడి తోటలుంటాయి. అలాగే మా పక్కనున్న చెన్నూరు నియోజకవర్గంలో బీమారం ఆ ప్రాంతంలో కూడా మామిడితోటలుంటాయి. ముప్పై, నలభై సంవత్సరాల క్రిందట రాజిరెడ్డిగారని ఒక రైతు సుమారుగా ఆ ప్రాంతంలో ఉండే రైతులందరినీ సమీకరించి, అమెరికా నుండి సైంటిస్టులను తీసుకువచ్చి అక్కడున్న భూమి దీనికి అనుకూలంగా ఉంటుందని నలభై సంవత్సరాల క్రిందటనే అక్కడ మామిడి తోటలను పెట్టించారు. కాని దురదృష్టవశాత్తు అక్కడ మార్కెట్ లేక, రైతులందరూ నాగ్‌పూర్ మార్కెట్‌కి గాని, ఇటు హైదరాబాద్‌కి గాని తీసుకువెళ్లి, తమ పంటను అమ్మితే అక్కడ కమీషన్లు అని అవి అని, ఇవి అని రైతుల దగ్గర చాలా లూటీ చేస్తున్నారు. రైతులు లారీలు ఏర్పాటుచేసుకుని మార్కెట్‌లో అమ్మడానికి పోతే, అక్కడ ఏజెంట్లు చెప్పిన రేట్లకే పంటను ఇచ్చి, రావలసిన పరిస్థితి ఉంది. దానిని వాపసు తీసుకు రాలేరు కాబట్టి ఏదో ఒక రేటుకి ఇచ్చి రావడం వలన, రైతులకు చాలా నష్టం జరుగుతున్నది. గతంలో హరీష్‌రావుగారు ఈ శాఖకు మంత్రిగా ఉన్నప్పుడు మామిడి మార్కెట్‌కి మంజూరు ఇవ్వమని కోరితే వారు మంజూరు ఇచ్చారు. కొంత పని జరిగింది, ఇంకా కొంత పని మిగిలి ఉంది. నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే దయచేసి మామిడికాయల మార్కెట్ పనులను పూర్తి చేసి, పంటను కొనడానికి ఏజెంట్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, మామిడి మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యేటటువంటి ఉద్యాన పంటలలో ప్రముఖమైనది. చాలా డిమాండ్ ఉండేటటువంటిది. చాలా రుచికరమైనది, విశేషమైనది. ప్రత్యేకించి ఇది దక్షిణ తెలంగాణలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, ప్రస్తుతం నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో, ఉత్తర తెలంగాణలో జగిత్యాల, నిర్మల్, బెల్లంపల్లి, అసిఫాబాద్ ప్రాంతాలలో విస్తారంగా వస్తుంది. కొల్లాపూర్‌లో అక్కడ ఉండే స్థానిక డిమాండ్ దృష్టిలో పెట్టుకుంటే, వారికి హైదరాబాద్ 200 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆ దూరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ పళ్లు చెడిపోకూడదు, నాణ్యతలో ఇబ్బంది రాకూడదని చెప్పి, కొల్లాపూర్ ప్రజల కోరిక మేరకు, స్థానిక శాసన సభ్యుడు శ్రీ హర్షవర్ధన్ రెడ్డిగారు పలుమార్లు గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తే, ముఖ్యమంత్రిగారి అనుమతితో కొల్లాపూర్ మామిడి పండ్ల మార్కెట్‌ను ప్రత్యేకంగా రూ. 5.40 కోట్ల వ్యయంతో నిర్మాణం తలపెట్టి మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే టెండర్లను పిలుస్తాము. ఆ భూమికి సంబంధించి చుట్టుపక్కల ఉండే రైతులతో కొద్దిగా లిటిగేషన్ ఉందని తెలిసింది. స్థానికంగా వారు

పరిష్కారం చేసుకుంటారు వెంటనే టెండర్లు పిలిచి, ఈ పనులు ప్రారంభించాలని మేము అధికారులకు ఇదివరకే ఆదేశాలు జారీ చేశాము.ఆ పనులు ప్రారంభమవుతాయి.

అదే విధంగా గౌరవ సభ్యులు శ్రీ కౌసర్ మొహియుద్దీన్‌గారు పహాడీ షరీఫ్‌కి సంబంధించిన అంశాన్ని వారు ప్రస్తావించారు. రాబోయే నాలుగైదు రోజుల్లోనే నేను గౌరవ శాసన సభ్యులందరినీ కూడా హైదరాబాద్‌లో ఒక సమావేశం ఏర్పాటుచేసి, పండ్ల మార్కెట్ మీద, బాటసింగారం మీద, కోహెడ, పహాడి షరీఫ్ మీద సమగ్రంగా ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి, మాట్లాడి, వారి సమక్షంలోనే నిర్ణయం తీసుకుంటాము. గౌరవ సభ్యులు శ్రీ చిన్నయ్యగారు ప్రస్తావించిన బెల్లంపల్లిలో అసంపూర్తిగా ఉన్నటువంటి మార్కెట్‌ను పూర్తి చేయడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయమని మా శాఖకు ఆదేశాలిస్తాము అధ్యక్షా.

పంట రుణాల మాఫీ

ప్రశ్న నెం.1137 (37)

సర్వశ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క మల్లు, మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 35.52 లక్షల మంది రైతులకు చెందిన పంట రుణాలను మాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్రంలో పంట రుణ మాఫీ నిమిత్తం రూ.26,400 కోట్లు అవసరమవుతాయన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఇప్పటివరకు కేవలం 5 శాతం రుణ మాఫీ మాత్రమే పూర్తయిన, 2019 నుండి ఏ ఒక్క రైతుకు చెందిన పంట రుణ మాఫీ చేయని విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ సి. నిరంజన్ రెడ్డి):– (అ) అవునండీ.

2014, పంట రుణ మాఫీ పథకం క్రింద 35,31,913 మంది రైతులకు పంట రుణాలను మాఫీ చేయడం జరిగింది.

2018 పంట రుణ మాఫీ పథకం క్రింద తేదీ నాటికి 5,42,609 మంది రైతుల పంట రుణాలను మాఫీ చేయడమయింది.

(ఆ) 2014, పంట రుణ మాఫీ పథకం క్రింద అర్హులైన రైతులకు చెందిన రూ.16,144.10 కోట్లను మాఫీ చేయడమయింది.

2018, పంట రుణ మాఫీ పథకం క్రింద అర్హులైన రైతులకు ప్రయోజనాన్ని చేకూర్చేందుకు రూ.21,556.64 కోట్లను లే–అవుట్‌గా అంచనా వేయడమయింది.

(ఇ) 2014, పంట రుణ మాఫీ పథకం క్రింద నూటికి నూరు శాతం పూర్తయింది.

2018, పంట రుణ మాఫీ పథకం క్రింద మొదటి దశ (రూ. 25,000 వరకు) నూటికి నూరు శాతం పూర్తయింది.

2018, పంట రుణ మాఫీ పథకం రెండవ దశ (రూ.50,000 వరకు) పంపిణీ పురోగతిలో వుంది.

11.30 ఉ. (ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొడెం వీరయ్య:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రుణమాఫీ గురించి చెప్పడం జరిగింది. నేను వారిని ఒకటే అడుగుతున్నాను. ప్రభుత్వం ఈసారి వ్యవసాయ శాఖకు రూ. 26,831కోట్లు మాత్రమే కేటాయించింది. రైతులందరికి రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రభుత్వం ఇవ్వడం జరుగుతున్నది. ఈ పథకాలకే దాదాపు ఇర్వై మూడు వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. అయినా లక్ష రూపాయలు లోపు రుణమాఫీ చేయడానికి దాదాపు రూ.20 కోట్లు కావాల్సి వస్తుంది. దానికి ఈ బడ్జెట్‌లో

రూ.6,285కోట్లు మాత్రమే కేటాయింపులు చేయడం జరిగింది. 2018వ సంవత్సరంలో రుణమాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినందున ఎప్పటిలోపు రుణమాఫీ చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను. ఇది ఫిబ్రవరి మాసం కాబట్టి మార్చి నెలలోనా, ఏప్రిల్ నెలలోనా ఎప్పటిలోపు చేస్తారో చెప్పాలి. రైతులందరూ వేచి చూస్తున్నారు. ఇది రైతులకు సంబంధించిన విషయం. మన ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్నాము కాబట్టి రైతులకు మేలు చేయాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. ఇప్పటి వరకు దాదాపు ఐదు లక్షల యాభై ఆరు వేల మందికి మాత్రమే రుణమాఫీ అయింది. ఇంకా దాదాపు ముప్పై ఒక్క లక్షల మందికి దాదాపు ఇరవై వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని సభ ద్వారా రైతాంగానికి తెలియజేస్తున్నాను. పాత లోన్లు క్లియర్ చేసుకోవడానికి బ్యాంకులకు వెళితే లక్ష రూపాయలు లోన్ ఉన్న వాళ్లందరికి కూడా దాదాపు ఇప్పటివరకు రూ.75,000లు ఆ లోన్‌ను రెన్యువల్ చేసుకునేందుకే ఖర్చు అయింది. దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తోంది. ప్రభుత్వం 2018వ సంవత్సరం నుండి రుణమాఫీని విడుతల వారీగా చేయడం జరుగుతున్నది. తక్షణమే ఈ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునే విధంగా రెండు, మూడు నెలల్లోనే రుణమాఫీ చేసే విధంగా మంత్రిగారు సభ ద్వారా రైతాంగానికి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ సి.నిరంజన్‌రెడ్డి :– అధ్యక్షా, చాలా స్పష్టంగా గతంలోనే ప్రకటించడం జరిగింది. నిన్న కూడా నేను వివరంగా సమాధానం చెప్పాను. మళ్లీ ఒకసారి పునరుద్ఘాటిస్తున్నాను. ఈ బడ్జెట్‌లో రుణమాఫీ కోసం రూ.6,285కోట్లు కేటాయించుకున్నాము. ఇప్పుడు కేటాయించుకున్న నిధులు సుమారు తొంభై వేల రూపాయల రుణం ఎవరైతే ఉన్నారో వాళ్లందరికి వర్తిసుంది. అంటే ముప్పై ఆరు వేల రూపాయల నుంచి తొంభై వేల రూపాయల దాక ఉన్న రుణం అంటే మ్యాగ్జిమమ్ ఫార్మర్స్ ఇందులో కవర్ అవుతారు. ఎంతమందికి చేరుతుంది, ఎంతమందికి మిగులుతుందని వారు పర్టికులర్‌గా ఫిగర్స్ అడుగుతున్నారు. తర్వాత వారికి రిటన్‌గా పంపిస్తాను. ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఈ బడ్జెట్‌లో పెట్టిన నిధులు ఏ రోజు నుంచి ఖర్చు అవుతాయి. ఎప్పటి నుంచి ఖర్చు అవుతాయనేది ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాతనే మళ్లీ కార్యక్రమాలు మొదలవుతాయి. ప్రభుత్వం కమిట్ అయినందున తప్పకుండా చేస్తుందని మనవి చేస్తున్నాను.

ప్రశ్న నెం.1087 (38)

రాష్ట్రంలో కోతుల బెడద

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎమ్మెల్యే:– గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో కోతులు పంటలకు నష్టం కలిగిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, కోతుల బెడద వల్ల జరిగిన నష్టపరిమాణం ఎంత;

(ఇ) కోతుల బెడదను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

అడవులు, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి) :– (అ) రాష్ట్రంలో కోతులు పంటలకు నష్టం కలుగచేస్తున్న కొన్ని సంఘటనలు తెలియవచ్చాయి.

(ఆ) 72,133 ఎకరాలు.

(ఇ) రాష్ట్రంలో కోతుల బెడదను నియంత్రించడానికి తెలంగాణ అటవీ శాఖ ఈ క్రింది చర్యలను చేపట్టింది.

(i) రూ. 148.51 లక్షల వ్యయంలో 2020–21 సంవత్సర కాలంలో నిర్మల్ సమీపంలోని చించోళి వద్ద కోతుల రక్షణ, పునరావాస కేంద్రాన్ని అటవీ శాఖ ఏర్పాటు చేసింది.

(ii) ప్రతి కంపార్టుమెంట్‌లో 50 కోతుల చొప్పున

ఒకేసారి 200 కోతులు ఉండేలా 4 కంపార్ట్‌మెంట్‌లతో ఈ కేంద్రంలో సౌకర్యాలు ఉన్నాయి.

(iii) గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థలు పట్టుకున్న కోతులను చించోళిలోని కేంద్రానికి తీసుకురావడమవుతుంది.

(iv) ఈ కేంద్రంలో, వయస్సు వచ్చిన మగ, ఆడ కోతులకు పశు వైద్యులు హెల్త్ చెకప్‌ను చేపట్టి స్టెరిలైజేషన్ చేస్తారు. ఆడ కోతులకు ల్యాప్రోస్కోపిక్ పరికరాన్ని ఉపయోగించడ మవుతుంది.

(v) సర్జరీ నుండి కోలుకున్న తర్వాత కోతులను జనావాసాల నుండి దూరంగా సుదూర అటవీ ప్రాంతంలో వదిలి వేయడమవుతుంది. పిన్న వయస్సుగల కోతులన్నింటిని కూడా వాటి తల్లిదండ్రులతోపాటుగా వదిలివేయడ మవుతుంది.

(vi) ఇప్పటివరకు, ఈ కేంద్రం 2204 కోతులను స్వీకరించింది. వీటిలో, 608 వయస్సు వచ్చిన మగకోతులు, 282 వయస్సు వచ్చిన ఆడ కోతులను స్టెరిలైజ్ చేయడమయింది.

(vii) ఇప్పటివరకు, ఆహారం, నీరు, పశువైద్య సంరక్షణ మున్నగువాటితో పాటు కోతుల సంరక్షణ కేంద్రం నిర్వహణ, పరిరక్షణపై రూ.28.20లక్షలను ఖర్చు చేయడమయింది.

(viii) అటవీ ప్రాంతాలలో తెలంగాణకు హరితహారం కార్యక్రమం క్రింద దేశీయ వన్య అటవీ పండ్ల చెట్లను నాటడాన్ని కూడా అటవీ శాఖ ప్రారంభించింది.

(ix) అటవీ పండ్ల చెట్లను నాటిన ప్రాంతాలలో కోతుల ఫుడ్‌కోర్టు అభివృద్ధి చేసే అంశం ఆధారంగా సదరు "మంకీ ఫుడ్ కోర్టు" ల క్రింద నీటి వనరులను కూడా కల్పించడమవు తున్నది. తద్వారా జనావాసాల నుండి అటవీ ప్రాంతాలకు కోతులను మరల్చడానికి దోహదపడుతుంది.

(x) నర్సరీలను పెంచుతూ, పెంచిన మొక్కలలో కనీసం 20శాతం పండ్ల చెట్లు ఉండేలా చూడాలి.

(xi) కోతులను పట్టుకొని, విడిచిపెట్టే అనుమతినిచ్చే ప్రక్రియను సదరు అనుమతిని జారీచేయడానికి ఫారెస్ట్ సర్కిళ్ల ప్రాంతీయ అధిపతులకు అధికారం కల్పించడం ద్వారా అటవీశాఖ అనుమతులను వికేంద్రీకరించింది. దరఖాస్తులు అందించినప్పుడు శాఖ తక్షణమే స్పందించేలా ఈ విధంగా చేయడమయింది.

(xii) వృత్తి రీత్యా కోతులను పట్టుకునే వారిని వినియోగించడంలో స్థానిక సంస్థలకు కూడా అటవీ శాఖ సహాయం చేస్తున్నది.

(xiii) ప్రధాన రహదారులలో, అటవీ ప్రాంతాల గుండా వెళ్లే ఇతర రోడ్లలో, దేవాలయాల సమీపాన కోతులకి ఆహారమివ్వరాదని ప్రజలని కోరుతూ అవగాహన సైన్ బోర్డులను ఏర్పాటు చేయడమయింది.

ప్రతి కంపార్టుమెంట్‌లో 50 కోతులను ఉంచుతూ వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ చేసి వాటి సంతానోత్పత్తిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. కోతులు అక్కడక్కడ పంటలను నష్టం చేస్తున్నాయని సభ్యులు చెప్పడం జరిగింది. నష్టపరిహారం చాలా మందికి ఇవ్వడం జరిగింది. అడవి పందులు, ఇతర వన్య మృగాలు నష్టం చేసిన దానికి నష్టపరిహారం ఇస్తున్నాము. మంకీ బైట్స్‌కి సంబంధించి ఆసుపత్రులలో మెడిసిన్స్ అందుబాటులో ఉంచడం జరుగుతుంది. దీని వల్ల ఇప్పటికే గతంలో కోతుల మీద గౌరవ ముఖ్యమంత్రిగారు అగ్రికల్చరల్ డిపార్టమెంట్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సబ్‌కమిటీ వేసి నిర్ణయం తీసుకున్నారు. నిరంజన్‌రెడ్డిగారు, నేను రెండు మూడు దఫాలు మాట్లాడాము. స్టెరిలైజేషన్ ఆపరేషన్ చేయడాన్ని మరింత విస్తరింపచేయాలి కనీసం ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క సెంటర్‌ను విస్తరింపచేసినట్లయితే కోతుల సంఖ్యను తగ్గించవచ్చు. ఎందుకంటే కోతులంటే హనుమాన్ దేవుడని ఒక సెంటిమెంట్ భావిస్తారు కాబట్టి ఈ సెంటిమెంట్‌ను దృష్టిలో పెట్టుకొని వాటిని ఎవ్వరూ చంపరు. భవిష్యత్తులో ఏ విధంగా వీటి బెడద తగ్గించి రైతులకు నష్టం

జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి :- అధ్యక్షా, కోతుల బెడద శాసనసభలో కూర్చోన్న శాసనసభ్యులందరికి ఉన్నది. తమరికి కూడా ఉన్నది. ఈ బెడదను తగ్గించడానికి నిర్మల్‌లో ఒక కేంద్రం పెట్టామని మంత్రిగారు చెప్పారు. ప్రతి నియోజక వర్గానికి ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే తప్ప దీన్ని నియంత్రించ లేము. ఇది ఒక రాష్ట్రానికి, ఒక ఊరికి మాత్రమే పరిమితం కాకుండా భారతదేశమంతటా ఈ సమస్య ఉన్నది. దీనికి ప్రత్యేకమైన చట్టం తెస్తే బాగుంటుందని అభిప్రాయపడు తున్నాను. ఇది సెంటిమెంట్ అని వారు చెప్పారు. సంతోషమే. వాస్తవంగా సెంటిమెంటే. ఆనాడు రాముని భార్య సీతను ఆంజనేయుడు తీసుకొచ్చి అనేక విధాలుగా సహాయం చేశాడనే సెంటిమెంట్ సమాజంలో ఉన్నది. మంచి చేసినా సమాజానికి అన్యాయం చేయడం నాశనం చేయడం సమాజాన్ని ఇబ్బంది పెట్టడం లాంటివి చేయకూడదు. రాష్ట్రంలో చెట్లను పెంచే కార్యక్రమం చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు రైతు పెట్టుబడి ఇస్తున్నందున ఎక్కడ కూడా ఖాళీగా గుట్టలు మిగలలేదు. మంచిగా దున్ని చదును చేసి నీళ్లు కరెంటు ఇచ్చి .....

మిస్టర్ స్పీకర్:– యాదగిరి రెడ్డిగారూ, ప్రశ్నను అడగండి.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:- కోతులను ఏ విధంగా కంట్రోల్ చేస్తారని అడుగుతున్నాను. కోతులన్నీ ఊర్లల్లోకి వచ్చేశాయి. రాత్రి పూట మంచిగ పడుకొని ప్రొద్దున లేవగానే మనం బ్రేక్‌ఫాస్ట్ తింటున్నట్లుగా వాటికి కూడా ఆకలి వేసి ఊర్లల్లోకి వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్:– హైదరాబాద్‌కు కూడా వచ్చాయి.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి :- హైదరాబాద్‌లో కూడా ఉన్నాయి. 119 నియోజకవర్గాల్లో 5,6 నియోజకవర్గాల్లో అది కూడా టౌన్లలో తప్ప మిగతా అంతటా ఈ కోతులు ఉన్నాయి. ఇళ్లకి గొళ్లెం పెట్టుకోకపోతే లోపలికి వచ్చి పిల్లలను కరుస్తున్నాయి. ఈ బెడదను తగ్గించడానికి ఒక్క నియోజక వర్గంలో కేంద్రం పెడితే సరిపోదు, ప్రతి నియోజకవర్గానికి ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే తప్ప దీన్ని నియంత్రించలేము. దీనికి సంబంధించి పార్లమెంట్‌లో చట్టం తెచ్చే ప్రయత్నం చేయాలి. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించాలి. ఇలాంటి మంచి పనులు వాళ్లు చేయరు. రాష్ట్రాలను కూల్చమంటే కూలుస్తారు. ఒక మంచి పని కోసం పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకొనిరారు. నరేగా లేబర్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయమంటే అది చేయరు. రాష్ట్రాలకు, దేశానికి పనికి వచ్చే పని ఒక్కటి కూడా చేయరు. కంటోన్మెంట్ బొల్లారం నుండి వెళ్లే రోడ్డు ఇరుగ్గా ఉండి చాలా ఇబ్బందికరంగా ఉన్నది.

11.40 ఉ. ఆ రోడ్డును వెడల్పు చేసేందుకు గాను రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడుగుతున్నది. రోడ్లు వెడల్పు చేయడానికి ఒక్కదానికి కూడా నిధులు ఇవ్వరు. అట్లనే ఇరుకునబడి చావండి మేము ఇవ్వము అంటారు. మన అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలి, పార్లమెంటులో కూడా దీనిపై చట్టం తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేయాలి. అలా చేస్తేనే ఇది సాధ్యమవుతుంది.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి :– గౌరవ శాసన సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గారు కోతుల గురించి చాలా సుదీర్ఘంగా చెప్పడం జరిగింది. వారు చెప్పిన చింఛోళిలో ఉన్న కేంద్రం ఒక్కటే సరిపోదు అన్ని జిల్లా కేంద్రాలకు ఇది విస్తరింపజేసి ఈ కోతుల సంతానోత్పత్తిని తగ్గిస్తే తప్ప, మనం సెంటిమెంట్‌గా భావించే దీనికి సంబంధించి గతంలో కూడా సబ్‌కమిటీలో ఎన్నో దఫాలుగా చర్చలు జరిగాయి. రేపు భవిష్యత్తులో వ్యవసాయ శాఖ మరియు అటవీ శాఖ ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి మీరన్నట్లు రాబోయే రోజుల్లో ఈ యొక్క ప్రతిపాదనను ఎక్కువ జిల్లాలకు స్టెరిలైజేషన్ చేసే సంస్థలను మనం ఇంకా పెంచుకుంటే ఈ యొక్క ఉత్పత్తిని తగ్గించడానికి అవకాశముంటుంది. తప్పకుండా ఈ నివేదికలు ప్రభుత్వానికి సమర్పించి కోతుల బెడదను తగ్గించే కార్యక్రమాన్ని తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్:– వెనుకటికి కోతులున్న దగ్గర కొండెంగలు వదిలి పెడుతుండేది. కొండెంగలు, కోతులు దోస్తులై పోయాయి.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి :– మీరన్నట్లు కొండెంగలను తీసుకువచ్చి కోతుల దగ్గర వదిలిపెడితే కోతులు కూడా ఆ కొండెంగలను భయపెట్టిస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్ :– ప్రశ్న నెం.1102

తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యత

ప్రశ్న నెం.1102(39)

డా. ఆనంద్ మెతుకు, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత అక్షరాస్యత రేటు ఎంత;

(ఆ) ఇందుకు సంబంధించి జిల్లా వారీ వివరాలేమిటి;

(ఇ) రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యత రేటును సాధించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఈ) ఇందుకు సంబంధించి ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత?

గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి) :– (అ) 2011, జనగణన ప్రకారం అక్షరాస్యత రేట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	కేటగిరి	అక్షరాస్యత రేటు
1.	పురుషులు	75.04
2.	మహిళలు	57.99
3.	**మొత్తం**	**66.54**

(ఆ) జిల్లా వారీ వివరాలు అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

జిల్లావారీ అక్షరాస్యత రేట్లు

వరుస సంఖ్య	జిల్లా పేరు	అక్షరాస్యత రేటు		
		మొత్తం	పురుషులు	మహిళలు
1	హైదరాబాదు	83.25	86.99	79.35
2	మేడ్చల్	82.48	87.43	77.31
3	వరంగల్ (పట్టణ)	76.17	84.40	67.98
4	రంగారెడ్డి	71.88	78.87	64.55
5	కరీంనగర్	69.16	77.94	60.38
6	భద్రాద్రి	66.40	73.56	59.33
7	ఖమ్మం	65.95	73.69	58.31
8	యాదాద్రి	65.24	75.51	54.76
9	పెద్దపల్లి	65.52	73.68	57.36
10	మంచిర్యాల	64.35	72.96	55.59
11	నిజామాబాద్	64.25	74.08	54.95
12	సూర్యాపేట	64.11	73.39	54.85
13	సంగారెడ్డి	64.08	73.02	54.84
14	నల్గొండ	63.75	73.90	53.46
15	ఆదిలాబాదు	63.46	73.48	53.40
16	రాజన్న	62.71	73.47	52.17
17	సిద్దిపేట్	61.61	72.30	51.08
18	జనగాం	61.60	71.38	51.86
19	వరంగల్ (గ్రామీణ)	61.26	71.90	50.67
20	ములుగు	62.26	71.95	52.77
21	మహబూబ్‌నగర్	60.97	70.67	51.22
22	జగిత్యాల	60.26	70.60	50.38
23	భూపాలపల్లి	58.97	68.72	49.35
24	వికారాబాద్	57.91	67.58	48.32
25	నిర్మల్	57.77	69.03	47.14
26	మహబూబాబాద్	57.13	66.52	47.81
27	కె. భీం	56.72	65.99	47.50
28	కామారెడ్డి	56.51	67.37	46.13
29	మెదక్	56.12	67.51	45.15
30	వనపర్తి	55.67	65.73	45.27
31	నాగర్‌కర్నూల్	54.38	64.85	43.64
32	నారాయణ్‌పేట్	49.93	60.32	39.72
33	జోగులాంబ	49.87	60.05	39.48
	వెరశి మొత్తం	66.54	75.04	57.99

(ఇ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరుసగా 60 శాతం, 40 శాతం వాటాలతో 2022-2027, నూతన అక్షరాస్యత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

(ఈ) కేంద్ర ప్రభుత్వ ఆర్థిక నియమాల ప్రకారం, ప్రతిపాదన ఎన్ఐఎల్పిలో కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతంగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతంగా ఉంటుంది.

కేంద్ర ప్రభుత్వ వాటా	:	రూ.5.13 కోట్లు
రాష్ట్ర ప్రభుత్వ వాటా	:	రూ.3.42 కోట్లు
మొత్తం	:	రూ.8.54 కోట్లు

డా. మెతుకు ఆనంద్ :– ధన్యవాదాలు అధ్యక్షా. కరోన తర్వాత అన్ని రంగాలు కుదేలైనప్పటికీ విద్యారంగం చాలా ఇబ్బందికర పరిస్థితిలో పడింది. కేసీఆర్ సార్ కూడా ఎన్నో సందర్భాల్లో చెప్పడం జరిగింది. మనం ఈ అక్షరాస్యత మీద దృష్టి పెట్టాలనే ఉద్దేశ్యంతో ఎన్నో పథకాలను తీసుకు వస్తున్నారు, రెసిడెన్షియల్ స్కూల్స్‌ను పెడుతున్నారు. నా క్వశ్చన్ ఏందంటే, మన రాష్ట్రంలో మహిళా అక్షరాస్యత గురించి ఏమైనా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నామా? అలాగే కేంద్ర ప్రభుత్వం మంచి మంచి పేర్లు పెట్టిన 'బేటి బచావో – బేటి పడావో' అనే నినాదంతో ఎన్నో పథకాలను తీసుకువచ్చింది. ఆ పథకం క్రింద ఇప్పటి వరకు మన రాష్ట్రంలో కేంద్రం ఎన్ని నిధులిచ్చి ఈ మహిళా అక్షరాస్యత గురించి పాటు పడిందనేది ఒకటి.

రెండవది – డ్రాప్ అవుట్స్‌కి సంబంధించి ముఖ్యంగా మారుమూల తండాలలో కావచ్చు, ఇంకా కుగ్రామాలలో కావచ్చు ఎవరైన పిల్లలు డ్రాప్ అవుట్స్ అవుతూ ఉంటే ముఖ్యంగా అమ్మాయిలు డ్రాప్ అవుట్స్ అవుతుంటే మనం ప్రత్యేకమైన చర్యలేమైనా తీసుకుంటున్నామా? నా చిన్నప్పుడు నేను పొద్దున పూట స్కూల్‌కి వెళ్లేది రాత్రి పూట పెద్ద మనుషులను కూర్చోబెట్టి చదివించేది. అట్లా వయోజన విద్యకు సంబంధించిన చర్యలు మనం ఏమైనా ప్రత్యేకంగా తీసుకుంటున్నామా? అలాగే ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యకు సంబంధించిన మన చర్యలేంటి? అయితే అక్షరాస్యతను సాధించాలంటే ఒక ప్రభుత్వమో లేకపోతే టీచర్లు అనుకుంటే కాదు కాబట్టి కమ్యూనిటీని ఇన్వాల్వ్ చేస్తే బాగుంటుంది. ఉదాహరణకు ఇప్పుడు స్కూల్ మేనేజ్‌మెంట్ ఛైర్మన్ అని పెట్టుకుంటున్నాం. అట్లాగే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, డ్వాక్రా గ్రూప్స్ ఉంటాయి కాబట్టి వీటిని వాటిలో ఇన్వాల్వ్ చేస్తే బాగుంటుంది. ఏ గ్రామానికి ఆ గ్రామాన్ని అక్షరాస్యతను తీస్తే దాన్ని ఏ విధంగా పెంచవచ్చు అనేది చేస్తాం. మనం ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్ అంగన్‌వాడీకి అనుసంధానం చేశాం కాబట్టి ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్‌కు ఒక సపరేట్ సిస్టం పెట్టి చేస్తే మనం అక్షరాస్యతను పెంచడానికి అవకాశముంటుంది.

మా వికారాబాద్‌కి సంబంధించి నేను గతంలో కూడా అడగడం జరిగింది. దారూర్ మండలంలో జూనియర్ కాలేజీ ఒకటి కావాలి, కేజీబివిని అప్‌గ్రేడ్ చేసిన పర్వాలేదు. అట్లాగే వికారాబాద్ పట్టణంలో మైనారిటీకి సంబంధించిన మహిళా డిగ్రీ కాలేజీ కావాలి, మహిళా జూనియర్ కాలేజీకి బిల్డింగ్ కావాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను, ధన్యవాదాలు.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :– అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించిన అంశం, అక్షరాస్యత గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 1980 సంవత్సరం నుంచి ఇప్పటికీ ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి, మన దగ్గర కూడా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. మరొక్కసారి కొత్త కార్యక్రమాన్ని తీసుకొని మరొక్క 5 సంవత్సరాల కోసం ప్రపోజల్ పెట్టి ఉన్నారు. వచ్చే 5 సంవత్సరాలలో అక్షరాస్యత రేటు సాధించాలనే ఉద్దేశ్యంతో ఒక ప్రపోజల్ పెట్టి ఉన్నారు. అంతకన్నా ముందు గౌరవ ముఖ్యమంత్రిగారు 2019 సంవత్సరంలో 'Each One Teach One' అనే కార్యక్రమాన్ని ప్రకటించడం జరిగింది. అదేకాకుండా కమ్యూనిటీ ఇన్వాల్వ్‌మెంట్ ఉండాలనే దాంట్లో భాగంగా ముఖ్యంగా మా స్కూల్ విద్యాశాఖ తరపున స్కూల్లో

ఉన్న విద్యార్థుల పేరెంట్స్‌కు గాని, వాళ్ల గ్రాండ్ పేరెంట్స్‌కు విద్యనందించాలని ఒక పైలెట్ ప్రాజెక్టు క్రింద 2019 సంవత్సరంలో స్టార్ట్ చేశాం. కొంతవరకు ప్రయత్నం చేసినదాంట్లో 1779 స్కూళ్ల నుండి 1.38 లక్షల విద్యార్థులు 1.64 లక్షల నిరక్షరాస్యులైన వారి పెద్దలకు, వాళ్ల తాతలకు గాని, వారి అవ్వలకు గాని, వాళ్ల తల్లిదండ్రులకు దాంట్లో నేర్పించే విధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాని ఆ సమయంలో కరోన రావడం వల్ల కొంత బ్రేక్ అవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు చెబుతూనే ఉంటారు. సమాజంలోని అందరం బాధ్యతగా తీసుకోవలసిన అవసరముంది. నిరక్ష్యరాసులంటే కేవలం విద్యార్థులు అనే విధంగా కాకుండా వారి పెద్దలందరికీ విద్యనందించాలనే ఉద్దేశ్యంతో తప్పకుండా మరొక్కసారి ఆ కార్యక్రమాన్ని తీసుకునే ప్రయత్నం చేద్దామని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. దీన్ని తీసుకోవాల్సిన అవసరముంది. ఇటు విద్యార్థులను, అటు ఐకెపి గ్రూపులను కూడా ఇన్వాల్వ్ చేసి ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని చేస్తే తప్పకుండా సక్సెస్ అవుతాం. ఆ దిశగా అడుగులు వేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మైనారిటీలకు సంబంధించి మహిళా డిగ్రీ కాలేజీ గురించి ప్రస్తావించారు. పోయిన సంవత్సరమే గౌరవ ముఖ్యమంత్రి గారు వికారాబాద్ జిల్లాకి రెండు డిగ్రీ కాలేజీలు ఇచ్చారు. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా నా ధన్యవాదాలు. దాంట్లో వికారాబాద్‌కు ఒకటి, పరిగికి ఒకటి ఇచ్చారు. దాంట్లో స్ట్రెంత్‌ని బట్టి ఇంకో డిగ్రీ కాలేజీ ఇవ్వాలా, వద్దా అనేది ఆలోచించాల్సి ఉంటుంది. దారూర్‌కి సంబంధించి కస్తూర్బా గురుకుల పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని అడుగుతున్నారు. అది ప్రతిపాదనలో ఉంది. తప్పకుండా అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుంది. డ్రాప్ అవుట్స్ గురించి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటాం. ప్రతి సంవత్సరం కూడా మనం బడి బాట అనే కార్యక్రమం ద్వారా పిల్లలను స్కూళ్లో జాయిన్ చేసే ప్రయత్నం చేస్తుంటాం. ఎక్కడైనా డ్రాప్ అవుట్స్ అవుతున్న చోట పిల్లలను తీసుకువచ్చి 6వ తరగతి నుండి మన కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో చేర్పించే విధంగా ప్రయత్నం జరుగుతోంది. దీంతోపాటు ప్రైమరీ స్కూల్స్ అంగన్ వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేస్తే ఎట్లా ఉంటుందని ఆలోచిస్తున్నాం. తప్పకుండా ఆలోచించడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్న నెం.1180

బోథ్ మండల కేంద్రంలో నూతన అగ్నిమాపక కేంద్రం

ప్రశ్న నెం.1180(40)

శ్రీ బాపూరావు రాథోడ్, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని ప్రస్తుత ఫైర్ స్టేషన్ల సంఖ్య ఎంత;

(ఆ) బోథ్ మండల ప్రధాన కార్యస్థానంలో కొత్త ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఇ) అయితే, ఎప్పటిలోగా ఏర్పాటు చేయడమవుతుంది?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (మహ్మద్ మహమూద్ అలీ):- (అ) 136.

(ఆ) అవునండీ.

(ఇ) బోథ్ మండల ప్రధాన కార్యస్థానంలో కొత్త ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

శ్రీ బాపూరావు రాథోడ్:- ధన్యవాదాలు అధ్యక్షా. బోథ్ నియోజకవర్గంలో 9 మండలాలున్నాయి. దాదాపు అన్ని గూడెంలు, తండాలు, గ్రామాలున్న ప్రాంతం అది. కాబట్టి బోథ్‌లోని 3 మండలాల్లో 12 నుంచి 13 జిన్నింగ్ ఫ్యాక్టరీలు కూడా ఉన్నాయి. అప్పుడప్పుడు అక్కడ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పుడు చాలా ఇబ్బందవుతోంది. కాబట్టి రాష్ట్రంలోని ప్రస్తుత ఫైర్ స్టేషన్ల సంఖ్య ఎంత? బోథ్ మండల

ప్రధాన కార్యస్థానంలో కొత్త ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా? అయితే ఎప్పటిలోగా ఏర్పాటవుతుందో తెలుపాలని మీద్వారా మంత్రి గారిని

جناب سید احمد پاشاہ قادری(JANAB SYED AHMED PASHA QUADRI): اسپیکر صاحب! محکمہ فائر کے تعلق سے میں کہنا چاہتا ہوں کہ پورے شہر میں فائر اسٹیشنس کا بہترین انتظام ہے لیکن ساؤتھ زون میں تھوڑا سروے کرنے کی ضرورت ہے۔ وہاں بعض مقامات پر فائر اسٹیشنس کی قلت ہے۔ خصوصاً حلقہ اسمبلی یاقوت پورہ میں بھی فائر اسٹیشن کے لئے ایک تجویز دی گئی تھی۔ اس کو بھی روبہ عمل میں لانے کے لئے میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرنا چاہتا ہوں۔ ایک اور اہم بات ہوم ڈپارٹمنٹ سے متعلق ہے۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ پچھلے چار پانچ مہینوں سے پولیس کی جانب سے غریب ومحنت کش لوگوں کو جیلوں کو بھیجا جارہا ہے۔ رات میں دیر تک دکان اور ہوٹل کھلی رکھے تو جیل کو بھیج دے رہے ہیں۔ ایسے ہی گاڑیوں کے چالانات نہ بھرے تو جیل کو بھیج دے رہے ہیں۔ سات آٹھ سال پہلے بھی یہی حرکت کی جارہی تھی۔ جب میں نے ہاؤز میں توجہ دلائی تھی تو سی ایم صاحب نے ہاؤز میں کھڑے ہوکر کہا تھا کہ لوگوں کو ان چیزوں کے لئے جیل کو نہیں بھیجا جائے گا، یہ غلط طریقہ ہے اور جیل اس مسئلہ کا حل نہیں ہے۔ ان لوگوں کو جرمانے کرنا چاہئے، ان کو وارننگ دینا چاہئے اور ان کی کونسلنگ کی جانی چاہئے۔ لیکن اس کے باوجود حیدرآباد میں پچھلے چھ مہینوں سے غریب محنت کش لوگوں کو جیلوں میں بھیج کر ان کی زندگی کو داغ دار بنایا جارہا ہے اور ان کے خاندان میں ان کو متاثر کیا جارہا ہے۔ میں حکومت سے یہ مطالبہ کرنا چاہتا ہوں کہ پچھلے پانچ چھ مہینوں میں مجلس کی جانب سے متعدد مرتبہ تمام ایم ایل ایز نے جاکر نمائندگی کی کہ لوگوں کو ان چیزوں کے لئے جیلوں کو بھیجنے کا سلسلہ بند کردیجئے۔ ایک شخص اپنے روزگار کے لئے فٹ پاتھ پر بیٹھا ہوا ہے، آپ بغیر کسی جرم کے اس کو جیل کیسے بھیج سکتے ہیں؟ ایک شخص رات میں دیر تک اپنا کاروبار کھول کر بیٹھا ہے، آپ اس پر کتنا بھی جرمانہ کیجئے، لیکن اس کو جیل بھیجنا اس مسئلہ کا حل نہیں ہے۔ آج ہندوستان کی ہر جیل میں ہمارے بے قصور لوگ بڑی تعداد میں محروس ہیں۔ پورے تلنگانہ میں حیدرآباد ہی میں ایسا کیوں ہو رہا ہے؟ آپ حیدرآباد میں ایسا کیوں کررہے ہیں؟ رات دیر تک اگر ہوٹل کھلی رہے تو ان کے فوٹوز لے کر انہیں جیل کو بھیجا جارہا ہے۔ غریب لوگ جو فٹ پاتھ پر کاروبار کررہے ہیں، ان کے ساتھ ایسا کیا جارہا ہے، کسی مالدار کے ساتھ ایسی حرکت نہیں کی جاتی ہے۔ میں پھر ایک مرتبہ کہنا چاہتا ہوں کہ سی ایم صاحب نے بہ ذاتِ خود اعلان کیا تھا کہ ایسے لوگوں کو جیل کو نہیں بھیجنا چاہئے۔ میں آج سی ایم صاحب اور حکومت سے درخواست کرنا چاہتا ہوں کہ آپ پولیس کو اس بات کا پابند کریں کہ وہ ایسے لوگوں کو جیلوں کو نہ بھیج اور ان کو اپنا کاروبار کرنے دیجئے۔ ایک شخص اپنی بائک اور کار کا چالان بھرنے جارہا ہے، اس کو جیل کو بھیج دے رہے ہیں۔ یہ سلسلہ ختم ہونا چاہئے تا کہ ایک غریب ومحنت کش آدمی سکون سے اپنا روزگار حاصل کرسکے اور اچھی طرح سے زندگی گزار سکے۔ اس پر حکومت کو توجہ کرنی چاہئے۔ شکریہ۔

جناب محمد محمود علی (JANAB MOHAMMED MAHMOOD ALI): اسپیکر صاحب! 2014ء سے پہلے تلنگانہ میں صرف 94 فائر اسٹیشنس تھے۔ ہمارے محترم سی ایم صاحب اس میں مسلسل اضافہ کرتے رہے اور جملہ 43 نئے فائر اسٹیشنس کی منظوری دی۔ سی ایم صاحب کا یہی مقصد ہے کہ ہر اسمبلی حلقہ میں ایک فائر اسٹیشن ہونا چاہئے۔ اس کے لئے ہمارے بوتھ، عادل آباد کے ایم ایل اے جناب باپوراؤ راٹھوڑ صاحب نے اس سے پہلے مجھے بھی اور سی ایم صاحب کو بھی درخواست دی تھی۔ وہاں پر بوتھ، عادل آباد میں آگ پر قابو پانے کے لئے سروے نمبر 262 میں کلکٹر عادل آباد کے ذریعہ بیس گنٹہ زمین کا ہم advance posession لے چکے ہیں اور جتنا جلد ہوسکے اس کو شروع کیا جائے گا۔

ہمارے سینئر ایم ایل اے جناب احمد پاشاہ قادری صاحب نے کہا کہ ٹرافک چالانات نہ بھرنے کی وجہ سے لوگوں کو جیل کو بھیجا جا رہا ہے۔ ٹرافک چالانات اور فٹ پاتھ پر کاروبار کرنے کی وجہ سے لوگوں کو جیل کو نہیں بھیجا جارہا ہے۔ یہ بات صحیح ہے کہ انسان کے لئے سب سے اہم چیز اس کا پیٹ ہوتا ہے۔ پیٹ کے لئے انسان جیتا ہے۔ ہم ضرور ڈی جی پی صاحب کو بلا کر بات کریں گے کہ وہ کسی بھی کاروبار کرنے والے کو جیل کو نہ بھیجیں۔ اگر کاروبار کرنے والے سارے فٹ پاتھس پر قبضہ کرلیں تو لوگ کیسے چلیں گے؟ اس کا انتظام کرنے کے لئے اکبرالدین اویسی صاحب سے بھی کئی مرتبہ میٹنگ ہوئی ہے۔ سالار جنگ میوزیم کے سامنے موسی ندی پر برج ڈالنے کی بات کہی گئی ہے تا کہ وہ لوگ کسی اچھی جگہ پر رہ کر کاروبار کرسکیں۔ ہم ضرور اس کے لئے کوشش کریں گے کہ آئندہ بھی کسی کو جیل کو نہ بھیجا جائے۔ محکمہ پولیس کو اس کی ہدایت دی جائے گی۔ مگر میں ہمارے ایم ایل اے صاحب سے بھی کہنا چاہتا ہوں کہ آج سڑکوں پر ٹرافک کا بڑا مسئلہ ہے۔ آپ کوشش کیجئے کہ لوگ ایسی جگہ کاروبار کریں جس سے فٹ پاتھ پر چلنے والوں کو کوئی تکلیف نہ ہو۔ یہ سب کے لئے بہتر ہوگا۔ آپ نے جو بات کہی ہے، ہم اس پر ضرور غور کرتے ہوئے سخت سے سخت ایکشن لیں گے مگر لوگوں کو جیل کو نہیں بھیجا جائے گا۔ میں اس کا وعدہ کرتا ہوں۔ شکریہ۔

11.50 ఉ. **MR.SPEAKER**:- Question Hour is over. The Paper included in the Agenda is deemed to have been laid on the Table of the House.

PAPER LAID ON THE TABLE:

"A Copy in each of the following Regulations of the Telangana State Electricity Regulatory Commission, as required under Section 82 of the Electricity Act, 2003:

Sl.No.	Regulation No.	Regulation Title	Date of Publication in Telangana State Gazette
1.	8 of 2022	TSERC (Method of Recruitment and Conditions of Service of Officers and Staff) Second Amendment Regulation, 2022	05.09.2022
2.	1 of 2023	TSERC (Terms and Conditions for Determination of Tariff for Wheeling and Retail Sale of Electricity) Third Amendment Regulation, 2023.	20.01.2023

MR.SPEAKER:- I request the Minister for Energy to move the Motion on behalf of Minister for Legislative Affairs.

SRI G.JAGADISH REDDY (HON'BLE MINISTER FOR ENERGY):- Speaker Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect one Member of the House to serve on the Committee on Estimates to fill one casual vacancy in the manner required under Rule 196 (3) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

MR.SPEAKER:- Motion moved.

ANNOUNCEMENT

MR.SPEAKER:- In accordance with the practice for Conduct of Elections, to fill up casual vacancy in the Committee on Estimates, according to the Principle of Proportional Representation by means of single transferable vote, I fix the following programme:

1. Last date for filing of Nominations : Upto 1.00 PM on 12.02.2023
2. Date of Scrutiny of Nominations : At 1.30 PM on 2.02.2023
3. Last date for withdrawal of Candidatures : Upto 2.00 PM on 12.02.2023
4. Date on which a poll shall if necessary, be held : Between 2.30 PM and 3.00 PM

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:– శ్రీ ఎం.రఘునందన్ రావు గారు రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి చర్చించాలని ఇచ్చిన ప్రతిపాదన తిరస్కరించడమైనది. Now Tea break.

(The House then Adjourned at 11.57 A.M. for Tea break)

12.30 మ. (The House Re-assembled at 12.35 p.m.)

(Hon'ble Speaker in the Chair)

THE TELANGANA APPROPRIATION BILL, 2023 (L.A. BILL No. 4 OF 2023)

MR. SPEAKER:- I now request the Minister for Finance to move the Motion for introducing the Telangana Appropriation Bill No. 2023.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE):- I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2023 (L.A. Bill No. 4 of 2023)

MR. SPEAKER:- The question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2023 (L.A. Bill No. 4 of 2023)

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER:- I now request the Minister for Finance to move the Motion for taking into Consideration the Telangana Appropriation (No.2) Bill 2023.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE):- I beg to move:

"That the Telangana Appropriation Bill, 2023 (L.A. Bill No. 4 of 2023) be taken into Consideration".

MR. SPEAKER:- Motion moved.

THE TELANGANA APPROPRIATION (NO.2) BILL, 2023 (L.A. BILL No.5 OF 2023)

MR. SPEAKER:- I now request the Minister for Finance to move the Motion for introducing the Telangana Appropriation Bill No. 2023.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE):- I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2023 (L.A. Bill No. 5 of 2023)

MR. SPEAKER:-The question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2023 (L.A. Bill No. 5 of 2023)

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER:- I now request the Minister for Finance to move the Motion for taking into Consideration the Telangana Appropriation (No.2) Bill 2023.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE):- I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2023 (L.A. Bill No. 5 of 2023) be taken into Consideration".

MR. SPEAKER:- Motion moved. Now, discussion on the Bill.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి (భూపాలపల్లి):- అధ్యక్షా, తెలంగాణ అప్రాప్రియేషన్ బిల్లుపైన మాట్లాడే అవకాశం కలిగించినందుకు సభా నాయకులు, ప్రజా నాయకుడు, రాష్ట్ర సంక్షేమం గురించి నిరంతరం ఆలోచించే గొప్ప మనస్సు గల నాయకుడు శ్రీ చంద్రశేఖర్ రావు గారికి, తమరికి, ఈ సభలో బిల్లును ప్రవేశపెట్టిన హరీష్‌రావు గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ రోజు భారతదేశమంతా తెలంగాణవైపు చూసే విధంగా గొప్ప బిల్లును ఈ శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో ఉండే అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా వ్యవసాయాన్ని నమ్ముకొని వ్యవసాయం చేసే రైతులు గానీ, ఎవరూ దిక్కులేనటువంటి పరిస్థితులలో పెద్ద దిక్కుగా సంక్షేమ ఫలాలు పొందుతున్న ప్రజలు గానీ, ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు కూడా ఒక సంతోషకరమైన ఫీల్ గుడ్ ఫ్యాక్టర్‌లో ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన అనతి కాలంలోనే ఎంతో పురోగతిని సాధించి ముందుకు పోతున్న సందర్భాన్ని గుర్తుచేస్తున్నాను.

12.40 మ. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఏ రకమైన పునాదులు ఈ తెలంగాణ రాష్ట్రంలో పడాలనేది ఆలోచన చేసి వారి ఆలోచనంతా పక్క దేశాలైన సింగపూర్, చైనా మరియు మిగతా దేశాలతో పోల్చుకుంటూ అక్కడ వనరులు లేని ప్రాంతాలే అంత గొప్పగా అభివృద్ధి చెందినప్పుడు ఇన్ని వనరులున్న ఈ తెలంగాణ ప్రాంతం ఎందుకు అభివృద్ధి చెందకూడదని ఆలోచన చేసి, అధ్యయనం చేసి వేసిన పునాదుల మీదనే ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో పురోగతిని సాధించింది. తెలంగాణ రాష్ట్రం యొక్క అభివృద్ధి, సంక్షేమాన్ని చూసినట్లైతే భారతదేశాన్ని పరిపాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయ సహకారాలు కొత్త రాష్ట్రానికి ఏ స్థాయిలోనైతే అందించాలో ఆ స్థాయిలో

అందించకపోయినా, అనేక విషయాలలో వివక్ష చూపెట్టినా మనకు ఉన్నటువంటి వనరులతో తెలంగాణ రాష్ట్రం ఎంతో పురోగతి సాధించి ముందుకు పోతున్నది. అందులో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు నిత్యం కరువులతో, నిత్యం కరెంటు కోతలతో, తాగడానికి నీళ్లు లేని పరిస్థితులలో ఖాళీ బిందెల ప్రదర్శనలతో సభకు వచ్చిన సందర్భాలెన్నో గతంలో చూశాము. కాని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మన పక్కనే ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నీళ్లను తెలంగాణ పంట పొలాలకు అందించాలని ఒక గొప్ప ఆలోచనచేసి ఆ ఆలోచనకు అనుగుణంగా ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి ఇదే శాసనసభలో ముఖ్యమంత్రిగారు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేసి ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తెలంగాణ రాష్ట్రం స్థితిగతులు ఏ రకంగా మారబోతున్నాయని చెప్పినప్పుడు ఆనాడు ప్రతిపక్షంలోని పార్టీలు అవహేళన చేయడమే కాకుండా అనేక మంది ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి చనిపోయిన వ్యక్తుల పేర్లమీద కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేసినా మొక్కవోని ధైర్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు కాళేశ్వరం ప్రాజెక్టును కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలో పూర్తిచేసి ఆ ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో వ్యవసాయ రంగానికి, తాగునీటి రంగానికి, పారిశ్రామిక అవసరాలకు నీటిని అందించడం వలన కేవలం అతి తక్కువ సమయంలోనే తెలంగాణ రాష్ట్రం స్వయం సమృద్ధితో నీటిని కలిగిన రాష్ట్రాల జాబితాలో చేరింది. దానివల్ల వ్యవసాయ రంగంలో ఉండే రైతులకు ఈరోజు ఒక మనోధైర్యం వచ్చినందున తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఆహార ఉత్పత్తులు చేసి భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు ఆహారాన్ని ఉత్పత్తి చేసి ఎంతో మందికి అన్నం పెట్టే అన్నపూర్ణ రాష్ట్రంగా అవతరించిందని చెప్పడానికి నేనెంతో గర్వపడుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సమైక్య రాష్ట్రంలో విద్యుత్తు అవసరాల కోసం ఆనాడు కేవలం మూడు, నాలుగు గంటలు రెండు దఫాలుగా కరెంటును ఇస్తే కూడా చాలీచాలని కరెంటుతో ఫెయిలైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఫెయిలైన మోటర్లతో రైతులంతా దిగాలుగా ఉన్న పరిస్థితి నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజులకే ఈరోజు 24 గంటల నాణ్యమైన విద్యుత్తును రైతాంగానికి అందించడం వల్ల రాష్ట్ర రైతాంగమంతా ఒక రకమైన ఆత్మ విశ్వాసంతో, ధైర్యంతో ఉండగల్గుతున్నారు. ఈ రకంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారు, ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగు పడాలంటే ఏం చేస్తే బాగుంటుందని ఒక గొప్ప ఆలోచన చేసి వ్యవసాయ రంగం మీద ఇంత పెద్ద మొత్తంలో కరెంటు ఇవ్వడం చూశాము.

భారతదేశంలో అనేకమంది రైతు నాయకులం అని చెప్పుకునే వాళ్లను మనం చూశాము. ఆ రోజుల్లో చౌదరి చరణ్‌సింగ్, మహేంద్రసింగ్ శిఖాయత్ వంటి వారెందరో రైతు నాయకులు రైతులకు ఏం చేస్తే వారి జీవన ప్రమాణాలు మెరుగై, వారి ఆదాయం రెట్టింపు అవుతుందని చెప్పిన సందర్భాలను చూశాము. కానీ ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక రైతు నాయకుడిగా నిజమైన రైతుల కష్టాలు తెలిసిన ఒక గొప్ప వ్యక్తిగా ఆలోచన చేయగలిగారు కాబట్టే ఈరోజు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని ఒక గొప్ప ఆలోచన మన ముఖ్యమంత్రిగారు చేసి రైతులకు ఒక కాన్ఫిడెన్స్ ఇవ్వడంతోబాటు వారికి పెట్టుబడి సహాయం కింద ప్రతి ఎకరానికి పది వేల రూపాయలు రైతుబంధు పథకం కింద సహాయం చేయడమంటే ఇది సామాన్య విషయం కాదు. ఎన్నికల ముందు నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రైతుబంధు పథకాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తానని చెబుతున్నది, ఇది సాధ్యమయ్యే పనేనా అనే అనుమానం నాకు కూడా కలిగింది. కానీ అయిదు సంవత్సరాల తరువాత కూడా ఈరోజు ఈ రాష్ట్రంలోని రైతులకు కేసీఆర్ గారు చెప్పిన మాట ప్రకారం వారి కంఠంలో ప్రాణమున్నంత వరకు రైతులకు రైతుబంధు ఆగదు, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాదని చెప్పిన గొప్ప విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అంతే కాకుండా మేం ప్రజా జీవితంలో ఉన్నాము. ఎక్కడైనా, ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు ఎవరైనా రైతుకు ఇబ్బంది వచ్చి ఆ రైతు మరణించాడంటే గతంలో మేమందరం కేవలం సానుభూతి మాత్రమే ప్రకటించేది లేదంటే నాలుగైదు వేల రూపాయల సహాయంచేసి వచ్చేవాళ్లం కానీ మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా వారి కటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు రావద్దనే ఉద్దేశంతో భారతదేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రికి గాని ప్రపంచంలోని ఏ దేశాలలో కూడా ఇలాంటి గొప్ప కార్యక్రమం లేని విధంగా రైతులందరికి రైతు బీమా సౌకర్యం కల్పించడం వల్ల రైతులందరూ మాకొక రైతు నాయకుడు ఉన్నాడు, ఒకవేళ నాకు ఏమైనా ఇబ్బంది వస్తే నా కుటుంబానికి 5లక్షల రూపాయల రైతు బీమా సౌకర్యం కేవలం పది రోజుల వ్యవధి లోపల ఇంటికొస్తుందనే ఒక మనో ధైర్యం కల్పించిన ఒక గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెబుతున్నాను.

ఈ రకంగా చెప్పాలంటే కేవలం రైతులే కాదు సంక్షేమానికి సంబంధించి ఈ మధ్యనే ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసిన తరువాత ఒక గ్రామంలో ఒక ఇనాగ్యురేషన్ ఫంక్షన్‌కి వెళితే ఒక మహిళ నా దగ్గరికొచ్చి నాకు దండం పెడుతుంటే నన్ను ఏదో అడగడానికి వచ్చిందని అనుకున్నాను, కానీ ఆమె చెప్పిన మాట ఏమిటంటే అయ్యా ఎమ్మెల్యే గారూ, ఈరోజు నా కొడుకులు నన్ను చూసినా, చూడకపోయినా కేసీఆర్ గారే నాకు పెద్ద కొడుకుగా పెన్షన్ యిస్తున్నారు, ఇది చెప్పడానికే నేను వచ్చానని రెండు చేతులెత్తి దండం పెట్టినప్పుడు నాకెంతో సంతోషం కలిగింది. అంటే ప్రజా ప్రతినిధుల దగ్గరికి ఎవరైనా ప్రజలు వస్తే కేవలం వారి ఆపద చెప్పుకోవడానికే వస్తారని అనుకుంటాం గాని వారు వచ్చి ఈ రకంగా కేసీఆర్ గారికి ధన్యవాదాలు చెప్పండి, కేసీఆర్ గారు మమ్మల్ని ఆదుకుంటున్నాడు, నిజంగా ఈ వృద్ధాప్య పెన్షన్ రాకపోతే నడిరోడ్డున పడేవాళ్లమనే మాట చెప్పినప్పుడు మేమందరం ఎంతో సంతోషంగా వారు చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

ఇక వ్యవసాయం, సంక్షేమం, వికలాంగులు, ఒంటరి మహిళలు, అనేక రకాల వ్యాధులు వచ్చిన వారి విషయంలో ఈ ప్రభుత్వం ఎంతో మానవతా దృక్పథంతో పెన్షన్‌లనిచ్చి ఆదుకోవడమే కాకుండా మరీ ముఖ్యంగా రాష్ట్రంలో ఉండే పేదల యొక్క..... గతంలో రోటీ, కపడా అవుర్ మకాన్ అని ఒక సామెత ఉండేది కానీ ఈ రాష్ట్రంలో ఇప్పుడు తినడానికి తిండి ఇబ్బంది లేదు, కట్టుకోవడానికి బట్టలకు ఇబ్బంది లేదు, ఈ మధ్య కాలంలో కొన్ని గృహావసరాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్‌గారు మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా డబుల్ బెడ్రూంల ఇండ్లను కట్టిస్తామని చెప్పిన ప్రకారం అది ఎంతో సఫలీకృతం కావడం కూడా జరిగింది. కానీ విధి వక్రీకరించి కరోనా లాంటి ఒక విపత్కర పరిస్థితులలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేని పరిస్థితులలో కొంత జాప్యం జరిగినా ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మన ముఖ్యమంత్రి గారు డబుల్ బెడ్రూంల ఇండ్ల నిర్మాణం కోసం లేదంటే సొంత జాగ ఉంటే అందులో ఇళ్లు కట్టుకునేటందుకు ఈ బడ్జెట్‌లో 12వేల కోట్ల రూపాయలు పెట్టడం గౌరవ ముఖ్యమంత్రి గారికి పేదల సంక్షేమం విషయంలో ఎంత గొప్ప మనసున్నదో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. దీని విషయంలో విధి, విధానాలను తక్షణమే ప్రకటించి వీలైనంత తొందరలో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు కేవలం ఇండ్ల విషయంతోనే ఆగకుండా ఇంకా అనేక రకాలైన సంక్షేమ కార్యక్రమాలను చేయాలనే ఉద్దేశంతో ఆలోచన చేస్తూ గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయం పాలన కోసం 33 జిల్లాలుగా మార్చి ఆ 33 జిల్లాలలో 33 కలెక్టర్ కార్యాలయాలు చిన్న రాష్ట్రాలలోని సెక్రటేరియట్‌ల కంటే మించిపోయే విధంగా నిర్మించి ప్రారంభించుకోవడమే కాకుండా ఎక్కడ అవసరముంటే అక్కడ మండలాల

పునర్వ్యవస్థీకరణ, కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడమే కాకుండా ఆ గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వడం జరిగింది. గౌరవంగా వారికి గ్రామ కార్యదర్శులను కూడా ఇవ్వడం జరిగింది. వారి యొక్క ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులిచ్చి గ్రామ పంచాయతీలను ఆదుకుంటున్న పరిస్థితులను మనం చూస్తున్నాము. అంతటితో ఆగకుండా గ్రామాల సమగ్రాభివృద్ధే నిజమైన అభివృద్ధి అని భావించి గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామాలలో ఉండే రోడ్లతోబాటు పల్లె ప్రకృతి వనాలు కట్టడం గాని స్మశానవాటికలు నిర్మించడం గాని డంపింగ్ యార్డులు పెట్టడం గాని గ్రామానికొక ట్రాక్టర్ ఇవ్వడం గాని ఈరోజు మన తెలంగాణలోని గ్రామాలంటే భారతదేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే విభిన్నంగా గ్రామాల యొక్క సమగ్రాభివృద్ధి జరుగుతున్నదని తెలియజేస్తున్నాను.

12.50 మ. ఆరోజు సాగునీటి సమస్య, బిందెల ప్రదర్శన. ఎక్కడ ఏవవౌతుందో అని చెప్పి ప్రతి మండలంలోని ఎంపిడిఓలను పిలిచి సమావేశాలైనటువంటి పరిస్థితులు చూశాం. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి ప్రాధాన్యతలోనే మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తూ ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నీటి కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకునేటువంటి పరిస్థితి లేకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీటిని గోదావరి, కృష్ణా జలాలను అందించి ఫ్లోరైడ్ రహితంగా చేసినటువంటి గొప్ప ప్రభుత్వం మన ప్రభుత్వం అని చెప్పుకోవడానికి నేను గర్వపడుతున్నాను. ఈ రకంగా గ్రామాల అభివృద్ధి జరిగింది.

రైతుల యొక్క సంక్షేమం బాగా ముందుకు పోతోంది. అదేవిధంగా పట్టణాల అభివృద్ధి. భారతదేశంలో అనేక అభివృద్ధి చెందిన రాష్ట్రాలున్నా, ఈరోజు భారతదేశంలో ఉండేటువంటి అభివృద్ధి చెందినటువంటి, బాగా పేరున్నటు వంటి రాష్ట్రాలకంటే మిన్నగా మన రాష్ట్రంలో మన పట్టణాలన్ని కూడా అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా ప్రతి ఒక్కరు కూడా ఈరోజు హైదరాబాద్ వైపు చూస్తున్నారు. భారతదేశంలో ఉండేటువంటి నెంబర్ వన్ పట్టణాల జాబితాలో హైదరాబాద్ ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండాకాలం వచ్చిందంటే, హైదరాబాద్‌లో ట్యాంకర్లు కొనుక్కోవాలి. భూగర్భ జలాలు లేకపోతే ఎక్కడికో పోయి నీళ్లు తెచ్చుకునేటువంటి పరిస్థితి ఉండేది. ఈరోజు తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత స్వయం సమృద్ధితో ఎలాంటి నీటి కోతలు లేకుండా గోదావరి, కృష్ణా జలాల ద్వారా స్వచ్ఛమైన నీటిని అందిస్తుంది ఈ ప్రభుత్వం.

అదేవిధంగా హైదరాబాద్‌లో శాంతి-భద్రతలు చూస్తే, ఈమధ్యకాలంలో నేను ఒక పెళ్లికి వెళ్లాను. ఆ పెళ్లిలో అక్కడ కూర్చున్నటువంటి కొంతమంది నార్త్ ఇండియన్స్‌తో నేను మాట్లాడడం జరిగింది. ఎక్కడినుండి వచ్చారని అడిగితే, మేము హర్యానా నుండి వచ్చామని, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నామని చెప్పారు. మీదగ్గర కూడా సాఫ్ట్‌వేర్ రంగం బాగుంది కదా అక్కడనే ఎందుకు చేయడం లేదు, ఇక్కడికి ఇంత దూరం వచ్చి ఎందుకు చేస్తున్నారని వారిని ప్రశ్నించగా – ఇంత గొప్పగా ఉన్నటువంటి హైదరాబాద్‌ను మేము ఎక్కడా చూడలేదు. ఇక్కడ అన్ని బాగున్నాయి, శాంతి భద్రతలు బాగున్నాయి. ఇండ్ల కిరాయిలు తక్కువగా ఉన్నాయి, మంచి విద్య, మంచి వాతావరణం ఉందని, ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఉంది, మీ నాయకుడు కెసిఆర్, కెటిఆర్ గారి నాయకత్వంలో ఐటి రంగం కూడా బాగా పురోగమిస్తున్నది, మేము హైదరాబాద్‌ను వదలము, మేము ఎప్పటికైనా ఇక్కడే ఉంటాం అనేటువంటి గొప్ప మాట చెప్పడం జరిగింది.

ఈరోజు కేవలం ఈ రాష్ట్రంలో ఉండేటువంటి వ్యక్తులే కాదు. ఈరోజు North Indians, South Indians ఎక్కడెక్కడివారో హైదరాబాద్‌కు వచ్చి హైదరాబాద్ నగరం మాది, ఇక్కడ మేము ఉంటాం. ఈ నగరంలో శాంతి-భద్రతలు గానీ, మిగతావన్నీ కూడా బాగున్నాయని చెప్పేటువంటి పరిస్థితుల్లో హైదరాబాద్ ఉందని తెలియజేస్తున్నాను. బాగా అభివృద్ధి చెందినటువంటి నగరాలతో పోటీపడే విధంగా, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీవైపు

వెళ్లినా, హైదరాబాద్‌లో ఎక్కడికి వెళ్లినా విశాలమైనటువంటి రోడ్లు, ఎలాంటి ట్రాఫిక్ అవాంతరం లేనటువంటి పరిస్థితిలో హైదరాబాద్ నగరం చాలా గొప్పగా అభివృద్ధి చెందుతున్నది. ఇక్కడి ప్రజల యొక్క జీవన ప్రమాణాలు చాలా గొప్పగా ఉన్నాయని చెప్పి కితాబు ఇచ్చేటువంటి పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే, ఏదైనా ఉపాధి దొరుకుతుందనే పరిస్థితిలో హైదరాబాద్ ఉంది. మొన్న కరోనా వచ్చినప్పుడు మనం చూశాం. కేంద్ర ప్రభుత్వం రైళ్లను రద్దు చేసినప్పుడు ఎంతమంది ఈ ప్రాంతం నుండి వలస వెళ్లారో మనం చూశాం. అంటే, హైదరాబాద్ నగరం ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది.

పారిశ్రామిక రంగాన్ని పరిశీలిస్తే, భారతదేశంలో ఉండేటువంటి ఏ గొప్ప కంపెనీని చూసినా హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే బాగుండనే స్థాయిలో హైదరాబాద్ ఉంది. పరిశ్రమలు మరియు ఐటి రంగాన్ని చూస్తున్న కెటిఆర్ గారి నాయకత్వంలో దావోస్‌కు వెళ్లి ఏమి తెచ్చారని ప్రతిపక్ష పార్టీలు అడుగుతున్నాయి. అనేకమైన పెట్టుబడులు రావడం జరిగింది. అనేక పెద్ద, పెద్ద కంపెనీలు వచ్చి ఈరోజు ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెడుతున్నారు. అది సాఫ్ట్‌వేర్ రంగమైనా, టెక్స్‌టైల్ రంగమైనా, పరిశ్రమలైనా, ఫార్మా రంగమైనా ఈరోజు ఇక్కడికి వస్తున్నాయంటే, ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నటువంటి నాయకుడి మీద విశ్వాసంతో ఇక్కడికి వస్తున్నాయనే మాట ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలోని అన్ని రంగాలను సమ దృష్టితో చూస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమ దృష్టితో చూస్తూ మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వం. అన్నీ ఉన్నప్పటికీ, అన్నింటితోపాటు మనందరం కూడా ఆరోగ్యాన్ని కూడా కోరుకుంటాం. గౌరవ వైద్య శాఖ మంత్రివర్యులు శ్రీ టి. హరీష్ గారి నేతృత్వంలో వైద్య శాఖా బాగా పనిచేస్తుంది. నా నియోజకవర్గాన్ని ఆనుకొని మహారాష్ట్ర ఉంటుంది. అక్కడి సిరివంచె అనే పట్టణం నుండి వైద్యం కొరకు భూపాలపల్లికి ఎక్కువగా వస్తూ ఉంటారు. ఈమధ్య కాలంలోనే భూపాలపల్లిలో కొత్త ఆసుపత్రిని ప్రారంభించుకోవడం జరిగింది. ఇక్కడినుండి అక్కడికి, అక్కడినుండి ఇక్కడికి సంబంధాలు ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుంది. నేను ఈమధ్య కాలంలో ఒకసారి ఆ ఆసుపత్రిని సందర్శించినప్పుడు మహారాష్ట్రనుండి ఇక్కడికి, మన ఆసుపత్రులకు వచ్చి ఆడపిల్లలు ఇక్కడ పురుడుపోసుకోవడం జరుగుతుంది. నేను వారితో మాట్లాడినప్పుడు, మహారాష్ట్రలో మీ ప్రభుత్వం చేపట్టినటువంటి కార్యక్రమాలు చేయడం లేదు. మీ ముఖ్యమంత్రి గారు చాలా గొప్పగా ఆలోచన చేసి గర్భిణీల విషయంలో కావచ్చు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీస్ విషయంలో కావచ్చు, వారిని డెలివరీ కొరకు ప్రభుత్వ వాహనాల్లో తీసుకువచ్చి ఆసుపత్రుల్లో చేర్పించడం గానీ, డెలివరీ అయిన తరువాత తల్లినీ, పిల్లను ప్రభుత్వ వాహనాల్లో పంపించడం గానీ, కెసిఆర్ కిట్ ఇవ్వడం గానీ ఇవన్నీ కూడా తెలంగాణ రాష్ట్రంలో అద్భుతంగా జరుగుతున్నాయని, మీ ఆసుపత్రుల్లోని డాక్టర్లు, అక్కడి సిబ్బంది మమ్మల్ని చాలా ప్రేమపూర్వకంగా చూస్తున్నారని చెప్పడం జరిగింది.

ఇలా ఆరోగ్య విషయంలో కూడా చాలా గొప్పగా ఉందనే విషయాన్ని చెబుతున్నారు. వరంగల్ లాంటి పట్టణంలో గతంలో ఒక్క ఎంజిఎం ఆసుపత్రి మాత్రమే ఉండేది. ఏదైనా అభివృద్ధి చేయాలంటే, ఎవరైనా కోర్టుకు వెళుతారనే ఆలోచన చేసి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎవరికీ అవకాశం ఇవ్వకుండా అక్కడ ఉండేటువంటి సెంట్రల్ జైల్‌ను కేవలం మూడు, నాలుగు రోజుల అనతికాలంలోనే డెమాలిష్ చేసి అంతర్జాతీయ ప్రమాణాలు కలిగినటువంటి ఆసుపత్రిని వరంగల్ పట్టణంలో నిర్మిస్తున్నారు. కేవలం వరంగల్‌లోనే కాదు, ఎప్పుడైతే కరోనా వచ్చిందో మానవునికి ఇలాంటి ఇబ్బంది వచ్చినప్పుడు, విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు తట్టుకోవడానికి హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ లాంటి అనేక పట్టణాల్లో మెరుగైనటువంటి ఆసుపత్రులను నిర్మాణం

చేయడం జరుగుతోంది. సిబ్బంది ఖాళీలుగా ఉన్నటువంటి ఆసుపత్రుల్లో అన్ని రకాలైన సిబ్బంది నియామాకాలు చేస్తూ వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చిన ప్రభుత్వం మన ప్రభుత్వమని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

ఈ రాష్ట్రంలో సంక్షేమం ఉంది, అభివృద్ధి ఉంది. ఈ రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలు బాగున్నాయి. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం అనేక అంశాలను పొందుపరచడం జరిగింది. కానీ, ఈరోజు ఒక రాష్ట్రం అభివృద్ధితో ముందుకు పోతూ ఉంటే పెద్దన్నలా సహకారం అందించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రతి విషయంలో కూడా అవరోధాలు సృష్టించి ఈ ప్రభుత్వాన్ని ఏ రకంగా అప్రదిష్టపాలు చేయాలనే దురుద్దేశంతో మాట్లాడుతున్నారు. విభజన చట్టంలో పెట్టిన అంశాలకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెట్టాల్సినటువంటి రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టలేదు, గిరిజన విశ్వవిద్యాలయం ఇవ్వలేదు.

కాళేశ్వరం ప్రాజెక్టు నా జిల్లా అయిన భూపాలపల్లి జిల్లాలో ఉంది. దానికి జాతీయ హోదా ఇవ్వలేదు. ఈమధ్య కాలంలో గోదావరికి వరదలు వచ్చాయి. వరదలు అనేటివి ప్రకృతి యొక్క విపత్తు. నేను గానీ, మంత్రి వర్యులు, గౌరవ ముఖ్యమంత్రి గారు అందరం కలిసి ములుగు జిల్లా ప్రాంతమంతా పర్యటించడం జరిగింది. కానీ, వీళ్ల యొక్క విశ్లేషణ ఎలా ఉందంటే, కెసిఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టును మూడున్నర ఏండ్లల్లో కట్టారు. దాంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కెసిఆర్ గారికి బాగా ఖ్యాతి వచ్చింది. కాబట్టి, ఈ ప్రాజెక్టుపై ఎట్లా ఒక దుష్ప్రచారం ఎలా చేయాలనే ప్రయత్నం చేశారు. విపత్తు వచ్చి గోదావరి ఓవర్‌ఫ్లో అయినప్పుడు ఆ కాళేశ్వరం ప్రాజెక్ట్ పంప్ హౌస్‌లోకి నీరు చేరితే, వీళ్లు అక్కడికి పోయి నీళ్లల్లో మునిగినటువంటి ప్రాజెక్ట్ మీద రాజకీయం చేయాలని చూశారు. తప్ప, అడవుల్లో బాధతో ఉండేటువంటి గిరిజనులు అక్కడి నీళ్లల్లో మునిగిపోతున్నారు. వారిని ఎలా ఆదుకోవాలనేటువంటి ఇంగిత జ్ఞానం కూడా ఆనాడు ఈ ప్రతిపక్ష పార్టీల నాయకులకు లేకపోయిందని గుర్తు చేస్తున్నాను.

కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును స్వంత నిధులతో కట్టుకుంటుంటే, దుర్మార్గంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే దురుద్దేశంతో మాట్లాడుతున్నారని చెప్పడానికి నేను సిగ్గుపడుతున్నాను. ఒక ప్రాజెక్టు కట్టినప్పుడు సహకరించాల్సినటువంటి వ్యక్తులు ఈ రకంగా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేటువంటి ప్రయత్నం చేయడం చాలా బాధాకరం. ఏదేమైనా వాళ్ల శాపనార్థాలకు ఏమీ జరగదని తెలియజేస్తున్నాను. ప్రజల యొక్క దీవెన ఉన్నంతకాలం, ముఖ్యమంత్రి గారిపై విశ్వాసం ఉన్నంత కాలం వీరియొక్క స్థానం మరింత పలచనైపోతుంది. గతంలో ఉన్నటువంటి సీట్లు గానీ, ఓట్లు గానీ వచ్చేటువంటి పరిస్థితి లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఈరకంగా చెప్పుకొంటూ పోతే, అనేక విషయాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక గొప్ప ఆలోచన చేశారు. ఈ రాష్ట్రంలో ఉండేటువంటి భావితరాలకు పునాదులు అయినటువంటి విద్యార్థులు వారియొక్క సంక్షేమానికి, వారు ఉన్నత విద్యను అభ్యసించడానికి మన ఊరు – మన బడి ద్వారా మూడు విడతలుగా వాటిని బాగు చేయాలని ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా బాగుచేసుకోవడం జరుగుతోంది. మొన్ననే నా నియోజకవర్గంలోని ఒక గ్రామానికి వెళ్లి మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా బాగు చేసుకున్న కొన్ని పాఠశాలలను ప్రారంభించుకోవడం జరిగింది.

1.00 మ.

కార్పోరేటు స్కూళ్ళకంటే బెటర్‌గా, ఉన్నత ప్రమాణాలతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది.మహాత్మా జ్యోతీరావు పూలె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రెసిడెన్షియల్ స్కూళ్ళు, మైనారిటీ

స్కూళ్ళు, ఎస్.సి, ఎస్.టి రెసిడెన్షియల్ స్కూళ్ళలో చదువుతున్నటువంటి విద్యార్థులు .. నేను ఈ మధ్య కాలంలో మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థులతో ఒక రోజు గడపటం జరిగింది. విద్యార్థులందరూ కేసిఆర్‌గారిని దేవుడిలా చూస్తున్నారు. గతంలో మైనారిటీ సూళ్ళు లేకపోతే పిల్లలు పంక్చరు షాపుల్లోనో, వేరే ఎక్కడనో పనిచేసుకుంటూ ఉండేవాళ్ళు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రెసిడెన్షియల్ స్కూళ్ళను పెట్టడం వల్ల పిల్లలు పనుల్లోకి పోకుండా స్కూళ్ళకు వెళుతున్నారు. ఈ రకంగా గొప్ప గొప్ప కార్యక్రమాలు చేసి.. కేంద్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తుంటే, మా ముఖ్యమంత్రిగారు జాతీయ స్థాయిలో ఒక సృజనాతకమైన మార్పును తీసుకురావడం కొరకు టిఆర్ఎస్ పార్టీని, బిఆర్ఎస్ పార్టీగా మార్చడం జరిగింది. కెసిఆర్‌గారి నాయకత్వంలో ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కేసీఆర్‌గారి నాయకత్వాన్ని చూస్తున్నారు. వారి నాయకత్వంలో రైతులు బాగున్నారు, సంక్షేమం బాగుంది, అభివృద్ధి బాగుంది, శాంతిభద్రతలు బాగున్నాయి. కాబట్టి కేసీఆర్‌గారి నాయకత్వం ఈరోజు భారతదేశానికి అవసరమని ఇతర రాష్ట్రాలవారూ కోరుకుంటున్నారు.

చివరిగా కొన్ని సూచనలను ప్రభుత్వానికి చేయదలచుకున్నాను. మనందరం కూడా భగవంతుడిని విశ్వసిస్తాం, భగవంతుడున్నాడని నమ్ముతాము.. గత నాలుగైదు సంవత్సరాల నుంచి సి.జి.ఎస్‌లో కొంత కోతలు వచ్చాయి. సి.జి.ఎస్‌కి ఇచ్చేటువంటి నిధులను కొంత పెంచి గుడుల నిర్మాణానికి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. డబుల్ బెడ్రూంలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌లో పెట్టారు, ఆ నిధులను కొంత పెంచాల్సిందిగా కోరుతున్నాను. ప్రెస్ రిపోర్టర్లకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని, అర్హులైన వారికి డబుల్‌బెడ్రూంలు ఇవ్వాలని, మత్స్యకారుల సొసైటీలకు డబ్బులు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా పత్తిని పండిస్తాము. ఆ పత్తి పండించే రైతుల విషయంలో కనీస మద్దతు ధరకు ఒక్క పైసా కూడా పెట్టలేదు. విపత్కర పరిస్థితి వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనకపోయినా మానవతావాదిగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వమే వడ్లను కొంటున్నది. చాలా వరకు సబ్ స్టేషన్లను కట్టుకున్నాము, ఇంకా కట్టుకోవలసినవి ఉన్నాయి. వాటిలో ఆపరేటర్లు తక్కువ మంది ఉన్నారు, వారి నియామకాలను చేయాలని కోరుతున్నాను. ఐకెపి వి.ఒలకు గౌరవ వేతనాలు కొద్దిగా పెంచాలని కోరుతున్నాను. రైతుల కొరకు రైతుబంధు సమితిని ఏర్పాటు చేసింది. ఆ రైతుబంధు సమితులకు సంబంధించి గ్రామ, మండల అధ్యక్షులకు కొంత గౌరవ వేతనం ఇచ్చి రైతులను సమన్వయం చేసే బాధ్యతను తీసుకోవాలని కోరుతున్నాను. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ఈ క్రీడా ప్రాంగణాలలో కావలసిన పనిముట్లను, జిమ్ చేసుకోవడానికి కావలసిన పరికరాలను కూడా ఏర్పాటు చేయాలని పభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayan-gutta):- Hon'ble Speaker Sir, I take the opportunity to participate in the debate on the two Appropriation Bills for the year 2023. Sir, I was expecting Hon'ble Finance Minister Saheb after introduction of the Bills would give some brief on salient features of the Bill. But he has not given that. Further, before I go into the specifics, I would like to compliment the Hon'ble Chief Minister Sahab Mr. K. Chandrasekhar Rao Sahab, Hon'ble Speaker Sri Pocharam Srinivasa Reddy Sahab and Legislative Affairs Minister Janab Vemula Prashanth Reddy Sahab for the successful conduct of the Budget Session.

Sir, it is for the second time that the Budget Session has been held during the month of February. The first time it was in the year 2019 when Vote on Account Budget was presented. It is incidentally the first time that the State Budget has been passed in the month of February itself. The Session lasted just 7 days of Sitting and apart from the discussion on Motion of Thanks for the Governor's Address for a day and General Discussion on the State Budget for a day and discussion was held on 37 Demands almost 12 to 13 Demands in a day sitting till late 11 O' clock. We also sat till 12 O' clock midnight I would say. 37 Demands for three days and Questions were taken-up only on four days. I wished the Budget Session would have continued for 20 days of sitting so that we could had more time to debate on budgetary demands and for short discussions on key issues facing the State and the people. Sir, I had given a letter to the Hon'ble Chair. Speaker Sir, on the eve of current Session we had identified 25 issues for the short discussion on behalf of our Party. I would also like to point out, during the year 2020, 2021, the Budget Sessions were curtailed on account of Covid Pandemic. Fortunately, this time, there has been no such issue. But the Session lasted only for 7 Days. Sir, as per the Assembly records, the current Assembly has met for only 69 working days since the Assembly elections were held in December, 2018. During the previous term i.e. For the years 2014 to 2018, the Assembly sittings were held for 126 days. Moreover in the current Assembly, Question Hours were dispensed with too often and even no discussions were held in the form of Half-an-Hour discussion under Rule 29, Short Discussions under Rule 60, Calling Attention under Rule 74 and Matters of Urgent Public Importance under Rule 344.

1.10 మ. Hon'ble Speaker Sir, please do not take it as my complaint but the point is that the Budget Session as well as Monsoon and Winter Session of the State Legislature are essential ingredients of participative vibrant democracy in our country and State. This is why I am bringing this to the kind no Hon'ble Speaker Sir with all due respect but it is my responsibility that I make my point very clear.

Sir, now coming to the two Appropriation Bills, I may point out that the Finance Minister Sahab had presented the Supplementary Estimates of Expenditure for the year 2022-2023 with an outlay of Rs.18,258 Crores. The Supplementary Estimates covering all the 37 Demands provided for re-allocation and re-appropriation for various Heads of Account within the Demands of Grants under the Budget Estimate for the year 2022-23. In this sense, these Supplementary Estimates do not cause any additional burden on the State Exchequer and as the Finance Minister Sahab had already given the figures of the Revised Estimate for the year 2022-23 while presenting the Budget for the year 2023-24. So, the Appropriation Bill No.4 pertaining to 2023-24 Budget seeks appropriation of Rs.2,90,463 Crores and the Appropriation Bill No.5 relating to the Supplementary Estimate of Current Financial Year 2023 and tells Appropriation of Rs.20,504 Crores. I was expecting these salient features to be spelled out by the Hon'ble Finance Minister Sahab after the introduction of the Bill. But I am doing this responsibility and just going into the salient features of the Bill.

Sir, incidentally it is the 10th Budget of the TRS now BRS Government since the formation of the Telangana State. So, it is time for taking stock of the achievements and shortcomings of the State Budgets and over all last eight financial years. So, the Current Budgetary year will conclude on March 31st and the new Budget will commence on 1st of April. I would like to point out the track record of the Telangana Government over the last 8 years period i.e. from 2014-15 to 2021-22. It has been a mixed one in the sense that the State has performed very well fiscally. But, at the same time, there has been a huge shortfall in actual receipts and expenditure compared to the budget estimates. Sir, I say this because, as per the CAG Report, budget allocated and actual revenue and

expenditure for the year 2014-15, under Receipts, the budget estimate was Rs.97,563.61 Crores, the actuals were 63,323.29 Crores, that amounts to 64.90%. For the year 2015-16, the Budget Estimate was Rs.1,11,974.82 Crores and the actuals were Rs.96,051.29 Crores and the percentage was 85.78. In 2016-17, the Budget Estimate was Rs.1,27,266.59 Crores and the actuals were Rs.1,17,799.40 Crores. That was 92.56%. For the year 2017-18, the Budget Estimate was Rs.1,44,986.52 Crores and the actuals were Rs.1,15,587.35 Crores, that works out to 79.72%. For the year 2018-19, the Budget Estimates for the Receipts was Rs.1,67,859.35 Crores and the actual Receipts were Rs.1,25,554.70 Crores and it was 74.80%. For the year 2019-20, Receipts, Budget Estimate were Rs.1,76,393.20 Crores and the actuals were Rs.1,45,599.95 Crores, that works out to 82.54%. For the year 2021-22, Rs.2,21,686.54 Crores and the actuals were Rs.1,75,206.47 Crores, that works out to 79.03%. If we take from the year 2014-15 to 2021-22, the Receipts Budget Estimate and the total if we have to take is Rs.11,84,957.16 Crores and the actual receipts are Rs.9,71,361.32 Crores i.e. 82% and minus Rs.2,13,325.84 Crores i.e. (-) 18%. Sir, for the Financial Year 2022-23 upto December, Rs.2,45,000 Crores has been Budget Estimate and the actuals are Rs.1,39,428.41 i.e. 56.85%. The Budget Estimate for the year 2023-24 is Rs.2,89,672.65 Crores. Sir, this is the budget estimate and the actual receipts starting from the year 2014.

If we go to the Expenditure, the Budget Estimate Rs.94,890.50 Crores, but the actuals has been Rs.61,840.48 Crores in the year 2014-15. For the year 2015-16, the Expenditure has been Rs.1,09,582.72 Crores and the actuals has been Rs.90,818.44 Crores i.e. 82.88%. Sir, this is the Budget allocation and the actual revenues and expenditure which I am just spelling out. For the year 2017-18, the Budget Estimate Expenditure was Rs.1,39,441.00 Crores and the actuals were Rs.1,09,384 Crores. That again is 78.45%. Finally when we go for all the years, the Expenditure and Budget Estimate was Rs.2,19,003.25 Crores but the actuals have been Rs.1,24,503.36 i.e. 56.85001%.

Sir, now once again I would like to mention and say that we have always been saying that Telangana State is a surplus State. Sir, when I see all these figures, I really fail to understand where are we surplus. My question the other day when I spoke on the Budget speech was also that when we are saying that Government of India is not giving us our due share and the Government of India is not giving us our devolution funds or whatever, the due share, without going into more details of that, I may be corrected, when we say we are a surplus State, I do not know, If I am wrong, I may be corrected, automatically the grants and the funds are going to be minimised. I have the table of all the States of the entire country where they are saying they are deficit. I have also mentioned about the funds which were released to Andhra Pradesh and the funds which have been released to Telangana. But the Hon'ble Finance Minister Sahab in his reply has said that we have always been a surplus State and only in the Covid period we were in deficit, we could not cover. So, once again I would like the Finance Minister Sahab to kindly clarify on this and please let me know as to what is the real state? Are we still surplus or in deficit? Which were the years we were surplus and which were the years we have gone into deficit? and are these figures not responsible for that? Sir, as per the CAG Report, the State Budget Estimates for Receipts aggregated to Rs.11,84,957 Crores while the actual receipts were only Rs.9,71,361 Crores during the eight financial years i.e. 2014-15 to 2021-22.

1.20 మ. There was a shortfall of Rs. 2,12,326 crore i.e.,18% of Budget Estimates. The releases of Actual Receipts were only 82% of Budget Estimates. If I am wrong, I may be corrected because more than me the Government will have the right records. Similarly, the Budget Estimates for expenditure

aggregated to Rs.11,16,749 crore and the Actual Expenditure worked out to Rs. 9,18,523 crore. During these 8 years period, there was again a shortfall of Rs.1,98,226 crore i.e., 17.75% of Budget Estimates. As per my calculations and my research, the Actual Expenditure in terms of Budget Estimates works out to 82.25%. Kindly clarify on this.

Sir, also going to another Table which I have just mentioned, incidentally our analysis of the Estimates and Actual Releases of the share of Central Taxes and Grant – in - Aid to the State from the Central Government as per the State Budget Document 2014 - 15 to 2021-22, there was a shortfall of Rs.89,140 crore i.e., 31.26% of Budget Estimates. During the eight year period, the State Budget Estimates of share of Central Taxes and Grant-in-Aid aggregate to Rs.2,85,126 crore and the Actual Releases were Rs.1,95,986 crore i.e., 68.74% of the Budget Estimates. Now if I have to go on to another Table which I have prepared, this Table is about Central Grant- in- Aid and sharing Taxes of Telangana. Sir, right from the year 2014-15, the Budget Estimates for the 2014 - 15 were Rs.9,749.36 crore but the Actual Releases were Rs.8,188.50 crore i.e., 83.99%. Sir, these are the Central Taxes. For 2015 - 16, Budget Estimates were Rs.12,823.25 crore but the Actual Releases were Rs.12,350 crore i.e., 96.32%. For 2016 -17, Budget Estimates were Rs.13,955.35 crore and the Actual Releases were Rs.14,676.531 crore i.e., 106.60 %. For 2017- 18, Rs.17,005 crore was the Budget Estimate and the Actual Releases were Rs.16,420 crore i.e., 96.56%. Now coming to 2018-19, the Budget Estimates were Rs. 19,207.43 crore but the Actual Releases were Rs.18,560 crore i.e., 96.63%. For 2019- 20, Budget Estimates were Rs. 19,718.57 crore and the Actual Releases were Rs.15,987 crore i.e., 81.08%. Sir, for 2020 – 21, the Budget Estimates were Rs.16,726 crore but the Actual Releases were Rs.12,691 i.e., 75.8%. For 2021 - 22 the Budget Estimates were Rs.13,990.13 crore but the Actual Releases were Rs.18,720.54 crore i.e., 133.81 %. Total Budget Estimates from the year 2014-15 till 2021- 22 were Rs.1,23,175.67 crore but the Actual Releases were Rs.1,17,796.47 crore i.e., 95.63%. Sir, for Taxes plus Grants, Budget Estimates were Rs.2,85,125.91 crore but the Actual Releases were Rs.1,95,195 crore that works out to 68.74%. For the year 2022-23, the Budget Estimates were Rs.18,394.11 crore. For 2022-23 the Budget Estimates were Rs. 21,470.84 and total amount would be Rs.39,864 and the grand total of the Budget Estimate would be Rs.1,63,040 crore. Now if we have to see the Grant- in-Aid, the Budget Estimates for the year 2014- 15 were Rs.21,720.71 but the Actual Releases were Rs.7,118.09 crore i.e., 32%. For the year 2015 – 16, Budget Estimates were Rs.12,400.24 crore but the Actual Releases were Rs.9,394.11. For the year 2016-17, again the Budget Estimates were Rs.14,557.17 crore but the Actual Releases were Rs. 9,751 crore i.e., 66%. For the year 17-18, the Budget Estimates were Rs.26,857.67 crore but the Actual Releases were Rs.8,058.80 crore. For the year 2018-19 Sir, the Budget Estimates were Rs.29,041.88 crore but the Actual Releases were Rs.8,177.76 crore. For 2019-20, the Budget Estimates were Rs.8,177.75 crore but the Actual Releases are Rs.11,598.42 crore. For 2020-21, the Budget Estimates were Rs.10525.36 crore but the Actual Releases were Rs.15,471.18 crore. If we have to calculate all these things, the point which I want to make is that the Budget Estimates of State's share of Central taxes were Rs.1,23,176 crores but the Actual Releases were Rs. 1,17,796 crore i.e., shortfall of Rs.5,379 crores. The releases were 95.63% The Budget Estimates of the Central Grant- in-Aid was Rs.1,61,950 crores but the actual releases were Rs.78,189 crores. There is a short form of Rs.83,761 crore i.e., 48.28% of the Budget Estimate. At least 50% of the shortfall in the Budget Receipts could be attributed to the Central Government so the remaining shortfall in the Budget Receipts has to be on account of non realization of targets of the State's own tax and non tax

revenues and the short fall in borrowings. The blame for the overall shortfall in the States Actual Receipts and expenditure compared to the Budget Estimate over the last 8 years from 2014 - 15 to 2021 needs to be shared equally by Central Government as well as the State Government.

Sir, going further ahead I just want to bring 2 or 3 points and conclude my speech. Earlier also I had made a request to the Government and the Chief Minister Saheb about nominating Members in the Official Language Commission, which oversees the implementation of Telugu, the Official language of the State and also Urdu, which was declared as the 2nd Official Language of the State. I had requested for one Urdu speaking Member to be nominated in the Official Language Commission so that the implementation of Urdu can be monitored.

1.30 మ. I had requested for one Urdu speaking Member to be nominated on Official Language Commission so that the implementation of Urdu can be monitored. I would say that a real second language position can be given to Urdu.

ہم بار بار کہہ رہے ہیں کہ اردو اتنی میٹھی زبان ہے۔ میں امید کرتا ہوں کہ حکومت ضرور اس پر غور کرے گی اور اردو کے ساتھ بھی انصاف کرے گی۔ حکومت جس طریقہ سے تلگو کو لے کر چل رہی ہے، میں امید کرتا ہوں کہ اسی طریقہ سے اردو کو بھی لے کر چلے گی، ہر محکمہ میں اور ہر جگہ پر اردو کو بھی نافذ کرے گی چاہے وہ سرکاری دفاتر کے بورڈس ہوں، چاہے وہ آر ٹی سی بسیں ہوں، چاہے وہ ڈسٹرکٹ کلکٹریٹس ہوں، چاہے وہ ریونیو کے دفاتر ہوں، کہیں پر بھی ہو، حکومت اردو کو لازم بنائے گی۔ اگر Official Language Commission میں ایک اردو داں ممبر ہوگا تب ہی ہم اردو کے ساتھ انصاف کر سکیں گے۔

I have also made a request about a Member belonging to the Minorities community to be nominated in Public Service Commission. The Public Service Commission is doing so much of recruitment. In that I had made a request that one Member should be from the Minorities community.

پبلک سروس کمیشن میں ایک مسلمان ممبر پہلے بھی تھے، لیکن اب نہیں ہیں۔ تو میں پھر سے آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ آپ پبلک سروس کمیشن میں ایک مسلمان ممبر کو موقع دیجئے۔ اسی طرح بورڈ آف ہائیر ایجوکیشن ہے۔ اس میں بھی ایک مسلمان ممبر کی ضرورت ہے۔ اس میں دو وائس چیرمین ہوتے ہیں۔ ان دو میں سے ایک وی سی مسلمان کو دینے کے لئے میں حکومت سے اپیل اور درخواست کرتا ہوں۔ اسی طرح اقلیتی کمیشن کو تشکیل دینے کی ضرورت ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ آپ اقلیتی کمیشن کو بھی تشکیل دے دیجئے۔ ایسے ہی اردو اکاڈمی کو بھی تشکیل دینا ہے، اس کو بھی آپ تشکیل دے دیجئے۔

Lastly Sir, I would also like to say about the CAG (Comptroller and Auditor General of India) Report. As it has been a practice in the previous Budget Session, the Government used to table the CAG Report relating to the State on the last day of sitting. Sir, on behalf of my Party I had made a request that no purpose will be served if the report is tabled on the last day. We hardly have any time to go through these volumes of Reports, study their findings and discuss them during the discussion on the Appropriation Bill. Sir, I do not know why the Government has dispensed with this tradition and did not table the CAG Report today. I was expecting the CAG Report to be tabled. I would like the Finance Minister saheb to clarify on this issue. The last issue before concluding...........

محترم سی ایم صاحب یہاں موجود ہیں۔ میں ان کو دیکھ کر ہمارے شہر کے نوجوانوں کے تعلق سے ایک اپیل اور درخواست کرنا چاہتا ہوں۔ آج ہمارے شہر میں نوجوان بھٹک رہے ہیں غلط عادتوں میں پڑ رہے ہیں اور ان ڈرگس بہت عام ہو رہے ہیں۔ میں سی ایم صاحب کا شکریہ ادا کروں گا کہ اس سے پہلے میں نے گانجہ کے تعلق سے مسئلہ اٹھایا تھا تو پولیس حرکت میں آ کر گانجہ کو ضبط کی تھی اور جتنا ہو سکتا تھا روکی تھی۔ آج لوگ میڈیکل شاپ سے کھانسی کی سیرپ لے لیتے ہیں اور اس سے نشہ کرتے ہیں۔ ایسے ہی وائٹنر آتا ہے جو ہم مٹنے کے لئے استعمال کرتے ہیں جب ٹائپنگ کی کوئی غلطی ہوتی ہے، نوجوان بچے اس وائٹنر کو لے لیتے ہیں اور نشہ کرتے ہیں۔ اسی طرح اور بھی کئی ڈرگس ہیں جن کے نام میرے پاس ہیں۔ میں سی ایم صاحب کے ذریعہ حکومت سے اپیل کروں گا کہ آپ کے پاس نارکوٹکس کا محکمہ ہے۔

Hyderabad Narcotics Enforcement Wing is there which generates intelligence to detect and disrupt organised drug trafficking. Such groups hire out business outlays, coordination, local police information

وہ لوگ مقامی پولیس سے معلومات حاصل کرتے ہیں۔ ایسے ہی Narcotics Investigation and Supervision Wing بھی ہے۔ آج شہر میں گانجہ، حشش کا تیل، ہیرو ویڈرن، پالی اسٹرا، اوپیم آئیل، اوپیم پاؤڈر، کیمائن پاؤڈر، ہیروئن، براؤن شوگر، ایم ڈی ایم اے، کوکین، بن پاؤڈر، ہائڈروکلورائڈ وغیرہ، یہ ساری چیزیں ہماری نوجوان نسل کو تباہ کر رہی ہیں۔ میں آپ کے ذریعہ کہوں گا کہ ایک بہت serious issue ہے۔ جتنے metropolitan cities بڑھتے جاتے ہیں، وہاں پر ڈرگس والے آگے بڑھ کر کام کرتے ہیں۔

When I was going through, reading and preparing this speech Sir,

مجھے دیکھ کر حیرت ہوئی کہ۔۔۔

Government of Andhra Pradesh Government has recently tabled a report and convened a meeting of the M.L.As and M.Ps. A recent report of Narcotics Wing of Andhra Pradesh Police says that 40% of drug addicts are blackmailed to become peddlers, carriers and stockists, the sale of which was about Rs.3,200 crore in Telangana and Rs.2,400 crores in Andhra Pradesh.

مطلب یہ ہے کہ یہ کاروبار کروڑوں روپے کا ہو رہا ہے۔ صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب سے دردمندانہ اپیل کرتا ہوں کہ ہمیں ہماری نوجوان نسل کو بچانا ہے۔ فارمیسی کے اسٹورس کھولنے کی جو اجازت دی جاتی ہے ہمیں ہمارے فارمیسی انسپکٹرس کو پابند کیا جانا چاہئے اور ان کو ہدایت دی جانی چاہئے کہ کھانسی کی سیرپ، بے ہوشی کی دوائیں، painkillers وغیرہ بغیر prescription کے نہیں دی جانی چاہئیں۔ ایسے ہی دواخانوں میں درد کم ہونے کے لئے مریضوں کو مارفن دیتے ہیں۔

When I was very sick they used to give me Morphine also.

مجھے اتنا مارفن دئے اور بولے کہ rehab میں جانا پڑے گا کہ صاحب، جو ہم آپ کے دردوں کے لئے آپ کو اتنا مارفن دے رہے ہیں۔ صاحب! اس مارفن کو بھی کنٹرول کیا جانا چاہئے۔

because the younger generation is the future of our Nation and our State. Sir, once again before concluding, I want to make a request that

آپ اردو اکاڈیمی کی تشکیل کر دیجئے، اقلیتی کمیشن کی تشکیل کر دیجئے، ہائیر ایجوکیشن میں ایک مسلم رکن کو دیجئے، پبلک سروس کمیشن میں بھی ایک مسلم رکن کو دیجئے اور اردو کی عمل آوری کیلئے Official Language Commission میں بھی ایک مسلمان کو رکن بنایئے۔ میں آخر میں حکومت کا ممنون و مشکور ہوں کہ اسمبلی کا یہ بجٹ سیشن ضرور کم دن چلا، لیکن گھنٹے تو بہت لمبے تھے۔ اس میں کئی مسائل اٹھائے گئے، پورے ڈیمانڈس پر بحث ہوئی، سب باتیں رکھی گئیں اور مسائل کو پیش کیا گیا۔ میں میری پارٹی ایم آئی ایم کی جانب سے جو جو مسائل ہوں چاہے وہ پرانے شہر کی ترقی ہو، اردو کے تعلق سے ہو، وقف بورڈ کے تعلق سے ہو، اقلیتی بجٹ کے تعلق سے ہو، لا اینڈ آرڈر ہو، صحت و طب ہو، دواخانوں کا مسئلہ ہو، ہر مسئلہ پر ہماری آواز کو سنا گیا، ہمارے مطالبات کو قبول بھی کیا گیا اور جو مسائل باقی ہیں، وہ بھی ضرور حل ہو جائیں گے۔ میں پھر آخر میں آپ کا، سی ایم صاحب کا اور وزیر مقننہ کا شکریہ ادا کرتا ہوں اور ان کو مبارکباد دیتا ہوں کہ کامیابی کے ساتھ یہ بجٹ سیشن اختتام کو پہنچ رہا ہے۔ بہت بہت شکریہ۔

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(మధిర):- 2023-2024 సంవత్సరానికి సంబంధించి అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి దాదాపు 9 బడ్జెట్‌లు ప్రవేశపెట్టుకున్నాం. ఈ బడ్జెట్ చాలా పెద్ద బడ్జెట్. రూ.2,90,366కోట్ల బడ్జెట్. ఈ 9 సంవత్సరాల బడ్జెట్‌లో ప్రపోజ్డ్ బడ్జెట్ చూస్తే ఈ రాష్ట్రానికి సంబంధించి రూ.17,39,265కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకొని, ముందుకు పోతున్నాం. దీంట్లో ప్రతి సంవత్సరం ఒక 20 శాతం అంటే రూ.1.80 లక్షల నుంచి తగ్గి ఉండొచ్చు, కాని ఇంత పెద్ద మొత్తాన్ని ఈ రాష్ట్రనిర్మాణానికి, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపయోగపడాలనే ఆలోచన మనందరం చేయాలి. ఈ రాష్ట్రం ఏర్పడటానికి సుదీర్ఘ కాలం పోరాటం చేశాం. ఆ ప్రయాణంలో అంతిమంగా ఈ రాష్ట్రాన్ని సాధించుకొని రాష్ట్ర ప్రజల లక్ష్యాల కోసం మనం ముందుకు పోతున్నాం.

నీళ్లు, నిధులు, నియామకాలు మరియు ఆత్మగౌరవం మన ప్రధానమైన లక్ష్యాలు. వీటికోసమే ఈ ప్రాంతంలో దశాబ్దాలుగా పోరాటాలు జరుగుతూ వచ్చాయి. ఈ పోరాటాలు జరిగిన ప్రతి సందర్భంలో కూడా ఏదో ఒక దగ్గర

అవి ఉవ్వెత్తున లేవడం, అణచివేయబడటం, ఆ తర్వాత కొంత సమయం తీసుకొని మళ్లీ పోరాటాలు మొదలుకావడం. అది తెలంగాణ ప్రాంత సాయుధ రైతాంగ పోరాటం గాని, ఆ తర్వాత వచ్చిన నక్సల్బరి ఉద్యమాలు గాని విఫలమైన తర్వాత నాటి లక్ష్యాలన్నీ కూడా రూపాంతరం చెంది, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకుంటే తప్ప ఈ లక్ష్యానికి చేరుకోలేమనే ఆలోచనతో మలి దశ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేవడం, సర్వ రోగ నివారిణిగా వాటన్నింటికీ సమాధానంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తప్ప పరిష్కారం ఉండదని పెద్ద ఎత్తున ఈ ప్రాంత ప్రజానీకమంతా పోరాటం చేశారు.

1.40 మ. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ కూడా రాజకీయాలకు అతీతంగా మలిదశ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచినపుడు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ దాదాపు చేయి చేయి కలిపి తెలంగాణ పోరాటం చేశారు. ఈ పోరాటాన్ని అర్థం చేసుకొని ఈ రాష్ట్రం లక్ష్యాలను విజయవంతం చేయడం కోసం ఆనాటి యుపిఐ ఛైర్మన్ సోనియాగాంధీ గారు గొప్ప ఆలోచన చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మార్గాన్ని చట్ట సభల ద్వారా సులభం చేశారు. ఈ సభలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం వారికి ఆనాడు సంఖ్యా బలం లేకపోయినా కానీ తెలంగాణ లక్ష్యం కోసం ఈ ప్రాంతంలో ఉన్నవారందరూ పోరాడారు. రాష్ట్రవిభజన చట్టం ఇక్కడికి వచ్చినపుడు రాజకీయ ప్రక్రియను ఒక రాజ్యాంగ ప్రక్రియను ముగించి పంపించడం కోసం వివిధ రాజకీయ పార్టీలు వ్యతిరేకించినప్పటికి ఈ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులందరూ రాష్ట్ర విభజనకు సహకరించారు. మేమంతా వేరు వేరు పార్టీలయినప్పటికీ కూడా ఆనాడు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టరుగా ఉన్న శ్రీధర్‌బాబు గారు ఒక బిల్లును, రాజకీయ ప్రక్రియ, రాజ్యాంగ ప్రక్రియను ప్రవేశపెట్టడం, నేను ఒక డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఆ తంతు ముగించి భారత ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అందరి ఉద్దేశం ఒక్కటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలి, లక్ష్యాలు నెరవేరాలి దాని ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆశ, ఆలోచన అందులో నుండి పుట్టుక వచ్చినవే అని చెప్పవచ్చు.

ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజల సమస్యలకు పరిష్కారాలు చూపించడానికి, లక్ష్యాలను చేరుకోవడానికి మనమందరం ముందుకు పోవాలి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి నిరుద్యోగం అనేది పెద్ద సమస్యగా ఉండేది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే మార్గం దొరుకుతుందనే ఆశ, ఉద్యోగాలు దొరుకుతాయన్న ఆశ, వీటన్నింటిలో నుండి వచ్చిన లక్ష్యాలతో పెద్ద ఎత్తున ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. మీరంతా కూడా ఈ బడ్జెట్ ద్వారా కావలసిన ఈ లక్ష్యాలను ఏర్పాటు చేయడం కోసం తీసుకోవాల్సిన ప్రణాళికలను సుదీర్ఘంగా చేయాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను. ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు, ఇళ్లు లేని పేద వారికి ఇళ్లు కట్టివ్వాలి, భూసేకరణ అవసరమైతే భూసేకరణ చేసి ఇండ్ల స్థలాలు కల్పించాలి, భూమి లేని నిరుపేదలకు కులాలకు అతీతంగా భూమి లేదా సంపద సృష్టించే రంగాలలో భాగస్వాములను చేయాలి, పేద, మధ్యతరగతి వారి పిల్లలు చదువుకోవడానికి ఇబ్బంది లేకుండా విద్యావ్యవస్థను ఏర్పాటు చేయాలి. మనం ఆస్తిగా మానవవనరులను సానపట్టి భవిష్యత్తు తరాలకు అందించాలి.

అధ్యక్షా ప్రభుత్వం చెప్పినట్లుగా, ప్రకటించినట్లుగా ప్రతి మండలంలో ఎల్‌కెజి నుండి పీజి వరకు మూడు పాఠశాలలకు తగ్గకుండా పాఠశాలలు ఏర్పాటు చేసుకుంటే విజ్ఞానవంతమైన తెలంగాణ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రజాస్వామ్యం రాకముందే నాలుగైదు దశాబ్దాల క్రితం ప్లేటో, అరిస్టాటిల్ లాంటి వారు ఎకాడమీస్ పెట్టి పెద్ద ఎత్తున సమాజాన్ని విద్యావంతులుగా చేశారు. ఐఐటీలు, ట్రిపుల్ ఐటీలు పెట్టండి, సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యావ్యవస్థలను ప్రజల అందుబాటులోకి తీసుకొని రండి, ప్రైవేటు యూనివర్సిటీల వల్ల పేదలకు అందుబాటులో లేని విద్య ఇబ్బందికరంగా మారుతుంది కాబట్టి దానికి సంబంధించిన క్లాసెస్‌ను కూడా

ప్రభుత్వ యూనివర్సిటీలలో పెట్టే విధంగా చూడండి. ఇవన్నీ ఎందుకు చెపుతున్నానంటే ఇవన్నీ తీర్చడానికి ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి మీరు తొలి ముఖ్యమంత్రి. తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఆనాడు సుదీర్ఘమైన దేశ స్వాతంత్ర్యం పోరాటం కోసం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కమిటీ పోరాటం చేసి దాదాపు రెండువందల సంవత్సరాలు బ్రిటీష్ కలోనియకల్ పీరియడ్‌లో ఈదేశమంతా డ్రెయిన్ అయిపోతుంటే ఈదేశాన్ని కాపాడటానికి పెట్టిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వానికి, ఉన్న వ్యవస్థలన్నీ కుప్ప కూలిపోవడం మనమందరం చూశాము. ఆహారధాన్యాలు లేక కరువుకాటకాలు, దేశవిభజన జరిగి ఎక్కడచూసినా అల్లర్లు, విధ్వంసాలు, మతకల్లోలాలతో కూడుకున్న పరిస్థితులు గుండుసూదిని కూడా ఉత్పత్తి చేసుకోలేని పరిస్థితిలో భారతదేశం.. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ఆనాడు దేశప్రజలందరూ ఆకాంక్షించినట్లుగా స్వాతంత్ర్యం వస్తే సర్వ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అందరూ ఆ ఉద్యమంలో పాల్గొన్నారు. తెచ్చుకున్న స్వతంత్ర్య భారత దేశానికి ప్రపంచమంతా ఈ దేశం విఫలమైతే బాగుండని చూసే పరిస్థితి, వాళ్లందరూ నవ్వుతూ ఉండే సమయంలో ఈ దేశాన్ని ఏవిధంగా నిలబెట్టాలనే ఆలోచనతో సుదీర్ఘంగా ఆలోచన చేసిన గొప్ప దార్శనికుడు శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు. ఇది మనందరికి స్ఫూర్తిదాయకంగా చెప్పవచ్చు. ఈ రాష్ట్రానికి సంబంధించి కూడా కులలన్నీ నిజం చేయడానికి ఆనాడు ఉన్న పరిస్థితులకంటే కూడా ఇక్కడేం భిన్నంగా ఏం లేవు. అటువంటి పరిస్థితులలో ఆయన ఏవిధంగా నిబద్ధతతో నిలబడి అనేక సమస్యలు అధిగమించి ఈ దేశానికి పంచవర్ష ప్రణాళికలతో సైన్స్ అండ్ టెక్నాలజీని, సైంటిఫిక్ టెంపర్‌తో ఈ దేశ పాలన ఏవిధంగా అందించాడో ఒక్కసారి మనమందరం ఆలోచన చేస్తే చాలా గొప్ప విషయాలు కనిపిస్తాయి. ఆరోజున దేశానికి సరిపడే ఆహారధాన్యాలు లేవు, హైదరాబాద్,కాశ్మీర్ లాంటి స్ట్రాటజీ ప్లేసెస్ భారతదేశంలో అంతర్భాగం కావడానికి వ్యతిరేకిస్తున్న పరిస్థితులు... అలాంటి పరిస్థితులలో పండిట్ జవహర్‌లాల్ లాంటి నాయకుడు కాకుండా ఇప్పుడున్న లాంటి పాలకులు ఆ రోజులలో ఉండి ఉంటే ఈ దేశ పరిస్థితి ఏవిధంగా ఉండేదో ఏమాత్రం ఊహించలేని పరిస్థితి కనిపిస్తుంది. అధ్యక్షా ఒక సారి ఆలోచన చేయండి ? దీనికి సంబంధించి ఒక పెద్ద మనిషి చాలా గొప్పగా చెప్పారు నెహ్రూవియన్ థాట్ గురించి.

1.50 మ. American Political Scientist Mr. Michael Bruter wrote "Whatever progress has been achieved primarily in this Country is due to the efforts of Prime Minister Nehru. Indeed, he is the heart and soul and mind of India." ఆ heroic స్ట్రగుల్ నుంచి వచ్చిన అనేకమంది ఆలోచనలకు ప్రతిరూపమే నెహ్రూగారు, భారతీయుల హార్ట్ అండ్ సోల్‌గా, ఈ దేశ ప్రధానిగా అనేక పునాదులు వేశాడని చాలా గొప్పగా రాశాడు. అట్లాగే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తొలి ముఖ్యమంత్రిగా, ఆనాడు ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు రైతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, నిరుద్యోగులు చివరికి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మెంబర్స్, సకల జనులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించారు. వారందరి లక్ష్యాల పరిష్కారాలకు మీరు హార్ట్ అండ్ సోల్‌గా ఉండి ఈ రాష్ట్రం అభివృద్ధి కావాలని మేమంతా కోరుకుంటున్నాము. నెహ్రూవియన్ ఫిలాసఫీగా, ఒక స్టేట్స్‌మేన్‌లాగా మీరు ఉండాలని కోరుకుంటున్నాము. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాలు ఉంటాయి. ప్రతిపక్షాలను కూడా మీరు కలుపుకొని, కక్ష్య సాధింపు ధోరణులు లేకుండా, చర్యలకు పాల్పడకుండా అందరినీ కలుపుకొని, తీసుకుని పోయే వ్యవస్థకి నెహ్రూ గారిలా ఆదర్శంగా ముందుకు పోవాలని నేను కోరుకుంటున్నాను.

నేను నెహ్రూవియన్ ఫిలాసఫి గురించి మాటిమాటికి ఎందుకు చెబుతున్నానంటే ఈ దేశానికి ఆ ఆలోచన లేకపోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో పడతాము. ఇప్పుడున్న

ప్రధానమంత్రిగారిని ఒకసారి చూస్తే ఎక్కడా సైంటిఫిక్ టెంపర్మెంట్ లేదు. కరోనా లాంటిది వస్తే చప్పట్లు కొట్టమని అన్నాడు. లోపల దీపాలు ఆర్పేసి, బయట క్యాండిల్ పెట్టమని అన్నాడు. ఆనాడు నెహ్రూవియన్ వ్యవస్థ ఈ దేశానికి ప్రభుత్వరంగ సంస్థలను, ఆస్తులను సృష్టిస్తే.. మేము అమ్మేస్తామని అంటున్నారు. ఒకటికాదు ఈ దేశ సంపద మొత్తాన్ని అమ్మేయటమే కాదు, అప్పనంగా మొత్తం ఆయనకు సంబంధించిన క్రోనీ క్యాపిటలిస్ట్‌లకు అందిస్తున్నారు. ఈ రోజు పేదల స్థితిగతులకు పనికొచ్చే, పెద్ద ఎత్తున ఉపయోగపడే "ఎన్ఆర్ఈజీఎస్" లాంటిదాన్ని ఒక లక్షా పదకొండు వేలకోట్ల రూపాయలు ఉంటే దాన్ని ఈ దేశ బడ్జెట్‌లో అరవై వేల రూపాయలకే కుదించి పేదలపై కక్ష సాధించుకునే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. రైతులకు కావలసిన రుణమాఫీలు, ఉచిత కరెంటు ఇవ్వరు కానీ, బహుళజాతి సంస్థలకు దాదాపు పదకొండు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి పెద్ద ఎత్తున బహుళజాతి సంస్థల ప్రభుత్వంగా ప్రజాస్వామ్య రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

రాహుల్ గాంధీగారు చెప్పినట్లు ఈ దేశాన్ని ఆర్థికంగా ఉన్న వాళ్లని ఒకపక్కన, ఆర్థికంగా లేని వాళ్లను ఇంకోపక్కన చేసే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఇలాగే ముందుకు కొనసాగితే పెద్ద ఎత్తున మనం కోరుకున్న ప్రజాస్వామ్యం, అంబేద్కర్ గారు చెప్పిన రాజ్యాంగ ప్రిన్సిపల్స్, స్పిరిట్ అనేది ఈ దేశంలో లేకుండా సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకొని వారే అధికారంలోకి వచ్చి అంతిమంగా ఈ ప్రజాస్వామ్యాన్ని బహుళజాతి సంస్థల చేతుల్లో పెట్టే అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు మనకు కనిపిస్తున్నాయి. అందుకే ఈ పాలనకు వ్యతిరేకంగా ఈ దేశంలో పెద్ద ఎత్తున సెక్యులర్ భావాలు, ఆలోచనలు, సోషలిస్ట్ భావాలు కలిగిన నాయకత్వం, అనేక రకాల మతాలు, కులాలు నివసిస్తున్న ఈ సమాజాన్ని ఏకతాటిపై నిలబెట్టే నాయకత్వం, వ్యవసాయరంగానికి పెద్ద ఎత్తున పీటలు వేసి ఆహార ధాన్యాలు అందించే ఆలోచన కలిగిన ప్రభుత్వాల అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని నేను ఒక్కటే మీ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనము తెచ్చుకున్న అనేక లక్ష్యాల్లో భాగంగా పాలమూరు-రంగారెడ్డి గానీ, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి గానీ తెచ్చుకున్న వాటిలో మన క్రిష్ణా రివర్ వాటర్‌లో మన వాటా ఎంత, ఎందుకు ఈ ప్రభుత్వం దశాబ్ద కాలం పూర్తయినా కేంద్రప్రభుత్వం క్రిష్ణా రివర్ వాటర్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాని ఎందుకు ఇవ్వలేకపోతుంది. ఈ రాష్ట్రం తెచ్చుకుందే నీళ్లకోసం, నీళ్లు తెచ్చుకునేందుకు జరిగిన పోరాటంలో ఉద్భవించిన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ధ కాలమైనా నదిలో నీళ్ల కేటాయింపు జరగక పోతే ఎట్లా? దీనికోసం పెద్ద ఎత్తున మనం పోరాటం చేయాల్సిందే, అవసరమైతే ఈ నీళ్ల కోసం ఇబ్బందిపడే ప్రజానీకం అందరినీ కూడా ఏకతాటిపైకి తీసుకొని వచ్చి మనం కేంద్రం నుంచి దీనికి కావాల్సిన లక్ష్యాలను చేరేటట్లుగా పోరాటం చేయవల్సిందే.

అలాగే వైద్యానికి సంబంధించి నేను మీకు ఒక విజ్ఞప్తి చేయదలుచుకున్నాను. బడ్జెట్‌లో 4.18 శాతం కేటాయించారు. మీ ద్వారా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను, దీని మీద దృష్టిపెట్టి మనం ఇంకా పెద్ద ఎత్తున ఈ సమాజాన్ని వైద్యపరంగా, విద్యాపరంగా అభివృద్ధి చేసుకోడానికి కావాల్సిన నిధులు కేటాయించండి. విద్యకు 6.56 శాతమే నిధులిచ్చారు దానిని పెంచండి. వ్యవసాయం, రైతుబంధు, రుణమాఫీ, బీమా వాటితోపాటు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఫీడ్, ఫర్టిలైజర్స్, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీలను ఇవ్వడం కోసం ఆలోచన చేయండి. గ్రీన్ ఫాడర్ గానీ, గ్రీన్ హౌసెస్ గానీ, పాలీ హౌసెస్ గానీ, సబ్సిడీ ఫాం మెకనైజేషన్ గానీ, ట్రాక్టర్ రోటావేటర్స్, హార్వెస్టర్స్, కల్టివేటర్స్, స్ప్రేయర్స్ మెదలగునవి ఇవ్వడం కోసం ప్రయత్నం చేయండి.

పోడు భూములకు సంబంధించి గిరిజనులు, ఆదివాసీలు, అడవిలో పుట్టిన బిడ్డలు. మన బిడ్డలు వాళ్లంతా

గోదావరి, కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అక్కడే పుడతారు, పెరుగుతారు, జీవితం సాగిస్తారు, ముగిస్తారు. అటువంటి వారికి 2006లో యూపీఏ ప్రభుత్వం ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ తీసుకువచ్చింది. దానికి సంబంధించి చట్ట ప్రకారం వాళ్లకు కావాల్సిన విధంగా హక్కులను కల్పించి ఆత్మగౌరవంతో బ్రతికే వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం మీరు నిర్ణయం తీసుకుంటామని ప్రతి సందర్భంలో చెబుతూవచ్చారు. మేము కొద్ది రోజుల్లోనే ఆ భూములను పంచుతామని ఇటీవల ముఖ్యమంత్రిగారు కూడా ప్రకటించారు. త్వరగా ఆ భూములను పంచే కార్యక్రమానికి తేదీని ప్రకటించి, త్వరగా పంపిణీ చేయవల్సిందిగా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అడవులను కాచే ఫారెస్ట్ అధికారులపైన దాడులను ముక్తకంఠంతో ఖండించాల్సిందే.. దాంట్లో రెండో ఆలోచన లేదు. కాకపోతే ఆ అడవిలో నివసిస్తున్న ప్రజానీకం, అక్కడ తాగడానికి ఏర్పాటు చేసుకున్న బావులలో నీళ్లు లేకుండా చేస్తే వాళ్లు వెళ్లిపోతారని ఆలోచనతో ఆ బావులలో పెంటను వేయడం, మూత్రాన్ని చల్లడం, రకరకాల వికృత చేష్టలు మానవత్వానికి మాయనిమచ్చ వంటివి. అలా చేసే సంఘటనలు ఒకటి రెండు జరిగాయి. నేను పేర్లు చెప్పను, దయచేసి అధికారులకు ఆ రకమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు, కేంద్ర నిధులు ఫ్రీజింగ్ పెడుతున్నారు, ఆ ఫ్రీజింగ్‌ను కూడా తొలగించాల్సిందిగా కోరుతున్నాను. జర్నలిస్టులకు సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంటును సాధ్యమైనంత మేరకు అమలు చేయండి, అర్హత కలిగిన అందరికీ కూడా పట్టాలివ్వడం కోసం ప్రయత్నం చేయండి. గత ప్రభుత్వాల హయాంలో పంచిన అసైన్డ్ ల్యాండ్ భూములను ప్రభుత్వం తిరిగి తీసుకోకుండా వాళ్లవి వాళ్లకే ఉండేటట్లుగా చూడవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

యానిమల్ హస్‌బెండరీకి సంబంధించి ఔట్‌లెట్స్ మార్కెట్‌కు సంబంధించి చాలా చోట్ల రోడ్లవెంబడి చేపలు పెట్టి అమ్ముకునే పరిస్థితి మనం చూస్తున్నాము, నిన్న మంత్రిగారికి కూడా విజ్ఞప్తి చేశాను. ఈ మత్స్యసంపద బాగా పెరిగిందని చెబుతున్నారు కాబట్టి ఆ ఔట్‌లెట్స్ అన్నీ కూడా ఒక పద్ధతిగా, హైజీనిక్‌గా ఉండేటట్లు కొన్ని సెంటర్లను ఇవ్వవలసిందిగా చెబుతున్నాను. మిల్క్ యానిమల్స్ పెంచవలసిందిగా చెబుతున్నాము. గొర్రెల పెంపకం చేయవలసిందిగా చెబుతున్నాము, పూసల కులం అందరికీ తెలిసిందే, గ్రామ గ్రామానికి తిరిగి పసుపు, కుంకుమ, గాజులు అమ్ముకునే వారిని DNT SEED Scheme (Scheme for Economic Empowerment of Denotified/Nomadic/ Semi-Nomadic Tribes) లో చేర్చడంకోసం గౌరవ ముఖ్యమంత్రిగారు నేరుగా కేంద్రానికి లేఖ రాసి వారి అవసరాన్ని తీర్చవలసిందిగా కోరుతున్నాను.

అట్లాగే గల్ఫ్ కార్మికులకు సంబంధించి సంక్షేమానికి నిధులు కేటాయించమని చెబుతున్నాను. పత్తిరైతుల గురించి కేంద్రప్రభుత్వం సిసిఐకి నిధులు కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించిందని నిన్నంతా మనం మాట్లాడుకున్నాము. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సాగవుతున్న పంట పత్తి, ఒకవేళ కేంద్రం సిసిఐని మూసి వేస్తే దళారులు పెద్ద ఎత్తున పత్తి రైతులను మోసం చేసే పరిస్థితి వస్తుంది కాబట్టి సిసిఐ కొనసాగడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద తీసుకువచ్చే ఒత్తిడి ఏ స్థాయిలో ఉండాలో ఆ స్థాయిలో ఉండాలి, అట్లాగే కేంద్రం చేయకపోతే కూడా ఈ రాష్ట్రంలో ఉండే రైతాంగ సోదరులందరినీ భాగస్వాములు చేసి వారి మీద ఒత్తిడి తీసుకువచ్చే కార్యక్రమం చేయాలి, అది కూడా సాధ్యం కాకపోతే రాష్ట్రప్రభుత్వమే ఈ పత్తి రైతులను ఆదుకోవడం కోసం కార్యకలాపాలను చేపట్టాలని మీ ద్వారా నేను కోరుతున్నాను. అట్లాగే చాలా అంశాలు ఈ సందర్భంగా మేము ప్రతిపక్ష సభ్యులము కాబట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పదేపదే రెప్రజెంటేషన్లు ఇస్తున్నాము. వాటిని కూడా మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

పేద ప్రజలకు 100 గజాల చొప్పున ఇళ్ల జాగా కలెక్టర్ ద్వారా ఇచ్చే జీవోను ఎక్కడ అయితే ఆక్రమణలో ఉన్నాయో వాటిని అమలు చేసేటట్లుగా చూడవల్సిందిగా కోరుతున్నాను. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతున్నాను. ఐకెపీ ఉద్యోగుల జీతాలు పెంచడంకోసం ప్రయత్నం చేయండి, పెద్ద ఎత్తున బడ్జెట్ ఉంది కాబట్టి వీఆర్ఏల స్కేల్ ప్రకటిస్తామన్నారు, ఇంత వరకు లేదు. సర్పంచులు చేసిన పనులకు త్వరగా బిల్లులివ్వండి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకానికి కొంత నిధులు పెంచడం కోసం ప్రయత్నం చేయండి. సేవాలాల్ మహరాజ్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించడానికి ప్రయత్నం చేయండి. ముస్లీం మైనారిటీ సోదరులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంకోసం ప్రయత్నం చేయండి. ఇళ్ల స్థలం ఉన్న వారికి ఇళ్లు కట్టుకోవడానికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు, దానికి వెంటనే నిధులు కేటాయించండి. ఆ స్థలం లేని వారికి స్థలం కేటాయించండి.

మియాపూర్ నుండి సంగారెడ్డి రామ్ మందిర్ చౌరస్తా, సదాశివపేట ఎన్ఎంఆర్ఎఫ్ వరకు మెట్రో రైలును పొడగించాలని కూడా పదే పదే మా శాసనసభ్యులు జగ్గారెడ్డిగారు కోరుతూ వచ్చారు.

2.00 మ. అంతిమంగా నేను చెప్పేదేమంటే, ఈ దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను గురించి ఒక దశాబ్ద కాలం తరువాత మనం మాట్లాడు కుంటున్నాం కాబట్టి ఆర్థికస్థితిగతులు, రాష్ట్రప్రయోజనాలతో బాటు ఒక ఫిలాసఫీని కూడా ఈదేశానికి, రాష్ట్రానికి అందించాల్సిన అవసరమున్నది. ప్రగతి, జ్ఞానంతో అభివృద్ధి చెందితే సమాజం గొప్పగా అభివృద్ధి చెందుతుంది. ప్రగతి, జ్ఞానం లేకుండా కేవలం భావోద్వేగాలను మాత్రమే రెచ్చగొట్టి దాంట్లోనుంచే ప్రయోజనాలను పొందాలనే ఆలోచన చేసే రాజకీయ పార్టీలు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున విచ్ఛిన్నకర శక్తులుగా మారబోతున్నాయి. కొన్ని దశాబ్దాలపాటు పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఇటువంటి భావోద్వేగాలకు గురై ఏ లక్ష్యాల కోసమైతే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో ఆ లక్ష్యాలు నిర్వీర్యం కాకుండా ఉండటం కోసం ఇటువంటి భావోద్వేగాలను రెచ్చగొట్టే పరిస్థితులు ఈ రాష్ట్రంలో రాకుండా చూసుకోవాల్సిన అవసరం కూడా ఈ రాష్ట్రఆవిర్భావం కోసం పోరాటంచేసిన ప్రతి ఒక్కరిపైన ఉన్నదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే మన సుదీర్ఘ పోరాటం జ్ఞానంతో, విజ్ఞానంతో సాధించుకున్న రాష్ట్రంలో వచ్చే సంపదను ఆ రకంగా పంచుకొని అభివృద్ధి చేసుకుంటే తప్ప ఇంత కాలం చేసిన పోరాటమంతా వృధా కావడమే కాకుండా బూడిదలో పోసిన పన్నీరవుతుంది. నెహ్రూవియన్ ఫిలాసఫీ మన తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఏ రకంగానైతే ఆనాటి భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అందరి హార్ట్ అండ్ సోల్‌గా అతను ఎదిగి ప్రణాళికలు పూర్తిచేసి ఈ దేశ భవిష్యత్తు కోసం మార్గాన్ని సుగమం చేశారో ఇది అందరం కలిసి సాధించుకున్న ఈ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రిగా ఒక స్టేట్స్‌మెన్‌గా ఈ రాష్ట్రం కోసం పోరాటం చేసిన అందరి ప్రజల హార్ట్ అండ్ సోల్‌ని పరిగణనలోనికి తీసుకొని దీనికి పునాదులు వెయ్యాలి తప్ప ఒక్క రాజకీయ నాయకుడిగా మాత్రం కాదని తెలియజేస్తూ, ఆ రకంగా ఈ రాష్ట్రపునాదులు పడాలని ఆశిస్తూ, ఈ బడ్జెట్‌ను అన్ని వర్గాల ప్రయోజనాల కోసం వాడాలని నేను మనస్పూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బాల్క సుమన్ (చెన్నూరు):- అధ్యక్షా, 2023-24 ద్రవ్య వినిమయ బిల్లు మీద నాకు మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెప్పేది ఏమిటంటే development without welfare is no meaning అని ముఖ్యమంత్రిగారు చాలా బలంగా నమ్ముతారు కాబట్టే గత 9 బడ్జెట్‌లు గాని ఇప్పటి ఈ బడ్జెట్ గాని చూసుకుంటే బడ్జెట్ ఏదైనా సరే సంక్షేమ కార్యక్రమాలకు, సంక్షేమ రంగాలకు పెద్దపీట వేయడం ముఖ్యమంత్రి గారు మొదటి నుంచి

ఆచరిస్తున్న విధానం. దాంట్లో ప్రధానంగా రైతులు, బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా ప్రతీ బడ్జెట్ కూర్పు జరుగుతున్నది.

ముఖ్యంగా ఈ 2023–24 బడ్జెట్‌కు సంబంధించి చూసుకుంటే వ్యవసాయ రంగానికి 26వేల 831 కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. అదే విధంగా నీటిపారుదల రంగానికి 26 వేల 885 కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. విద్యుత్తు రంగానికి సంబంధించి రైతులకు 24 గంటల ఉచిత కరెంటును సరఫరా చేస్తున్నాం, అదే విధంగా దళిత, గిరిజన గృహావసరాలకు కూడా కొంత మనం ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నాం కాబట్టి ఆ అవసరాలను తీర్చేందుకు 12వేల 727 కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. వైద్య ఆరోగ్యానికి సంబంధించి 12వేల 161 కోట్ల రూపాయలు కేటాయించుకోవడం జరిగింది. విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 19వేల 93కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. అదే విధంగా గ్రామసీమలు బాగా అభివృద్ధి చెందాలి, ఆ గ్రామాల సౌభాగ్యం ద్వారా భారతదేశం అభివృద్ధి చెందుతుందనే గాంధీ గారి సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన నాయకుడిగా పంచాయతీరాజ్ శాఖకు 31 వేల 426 కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. అదే విధంగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖకు 11 వేల 372 కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. రోడ్లు మరియు భవనాల శాఖకు 22 వేల260 కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. ఈ విధంగా పలు కీలకమైన శాఖలకు ప్రాధాన్యతను బట్టి కేటాయింపులు చేసుకోవడం జరిగింది.

ముఖ్యంగా కొన్ని ముఖ్యమైన పథకాల వలన తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆలోచనతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారి సంక్షేమం గొప్పగా కొనసాగాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన కొన్ని పథకాలకు సంబంధించి కూడా చాలా అద్భుతంగా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. దానికి సంబంధించి మచ్చుకు కొన్ని ఉదాహరణలు చెబుతాను. ఆసరా పెన్షన్‌లకు సంబంధించి 12 వేల కోట్ల రూపాయలు, తెలంగాణ దళిత బంధు పథకానికి 17 వేల 700 కోట్ల రూపాయలు కేటాయించుకోవడం జరిగింది. మొన్న ప్రతిపక్ష సభ్యులు దళిత బంధు పథకం అమలు గురించి మాట్లాడితే నేను మధ్యలో కల్పించుకొని మాట్లాడటం జరిగింది. భారతదేశంలోనే ఇవ్వాళ దళితుల విషయంలో భారతీయ జనతా పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో దళితుల మీద అత్యాచారాలు, హత్యలు, దాడులు, దమనకాండలు జరుగుతుంటే కేసీఆర్ గారి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్రంలో దళితుల సంక్షేమం కోసం దళిత బంధు లాంటి పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలను ఇస్తూ దళితులకు అండగా నిలబడుతున్న అభినవ అంబేద్కర్ మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. అందుకోసమే ఈ బడ్జెట్‌లో దళిత బంధు పథకానికి 17 వేల 700 కోట్ల రూపాయలు కేటాయించుకున్నాం.

అంతే కాకుండా రైతుల సంక్షేమం కోసం రైతు బంధు పథకాన్ని మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టి 15 వేల 75 కోట్ల రూపాయలు, రైతు బీమా పథకానికి సంబంధించి 1 వెయ్యి 589 కోట్ల రూపాయలు, రైతుల రుణమాఫీకి సంబంధించి 6 వేల385 కోట్ల రూపాయలు కేటాయించుకోవడం జరిగింది.

అదే విధంగా బలహీన వర్గాల గృహ నిర్మాణానికి సంబంధించి 12వేల కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. ఈ రకంగా ముఖ్యమైన సంక్షేమ పథకాలన్నింటికి కూడా పెద్ద మొత్తంలో బడ్జెట్‌ను కేటాయించుకొని ముందుకు పోతున్నాం. నేను ఒక తెలంగాణ బిడ్డగా తెలంగాణ ఉద్యమంలో ఆనాడు స్వరాష్ట్రం సాధించుకోవాలి, స్వరాష్ట్రాన్ని సాధించుకుంటే మన తెలంగాణ ప్రజల కళ్లలో ఆనందాన్ని చూస్తామని బలంగా నమ్మి కేసీఆర్

గారి నాయకత్వంలో మా మూతుల మీద లేత మీసాలు ఉన్నప్పటికీ వారి చెయ్యి పట్టుకొని ఉద్యమంలో ముందుకు నడిచాం. నా వయస్సు అప్పుడు 20 సంవత్సరాలు. నేను మాస్టర్స్ కోసం మొదటి సంవత్సరం యూనివర్సిటీకి వచ్చినప్పటి నుంచి సుదీర్ఘంగా వారి వెంట నడిచాం, ఆ ఆకాంక్షతో బలంగా వారు చెప్పింది నమ్మి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే మన బతుకులు బాగుపడతాయని నమ్మి పద్నాలుగు సంవత్సరాలు వారి నాయకత్వంలోని పోరాటంలో మేం పాల్గొని ఈ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాల పైచిలుకు కాలంలో ఇవ్వాళ కళ్ల ముందట మన ప్రగతి కనబడుతున్నందుకు తెలంగాణ బిడ్డలుగా మేం గర్వపడుతున్నాం.

భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రం జనాభా 2.9 శాతం కానీ భారత జిడిపిలో మన వాటా 4.9 శాతం, కొంత మంది ఇదే శాసనసభ వేదికగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చిమ్మ చీకట్లుగా మారుతుంది, పరిశ్రమలు రావు, పెట్టుబడులు రావు, కృష్ణా, గోదావరి నదుల నీళ్లు రావు, ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం చాలా హైట్‌లో ఉంది, కృష్ణా, గోదావరి నదులు లోతట్టున ఉన్నాయి కాబట్టి నీళ్లు ఎలా తెచ్చుకుంటారని వెటకారం చేసిన సందర్భం నాకింకా గుర్తున్నది. ఇవ్వాళ భౌగోళికంగా గాని, జనాభా పరంగా గాని మనకంటే దేశంలో పెద్ద రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలకంటే మన తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంలో గాని, తలసరి విద్యుత్తు వినియోగంలో గాని, రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో గాని అన్ని పెద్ద రాష్ట్రాలకంటే మన రాష్ట్రం అగ్ర భాగంలో ఉన్నదని చెప్పడానికి నేను తెలంగాణ బిడ్డగా గర్వపడుతున్నాను.

2.10 మ. అధ్యక్షా, కొన్ని ఫిగర్స్‌ని తమరి ద్వారా నేను సభ దృష్టికి తీసుకువస్తాను. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 2014-15లో జిఎస్‌డిపి గ్రోత్ రేట్ 13 శాతం ఉంటే, 2021-22 సంవత్సరానికి 18.47 శాతమే. బిహార్ జిఎస్‌డిపి గ్రోత్ రేట్ 2014-15 సంవత్సరానికి 8.15శాతం ఉంటే, 2021-22 సంవత్సరానికి 15శాతం మాత్రమే. కర్ణాటక జిఎస్‌డిపి గ్రోత్ రేట్ 2014-15 సంవత్సరానికి 11.91 శాతం ఉంటే, 2021-22 సంవత్సరానికి 18.39శాతం మాత్రమే. మహారాష్ట్ర జిఎస్‌డిపి గ్రోత్ రేట్ 2014-15 సంవత్సరానికి 7.85శాతం ఉంటే, 2021-22 సంవత్సరానికి కొద్దిగ పెరిగింది. రాజస్థాన్ జిఎస్‌డిపి గ్రోత్ రేట్ 2014-15 సంవత్సరానికి 11.73 శాతం ఉంటే, 2021-22 సంవత్సరానికి 18 శాతం మాత్రమే. ఉత్తరప్రదేశ్ జిఎస్‌డిపి గ్రోత్ రేట్ 2014-15 సంవత్సరానికి 7.6 శాతం ఉంటే, 2021-22 సంవత్సరానికి 13 శాతం మాత్రమే. అదే తెలంగాణది జిఎస్‌డిపి గ్రోత్ రేట్ 2014-15 సంవత్సరానికి రాష్ట్రం వచ్చిన కొత్తలో 12 శాతం ఉంటే, 2021-22 సంవత్సరానికి 19శాతానికి పైగా పెరిగింది.

తలసరి ఆదాయంలో per capita 2011-12 నుండి 2020-21 వరకు లెక్కలు తీస్తే, ఆంధ్రప్రదేశ్‌ది 2020-21 నాటికి రూ.1,76,707/- మాత్రమే. బిహార్‌ది రూ.43,605/- మాత్రమే. చత్తీస్‌ఘడ్‌ది రూ.1,04,943/- మాత్రమే. ఘనమైన ప్రధానమంత్రి స్వంత రాష్ట్రమైన గుజరాత్‌ది రూ.2,12,821/- మాత్రమే. భారతీయ జనతా పార్టీ పరిపాలనలోని మహారాష్ట్రది రూ.1,93,121/- మాత్రమే. కాంగ్రెస్ నాయకత్వంలోని రాజస్థాన్‌లో రూ.1,15,933/- మాత్రమే. తమిళనాడులో రూ.2,12,174/- మాత్రమే. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో తలసరి ఆదాయం రూ.61,666/- మాత్రమే. అదే 2020-21 నాటికి తెలంగాణ తలసరి ఆదాయం రూ.2,31,103/-గా ఉన్నది. కేవలం 2020-21 కాకుండా లేటెస్ట్ ఫిగర్స్ తీసుకున్నట్లయితే 2022-23కి మన తలసరి ఆదాయం రూ.3,17,115/-. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ లాంటి పెద్ద నాయకులు పరిపాలిస్తున్నటువంటి రాష్ట్రాలకు అందనంత దూరంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళ్ళింది.

ఇక్కడ ఇంకో కంపారిజన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, 2014లో గౌరవ ముఖ్యమంత్రి గారు బాధ్యతలు స్వీకరించారు. కేంద్రంలో 2014లో ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ గారు బాధ్యతలు స్వీకరించారు. ఆనాడు 2014లో మన రాష్ట్ర స్థూల ఉత్పత్తి(జిఎస్‌డిపి) - రూ.4,51,580 కోట్లు మాత్రమే. కానీ, ఈరోజు కెసిఆర్ గారి నాయకత్వంలో మన రాష్ట్ర స్థూల ఉత్పత్తి - రూ.13,27,495/- కోట్లు. ఇది మన ముఖ్యమంత్రి గారి పనితీరుకు, వారి కార్యదక్షతకు, కమిట్‌మెంట్‌కు నిదర్శనం. అదేవిధంగా మన రాష్ట్ర స్థూల ఉత్పత్తి యావరేజ్ గ్రోత్ రేటు 2011 నుండి 2022 వరకు తీసుకుంటే 12.81 శాతం. అదే కేంద్ర ప్రభుత్వానిది చూస్తే 9.07 శాతం మాత్రమే.

తలసరి ఆదాయంలో ఆనాడు 2013-14లో తెలంగాణలో రూ.1,12,162/- ఉంటే, ఇవాళ రూ.3,17,115/-లుగా ఉంది. ఆనాడు నరేంద్ర మోదీ గారు వచ్చినప్పుడు దేశంలో తలసరి ఆదాయం - రూ.79,118/- ఉంటే, 2022-23కు వచ్చేసరికి కేవలం రూ.1,70,620/- మాత్రమే. అంటే, మనలాగా మోదీ గారు పరిపాలించి ఉంటే అద్భుతంగా భారతదేశం తలసరి ఆదాయం పెరిగేది. దేశం యొక్క జిడిపి రేటు పెరిగేది, దేశం యొక్క గ్రోత్ రేటు పెరిగేది. కానీ, ఈరోజు ప్రధాని కేవలం అదాని కోసమే పని చేస్తున్నారు, ప్రజల కోసం పనిచేయడం లేదు. ఇవాళ మోదీ మోడల్ అంటే కేవలం దేశ సంపదను కొద్దిమందికి దోచిపెట్టడం, కెసిఆర్ మోడల్ అంటే రాష్ట్ర సంపదను ప్రజలకు పంచిపెట్టడం. మోదీకి - కెసిఆర్‌కు ఉన్న తేడా అది. కాబట్టి, మన వృద్ధి రేటు బ్రహ్మాండంగా ఉంది, మన జిఎస్‌డిపి రేటు పెరిగింది, తలసరి విద్యుత్ వినియోగం పెరిగింది, తలసరి ఆదాయం కూడా పెరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా పదే పదే ప్రతిపక్షాల వాళ్లు అప్పులు, అప్పులు అని మాట్లాడుతుంటారు. ఈ అప్పుల గురించి గతంలో ఇదే అసెంబ్లీ వేదికగా ఆర్థిక శాఖా మాత్యులు గానీ, గౌరవ ముఖ్యమంత్రి గానీ చాలా క్లియర్‌గా చెప్పారు. 28 రాష్ట్రాల లెక్క తీసుకుంటే, రాష్ట్రాల స్థూల ఉత్పత్తిలో అప్పుల వాటా ఎంత శాతం ఉందని తీసుకుంటే, మనము 23వ రాష్ట్రంగా ఉన్నాం. అంటే కింది నుండి నాలుగైదు స్థానాల్లో ఉన్నాం. మనకన్నా ముందు ఎవరెవరు ఉన్నారంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నటువంటి రాజస్థాన్‌లో జిఎస్‌డిపిలో వారి అప్పుల వాటా 40.6 శాతం. బిహార్‌ది జిఎస్‌డిపిలో వారి అప్పుల వాటా 38.7 శాతం. ఘనమైన భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌ది జిఎస్‌డిపిలో వారి అప్పుల వాటా 36.4 శాతం. మనది కేవలం 28.2 శాతంగా మనం ముందుకు పోతున్నాం. తెచ్చిన అప్పులని కూడా మనం క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌గా చేస్తున్నాం. తెచ్చిన అప్పులతో ఒక కాళేశ్వరం, ఒక మిషన్ భగీరథ అదేవిధంగా హైదరాబాద్‌లో చాలా ఫ్లైఓవర్లు, రోడ్లు కనబడుతున్నాయి. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కనబడుతోంది. కానీ, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ గతంలోని 14 మంది ప్రధాన మంత్రుల కంటే, వేల లక్షల కోట్ల అప్పులు ప్రధానమంత్రి గారు చేశారు. ఆయన చేసిన అప్పులవల్ల దేశంలో ఒక్క అస్సెట్ అయినా క్రియేట్ కాబడ్డదా, దేశంలో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు కనబడుతోందా? మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్టు కనబడుతుందా? అని అడుగుతున్నాను. కేవలం ప్రధానమంత్రి ఆయన దోస్తుల కోసం అప్పులు చేస్తున్నారు. ఏ దేశం వెళ్లోస్తే, ఆ దేశంలో ఆయన దోస్తులకు కాంట్రాక్టులు అప్పజెప్పుతున్నారు తప్ప, దేశ ప్రజల కొరకు ఆయన పని చేయడం లేదు.

అధ్యక్షా, ఇంకా రెండు, మూడు ముఖ్యమైన విషయాలు చెబుతాను. నేను మాట్లాడుతూ, మాది సంక్షేమ బడ్జెట్, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మా ముఖ్యమంత్రి గారి పనితీరు ఉన్నదని ఎందుకు అన్నానంటే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని లెక్కలున్నాయి. 2004 నుండి 2014 వరకు దళితుల కోసం, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల కోసం, మైనారిటీల కోసం వాళ్లు చేసిన కేటాయింపులు

ఏమిటి? 2014-15లో మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఇవాల్టి వరకు దళితుల, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల కోసం, మైనారిటీల కోసం మనం చేసిన కేటాయింపులు ఏమిటో పెట్టబడినటువంటి ఖర్చు ఏమిటో ఒక్కసారి చూస్తే అర్థం అవుతుంది. కేటాయింపులు వారు కూడా చేశారు. పేపర్ల మీద, బడ్జెట్ ప్రతులమీద కేటాయింపులున్నాయి. కానీ, ఖర్చులు మాత్రం ఎంత చేశారో ఒకసారి చదివి వినిపిస్తాను.

2004-05 నుండి మొదలుకొని 2013-14 వరకు బిసిల సంక్షేమం కోసం ఆనాడు తెలంగాణలో అప్పటి ప్రభుత్వాలు ఖర్చు చేసింది కేవలం రూ.6,593కోట్లు మాత్రమే. మైనారిటీల కోసం 2004 నుండి 2014 వరకు అప్పటి ప్రభుత్వాలు తెలంగాణలో ఖర్చు చేసింది కేవలం రూ.925కోట్లు. దళితుల కోసం 2004 నుండి 2014 వరకు తెలంగాణలో కేవలం రూ.6,198కోట్లు. గిరిజనుల కోసం కేవలం రూ.3,438కోట్లు. ఇవి నాలుగు కలిపితే కూడా రూ.17,153కోట్లు మాత్రమే 2004 నుండి 2014 వరకు అప్పటి ప్రభుత్వాలు తెలంగాణ ప్రాంతంలో దళితులు, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీల కోసం ఖర్చుపెట్టారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమం కోసం మేము పెట్టినటువంటి ఖర్చు చూస్తే జమీన్-ఆస్మాన్ ఫరక్ ఉంది. 2014-15 నుండి 2022-23 వరకు మనం పెట్టినటువంటి ఖర్చు - బిసిల కోసం రూ.34,107కోట్లు. ఆనాడు పది సంవత్సరాల్లో బిసిల కొరకు రూ.6,593కోట్లు ఖర్చు చేస్తే, మనం రూ.34,107కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదేవిధంగా మైనారిటీల కోసం ఆనాడు వాళ్లు రూ.925కోట్లు ఖర్చు చేస్తే, మనం 2014 నుండి 2023 వరకు రూ.12,058కోట్లు ఖర్చు చేశాం. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే మైనారిటీల సంక్షేమానికి ఇంత ఖర్చు చేశాం. అదేవిధంగా దళితులకు ఖర్చు చేసింది 2014 నుండి 2023 వరకు రూ.93,283కోట్లు ఖర్చు చేశాం.

2.20 మ. ఇంతకంటే దుర్మార్గమైన విషయం ఏదైనా ఉందా? నేను తమరి ద్వారా కాంగ్రెసు సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి, మా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు తెలిసే విధంగా ఒక ముఖ్యమైన విషయాన్ని చెపుతున్నాను. ఆనాడు ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టులలో భాగంగా కేవలం 56,500 ఎకరాలకు మాత్రమే- సిర్పూర్ కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు ఈ నాలుగు నియోజకవర్గాలకు కలిపి వారు 56,500 ఎకరాలకు మాత్రమే నీళ్ళు పెట్టారు. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మేము దగ్గర దగ్గర 2,30,000 ఎకరాలకు నీళ్ళు పెట్టాము. ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఒక్క చెన్నూరు నియోజకవర్గానికే మూడు లిఫ్టుల ద్వారా 90,000 ఎకరాలకు నీళ్ళు తీసుకుపోయే క్రమంలో వాటి టెండర్లు పూర్తయ్యాయి, ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా త్వరలో పనులు కూడా ప్రారంభిస్తాము. ఆసిఫాబాద్, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గాలలో, సిర్పూర్ కాగజ్‌నగర్ -41,000, ఆసిఫాబాద్ -11,000, బెల్లంపల్లి- 64,000 ఎకరాలు, ఇది కాకుండా ఈ మూడు నియోజకవర్గాలలో స్థిరీకరణకు 21,000, వెరసి 2,30,000 ఎకరాలకు నీళ్ళు ఇవ్వడానికి ప్రాజెక్టును మా ముఖ్యమంత్రిగారు రీ-డిజైన్ చేస్తే, వాళ్ళేమో ప్రజల్లోకి తప్పుడు సమాచారం తీసుకునిపోతున్నారు.

భట్టిగారు నిన్న ఇంకో విషయం మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్ల అక్కడ భూములు మొత్తం మునిగిపోతున్నాయని మాట్లాడారు. ఇంతకంటే దుర్మార్గం ఏమన్నా ఉందా? 1986, 1996,2005 సంవత్సరాలలో మూడుసార్లు మా ఏరియాలో వరదలు వచ్చాయి. అప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు మేము కట్టలేదే? మరి అప్పుడు వరదలు వచ్చి వేల ఎకరాలు ఎలా మునిగిపోయాయి. మొన్న 2022 సంవత్సరంలో వరదలు వచ్చినపుడు, ముఖ్యమంత్రిగారి ఆదేశానుసారం మేమందరం అక్కడనే ఉన్నాము.

అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ అక్కడ 10 రోజులు పనిచేసి ప్రజలను కాపాడుకున్నాము. చెన్నూరు మండలంలో సోమన్‌పల్లి అనే గ్రామానికి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు గోదావరి నదిలో చిక్కుకుని పోతే ముఖ్యమంత్రిగారికి ఈ విషయం తెలిసి వెంటనే హెలీకాప్టరు పంపించి రెండు ప్రాణాలను కాపాడారు. వరదకు సంబంధించి ఎస్.ఆర్.ఎస్.పి నుంచి కాళేశ్వరం వరకు రెండున్నర నుంచి మూడున్నర లక్షల క్యూసెక్కుల వరద ఎప్పుడూ ఉంటుంది. ప్రాణహిత గోదావరిలో కలిసిన తరువాత మూడు నుంచి నాలుగున్నర లక్షల క్యూసెక్కుల వరద ఉంటుంది. వరదలు వచ్చిన సమయంలో కొంత ఎక్కువ వస్తుంటది, పోతుంటది. కానీ మొన్న 2022 సం.లో వచ్చిన వరద శ్రీపాద ఎల్లంపల్లి నుంచి కిందకు దాదాపు 13 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. రెండున్నర నుంచి మూడున్నర లక్షల క్యూసెక్కుల వరద వచ్చే దగ్గర దాదాపు 13 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. అదేవిధంగా ప్రాణహిత గోదావరి నదిలో కలిసిన తరువాత మూడు నుంచి నాలుగున్నర లక్షల క్యూసెక్కుల వరద వస్తుంటది. వరద వస్తుంటది, పోతుంటది. కానీ మొన్న 29 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. అంటే పైనుంచి 13 లక్షల క్యూసెక్కులు, ఇటు క్రింద నుంచి 29 లక్షల క్యూసెక్కుల వరద కలిస్తే మన చేతుల్లో ఏమన్నా ఉంటుందా అధ్యక్షా? అయినప్పటికీ కూడా ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు మాకు మార్గనిర్దేశకత్వం వహిస్తూ మీరు అక్కడే ఉండి ప్రజల ప్రాణాలు కాపాడండి, ఎవ్వరికీ నష్టం లేకుండా చూసుకోమని చెప్తే, మేమంతా వారం పదిరోజులు అక్కడే ఉండి పనిచేశాము. కానీ ఈరోజు కాంగ్రెసు పార్టీవాళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్ల వరదలు వచ్చాయని చిల్లర కామెంట్లు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వాళ్లకి ఇష్టం లేదు. ఎందుకంటే వాళ్ళు ప్రాజెక్టులు కట్టరు, పనులు చేయరు. ప్రాణహిత చేవెళ్ళ అని పేపర్లమీద అలోకేషన్లు ఉంటాయి. పేరు ఉంటది కానీ తమ్మిడిహట్టి దగ్గర తట్టెడు మట్టి తీయరు. చేవెళ్ళ దగ్గర సొరంగాలు త్రవ్వుతారు, పైసలు తింటారు. అంటే వాళ్ల లాగా మేము లేమని కాంగ్రెసు పార్టీ వాళ్లు బాధపడుతుంటారు.

అదే విధంగా నిన్న సింగరేణి గురించి బిజెపి పార్టీవాళ్ళు మాట్లాడుతున్నారు. నేను ఆ ప్రాంతానికి సంబంధించిన వాడినే కాబట్టి ఒక రెండు నిమిషాలు మాట్లాడి ముగిస్తాను. ఈరోజు సింగరేణి మీద కక్ష కట్టింది ఎవరధ్యక్షా? సింగరేణి కార్మికుల పొట్టకొడుతుందెవరు? ఈరోజు బొగ్గు బ్లాకులు సింగరేణికి ఇవ్వకుండా, విశాఖ ఉక్కు కర్మాగారానికి మైన్స్ ఇవ్వకుండా ఆ సంస్థను ఎలా వేలానికి పెట్టారో అలాగే సింగరేణి గనులు సింగరేణికి ఇవ్వకుండా ప్రైవేటు వారికి అప్పజెప్పి సింగరేణి సంస్థను దెబ్బతీయాలనే కుట్ర బి.జె.పి చేయడం లేదా? నరేంద్రమోడీ స్వయంగా రామగుండంకు వచ్చి సింగరేణిని ప్రయివేటుపరం చేయమని చెప్పిన 10రోజుల్లోనే బెంగుళూరులో నాలుగు బొగ్గుబావులని- శ్రావణపల్లి ఒసి., కెకె-6 మైన్, సత్తుపల్లి, కోయగూడెం ఈ నాలుగు మైన్లను వేలానికి పెట్టిన వాళ్ళు బి.జె.పి పార్టీ వాళ్ళు కాదా అధ్యక్షా? వాళ్లు సింగరేణి మీద కక్ష కట్టి, సింగరేణిని ప్రైవేటుపరం చేసి, సింగరేణి కార్మికులను రోడ్డున పడేయాలని చూస్తున్నారు. కానీ ఆ సింగరేణిని కాపాడి భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక ప్రభుత్వ రంగ సంస్థ లాభాల్లో కార్మికులకు 30% వాటాలు ఇచ్చిన ఏకైక నాయకుడు మా ముఖ్యమంత్రిగారు. నేను బిజెపి వాళ్ళను ఛాలెంజ్ చేస్తున్నాను. కోల్ ఇండియాలో కనీసం ఐదు శాతం అయినా లాభాల్లో వాటా ఇస్తున్నారా? కేంద్రం ఆధీనంలో ఉన్నటువంటి ఇతర ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో అయినా కనీసం ఐదు శాతం లాభాల్లో వాటా ఇస్తున్నారా? వీళ్ళ ప్రభుత్వ హయాంలో గతంలో వారసత్వ ఉద్యోగాలను తీసేసారు. మా ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఈ విషయంపై మీటింగు పెట్టి వారసత్వ ఉద్యోగాలు తిరిగి పునరుద్ధరించి 15 వేల మంది పిల్లలకు మా ఏరియాల్లో డిపెండెంటు ఉద్యోగాలు ఇప్పించారు. ఒకవైపు సింగరేణిలో సంక్షేమం, ఇంకోవైపు సింగరేణి అభివృద్ధి కొరకు మేము తపన పడుతుంటే, సింగరేణిని

నిర్వీర్యం చేసే కుట్ర వాళ్ళు చేస్తున్నారు. నిన్న బి.జె.పి సభ్యులు మాట్లాడుతూ సింగరేణి 10 వేల కోట్ల అప్పుచేసింది, సింగరేణి మొత్తం అప్పుల కుప్ప అయిపోయిందని .. సింగరేణి కార్మికుల నైతిక స్థైర్యం దెబ్బతీసే విధంగా సింగరేణి మీద బురద జల్లి, దాన్ని సిక్ యూనిట్‌గా మార్చే కుట్రను బిజెపి చేస్తున్నది. కుక్కను చంపే ముందు అది పిచ్చి కుక్క అని ముద్ర వేసినట్టు, ఈరోజు సింగరేణిని కూడా అదే విధంగా చేస్తున్నది. కానీ మా ముఖ్యమంత్రిగారు నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు సింగరేణిని ప్రైవేటు పరం చేయనీయనని స్పష్టంగా చెప్పారు. రేపటిరోజున కార్మికులు, ఉద్యోగులంతా ఖచ్చితంగా బి.జె.పికి తగిన సమయంలో బుద్ధి చెపుతారు.

మొన్న మేము నాందేడ్ వెళ్ళాము. ఈ విషయం చెప్పి నేను ముగిస్తాను. మహారాష్ట్ర నాందేడ్‌లో బి.ఆర్.ఎస్ పార్టీ చిన్న జాయినింగ్ మీటింగు పెట్టుకున్నాము. మా ముఖ్యమంత్రిగారు ఆరునెలల క్రితం గురుద్వార్ దర్శనానికి వస్తానని మొక్కుకున్నారు. వారు వస్తున్నటువంటి సమయంలో మహారాష్ట్రనుంచి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడానికి చాలా మందికి ఇంట్రస్టు ఉందని తెలిసి, బి.ఆర్.ఎస్ పార్టీ చేరికల మీటింగు పెట్టాము. వాస్తవానికి మేము కూడా అంతమంది వస్తారని అనుకోలేదు. నేను అక్కడే చాలా రోజులు ఉన్నాను, నాకు కూడా తెలవదు. మేము ఊహించిన దానికంటే ఎక్కువ జనం వచ్చారు. అంతమంది వస్తారని మాకు తెలియదు. ముఖ్యమంత్రిగారు సిటీ ప్రైడ్ హోటల్ నుంచి ప్రెస్ కాన్ఫరెన్సు అయిపోయాక ఎయిర్‌పోర్టుకు వెళ్ళే దారిలో దాదాపు ఎనిమిదిన్నర కిలోమీటర్లు మేర 10,15 వేల మంది జనం నిలబడి ఫోటోలు, వీడియోలు తీసుకోవడం మేము చూశాము. ముఖ్యమంత్రిగారు మీటింగులో మాట్లాడిన 55 నిమిషాలు పిన్ డ్రాప్ సైలెన్సు. కారణం ఏంటి అధ్యక్షా? మహారాష్ట్ర మనకు బోర్డరులో ఉంది. చెన్నూరు మొదలుకుంటే హనుమంత్ షిండే గారి నియోజకవర్గం వరకు పెద్ద బార్డరు అది. ఈరోజు తెలంగాణలో అమలవుతున్న ఒక్క పథకం మహారాష్ట్రలో లేదు. మహారాష్ట్రలో యావత్మల్ జిల్లాలో రోజుకు ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటారు. కృష్ణా, గోదావరి నదులు అక్కడే పుట్టాయి. ముంబై- ఫైనాన్షియల్ కేపిటల్ సిటీ ఆఫ్ ఇండియా అక్కడే ఉంటది. అయినా కూడా తెలంగాణలో ఉన్న సంక్షేమ కార్యక్రమం ఒక్కటి కూడా అక్కడ లేదు. ఈరోజు దేశం అంతా తెలంగాణావైపు చూస్తా వుంది. మహారాష్ట్రలో వారికి ఆ రెస్పాన్సు ఎందుకు వస్తలేదు? వాస్తవానికి వాళ్లకీ మాకు సంబంధంలేదు, మాకు తెలియదు. అయినా కానీ మా ఫోన్ నెంబర్లు తీసుకుని మా దగ్గరకు వచ్చి మా పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఆరోజు మీటింగులో చాలా మంది చేరారు. తెలంగాణలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. తెలంగాణలో ప్రజలమీద ప్రేమతో పని చేసే ప్రభుత్వం ఉంది. ఇలాంటి నాయకత్వం మహారాష్ట్రలో కూడా కావాలి, దేశం అంతా కావాలని అక్కడ ప్రజలంతా కదులుతున్నారు. ఈరోజు కేవలం ఒక్కమహారాష్ట్రనే కాదు. ఆరోజు ప్రెస్ కాన్ఫరెన్సు అయిపోయాక ఏంది మీసారు ఇంత బ్రహ్మాండంగా, ఇంత మొండిగా మాట్లాడిండు అని చాలా మంది విలేఖర్లు నన్ను అడిగారు. వారితో నేను చెప్పాను- 2001 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమాన్ని చంద్రశేఖర్ రావు గారు మొదలుపెట్టినపుడు ఆనాడు ఉన్నటు వంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కేంద్రంలో ప్రభుత్వాన్ని చెలాయిస్తున్నాడు. బిల్‌గేట్ వచ్చినా, క్లింటన్ వచ్చినా ఆయనింటికే వెళ్ళే వాళ్ళు. ఆనాడే మా ముఖ్యమంత్రిగారు వెన్ను చూపలే, వెనుకకు పోలేదు. ఆనాడే ఉద్యమాన్ని మొదలుపెట్టి 14 ఏళ్ళు పోరాటం చేసి తెలంగాణ తెచ్చిండు. ఈరోజు వారి వెంట 60 లక్షల బి.ఆర్.ఎస్ సైన్యం ఉంది. మూడున్నరకోట్ల తెలంగాణ ప్రజలున్నారు. వందమంది మోడీలు వచ్చినా మా ముఖ్యమంత్రి వెనుకకు పోడని ప్రెస్ వాళ్లకి చెప్పాను. అంటే వాళ్ళు కూడా అంటున్నారు, కరెక్టే, ఎనిమిది రాష్ట్రప్రభుత్వాలను కేంద్రంలోని బిజెపి పార్టీ పడగొట్టింది., ఒక్కరు కూడా వాళ్లను దొరక బట్టలేదు. కేవలం మీరు మాత్రమే వీడియోలతో సహా, ఆడియో ఫుటేజీలతో సహా వాళ్ళ బండారం బయటపెట్టి దేశం

ముందు వాళ్ళని దోషులుగా నిలబెట్టారు. అది మీ ముఖ్యమంత్రికే చెల్లిందని విలేఖర్లు చెపుతున్నారు.

2.30 మ. అంటే ఒక సమర్థవంతమైనటువంటి నాయకత్వం, ప్రజలంటే ప్రేమ ఉన్నటువంటి నాయకత్వం, మొండిగా నిలబడి, పనిచేసేటటువంటి నాయకత్వం తెలంగాణలో ఉంది. ఇటువంటి నాయకత్వం దేశానికి కావాలని అందరూ కోరుకుంటున్నారు. కాబట్టి తమరి ద్వారా నేను ప్రతిపక్ష సభ్యులను కూడా కోరుతున్నాను. కలిసి రండి, కలిసి రాకుంటే కామ్‌గా ఉండండి. అంతే తప్ప, అంబేద్కర్ సచివాలయం డోమ్‌లు పేల్చివేస్తాం, ప్రగతి భవన్ పేల్చివేస్తాం అంటే చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు అధ్యక్షా. ఇద్దరు పిచ్చోళ్లివ్వాల రెండు పార్టీలకు అధ్యక్షులుగా ఉన్నారు. ఇవ్వాళ నేను భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిని అడుగుతా ఉన్నా. ఎట్లా పేలుస్తవ్? వస్తవా? ముడుతవా, అంబేద్కర్ సచివాలయం అది. తెలంగాణ ఆత్మగౌరవానికి అది నిలువెత్తు సౌధం. దాన్ని ముట్టే దమ్ముందా మిస్టర్ అని నేను అడుగుతా ఉన్నా. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నటువంటి వ్యక్తి పేల్చేస్తా అని మాట్లాడతాడా అధ్యక్షా? మరి నేను అడుగుతా.ఉన్నా, అస్సాంలో కామాఖ్య టెంపుల్ ఉంది, అది కూడా డోమ్‌తోనే ఉంది. కర్నాటకలో మైసూర్ ప్యాలెస్ ఉంది. అది కూడా డోమ్‌తోనే ఉంది. సుప్రీం కోర్టు ఉంది. అది కూడా డోమ్‌తోనే ఉంది. పేల్చేస్తవా, కూల్చేస్తవా?

ఇంకొక పార్టీ అధ్యక్షుడంటాడు ఆయన ప్రగతి భవన్‌ను పేల్చివేయమంటాడు. ఇటువంటి పిచ్చోళ్ల చేతిలో రెండు పార్టీలు ఉండి, తెలంగాణ సమాజంలో విద్వేషాన్ని నింపుతూ, విషాన్ని నింపుతూ, తెలంగాణ ప్రజల మనసుల్లో విషబీజాలు నాటే ప్రయత్నం చేస్తున్నారు. మేము మాత్రం విషం చిమ్మకుండా తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసుకుంటూ, మా కేసీఆర్‌గారి నాయకత్వంలో ముందుకు పోతున్నాము. మీ ప్రవర్తన, పద్ధతి మార్చుకోండి. ఇందాకా భట్టి విక్రమార్కగారు ఒక మాటన్నారు. డెమాక్రటిక్‌గా ఉండాలని. మా అంత డెమాక్రటిక్‌గా ఎవరన్నా ఉంటరా సార్? నేను టివి వార్తా ఛానల్స్ చూస్తుంటా. ఈమధ్య యూట్యూబ్ ఛానల్స్ కూడా చాలా వచ్చినయ్. మా ముఖ్యమంత్రిగారిని, మమ్మల్ని తిట్టుకుంటూ, కట్టెలు పట్టుకొని చెబుతున్నారు. మేము ఎవరినన్నా, ఏమన్నా అంటున్నామా సార్? తెచ్చుకున్న తెలంగాణ మంచిగా కావాలి, గొప్పగా తయారుచేయాలని చాలామంది పిచ్చోళ్లని పట్టించుకోకుండా మేము పనిచేసుకుంటూ, ముందుకు సాగుతున్నాము. మా ఏకాగ్రత డైవర్ట్ కాకుండా మేము పని చేస్తున్నాము. ప్రజల కోసం పనిచేసుకుంటూ ముందుకు పోతున్నాము. కాబట్టి ప్రతిపక్ష పార్టీలు కూడా నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తూ, రాష్ట్ర పునర్నిర్మాణంలో మంచి పాత్ర పోషించండి, లేకుంటే చరిత్రలో మీకు స్థానం ఉండదు. చరిత్రలో చాలామంది వచ్చారు, పోయారు. ప్రతిపక్షమంటే తిట్టడమే లక్ష్యంగా, బురద చల్లడమే ధ్యేయంగా పనిచేసుకుంటూ పోతే కాలగర్భంలో కలిసిపోతారు. ఉన్న నాలుగైదు సీట్లు కూడా రెండు పార్టీలకు ఉండే అవకాశం లేదు. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ తెలంగాణలో విజయకేతనం ఎగరేస్తాం, కేవలం తెలంగాణలోనే కాదు, తెలంగాణ బిడ్డగా ఇవ్వాళ నేను గర్వంగా చెబుతున్నాను. ఈ తెలంగాణానే భారతదేశానికి నాయకత్వం వహిస్తుంది. ఖచ్చితంగా మాకు ఆ నమ్మకముంది, ఆ విశ్వాసముంది. మా కేసీఆర్‌గారి నాయకత్వంలో అబ్ కీ బార్, కిసాన్ సర్కార్. పెట్టుబడిదారుల కోసం కాదు, పట్టెడన్నం ప్రజలకు పెట్టే రైతుల సంక్షేమం కోసమే మేము ముందుకు సాగుతాం, కేసీఆర్‌గారి నాయకత్వంలో మరింత ముందుకు పురోగమిస్తాం అని తెలియజేస్తూ, ద్రవ్య వినియోగ బిల్లు పై మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, దీనిని అందరూ ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తూ, జైహింద్, జై తెలంగాణ, జై కేసీఆర్.

శ్రీ ఈటల రాజేందర్(హుజూరాబాద్):- అధ్యక్షా, 2023-24 ద్రవ్య వినియోగ బిల్లు పై మాట్లాడే అవకాశం

కల్పించినందుకు తమకి ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి ఈ లెక్కలన్నీ పక్కకు పెట్టి తెలంగాణ ప్రజానీకానికి కొన్ని సంవత్సరాలుగా ఎదురవుతున్న కొన్ని సమస్యలను మీ దృష్టికి తీసుకు వస్తున్నారు కాబట్టి వాటిని ప్రస్తావించుకొని, వాటి పరిష్కారం కొరకు ప్రయత్నిద్దామని నేను భావిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు వారు కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు కాబట్టి అపారమైన అనుభవం ఉంది. ఒకటి మాత్రం సత్యం. కేంద్ర ప్రభుత్వం ఒకసారి బడ్జెట్ పెట్టిన తరువాత ఒక రూపాయి కూడా అటు, ఇటు ఉండే ఆస్కారం లేదు. నేను గతంలో దరఖాస్తులు పట్టుకొని, కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పోయినప్పుడు ఎక్కడా కూడా ఒక వంద కోట్లో, రెండు వందల కోట్లో అదనంగా వచ్చిన సందర్భం లేదు. అందువల్ల మనం పెట్టుకున్న ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నుండి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లేదా ఇతరత్రా వస్తాయని చెప్పుకున్నామో, అవి ఒక రూపాయి కూడా వచ్చేది లేదని మొన్ననే చెప్పాను. మళ్లా ఇవ్వాళ కూడా చెబుతున్నా. ఎందుకంటే వారు కేంద్ర మంత్రిగా పనిచేసినటువంటి అనుభవజ్ఞులు కాబట్టి చెబుతున్నా.

రెండవ మాట అధ్యక్షా, మొన్న కేటీఆర్‌గారు గాని, హరీష్‌రావు గారు గాని అనేక విషయాల పట్ల మాట్లాడారు. కాని బడ్జెట్ సమావేశాలు ఎప్పుడూ కూడా ఉమ్మడి రాష్ట్రంలో 45 రోజుల పాటు జరిగేవి. గౌరవ ముఖ్యమంత్రిగారు సభను ఎన్ని రోజులైనా నడపండి, ఎంతైనా డిబేట్ చేయండి, ప్రభుత్వ కార్యక్రమాల గురించి చెప్పుకునే మంచి వేదిక ఈ అసెంబ్లీ. ఇక్కడ మనం మాట్లాడుకునే సందర్భంలో ప్రజలు న్యాయ నిర్ణేతలుగా ఉంటారని వారు చెబుతుంటారు కాని, అన్ని పద్దుల మీద చర్చలు జరిగినప్పటికి కూడా ఇంకా కొద్ది రోజుల పొడిగించి, చర్చలు జరిపితే బాగుండేదని నేను భావిస్తున్నాను.

నిన్న బడ్జెట్ స్పీచ్‌లో చదివాను అధ్యక్షా. పుట్టుక నాది,చావు నాది, కాని బతుకంతా తెలంగాణాది అని చెప్పారు. ఎందుకంటే వారు 20, 25 సంవత్సరాల కాలం పాటు తెలంగాణ ఉద్యమంలో ఏం చేశారో నేను ప్రత్యక్షంగా చూశాను కాబట్టి చెబుతున్నాను. టిఆర్ఎస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీగా అవతరించిన తరువాత తప్పకుండా ఎదగాలని కోరుకుంటాం, దేశానికి నాయకత్వం వహించారంటే సంతోషపడేవారిలో నేను కూడా ఒకరినే అధ్యక్షా. కాని గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాల్లో కృష్ణా నదిమీద గాని, గోదావరి నదిమీద గాని ఇతర రాష్ట్రాలు ఒక మాట మాట్లాడినా, ఎక్కడ అన్యాయం జరిగినా, ఎప్పుడూ స్పేర్ చేసేవారు కాదు. కాని ఎందుకో మొన్న బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర నాందేడ్‌లో బహిరంగ సభలో జరిగింది. నేను ప్రెస్ మీట్‌లో చూశాను. బోలెడన్ని నీళ్లున్నాయి, అవసరమైతే ఎస్సారెస్పి నుండి లేదా దాని పై నుండే వాగు నుండి, నది నుండి ఎత్తిపోసుకునే వెసులుబాటు కల్పిస్తామని చెప్పారు. దానితోటి ఉత్తర తెలంగాణ రైతాంగమంతా కొంత ఆందోళన పడుతున్నారు కాబట్టి వారు అన్న మాట ఏమిటి, పత్రికలు ఏం రాశాయి అనేది క్లారిఫై చేస్తారని నేను భావిస్తున్నాను. ఎందుకంటే అది మీ జిల్లాలో ఉన్న ప్రాజెక్టు. ఒకనాడు బాబ్లి ప్రాజెక్టు మీద గొడవలు జరిగినయి, ఎన్నెన్నో దెబ్బలు తిన్న సందర్భాలు చూశాం కాబట్టి, అక్కడ నుండి మొదలుపెట్టి, గైక్వాడ వరకు 12 ప్రాజెక్టులు కడితే, ఆనాడు మనం ఇదే సభలో లొల్లి పెట్టాం కాబట్టి, గోదావరిలో ఎస్సారెస్పికి సంపూర్ణమైన నీళ్లు రాకపోతే, ఇవ్వాళ కాళేశ్వరం నీళ్లని రివర్స్ పంపింగ్ ద్వారా తీసుకుపోయి, జగిత్యాల, మెట్టపల్లి ప్రాంతాలకు కూడా నీళ్లిచ్చుకోవలసిన అవసరం ఉంది. అదే ప్రాజెక్టులో మనకు రెండు లిఫ్టులు కూడా ఉన్నాయి కాబట్టి నిజామాబాద్ రైతాంగానికి అన్యాయం జరుగుతుంది కాబట్టి, లిఫ్టులు పెట్టుకున్న చరిత్ర మనకు ఉంది కాబట్టి, దయచేసి దీని గురించి కొంత వివరంగా చెబుతారని నేను ఆశిస్తున్నాను.

ఈ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టేటప్పుడు మనం భూములు అక్వైర్ చేసుకున్నాం, కట్టలు వేసుకున్నాం, కాని మొన్న కనీవిని ఎరగని రీతిలో వరదలు మొత్తం భూములు కొట్టుకు పోయినయి. కొన్ని చోట్ల తాడిచెట్లంత గోతులు పడినయ్.

ఒక గోదావరి మాత్రమే కాదు, ఒక కృష్ణానది మాత్రమే కాదు, మన దగ్గరున్న మంజీరా కావచ్చు, మానేరు వాగు కావచ్చు. ఈ వాగులలో పెద్ద ఎత్తున కోతలు పడి, వాళ్ల సొంత భూములు అడ్రస్ లేకుండా పోయినయి. మేము ముఖ్యమంత్రిగారికి ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. మొన్న వచ్చిన వరదలలో కొట్టుకుపోయిన భూముల విషయంలో దయచేసి సర్వే చేయించి, రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఉన్న రెండు ఎకరాలు, మూడు ఎకరాలు పోగొట్టుకుని, దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారికి తప్పకుండా కొంత నష్టపరిహారం ఇవ్వాలని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా కట్టలు వేసినప్పటికి కూడా కట్టబడిన మూడు ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో, అక్కడ నీళ్లు ఊటకు గురైకొన్ని వందల ఎకరాల భూములు, మంచి మిర్చీ పండించే మంచి లూమీ సాయిల్ అనుకుంటామో, అలాంటి పంట పొలాలు కూడా మునిగిపోయాయి కాబట్టి వాటిని శాశ్వతంగా దయచేసి మనం అక్వైర్ చేసుకుంటే మనకే మిగిలే ఆస్కారం ఉంటుందని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకుముందు మిత్రులు బాల్క సుమన్‌గారు చెప్పినట్లుగా వరదలు వచ్చినప్పుడు మునిగే పంట పొలాలు వేరే లెక్క ఉంటుంది కాని, ప్రాజెక్టులు నిండినప్పుడు అధికారులు కొంత మార్కింగ్ చేసి ఉంటారు కాబట్టి దయచేసి ఆ మూడు ప్రాజెక్టుల పరిధిలో ఉండే భూములు ఏవైతే ఉన్నాయో, అటు పక్క కావచ్చు,ఇటు పక్క కావచ్చు, ఆ భూములకు, పేద వాళ్లు కాబట్టి నష్టపరిహారం ఇవ్వాలని తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్కడెక్కడైతే మనం కట్టిన చెక్ డ్యాంలు ఉన్నాయో అవి మొత్తం దెబ్బతిన్నాయి. చాలా వరకు అవి కొట్టుకుపోయినాయి.

2.40 ము. **శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:-** అధ్యక్షా, కొట్టుకొని పోయాయి, చాలా వరకు కొట్టుకొని పోయాయనేంత స్వీపింగ్ రిమార్క్ చేస్తున్నారు. అలా ఏమి జరగలేదు.అక్కడక్కడ చిన్నగా జరిగుండవచ్చు. చాలావరకు చెక్‌డ్యామ్‌లు కొట్టుకొని పోయాయని అంటూ మొత్తం సభను తప్పుదోవ పట్టించవద్దని దయచేసి వారికి చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్, కంక్లూడ్.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, నా యొక్క మానేరు మీదనే మూడు కొట్టుకొనిపోయాయి. కావాలంటే చూడండి. కల్వల్లి దగ్గర కొట్టుకుపోయింది.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఎవరు కట్టినా ఇంజనీర్లు మనవాళ్లే, డిజైన్ చేసింది కూడా మన వాళ్లే, నిధులు కూడా మనవే. నేను అక్కడ ఉండబట్టి నాణ్యత లేకుండా ఆ విధంగా ఉంటుందా? 70లక్షల మంది మహిళలు ఉన్న మహిళా సంఘాలకు 2018వ సంవత్సరంలో వాళ్లకు వడ్డీలేని రుణాల క్రింద డబ్బులు చెల్లించాము. అప్పటి నుంచి మళ్లీ అక్కడక్కడ, అప్పుడప్పుడు ఇస్తుండవచ్చు కానీ మొత్తం డబ్బులు చెల్లించడం లేదు కాబట్టి ఏ మహిళలైతే లక్షాధికారి కావాలని చెప్పి మనం కలలు కన్నామో, ఏ మహిళలలైతే ఇన్‌వాల్వ్ అయితే ఆ కుటుంబాలు బాగుపడుతాయని మనం భావించామో వాళ్లకు రావాల్సిన వడ్డీ లేని రుణాల బకాయిలన్నీ తక్షణమే చెల్లించాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

విఓఏలకు నెలకు రూ.3,950ల వేతనం మాత్రమే ఉన్నది. వాళ్లు అనేక రకాల చాకిరి చేస్తుంటారు. ఏ పనికైనా మహిళా గ్రూపులుగా వారిని వాడుకుంటాము కాబట్టి దయచేసి ప్రక్క రాష్ట్రాలలో రూ.10,000లు చెల్లిస్తున్నందున మన రాష్ట్రంలో కూడా మానవతా దృక్పథంతో, ఇంత పెద్ద బడ్జెట్‌లో ఇంత ప్రొగ్రెస్‌లో ఉన్న రాష్ట్రంలో విఓఏల జీతభత్యాలను పెంచాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఐకెపి ఉద్యోగులకు జీతాలు పెంచుతామని, వారిని పర్మినెంట్ చేస్తామని ప్రభుత్వం చాలా సంవత్సరాలుగా చెబుతున్నది. అనేకసార్లు హామీలు కూడా ఇచ్చారు కాబట్టి దయచేసి వాళ్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి జీతభత్యాలు పెంచాలని

కోరుతున్నాను. కాలేజీలలో, స్కూళ్లల్లో గెస్ట్ లెక్చరర్స్‌గా పని చేస్తున్న వాళ్లకు ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో సంబంధిత ఫైలు రెన్యువల్ చేయడం వల్ల సంవత్సరానికి 8,9నెలల జీతం వచ్చే ఆస్కారం ఉంది. కాబట్టి ఆ గెస్ట్ లెక్చరర్లు, స్కూళ్లల్లో పని చేసే టీచర్లు ఎవరైతే ఉన్నారో వాళ్లకు ఆటోమేటిక్‌గా ఆ ఫైలును రెన్యువల్ చేసి 12 నెలల జీతం వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే వాళ్లు 8,9నెలలు మన కాలేజీలలో పనిచేసి మరో మూడు నెలలు బయటకు వెళ్లి పనిచేసే ఆస్కారం ఉండదు కాబట్టి దయచేసి వాళ్ల ఫైలును ఆటోమెటిక్‌గా రెన్యువల్ చేస్తూ, 12నెలలు జీతం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆర్‌టిసి గురించి తమరికి తెలుసు. పల్లెల్లో ఉండే పేదవాళ్లకు కూరగాయలు, పెరుగు, పాలు అందజేయడం తోబాటు పేద పిల్లలను స్కూళ్లకు చేర్చే సాధనం. రాష్ట్రంలో 10,300 బస్సులు ఉండేవి. ఇప్పుడు 9,300 బస్సులకు పడిపోయింది. ఆ బస్సులు కూడా ప్రైవేటు వాళ్లు హైర్ బస్సుల క్రింద పెట్టుకుంటున్నారు. నేను ముఖ్యమంత్రిగారిని కోరేదేమనగా పేద పిల్లల చదువుకోసం పాఠశాలలకు బస్సులలో పంపించాల్సి వస్తున్నందున దానిని వ్యాపార కోణంగా వారు చూడరు కాబట్టి దయచేసి గ్రామాలలో బస్సులు ఏర్పాటు చేయాల్సింగా కోరుతున్నాను. మా దగ్గర హుజురాబాద్‌లో బస్సులు రావడం లేదు. కొన్ని బస్సుల సంఖ్యను పెంచి పాత పద్ధతుల మాదిరిగా మా ఊరికి బస్సు రావడం లేదు అని చెప్పే పద్ధతి లేకుండా బస్సుల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– రాజేందర్ గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఈటల రాజేందర్:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కావచ్చు ఏవైనా కూడా పార్టీల పరంగా కాకుండా తెలంగాణ మొత్తంగా వారు అమలు చేస్తున్నారు కాబట్టి ....

శ్రీ టి.హరీష్‌రావు :– అధ్యక్షా, వారు బస్సులు రావడం లేదని జనరల్‌గా స్వీపింగ్ రిమార్క్ చేయకుండా, ఒక పర్టికులర్ రూట్‌లో ఫలానా బస్సు రావడం లేదు, ఎక్స్‌ప్రెస్ బస్సు రావడం లేదా, పల్లెవెలుగు బస్సు రావడం లేదా ఏ బస్సు రావడం లేదో తెలియజేయమని చెప్పండి.

శ్రీ ఈటల రాజేందర్:– అధ్యక్షా, పల్లె వెలుగు బస్సు రావడం లేదు. నాలుగు ట్రిప్పులు వచ్చే బస్సు ఒక ట్రిప్పు కూడా రావడం లేదు. దయచేసి ప్రభుత్వం ఆర్‌టిసి మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను. బస్సులన్నీ పాతబడిపోయి నందున కొత్త బస్సులు ఏర్పాటు చేయాలి. ఆర్‌టిసి ఉద్యోగులకు కూడా డి.ఏ.లు పెండింగ్ ఉన్నాయని, రెండు పిఆర్‌సిలు పెండింగ్‌లో ఉన్నాయని అంటున్నారు. ఆర్‌టిసి కార్మికులను సపోర్ట్ చేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

నాకు తెలిసి సింగరేణి గురించి ముఖ్యమంత్రిగారు ఇప్పుడు క్లారిఫై చేస్తారనుకుంటున్నాను. సింగరేణి ప్రైవేటు పరం కావాలని ఎవ్వరూ కోరుకోరు. ఎందుకంటే సింగరేణి సంస్థలో 51శాతం మన రాష్ట్రవాటా, 49 శాతం కేంద్ర ప్రభుత్వ వాటా ఉంటుంది కాబట్టి నాకు తెలిసి 20 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడు కేంద్రం పెద్దగా ఇన్‌వాల్వ్ అయి చేసేది ఏమీ ఉండదు. మొత్తంగా దాని పాలసీలు కానీ, వచ్చిన లాభాన్ని డిస్ట్రిబ్యూట్ చేసే పద్ధతి కానీ ఇతరత్ర ఏవైనా రాష్ట్ర ప్రభుత్వమే చేసింది తప్ప కేంద్రప్రభుత్వం ఎప్పుడు చేసిన సందర్భాలు లేనందున దాని మీద కార్మిక వర్గానికి అపోహలు ఉన్నందున గౌరవ ముఖ్యమంత్రిగారే కొత్తగా వచ్చిన మినరల్ డెవలప్‌మెంట్ యాక్ట్ ఏమిటి, దాని వల్ల మనకు వచ్చే నష్టమేమిటో ముఖ్యమంత్రిగారే స్వయంగా చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగేళ్లు అవుతుంది, కొన్ని చోట్ల రూ.25,000 ఇంకొన్ని చోట్ల రూ.50,000 ఇచ్చి ఉండవచ్చు. ఎలక్షన్ ఇయర్ కాబట్టి దయచేసి గతంలో ఇవ్వబడిన హామీలు ఏవైతే ఉన్నాయో ఆ

హామీలను నెరవేరిస్తే మీ ప్రభుత్వానికే మేలు జరుగుతుంది తప్ప మాకు ఏం లాభం ఉండదు. కాబట్టి దయచేసి మిగతా రైతుల రుణమాఫీ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :– రాజేందర్‌గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఈటల రాజేందర్:– అధ్యక్షా, మరో అయిదు నిమిషాలు నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్:– రాజేందర్‌గారూ,మీరు మాట్లాడ బట్టి ఇప్పటికే 15 నిమిషాల సమయం అయింది. సభ్యులందరికి అంతే సమయం ఇచ్చాము. ప్లీజ్, కంక్లూడ్.

శ్రీ ఈటల రాజేందర్:– అధ్యక్షా, ఇటీవల చాలా మంది ఎస్.ఐలు, కానిస్టేబుల్స్ యూనిఫామ్ ఎగ్జామ్స్ రాశారు. అందులోని చాలా సమస్యల గురించి మంత్రుల దగ్గరకు వెళ్లి చెప్పారు. వాటిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లారా లేదా తెలియదు. కొన్ని లక్షల మంది మాకు అవకాశం రావడం లేదు. ఈ ఎగ్జామ్స్ అంటే కేవలం ఫిజికల్ టెస్ట్ ఉన్నవాళ్లకేనా, మెంటల్ ఎబిలిటి ఉన్న వాళ్లకు లేదా అని అడుగుతున్నారు. వాళ్లు డిజిపీ ఆఫీసుకు అదేవిధంగా అనేక మంది మంత్రుల ఛాంబర్లకు వెళ్లారు. గతంలో వాళ్లకు 3.8మీటర్లు లాంగ్ జంప్ ఏదైతే ఉన్నదో, దానిని ఇప్పుడు 4మీటర్లు పెట్టారు. 800 మీటర్లు ఉన్న దానిని 1600 మీటర్లు పెట్టారని, షాట్‌పుట్‌లో కూడా మరో కండీషన్ పెట్టారని చెప్పారు. దయచేసి ఆ పరీక్షరాసిన వారు పక్షుల మాదిరిగా తిరుగుతున్నందున వాళ్ల విషయంలో కొంత మానవతా కోణంలో ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి ఆ సమస్యను తీర్చాలని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:– రాజేందర్‌గారూ, ప్రభుత్వం ఏమి చేయాలో మళ్లీ ఒకసారి రిపీట్ చేయండి.

శ్రీ ఈటల రాజేందర్:– అధ్యక్షా, ఏ క్వశ్చన్ పేపర్లోనైతే కొన్ని క్వశ్చన్లు తప్పు ఇచ్చి వాళ్లకు ఏడు మార్కులు, ఆరు మార్కులు తక్కువ వస్తున్నాయో అవి కలిపితే ఎలిజిబులిటి వస్తుందని ఆ విద్యార్థులు భావిస్తున్నారు. దానికి లాంగ్ జంప్ 3.8 మీటర్లు ఉన్నా కూడా అనుమతించాలని చెబుతున్నారు. గతంలో 3.8 ఉంటే .....

ధరణి విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు గొప్ప విప్లవం రావాలి. ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో అయితే మంచి ల్యాండ్ డిస్‌ప్యూట్ లేకుండా ఉంటుందో రెండు శాతం జిడిపి పెరుగుతుందని చాలా సార్లు చెప్పారు. ఎవరి కారణాల వల్ల అయింది, ఏమయిందనే విషయం ప్రక్కన పెడితే చాలా మందికి బాధ కలుగుతుందంటే వాళ్ల సర్వే నెంబర్లు వేరే దాంట్లోకి మారడం, వాళ్లకు ఉన్న ఎక్స్‌టెంట్ గురించి అవన్నీ మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చి ఉన్నది కాబట్టి అవి చిన్న సమస్య కాదు. వాళ్ల కళ్ల ముందే రైతుబంధు ఇతరులకు పడుతున్నప్పుడు వాళ్లకు రావలసిన రూ.10,000లు, రూ.20,000 రాక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఈ విషయంలో తక్షణమే ఆలోచన చేసి ఆ సమస్య పరిష్కారం కావాలని కోరుతున్నాను.

గతంలో కబ్జా కాలమ్‌ను తీసివేసిన తర్వాత కొన్ని సమస్యలు వచ్చాయి. పాతవి ఎప్పుడో అమ్ముకొని పోయిన వాటి విషయంలో సమస్యలు వచ్చాయి కాబట్టి ఆ కబ్జా కాలమ్‌ను తీసివేయడం ద్వారా వచ్చిన సమస్యలేవైతే ఉన్నాయో .. వెనుకట వాళ్ల జీతాలతో కొనుక్కున్న భూములు కావచ్చు, వాళ్ల దగ్గర పని చేసుకొని కొనుక్కున్న భూములు విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొంత మందేమో వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నారు, మరి కొంతమందేమో రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బులు డిమాండ్ చేసే ఆస్కారం ఉన్నది కాబట్టి అలాంటి వాటికి ఏదైనా ఒక పద్ధతి పెట్టి గతంలో కోర్టుకు వెళ్లడం తప్ప వేరే పద్ధతి లేకుండా ఉండేది కాబట్టి ఈ మధ్య కాలంలో రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపించి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నందున మరింత వేగవంతం చేసి ఆ సమస్య పరిష్కారం చేయించాలని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

2020–21లో డిగ్రీ కాలేజీలకు, జూనియర్ కాలేజీలకు ఫీజు–రీయింబర్స్‌మెంట్ కొంత వచ్చింది. 2021–22లో

ఫీజు-రీయింబర్స్‌మెంట్ అసలే రాలేదు. 2022-23లోని బకాయిలు ఇంకా ఉన్నాయి. దాని వల్ల విద్యార్థులకు సర్టిఫికేట్‌లు ఇవ్వడం లేదు. వాళ్లు ఇతర ఉన్నత చదువులు చదవాలన్నా, విదేశాలకు వెళ్లాలన్నా ఇబ్బందవుతుంది కాబట్టి దయచేసి ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

గల్ఫ్ కార్మికుల కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో రూ.500కోట్లు కేటాయించారు. వారికి దాని పట్ల సంపూర్ణమైన అవగాహన ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వ పరంగా ఏదైనా ఒక సెంటర్ పెట్టి వాళ్లు మోసపోకుండా ఉండడం కోసం, బ్రోకర్ల బారిన పడకుండా ఉండడం కోసం, అక్కడకు వెళ్లిన వారికి రూ.15,000లు జీతం అంటే ఆ జీతం ఫలానా కంపెనీ చెల్లించేటట్లుగా ఒక మెకానిజం ఉండాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రాజేందర్‌గారూ, కంక్లూడ్ చేయండి. మీరు కంటిన్యూగా మాట్లాడుకుంటూ పోతే ఎలా? మీకు మాట్లాడటానికి చాలా సమయం ఇచ్చాను.

2.50 మ. **శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, నిన్న, మొన్న కూడా చెప్పాను. 95 శాతం మంది పేద విద్యార్థులు ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో చదువుతున్నారు. ఎందుకంటే, ప్రయివేటు విశ్వ విద్యాలయాలన్నీ ఉన్నోళ్లకే అయిపోయాయి, పేద విద్యార్థులకేమో మన విశ్వ విద్యాలయాలైనాయి. అక్కడ వారి తల్లిదండ్రుల నుంచి రూ.1500, రూ.2,000 డైట్ చార్జీలు తెచ్చుకోవాలంటే కష్టమవుతుంది. వారికి తెలుసు, ఆనాడు ఆ హాస్టళ్లలో ఏ భోజనమైతే తినే విధంగా గొప్పగా ఉండెనో, ఇవ్వాళ అటువంటి భోజనం లేదు, అటువంటి సౌకర్యం లేదు. బాగుపడ్డమా, బతికి చెడ్డమా అని మీరంటూ ఉంటారు కాబట్టి ఇవ్వాళ అక్కడ బాగు పడలేదు. బతికి చెడ్డాం. కాబట్టి ఆ పేదలు చదివే విశ్వ విద్యాలయాల్లో సంపూర్ణంగా డైట్ చార్జీలు ప్రభుత్వం పే చేయాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను. వారు చదువుకునేటప్పుడు నాకు తెలిసి రూ15/-ల ప్యాకెట్ మనీ కూడా వచ్చేది. పేద కుటుంబాల మీద భారం పడకుండా ఉండటం కోసం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, ద్రవ్య వినిమయ బిల్లుకి సంబంధించి గౌరవ శాసన సభ్యులు గండ్రా వెంకటరమణరెడ్డి గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, మల్లు భట్టివిక్రమార్క గారు, బాల్క సుమన్ గారు, ఈటల రాజేందర్ గార్లు చర్చలో పాల్గొని కొన్ని సూచనలు, అమూల్యమైన సలహాలు కూడా చెప్పారు. వారందరికీ కూడా నేను ప్రభుత్వ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారు చెప్పిన సూచనలు నేను చివరిలో చెబుతాను.

ఇక్కడ కొన్ని విషయాలకు సంబంధించి ఖచ్చితంగా చర్చ జరగాల్సిందేనని నేను భావిస్తున్నాను. దేశంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఉన్నది. చాలా చిత్ర, విచిత్రమైన పోకడలు కూడా కొన్ని చూస్తున్నాం. కొన్ని వింత, వింత ధోరణులు కూడా అనేక సందర్భాలలో we are coming across. అవి ఇట్లా ఎందుకు జరుగుతున్నాయి, ఏందని ఆలోచించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉంటుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో, జాతి నిర్మాణ రంగంలో పని చేసే ప్రతి ఒక్కరూ కూడా దాన్ని తీవ్రంగానే ఆలోచించాలని నేను ప్రార్థిస్తున్నాను. ఏదో ఆషామాషీగా తూ కిత్తా, మై కిత్తా, ఆ పార్టీ ఇట్లంటూ, ఈ పార్టీ అట్లంటూ అనే విధంగా కాకుండా దేశంలో చెలరేగుతున్న ధోరణులు, ప్రజల ఆలోచనలు నెరవేర్చుతున్న, నెరవేర్చబడుతున్న, నెరవేర్చబడకుండా మిగిలిపోయిన ప్రజల యొక్క ఆశలు, ఆకాంక్షలు, మధ్య మధ్యలో చెలరేగే ప్రజల యొక్క ఆక్రోశాలు వీటన్నింటి సమాహారంగా, డెఫినెట్‌గా ప్రజా జీవితంలో ఉండే వాళ్లు దీర్ఘమైన, తీవ్రమైన ఆలోచన, చర్చ జరపవలసిన అవసరముంటుంది. అటువంటి చర్చలకు వేదికనే ఈ పవిత్రమైన దేవాలయం లాంటి శాసనసభ అని నేను భావిస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

శాసనసభలు చట్ట సభలు. దురదృష్టవశాత్తు జబ్బలు చర్చుకుంటూ మాట్లాడటం, సబ్జెక్టు విడిచిపెట్టి ఇంకేదో

మాట్లాడటం, రకరకాల పెడ ధోరణులు కూడా శాసనసభలో, ఈవెన్ పార్లమెంటులో కూడా కనబడుతున్నాయి. అది బాధాకరం. 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఈరోజుకీ కూడా..... నేను ఆ మాట ఎందుకు అంటున్నాను. పెడ ధోరణులు, విచిత్రమైన ధోరణులు, పక్షపాత వైఖరులు ఈ దేశంలో ఎందుకు కనబడవలసి వస్తుంది? కారణమేంది? ఈ విషయాల్లో తీవ్రమైన ఆలోచన చేయాలి. తాత్కాలికంగా ఉన్నా అవి మిటిగేట్ కావాలి. డెఫినెట్‌గా they need to be mitigated.

ఎప్పటిలాగానే ఈసారి కూడా కేంద్రం పెట్టే బడ్జెటులో మనకు చాలా తీవ్రమైన అన్యాయం చేసింది, అది నేను చెప్పాల్సిన అవసరం లేదు. బడ్జెట్ చదివిన విజ్ఞులందరికీ తెలుసు. సింపుల్‌గా 96 కథలు చెప్పే బదులు దేశంలో 157 మెడికల్ కాలేజీలు ఇస్తే, తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటీ రాదు. ఇక మనం ఏమనుకోవాలి? ఇది ప్రజాస్వామ్యమా? ఫెడరల్ స్ఫూర్తా? దీనినే ఫెడరలిజం అంటారా? Co-operative Federalism అంటే ఇదే అనుకోవాలా? మొన్న 157 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేస్తామని కేంద్రం చెబితే ఆ 157లో మనకు ఒక్కటంటే ఒక్కటి రాదా అధ్యక్షా? దేనికి సంకేతం ఇది. ఒక్క తెలంగాణలోనే కాదు, ఇట్లా ఎవరి ఎడల జరిగినా కూడా కరెక్టు కాదు. ఏ ఒక్క విషయంలో జరిగినా కూడా కరెక్టు కాదు.

మిత్రులు రాజేందర్ గారు మాట్లాడుతూ, అనేక విషయాలు పాయింటవుట్ చేశారు. బస్సులు రాకపోతే ఎట్లా బాధగా ఉంటుంది, డైట్ చార్జీలు కట్టలేని పిల్లలకు కడుపు నిండా తిండి లేకపోతే ఏ బాధ ఉంటుంది, Definitely we welcome it. అవి ఉన్నట్లయితే తప్పకుండా దానికి సమీక్ష చేయవలసిందే, న్యాయం జరగాల్సిందే. సమస్య ఉంది కాబట్టి వారు చెప్పారు. అనూహ్యంగా వరదలు వచ్చినప్పుడు అక్కడక్కడ తాటి చెట్టంత లోతు గోతులు పడినప్పుడు నేను ఫైనాన్స్ మినిస్టర్ గారిని పిలిచి మొన్న వరద నివారణలో డబ్బులు ఏమైనా ఇచ్చారా అని అడిగాను. ఇంకేమి ఇవ్వలేదు, నివేదికలు రాలేదు, వస్తే ఖచ్చితంగా ఇస్తామని ఆయన చెప్పారు. దానికి సంబంధించి బడ్జెటులో కూడా పెట్టుకున్నాం. వాటిని పరిశీలించాలి. ఇప్పుడెందుకు వస్తుంది ఆ మాట? రాజేందర్ గారు మాట్లాడొచ్చు, ఇంకెవరైనా మాట్లాడొచ్చు. ఎందుకు మాట్లాడుతారు? భట్టి విక్రమార్క గారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. ఆ ముచ్చట ఎందుకు చెబుతారు, అక్కర ఉంది కాబట్టి, అవసరముంది కాబట్టి ఆ need fulfil కావాలని సదుద్దేశ్యంతో ప్రజల పక్షాన, ప్రజల గొంతుతో చెబుతారు.

అట్లాగే ఒక రాష్ట్రం కూడా ఇంత దారుణంగా... ఇంకా ఘోరమేందంటే జరగకూడనటువంటిది. I am sorry. ఇంత విశాలమైన భారతదేశంలో, ఇంత డెమోక్రసి మెచ్యూర్ అయిన తర్వాత, 75 సంవత్సరాల ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన తర్వాత.. సింపుల్ అధ్యక్షా, చాల సింపుల్. మొన్న ఫైనాన్స్ మినిస్టర్ గారు మాట్లాడినప్పుడు టీవిలో కూడా నేను చూశాను. ఆంధ్రప్రదేశ్‌కు విభజన జరిగిందని లోకమంతా తెలుసు. మనం ఆ రాష్ట్రం నుంచి విడిపోయాం. మనకు రావలసిన రూ495కోట్లు వాళ్ల ఖాతాలో వేశారు. మావి మాకు ఇప్పించమని అడగబట్టి 7 ఏళ్లు అవుతోంది. 7 ఏళ్లా అధ్యక్షా? ఇది బయట చెప్పుకుంటే ఏమంటారు, నాకు అర్థం కాదు. ఇక ప్రపంచ బ్యాంకుకి తెలిస్తే మనల్ని కొట్టి వెళ్లగొడతారు. అటువంటి రానివ్వరు గాక రానివ్వరు. ఈ దేశంలో ఇది కూడా ఓ సమస్యేనా? మీ డబ్బులే అటు వేశాం, కరెక్ట్ చేస్తామని వాళ్లే చెబుతారు. 7 సంవత్సరాల నుంచి అడిగి అడిగి అరిగిపోయిన రికార్డులాగా, ఇంత చీప్‌గా, ఇట్లా దేశం జరపబడటమనేది బాధాకరం అధ్యక్షా. మొన్ననే అన్నీ చెప్పారు, నేను దానికి చర్వితచరణం చేయదలచుకోలేదు. దాని గురించి ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు.

ఇక గిరిజన యూనివర్శిటీ రాలే, ఇది రాలే, కథ లేదు, ఏదీ లేదు. ఎట్లా ఉందంటే ఉల్టాగా మేము ఇయ్యం గాక ఇయ్యవము ఏం చేస్తారో చేసుకోపో అని అన్నారు. అంతకుముందు కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా

ఉన్నప్పుడు ఇదే సభలో నేను నిలబడిన దగ్గరే నిలబడి మాట్లాడారు ఆయన. ఇదే రాజేందర్, ఇదే హరీష్ వీళ్లంతా కలిసి మా తెలంగాణకు నిధులేవి, మా కథేంది అని గడబిడ చేస్తుంటే, మీరు ఎక్కువ, తక్కువ మాట్లాడితే ఒక్క పైసా కూడా పెట్టనుపో ఏం చేస్తావో చేసుకో అన్నాడు. ఏం చేస్తావో చేసుకో అంటే, ఇప్పుడు ఎక్కడికి వచ్చింది అధ్యక్షా!

(షేమ్...షేమ్ అంటూ అధికార పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

ఏం చేస్తావో చేసుకో అంటే ఇదిగో ఆడికొస్తుంది. అంత మితిమీరి ఎవరైనా సరే, అట్లా అహంకార పూరితంగా, ప్రస్తుతానికి ఏదో ఈ నిమిషానికి మా చేతుల్లో అధికారముంది కదా, మేమే కర్తలం, మేమే దర్తలం, మేము ఏదైనా చేయగలుగుతాం అనేటువంటి పద్ధతి ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి కాదు, ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. దాన్ని ఎవరూ కూడా మెచ్చుకోరు, అది ఎందుకు కూడా పనికి రాదు. దురదృష్టం. ఈరోజు ఏంది అధ్యక్షా, మాటలు కోటలు దాటిపోయి పెద్ద గందరగోళం, ఉపన్యాసం వింటే మైకులు పగిలిపోయి, రెండు, రెండు గంటలు, మూడు, మూడు గంటలు, పెద్ద భయంకరమైన కథ. ఏందిరా కథ అని వెనుకకు మళ్లీ చూస్తే మంచి నీళ్లకు దిక్కులేదు, సాగు నీటికి దిక్కులేదు, కరెంటుకి దిక్కు లేదు. అంతకంతే ఇక. కథ ఏంది, ఎక్కడ మంచి నీళ్లకు దిక్కు లేదు, ఢిల్లీ రాజధానిలో లేవు.

(షేమ్...షేమ్ అంటూ అధికార పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

ఒకొక్క మాట యాడికి పోతాందంటే, ఓ యాడికి పోతదో అన్నట్లు ఉంటుంది. మంచి నీళ్లు ఉండవు, కరెంటు ఉండదు, సాగునీరు ఉండవు అది కథ. వెరసి మన భారతదేశ దేశం యొక్క చరిత్ర ఏందంటే ఇదిగో ఇది కథ. Minimum basic needs. అవి కూడా కావు. దాని ఫలితమేంది అధ్యక్షా. ఇన్ని సంపదలు ఉండి, ఇన్ని నీళ్లు ఉండి, ఇంత భూమి ఉండి, ఇంత ఖనిజ సంపద ఉన్న రత్నగర్భ లాంటి ఈ దేశంలో even today, అమెరికాలో ఎవరైన పిలగాడికో, అమ్మాయికో గ్రీన్‌కార్డు దొరికిందంటే, వాళ్ల తల్లిదండ్రులు ఇక్కడ దావత్ చేసుకొని పార్టీ ఇస్తున్నారు. "you know, my son got Green Card in America. Please come to the party in the evening" అని సాయంత్రం పిలిచి పార్టీలు ఇస్తున్నారు. అంటే ఎక్కడ ఉన్నాం మనం? నిన్ననే ఫైనాన్స్ సెక్రటరీ గారు, మా నర్సింగ్ రావు గారు, జి.ఆర్. రెడ్డి గారు మేమంతా కూర్చొని మాట్లాడుతుంటే తెలిసింది, బిజెపి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు 20 లక్షల మంది భారతీయులు మన భారత పౌరసత్వాన్ని వదిలేసుకున్నారు.

3.00 మ. ఈదేశం చేసుకున్న దురదృష్టం ఏమిటంటే 2014 తరువాత మోడీ గారు గెలిచారు. ఎందుకు గెలిచారంటే కాంగ్రెస్ పనికి రాకుండయిపోయినందుకు గెలిచారు, ప్యారలైజ్ అయ్యింది, పాపం మన్మోహన్‌సింగ్ గారి మీద బదనాం పెట్టారు, ఆయన పని ఎక్కువ చేసి ప్రచారం తక్కువ చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ గారు ఏం చేశారు, నరేంద్రమోడీ గారు ఏం చేశారు అనేది లెక్క నా దగ్గర ఉంది. మోడీ గారి కన్నా మన్మోహన్‌సింగ్ గారు బాగా పని చేశారు కాని చెప్పుకోలేదు, వారు ఏం చేయలేదు, ఏం చేయలేదు అని లొల్లి పెట్టి బిజెపి పార్టీ దేశాన్ని నమ్మించి ఏదో చేస్తాం అని చెప్పిన చరిత్ర నాది కాదు. Puja Mehra, she is a very famous Economist and also she is also a Journalist. "The Lost Decade" అనే పుస్తకం రాసింది. యువ ఎమ్మెల్యేలు ఈ బుక్కును తెప్పించుకొని చదవండి. ఈ పుస్తకంలో పూర్తి వాస్తవాలు ఉన్నాయి. "ది లాస్ట్ డికేడ్" లో మన్మోహన్ సింగ్ గారి తొమ్మిందేండ్ల పరిపాలనలో ఏం జరిగింది, మోదీ గారి పరిపాలనలో ఏమి జరిగిందో అందులో చెప్పారు. పుస్తకం చాలా పెద్దగా ఉంది, చదవాలంటే చాలా సేపైతది కాబట్టి సదరు పుస్తకాన్ని క్రోడీకరించి చెబుతాను. I will substantiate, వాస్తవానికి మన దేశ ప్రజలు పౌరసత్వం వదులుకొని ఇతర దేశాలకు పోతున్నారు, పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారు, పరిశ్రమలు మూతపడుతున్నాయి,

ద్రవ్యోల్బణం పెరిగిపోతున్నది, వెరసి ఏం జరుగుతున్నది అధ్యక్షా?

2014లో కాంగ్రెస్ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని బిజేపి ప్రభుత్వమైనా బాగా పనిచేస్తదని ప్రజలు బిజెపికి అధికారం ఇస్తే ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిల పడ్డట్టు అయ్యింది. మోడీ గారు గెలిచి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది గాని భారతదేశ ప్రజలు ఓడిపోయారు. ఆ భారతదేశ ప్రజల ఓటమిలో భాగంగా మన తెలంగాణ రాష్ట్రం కూడా కొంత ఓడిపోయింది. మన రాష్ట్రం యొక్క జిఎస్‌డిపి గురించి నేను ఇప్పుడు చెప్పేవి వాస్తవాలు. రాష్ట్రం యొక్క జిఎస్‌డిపి పదమూడు లక్షలఇరవై ఏడు వేల కోట్ల రూపాయల చిల్లర. వాస్తవంగా మోడీగారి ప్లేస్‌లో భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ గారు ఉన్నా, లేదంటే భారతదేశ ప్రభుత్వం తెలంగాణ మాదిరిగా పెర్‌ఫార్మ్ చేసినా అంటే తెలంగాణ గ్రోత్ ఎంత ఉందో అంత పూర్తిగా భారతదేశం గ్రోత్ ఉన్నా, మన జిఎస్‌డిపి ఉండాల్సింది 16లక్షల కోట్లుండాలి, 13 లక్షల కోట్లు కాదు, ఒక్క తెలంగాణనే 3 లక్షల కోట్లు నష్టపోయింది. నేను ఇది కావాలనే స్పెసిఫిక్‌గా చెపుతున్నాను. I wanted to be on the record of the House. ఇది ఈ పవిత్ర దేవాలయమైన శాసనసభలో రికార్డుల్లో ఈ కంపేరిటివ్ స్టడీ ఉండాలి కాబట్టి చెబుతున్నాను. ఎందుకంటే ప్రతీ రంగం దెబ్బతిన్నది మన్మోహన్ సింగ్ గారి పరిపాలనకు, మోడీ గారి పరిపాలనకు పోల్చుకుంటే, భారతదేశం ఏ రంగం చూసినా చాలా దెబ్బ తిన్నది, చాలా నష్ట పోయింది. కానీ తమాషా ఏమింటంటే ఈ బిజెపి నాయకులు దాంట్లో కూడా దివాలా తీసుకుంటూ ఇంకా మేమే గొప్పవాళ్లం అంటున్నారు. ఇది చాలా విచిత్రం .అంటే గ్రామాలలో అంటుంటారు కదా, కింద పడ్డా పైచేయి నాదే అన్నట్లుగా ఉంది. ఇక పొగిడేవాళ్లు పొగుడుతున్నారు. ఈమధ్య పార్లమెంటులో ప్రధానమంత్రిగారు ఘోరమైన ఉపన్యాసం చేశారు. అసలు సంగతేమో ఈ అదానీ సంగతేంటి, ఈ దేశం ఉంటదా, సస్తదా, దేశం ఉనికి ఏంది, దేశం పరిస్థితి ఏమిటనేది అసలు అర్థం కావడం లేదు.

ఇది నా స్టోరీ కాదు. The Economist అని చెప్పి 1853 నుండి ప్రచురిస్తున్నారు, ఇది వెరీ ఫేమస్, లండన్ నుండి ప్రతి వారం పబ్లిష్ అయితది, ఈపత్రిక చాలా క్రెడిబిలిటీ ఉన్న పత్రిక, 1853 నుండి ప్రపంచంలోని మేధావులు, ఆర్థిక శాస్త్రవేత్తలందరు కూడా చదువుతారు. ఈ పత్రికలో ఏం రాశారంటే the parable of Adani, the humbling of a tycoon is a test for Indian capitalism. ఈ ఎకానమిస్ట్ రాసిన స్టోరీ సారాంశం ఏమిటంటే ..ఇప్పుడు భారతదేశం ఏం చేయబోతున్నది, ఈ అదాని రూపంలో వచ్చిన ఈ ఉపద్రవం, హిడెన్ విషయాలన్నింటిని హిండెన్‌బర్గ్ రిపోర్టు బయటపెట్టింది,ఈ పరిణామ క్రమంలో దేశం ఏం చేస్తది? ఈ సమయంలో బిఆర్‌ఎస్ కాని, కాంగ్రెస్ కాని, ఇంకొకరు కాని ప్రధానమంత్రిని అడుగుతుంటే ఒక్క మాటైనా మాట్లాడటం లేదు. ఈ సమయంలో ప్రధానమంత్రి గారు దేశం కోసం మాట్లాడవలసిన అవసరం ఉండె. అల్టిమేట్‌గా ఏదైతే అది అయితది కాని అలా ఎలా అయితది, మేం కమిటీ వేస్తాం, అలా జరగనివ్వం అని మాట ఇవ్వాలి. ఎందుకంటే ఈ భారతదేశంలో పెట్టుబడులు పెడదామా వద్దా, ఇక్కడ వ్యవస్థ ఎట్లా ఉన్నది, సెంట్రల్ గవర్నమెంట్ ఎట్లా ఉన్నది, సెబీ ఎట్లా ఉన్నదనేది అంతర్జాతీయ పెట్టుబడిదారులు తీవ్రంగా చూస్తారు. Utmost concern ఉంటుంది. Can you really afford to go to India or not. It is a third class Country అంటే మన దెబ్బతినిపోతాం, ముందుకు పోలేము. మనం ఎన్ని అక్రమాలైన చేయవచ్చు, ఎంత దుర్మార్గమైన పనైనా చేయవచ్చు, తప్పించుకోవచ్చు. మరీ విచిత్రమేంటంటే, ఒక సంస్థ ఏం స్టడీ చేశారో, అందులో మంచి ఏందో చెడు ఏందో, మనకు తెలియదు. కాని పత్రికల వాళ్లు రోజు రాస్తున్న దాని ప్రకారం ఒకటేసారి ఆయన ఆస్తులు 10 లక్షల కోట్ల రూపాయలు కరిగిపోయాయని, 112 బిలియన్ డాలర్స్ నష్టపోయింది, మరి ఆసంస్థ ఉంటదా, ఉండదా, ఆయన

పెట్టిన కంపెనీలు చాలా ఉన్నాయి, అందులో మన దగ్గర కూడా పెడతామని వచ్చారు కానీ అందులోమనం లేము. మనం లేం కాబట్టి బ్రతికిపోయాం, మన దగ్గర స్థలం దొరకలేదు.

ఇక్కడ ఇంకొక విషయమేమంటే మన దేశంలోని చాలా బ్యాంకులు, LIC, కంపెనీలు చాలా పెట్టుబడి పెట్టాయి. LICలో 25 కోట్ల మంది డిపాజిటర్స్ ఉన్నారు. మన దేశంలో 25 కోట్ల మంది బీమా కట్టిన డబ్బు ఉంది. మరి మన డబ్బులు ఉంటాయా , మన షేర్‌లు ఉంటాయా, ఉండవా అనే భయంకరమైన ఉత్పాత స్థితిలో మన భారతదేశ ప్రజలు ఉన్నారు. ఈ పరిస్థితిలో భారతదేశ ప్రభుత్వం ఏం చేస్తది ఏం చేయబోతున్నదనే దాని గురించి ఎకానమిస్ట్ అనే పత్రిక వారు రాసారు. ప్రపంచంతోబాటు మొత్తం భారతదేశ ప్రజలు ఎదురు చూస్తున్నప్పటికీ భారత ప్రధానమంత్రి గారి నోటి నుండి ఏం చెబుతారని ఆశిస్తే వారి నుండి పార్లమెంట్ సమావేశాలలో ఒక్క మాట కూడా రాలేదు. కాని వారికి వారి దోస్తు చరిత్ర మొత్తం బయట పడిందనే ఆక్రోశం మాత్రం వారి లోపల ఉంది. అది చెప్పకుండా జబ్బ కొట్టుకుంటూ

ایک آدمی بھاری پڑ گیا۔

అని అసలు సంగతి పక్కన పెట్టిండు beating around the bushలాగా....

ఇక వారు కాంగ్రెస్ వాళ్లను దూషించుకుంటూ మాట్లాడుతున్నారు. ఇందిరాగాంధీ గారు చనిపోయి సుమారు 40 సంవత్సరములు కావస్తున్నది. నెహ్రూ గారు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, జైలుకి పోయి, పోరాటం చేసి , చనిపోయి కూడా సుమారు 60 ఏండ్లు కావస్తున్నది. చనిపోయిన వీరి పేర్లు తీసుకొని ఇందిరాగాంధీగారు ఇన్ని గవర్నమెంట్లను కూలగొట్టింది, ఆ గవర్నమెంటును కూలగొట్టిందని మాట్లాడుతుంటే, రాహుల్‌గాంధీ లేచి నువ్వేమైనా తక్కువ కూలగొట్టావా అని ఆయన మాట్లాడటం అంటే

چھوٹے بھائی سبحان اللہ، بڑے بھائی ماشاءاللہ۔

నువ్వు ఎన్ని కూలగొట్టావంటే నువ్వు ఎన్ని కూలగొట్టావని అనుకోవడం. అసలు అదాని ఎక్కడ పోయిండు, కథ ఎటు పోయింది, దేశం ఎక్కడ పోతున్నది ఇది మన దేశంలో జరుగుతున్న చర్చ.

3.10 మ. డెబ్బై ఐదు సంవత్సరాల ప్రజాస్వామ్యం పరిపక్వం చెందిన దశలో ఇదేనా పార్లమెంటులో జరగాల్సిన చర్చ. ఈ రోజు చైనా, కొరియా, జపాన్, సింగపూర్....... మన పక్కన చైనాలో ఏం జరుగుతోంది, ఎటువంటి అద్భుతాలు ఆవిష్కరించబడుతున్నాయి, ప్రజలు ఎలా ముందుకు వెళుతున్నారు. జనాభా విషయంలో మనం చైనాను అధిగమించాము, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం భారతదేశం. Today the largest populous Country in the globe is India. We have crossed China recently. అత్యధిక జనాభా కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజల జీవితాలతో ఆడుకుంటూ, ప్రభుత్వం మోసం చేస్తోంది, ఇది భవిష్యత్తుకు కూడా మంచిది కాదు. ఇది ఎలా ముగుస్తుందో, అంతం ఎప్పుడు ఉందో! The most disgusting speech by the Hon'ble Prime Minister of India, మోదీగారు ఒక సభలో కాకపోయిన మరో సభలో అయినా మంచిగా మాట్లాడతారని ఎంతో ఆశతో ఎదురు చూశాను, because Country is in a very critical situation. Ten Lakh crores for India is not a very small thing. It is a big issue and so many crores of people are involved in that. ఆ టర్మాయిల్ అంతా పక్కనపెట్టి ఏమిచేస్తారో చెప్పకుండా, దానిని చీకటిలో పెట్టి ఒకరిని ఒకరు నిందించుకుంటున్నారు. ఇదా పార్లమెంటులో జరగాల్సింది, ఇది మారవలసిన అవసరమైతే ఉంది, లేకపోతే దేశానికి ఏరకంగానూ మేలు జరగదు. ఇది ఎకానమిస్టు చెప్పిన విషయం. అంతకుముందు నుంచి కూడా పరిస్థితులు చాలా ఘోరంగా ఉన్నాయి.

ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆర్థిక శాస్త్రవేత్త అశ్వత్థ దామోదరన్.. ఈయన న్యూయార్క్‌లో ఒక కాలేజీలో డీన్‌గా పని చేస్తున్నారు. అదానీ కోల్పోయిన షేర్ వ్యాల్యూ ఎంతైతే చూపిస్తున్నారో అది దానికన్నా చాలా ఎక్కువే ఉందని, అసలు విషయం తెలిస్తే ఇంకా కిందకి పడిపోతారని అశ్వత్థ దామోదరన్ ఒక వ్యాసం రాశారు. అంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో మనం ఆలోచన చేసుకోవచ్చు.

నిధులు, బడ్జెట్ అలకేషన్స్‌కి సంబంధించి ప్రధాని మోదీగారు చాలా విషయాలు ప్రకటించారు. సభలో మంత్రులు వాటి గురించి చెప్పారు, నేను వాటి గురించి ప్రస్తావించను. 2023-24 లోపు ఇండియా ఐదు ట్రిలియన్ల ఎకానమీ దేశమవుతుందని చెప్పారు. ఐదు ట్రిలియన్లు అనేది పెద్ద జోక్, సిల్లీ, కనీసం మన లక్ష్యమన్నా పెద్దగా ఉండాలి, కల అన్న కనాలి, dare to dream. ఐదు ట్రిలియన్ల ఎకానమి చాలా చాలా తక్కువ. దాంట్లో కూడా భారతదేశం చేరుకున్నది 3.3 ట్రియన్లు మాత్రమే. ఈ దేశం పరిస్థితి ఏమవుతుంది. అసలు రుగ్మత ఇది పెట్టుకొని, అసలు విషయాన్ని ఇది పెట్టుకొని, మీదికి ధాం ధీం అంటే ఏమి లాభం? వట్టి గాయ్, లొల్లి, రెండు గంటల ఉపన్యాసాలు, సాయ్ సంసారీ, లచ్చి దొంగ, వడివో బొబ్బ..ఇదంతా ఎందుకు పనికొచ్చేదండీ? వైఫల్యం ఉంటే ఒప్పుకోవాలి, తప్పదు. తప్పు జరిగితే సవరించుకుంటాను, సలహాలు ఇవ్వండని గంభీరంగా అడగాలి. అసలు ఫైవ్ ట్రిలియనే ఒక పెద్ద జోక్. ఇవ్వాళ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను చూస్తే అమెరికా ఎకానమి 25 ట్రిలియన్ డాలర్లు, చైనా 18.3ట్రిలియన్ డాలర్లు, జపాన్ 4.3 ట్రిలియన్ డాలర్లు, జర్మనీ 4ట్రిలియన్ డాలర్లు, ఇండియా 3.3, 3.4 ట్రిలియన్ డాలర్ల దగ్గర ఉన్నాము. ఎకానమి ఉండడం వేరు, పర్ క్యాపిటా ఉండడం వేరు. ఎంత జనాభాకు ఎంత ఎకానమి ఉండడం అనేది అసలు విషయం. పర్ క్యాపిటాలో అసలు విషయాలు బయపడతాయి. ఎంత సైజ్ జనాభాకి ఎంత ఎకానమీ ఉందనేది తెలుస్తుంది, per capita says the real story. ప్రపంచంలో 192 దేశాలు ఉన్నాయని వరల్డ్ బ్యాంకు, ఐఎమ్ఎఫ్ పరిగణిస్తాయి. దీంట్లో మన దేశం ర్యాంకు 139, that is our real economy. మనంఎంత గొప్పగా ఉన్నామనేది ప్రజలు ఆలోచించాలి. మన పక్కన ఉన్న బంగ్లాదేశ్ ర్యాంకు 138, భూటాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ కంటే భారతదేశం యొక్క ర్యాంకు తక్కువగా ఉన్నది. పార్లమెంటులో, శాసనసభలలో, పేపర్లలో దీనిపై చర్చ జరగాలి, కానీ దీనిని వదిలేశారు. నువ్వు ఎన్ని ప్రభుత్వాలను కూలగొట్టావు అంటే నువ్వు ఎన్ని ప్రభుత్వాలను కూలగొట్టావని ఒకరిపై మరొకరు నిందలు వేసుకోవడం చేసుకుంటున్నారు. మనం ప్రజాప్రతినిధులుగా ఉన్న వాళ్లం, భారతదేశం యొక్క ఎకానమి గురించి చర్చించకుండా పక్కన పెట్టి పార్లమెంటులో జబ్బలు చరిచి, గంభీరమైన మాటలు చెప్పి, ఎదుటి వారిని కించపరిచి, ఎవరనీ మాట్లాడనివ్వకుండా చేస్తున్నారు. మరొకరిని బుల్డోజింగ్ చేస్తున్నారు, అట్లా చేయాలంటే అందరం చేసే వాళ్లం కదా.

నిన్న పార్లమెంటు జరుగుతున్నపుడు మొవ్వ అనే అమ్మాయి గట్టిగా మాట్లాడుతున్నది, ఆమె పాపం ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతుంది, బిజెపి వాళ్లు లేచి లొల్లి లొల్లి చేస్తూ, పక్కనుంచి మోదీ గారిని పొగుడుతున్నారు. ఎవరినైనా పొగడడానికి కూడా సందర్భం, పద్ధతి ఉండాలి. ఊరికనే ఎవరినైనా ఎకసెక్కెంగా పొగిడితే గలీజవుతుంది. లేని దాన్ని పొడిగితే ఎలా? మంచి పనులు చేశామంటే పొగిడితే బాగుంటుంది కానీ లేని దానికి పొగిడితే ఆయన నిజమేనేమో, గొప్పగా ఉందదనుకునే ప్రమాదం ఉంది, ఇదే జరుగుతున్నది. మోదీగారు ఒక్క మాట మాట్లాడగానే పార్లమెంటు సభ్యులంతా మోదీ, మోదీ అంటూ పార్లమెంటు సభ్యులు లొల్లి పెడుతున్నారు. ఎవ్వరూ మాట్లాడకుండా బుల్డోజ్ చేస్తున్నారు.

తమరు అనుమతిస్తే ఒక ఉదాహరణ చెప్తాను. ఈ మధ్యనే కవి మిత్రుడు దేశపతి శ్రీనివాస్ ఇంకా కొంత మంది సాహిత్యకారులతో చర్చ చేసుకుంటూ కూర్చున్నాం. ఒక సందర్భంలో ఒక కవిగారికి బాధ వచ్చి పడుతుంది. దీంతో

తన మిత్రులు తిరుమలరాయుడు అనే రాజు దగ్గరికి వెళ్లి పొగిడితే నీకు మంచి లాభం కలుగుతుంది, బహుమానం ఇస్తారని సలహా ఇచ్చారు. తిరుమలరాయుడు అనే రాజుకు ఒకటే కన్ను ఉంటుంది. ఒక కన్ను మాత్రమే ఉందని ఆ రాజు బాధపడుతూ ఉండేవాడు. మిత్రులు ఇచ్చిన సలహా మేరకు ఆ కవికి తనకు ఇష్టం లేకపోయినా, అవసరం లేకపోయినా రాజును పొగడడం మొదలు పెడతాడు, "అన్నాతి గూడి హరుడవు, అన్నాతిని గూడనప్పుడు అసుర గురుండవు, అన్నా తిరుమలరాయా కన్ను ఒక్కటే లేదు కానీ కౌరవపతివే". అన్నాతి అంటే భార్య, ధర్మపత్ని అన్నాతి గూడి హరుడవు అంటే భార్యతో ఉన్నప్పుడు నీవు శివునివి, నీ భార్య కళ్లు, నీ కన్ను కలుపుకొని నీకు మూడు కళ్లు ఉన్నాయి. నీవెందుకు తక్కువ అవుతావాన్నా, కానే కావు. అన్నాతిని గూడనప్పుడు అసుర గురుండవు.. అసురుల గురువు శుక్రాచార్యుల వారు, టెర్రర్, అందరూ భయపడతారు. శుక్రాచార్యుల వారికి ఒక కన్ను మాత్రమే ఉంటుంది. ఒక్కడివే ఉన్నప్పుడు అసురుల గురువు శుక్రాచార్యుడంతటి వాడివి. అన్నా తిరుమలరాయా కన్ను ఒక్కటే లేదు కానీ కౌరవపతివే, అంటే రెండు లేకపోయినా నువ్వు కౌరవుల తండ్రి ధృతరాష్ట్రుడంతటి వాడివి.

మోదీ గారికి చెప్పే నేతలు కూడా నిజాలు చెప్పకుండా ఆయనను పొగుడుతూనే ఉన్నారు, కానీ ఏది చేస్తే బాగుంటుందనే సలహాలు మాత్రం ఇవ్వడంలేదు. ఏదైనా పొరపాట్లు చేస్తే, పరిస్థితులు ఇలా ఉన్నాయని చెప్పకుండా కొన్ని మీడియా సంస్థలు కూడా జరిగిన విషయాలను రాయడంలేదు, ఎందుకు రాయడంలేదో వారికే తెలియాలి. ఏదీ చేయనప్పుడు అనవసరంగా పొగడటం మంచికి దారి తియ్యదు. I wanted to put it on record.

3.20 మ. విషయాలు చెప్పడం లేదు గాని రాసేవారు రాస్తున్నారు, చెప్పేవారు చెబుతున్నారు, పర్ఫార్మెన్స్ లేనప్పుడు కూడా అనవసరంగా పొగడటం మంచికి దారి తీయదు. నేను వాస్తవాలు చెబుతున్నాను. I want to put it on record. నేను కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడిని కాదు. బిజెపి నాయకులు పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారు. ఈ మధ్యలో తమరి దృష్టికి కూడా వచ్చి ఉంటుంది, తమరు కూడా గమనించి ఉంటారు. బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ (బిబిసి) అనే పేరు గల ఒక ఛానల్ ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచింది. ఈ ఛానల్ మొదట వంద, నూట యాభై సంవత్సరాల నుంచి రేడియోలో ఉండేది, టి.వి ప్రసారాలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఆ ఛానల్‌ను టి.విలో కూడా పెట్టారు. ఈ బిబిసి ఛానల్ వాళ్లు గుజరాత్‌లో జరిగిన గోద్రాకాండ గురించి కొన్ని నిజాలతో కూడిన ఒక డాక్యుమెంటును ప్రచురించారని ఆ ఛానల్‌ను బ్యాన్ చేశారు. భారతీయ జనతా పార్టీకి చెందిన అశ్వినీ ఉపాధ్యాయ అనే ఒక వకీలు బిబిసి ఛానల్‌ని ఇండియాలో బ్యాన్ చేయాలని సుప్రీం కోర్టులో కేసు వేశారు. బిబిసి అంటే జీ-న్యూస్ కాదు, కేంద్రం పరిధిలో ఉండే ఇ.డికి, బోడికి భయపడటానికి అని తెలియజేస్తున్నాను. అసలు ఈ కేంద్ర బిజెపి నాయకుల ఉన్మాదం ఎంతవరకు పోతున్నదంటే బిబిసిని బ్యాన్ చేయాలని బిజెపికి చెందిన వ్యక్తులు సుప్రీం కోర్టులో కేసు ఫైల్ చేయడం ఈ దేశానికి అలంకారమా అని అడుగుతున్నాను. మన గురించి ప్రపంచం ఏమనుకుంటుంది, ఇంత అసహన వైఖరా, ఇది ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పద్ధతేనా, ఇది డెమోక్రాటిక్ లక్షణమేనా, ఇది ఏ రకంగా మంచిదంటారనేది దయచేసి ప్రజలు ఆలోచన చేయాలి. ప్రజాస్వామ్య ప్రియులు, డెమోక్రసీ మెచ్యూరిటీని కోరుకునేవారు, సమాజ పురోగతిని కోరుకునే వారు ఇది ఏ రకంగా మంచిదంటారనేది దయచేసి ప్రజలు ఆలోచన చేయాలి. మనుషులన్న తరువాత కొన్ని తప్పులు జరుగుతాయి, వాటిని సిన్సియర్‌గా ఒప్పుకోవాలి. కొన్ని సందర్భాలలో స్లిప్ టంగ్ కూడా ఉంటుంది. ఇంత పెద్ద దేశాన్ని, రాష్ట్రాన్ని నడిపేటప్పుడు there may be a slip. సారీ, ఇలా జరిగిందని చెబుతాం, చెప్పాలి.

అలా కాకుండా బిబిసిని ఇండియాలో బ్యాన్ చేయండని అడుగుతున్నారు. ఎవరిమీదనైనా కోపం ఉంటే వారిని జైల్లో

వేయడానికి రూం కూడా చూసి పెట్టాం అని మాట్లాడటం కరెక్టా అని అడుగుతున్నాను. దీనిని ప్రజాస్వామ్యం అంటారా, అసలు అనుకోవచ్చా, ఇది దేనికి మంచిది, దయచేసి ఇది కరెక్టు కాదు. ఈ రకమైన ధోరణి ఏ రకంగానూ మంచిది కాదు. ఇది టెంపరరీ ఫేజ్, మూడు, నాలుగు రోజుల ముచ్చట. ఈ జులుం, ఈ గడ్‌భడ్ ఎన్ని రోజులు ఉంటుంది, 2024 దాటితే వంద శాతం కుప్ప అవుతుందని నేను ఖచ్చితంగా చెబుతున్నాను.

ఇందిరాగాంధీ గారు బంగ్లాదేశ్ వార్ గెలిచిన తరువాత స్వయంగా పెద్దలు వాజ్‌పేయి గారు లేచి దుర్గామాతా ఆఫ్ ఇండియా, దుర్గామాతా ఆఫ్ హిందుస్థాన్ అని పార్లమెంటు నిండు సభలో పొగిడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆమెది తిరుగులేని నాయకత్వం. బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచింది బంగ్లాదేశ్ వార్ తర్వాత. ఒక్క అలహాబాద్ హైకోర్టు జడ్జిమెంటు, తద్వారా చెలరేగినటువంటి ఆ స్పార్క్ వలన ఏం జరిగిందో మనందరికీ తెలుసు, మనందరం కూడా ప్రత్యక్ష సాక్షులం. అసలు ఇందిరాగాంధీ గారికి పోటీగా సమీప దూరంలో కూడా ఎవరూ లేరనే ఆలోచనలను పత్రికలు, పరిశీలకులు అనేక రకాలుగా రాసే క్రమంలో ఒక్క జడ్జిమెంటు ఆమె పరిస్థితిని ఎలా మార్చిందంటే అంత మహా నాయకురాలైనా దేశం ఇలా గిల్లి పడేసింది. ఆ తదనంతరం జనతా పార్టీ తప్పులు చేస్తే మరలా ఇందిరాగాంధీ గారినే అధికారంలోకి తెచ్చి కూర్చోబెట్టడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఎవరం శాశ్వతం కాదు, కేవలం ప్రజల దయ ఉన్నంతసేపే అధికారంలో ఉంటాము. ప్రజలకు ఇష్టముండి అవకాశమిస్తే సర్వీస్ చేస్తాం లేదంటే ఎవరు చేసే పని వారు చేసుకొని బ్రతకాలి. అంతే గాని ఇంత మిడిసిపాటు, ఇంత అహంకారం, కన్ను గానని, మిన్ను గానని మాటలు మాట్లాడటం మంచిది కాదు. సంయమనం,సహనం ఉండాలి గాని ఇంత భయంకరంగా we can do things, we can undo things, it is not always. Sorry, never in the history, చరిత్రలో ఎన్నడూ జరగలేదు, ఇప్పుడు కూడా జరగదు, అసలు అది చరిత్రనే కాదు. దీనిని సమాజం కూడా ఒప్పుకోదు. అది జరగనే జరగదు.

ఈ బిజెపి ప్రభుత్వం ఏం చేసినా కరెక్టే, ఏద్దైనా సరే చేస్తాం, ప్రతీది వారు చేసిందే కరెక్టు అనే పద్ధతిలో చాలా గందరగోళమైన పరిస్థితి ఈ దేశంలో నెలకొన్నది. అడ్డగోలుగా గుడ్డెద్దు చేలో పడి మేసినట్లుగా మంచిదాన్ని, చెడ్డదాన్ని అన్నింటిని అంతులేని విధంగా ప్రైవేటైజేషన్ చేస్తున్నారు. రైళ్లు, విమానాలు, పోర్టులు, రోడ్లు, రైల్వే స్టేషన్‌లతోబాటు చివరికి ఎల్ఐసిని కూడా ఎందుకు ప్రైవేటైజ్ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను మించిన అస్సెట్స్ కలిగినటువంటి 42 నుంచి 45 లక్షల కోట్ల రూపాయల వ్యవహారం ఎల్ఐసి చేస్తున్నది. LIC is the world's largest Insurance Company. ఎల్ఐసి భారతీయ ఆత్మ. గ్రామాలలోని ప్రజలు ఇన్సూరెన్స్ కట్టినవా,బీమా కట్టినవా అని అడగరు, ఏమైనా ఎల్ఐసి కట్టినవా లేదా ముసలోడివైతున్నవని అంటారు. అది ఏంటో వారికి తెలియకపోయినా ఎల్ఐసి అంటే అంత ప్రేమ, నమ్మకం. అటువంటి ఎల్ఐసిని కూడా ఇవ్వాళ డోల్‌డ్రమ్స్‌లో పెట్టి వల్నరబుల్ చేసి అమ్మిపారేస్తామని అంటున్నారు, అసలు ఎల్ఐసిని ఎందుకు అమ్మాలి, నాకైతే అర్థం కావడం లేదు. ఎంత మంది దీని గురించి అడిగినా no, what we are doing is correct, మేం పార్లమెంటులో అడిగినా చెప్పం, బయట అడిగినా చెప్పం, పత్రికలలో రాయనేరాయనియ్యం, ఒకవేళ రాసినా కూడా సమాధానం చెప్పం అంటే ఏమని అర్థం వస్తుంది that is not democracy. తప్పనిసరిగా ఆ ప్రశ్నలకు సమాధానం ప్రజలే నూటికి నూరు శాతం టైం వచ్చినప్పుడు చెబుతారు.

Socialization of losses, privatization of profit అనేది మోదీగారు అనుసరిస్తున్న నీతి. నష్టం వస్తే socialization of losses కింద సమాజం నెత్తిన వెయ్యి, ఎక్కడైనా ప్రాఫిట్స్ వస్తే వాటిని privatization of profit కింద ప్రైవేటువాళ్లకు అప్పగించడం కరెక్టు కాదు. ఇప్పుడు

ఎయిర్ ఇండియాగా పిలవబడే సంస్థ మొదట్లో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌గా ఉండేది, వాస్తవానికి అది ప్రైవేటు సంస్థ, అది టాటా వారి కంపెనీ. 1948లో కొంత పెట్టుబడి పెట్టి అంటే 49శాతానికి కొనుగోలుచేసి 1953లో ఆనాటి ప్రభుత్వంలోని పెద్దలు నెహ్రూ గారి నాయకత్వంలో దానిని నేషనలైజ్ చేశారు. టాటా కంపెనీ నుంచి తీసుకొని సొమ్ము ఆయనకు చెల్లించి ఎయిర్ ఇండియాను ప్రజల సొమ్ము కిందకు తీసుకొచ్చి పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్, ఈ సోషల్ ఆబ్లిగేషన్ అనేది ప్రభుత్వం తరఫున ఉంటుంది కాబట్టి ఇండియన్ ఎయిర్‌లైన్స్‌గా పిలవబడే దానిని టాటా నుంచి తీసుకొని నెహ్రూ గారు నేషనలైజ్ చేశారు. మళ్లీ ఇప్పుడు అదే ఎయిర్ ఇండియాను మోదీగారు టాటా కంపెనీకి ధారాదత్తం చేశారు. కొన్ని ముఖ్యమైన సంస్థలను ప్రభుత్వపరంగా నడపాల్సి ఉంటుంది, ఖచ్చితంగా ప్రభుత్వ ఇంటర్‌వెన్షన్ అవసరముంటుంది. మోదీగారు డైరెక్టుగా చెబుతుంటే నేను టి.విలో విన్నదేమంటే Government has no business to do business, మేం ఏమంటున్నామంటే Government has every responsibility to do business wherever it is required. ఉదాహరణకు చెప్పాలంటే మనం కూడా బిజినెస్ చేస్తున్నాము, అది ఏమిటంటే రైతులు పండించిన మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి, కొంతమంది శాసనసభ్యులు మా జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే గారు, ఆయన వెనకాల భూపాల్‌రెడ్డి గారు వచ్చి వాళ్ల రైతులు పండించిన పచ్చ జొన్నల సంగతేంటని ప్రశాంత్‌రెడ్డి గారి దగ్గరికి వెళితే వాళ్లను తీసుకొని ప్రశాంత్‌రెడ్డి గారు నా దగ్గరికి వస్తే మేం ఆ పచ్చ జొన్నలను రెండున్నర వేలు, మూడు వేల రూపాయలకే ప్రభుత్వం కొనుగోలు చేస్తే, వాటిని బయట మాత్రం 200 రూపాయలకు కూడా ఎవరూ కొనుగోలు చేయరు. నేను మార్క్‌ఫెడ్ వారికి చెప్పి కష్టమో, నష్టమో ఆ పచ్చ జొన్నలను కొనుగోలు చేయండి, తరువాత చూద్దామని చెప్పాను. Government is doing business. ఈటల రాజేందర్‌గారు ఆర్థికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వారే పేరు పెట్టారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ కింద బడ్జెట్‌లో ఎందుకు పెట్టుకుంటామంటే we have to do some business in the interest of the poor people క్రాస్ సబ్సిడీ చేయాల్సి ఉంటుంది. ఒక ఏరియా అతి ఎక్కువ లాభాలు వచ్చే విధంగా ఉంటుంది, ఇంకొక దగ్గర తక్కువ లాభాలు వచ్చే విధంగా ఉంటుంది. మరొక దగ్గర నష్టం వచ్చే ఏరియా ఉంటుంది. అన్నింటిని కలిపి సమ్మిళితం చేసి కలుపుకొని ముందుకు పోతే సమ్మిళితమైన అప్రోచ్ కరెక్టు ఉంటుంది.

3.30 మ. Government has no business, అంటే, కాని (కాడి) కిందపెట్టే రకం అన్నట్లు, కాని గుంజినోడు సిపాయి అవుతాడు గానీ, కాని(కాడి) కిందపెట్టినోడు సిపాయి అవుతాడా అధ్యక్షా? కడదాక మోసినోడు సిపాయి. కానీ, responsibility నుండి escape కావడమే ఇది. Government has no business and it is escaping from the responsibility entrusted by the people of India. కాబట్టి, ఖచ్చితంగా బాధను పంచుకోవాలి గానీ, దానిని దులుపుకున్నట్లు, దుమ్ము దులిపేసుకున్నట్లు మాకెందుకు ఇది, నిన్ను ముందట పడేస్తాము, నిన్ను ప్రైవేట్ మార్కెట్‌కు ఎక్స్‌పోజ్ చేస్తాం, ఆ ధరపెట్టి కొనుక్కో, కొనగలిగితే కొనుక్కో, లేకపోతె ఆకలితో చావు అంటే అది ఎట్ల అయితది అధ్యక్షా? అది కరెక్ట్ కాదు, అది నిలబడదు. అది అంత బాగా ఉండదు. అది కూడా ఈ దేశంలో బాగా చర్చ జరగాల్సిన అక్కెర ఉంది. ఈ కాంగ్రెస్ వారు... ఇప్పుడు మామీద పడ్డది ఆ పంచాయతీ అంతా, అంటె బాధ గానీ వీళ్లు గరీబోల్లు, వాళ్లు చేసింది కూడా వారు చెప్పరు, వాళ్లు ఇప్పుడు మమ్మల్ని తిట్టుడు మొదలు పెట్టారు. కెసిఆర్‌ను తిడితే మాకేమైనా ఓట్లు వస్తాయో ఏమో అనే ముచ్చట వస్తుంది గానీ, పది సంవత్సరాల్లో జరిగింది చెబుతాను. This is not my story. I will shown the book also. The book name is "The lost Decade", Puja Mehra అనే ఆమె వ్రాసింది. It is a clear cut debate on each and every aspect of Central Government of India. కరెక్ట్‌గా light to light comparison of

Manmohan Singh Government and Modi Government. బొమ్మలు (పుస్తకాన్ని సభలో ప్రదర్శించడం జరిగింది) కూడా అందుకే ఆమె ఇద్దరివి వేసింది. మన్మోహన్ సింగ్ గారిది మరియు మోదీ గారిది, ఇది మీకు పంపిస్తాను, మీరు కూడా చూడండి. ఎక్కడ ఏ ఒక్క రంగంలోనైనా మోదీ గారి హయాంలో వృద్ధి రేటు ఉందా అధ్యక్షా? ఏ ఒక్క రంగంలో కూడా లోపటికి అవుడు తప్ప, మీదికి వచ్చుడన్న ముచ్చటనే లేదు. No single aspect, she has exhaustively researched the worst thing and put it before the Nation as a book. కాంగ్రెస్ పరిపాలనలో వార్షిక వృద్ధి రేటు annual growth rate - 6.8% ఉండే, బిజెపి హయాంలో 2014 నుండి 2023 వరకు 5.5శాతానికి వచ్చింది. ఇది పెరుగుదలనా, తరుగుదలనా? మరి ఈ కాంగ్రెస్ వారిదేమో అంతులేని భావ దారిద్ర్యం. దానికి సమాధానమే చెప్పరు. ఇప్పుడు ఈ బాధ మామీద పడ్డది. విషయం ఏమిటంటే. ఈ విషయమే చెబుతనేలేరు, అసలు మాట్లాడడం లేదు, పార్లమెంట్‌లో కూడా మాట్లాడడం లేదు. యుపిఏ కాలంలో 24శాతం గ్రోత్ రేటు ఎక్కువ. ఈ కాపీ నేను భట్టి విక్రమార్క గారికి పంపిస్తాను. నా దగ్గర ఉన్నది. For their benefit, I will definitely send to them . ఇది నా స్టోరీ కాదు అధ్యక్షా. These are facts. This is analysis of budget audited figures by Comptroller and Auditor General of India., దీంట్లో స్టోరీలు చెప్పడానికి ఉండదు, ఇది వార్షిక వృద్ధి రేటు సంగతి.

మన్మోహన్‌సింగ్ గారి తొమ్మిది సంవత్సరాలు, మోదీ గారివి తొమ్మిది సంవత్సరాల తలసరి ఆదాయం వృద్ధి రేటును పరిశీలిస్తే, మన్మోహన్ సింగ్ గారి తొమ్మిది సంవత్సరాల కాలంలో తలసరి ఆదాయంలో (per capita) వృద్ధి రేటు – 12.73శాతం. మోదీగారి తొమ్మిది సంవత్సరాల కాలంలో తలసరి ఆదాయం (per capita) వృద్ధి రేటు – 7.01శాతం. అంటే, సగానికి సగం పడిపోయింది. ఇంకా మోదీ గారే అరుస్తరు, మోదీగారే లొల్లి పెడుతరు. పొగుడుడు అంటే ఇప్పుడు నేను చదివిన పద్యం లాగా పొగుడుడు, యాందాక పొతందంటే. ఇవన్నీ నిజాలు అధ్యక్షా. వంద శాతం Comptroller and Auditor General of India తేల్చినటువంటి లెక్కల యొక్క సారాంశం. ఇందులో అబద్ధాలు చెప్పడానికి ఎవరికీ వీలుకాదు. చెప్పడానికి ఆస్కారమే లేదు. She is an Economist. ఆమె ఆషామాషా, అల్లాటప్పా మనిషికాదు. ఆమె కాంగ్రెస్ మనిషి అసలే కాదు. She is an Independent Economist and also a Journalist.

పక్క దేశాలను చూసి నేర్చుకోవాలని, అప్పులు చేయవద్దని, అర్థ వ్యవస్థను అనర్థ వ్యవస్థను చేశారని నిన్న మోదీ గారు పార్లమెంట్‌లో మాట్లాడారు. కానీ, అప్పులు చేయడంలో వారిని మించిన ఘనులు ఇంకొకరు లేరు. మన్మోహన్‌సింగ్ గారి పీరియడ్‌లో జిడిపిలో అప్పుల శాతం 2004లో యుపిఏ అధికారంలోకి వచ్చినప్పుడు డెట్ టు జిడిపి రేషియా 66.7శాతం. జిడిపికి డెట్ రేషియో 66.7శాతం ఉంటే, మన్మోహన్ గారి పాలన ముగిసేసరికి అది 52శాతానికి పోయింది. దగ్గర, దగ్గర 14శాతానికి తగ్గిపోయింది. అలా వారు అప్పుల శాతాన్ని తగ్గించారు. 2014లో 52.2శాతంతో మన్మోహన్ సింగ్ గారు అప్పగించిపోతే ఇంతపెద్ద మాటలు మాట్లాడే మోదీ గారు ఘనత వహించే ప్రభుత్వంలో 56.2శాతానికి పెరిగింది. అంటే, అప్పులు పెరిగాయి, మరి ఎక్కడికి పోయినట్లు. మోదీ గారు ఎవరిమీద అరుస్తున్నట్లు, ఆయన మీద ఆయనే అరుసుకున్నట్లా? ఎవరిమీద ఈ ఘీంకారాలు, హూంకారాలు చేస్తున్నట్లు? ఎవరిని నింద చేస్తున్నట్లు? ఈ సత్యం ఎవరు చెప్పాలా? ఇవన్నీ వాస్తవాలు కాదా? అంటే డెట్ టు జిడిపి మోదీ గారి హయాంలో 4శాతం పెరిగింది. ఇది నగ్న సత్యం, దీనిని ఎవరు కాదంటారు.

అదేవిధంగా capital formation అంటారు అధ్యక్షా. Capital expenditure చేయడం, తద్వారా productive

assets create అవుతాయి. దానిని capital formation అని అంటారు. అది మన్మోహన్ సింగ్ గారి హయాంలో 34.5శాతం ఉంటే, బడ్జెట్‌ను ఖర్చు చేసే విధానంలో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎంత అయింది అని అంటారు. దీనిమీద ఎంత పెట్టుబడి పెడుతున్నారు. నిరర్థకంగా పెడుతున్నారా? అర్థవంతంగా పెడుతున్నారా అని చెప్పి అంటారు. మోదీ గారు చాలా చెబుతారు, రేవుడీ కల్చర్, ఈ కల్చర్ అని చెబుతారు. ఆయనకు ఓట్లు అక్కెర ఉంటే బియ్యం ఫ్రీ అంటారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కదా అధ్యక్షా, బియ్యం ఫ్రీ. అవి తినాలె ఓట్లు గుద్దాలి. తెల్లారి మన నెత్తిమీద గుద్దాలే, ఇది దుకాణం. మిగతావారు ఇస్తే రేవుడీ కల్చర్. తాయిలాలు ఇస్తున్నారని చెబుతారు. అర్థవ్యవస్థను, అనర్థ వ్యవస్థగా మార్చారని అంటారు. కానీ, actual fact ఏమిటీ అధ్యక్షా? క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ జరిగింది, క్యాపిటల్ ఫార్మేషన్ జరిగింది మన్మోహన్ సింగ్ గారి హయాంలో 37.5శాతం అయితే, ప్రస్తుత మోదీగారి పరిపాలనలో కేవలం 31శాతమే. అంటే, capital expenditure and capital formation కూడా తగ్గింది.

ద్రవ్యలోటు (fiscal deficit)ను పరిశీలిస్తే, మన్మోహన్‌సింగ్ గారి హయాంలో 4.77శాతం ఉంటే, అది మోదీ గారి హయాంలో 5.1శాతానికి పోయింది. Fiscal deficit has also increased during the period of Mr. Modi.

అదేవిధంగా దేశానిక ఎగుమతులు ఆయువుపట్టు. ఆధునిక ప్రపంచంలో, ఆధునిక గ్లోబ్‌లో దేశాలయొక్క పెరుగుదలను గమనించినట్లయితే, అధ్యయనం చేసినట్లయితే కండ్లకు కట్టినట్లుగా మనకు స్పష్టంగా కనబడుతుంది. Whether it is a growth of China or growth of any other grown Country in the whole world, exports, ఎగుమతులే ప్రధానమైన మూల కారణాలు. ఏ దేశం నుండి ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయో, ఆ దేశమే ఆర్థికంగా పురోగమిస్తుంది. ఎగుమతులు పెరగాలి. ఇందులో చైనా అద్భుతంగా ఉంది. అద్భుతమైన మార్కెటింగ్‌ను స్టడీ చేసి, మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో అప్పటికే యురోపియన్ Countries like Germany, London, United Kingdom వాళ్లంతా అడ్వాన్స్‌డ్‌గా ఉంటే, చిన్న చిన్న వస్తువులైనటువంటి పతంగుల మాంజా, నెయిల్ కట్టర్స్, షేవింగ్ బ్లేడ్స్, ఎలక్ట్రికల్ బల్బ్స్, ఫర్నీచర్, ఎలక్ట్రానిక్స్ లాంటివి ఎంపిక చేసుకొని ప్రపంచాన్నే ఈరోజు డామినేట్ చేస్తుంది. అంత దూరం వెళ్లిపోయింది చైనా. ఈ గంటకు, ఏ నిమిషంలో నేను ఏమి చేయగలుగుతాను అని ఆలోచించి అంత అద్భుతంగా చేస్తుంది. ఆ ఎగుమతుల వృద్ధి రేటు, annual growth rate in exports, అనేవి ఎంత పెరిగితే దేశం అంత పెరుగుతుంది అని లెక్క, దేశం పెరుగుత లేదు అంటే గ్యారంటీగా మునుగుతున్నట్లు లెక్క, ఆధునిక ప్రపంచంలో ఇప్పుడున్న ధోరణి అది, economic trends indicator అది. అందులో మన్మోహన్‌సింగ్ గారి హయాంలో the exports improvement i. e. growth rate of exports year by year was 19.5%. ఎగుమతుల యొక్క వృద్ధి రేటు 19.5శాతం ఉంటే, మోదీ గారి హయాంలో అది 4.9శాతానికి తగ్గిపోయింది. మరి మేకిన్ ఇండియా జోక్ ఇన్ ఇండియా అయిందా? మరి విశ్వ గురువు ఎటుపాయే? నాకు అర్థం కాదు, ఇదేం ప్రచారం. ఈ విశ్వ గురువు అంటే, మేకిన్ ఇండియా అంటే ఏందో అయిపోతుంది అంటే, ప్రళయం బద్దలవుతుంది అంటే. ఇవన్నీ hard facts అధ్యక్షా. ఇందులో ఒక్కమాట అబద్ధం ఉన్నా నేను రిజైన్ చేసేస్త. I stand for it, because all these are audited figures. వీటిని మేము క్రాస్ చెక్ చేసుకున్నాం. The Comptroller and Auditor General of India గారు తేల్చినటువంటి ఆడిటెడ్ లెక్కలు ఇవన్నీ. కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్‌కి ఇచ్చే లెక్కలు ఇవన్నీ. In each and every aspect, the worst performing Government is Mr.Modi's Government and whom he is blaming today. ఎగుమతులు పెంచకుండా దేశం అభివృద్ధి కావాలనేది అర్థం లేని ముచ్చట.

3.40 మ. మోడీగారి ప్రభుత్వానికి దేశ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు లేదు. Industrial growth rate, పారిశ్రామిక వృద్ధి రేటు మన్మోహన్‌సింగ్ గారి పీరియడ్‌లో వార్షిక వృద్ధి రేటు Annual Industrial Growth Rate was 5.87%, మోడీ గారి హయాంలో 3.2%. మరి ఎక్కడ పెరిగినట్టు, ఉపన్యాసాలలో పెరిగినట్టా, దేనిలో పెరిగినట్టు? అదానీ ఆస్తిలో పెరిగినట్టా., ఎక్కడ పెరిగినట్టు, ఏ యాస్పెక్టులో .. అధ్యక్షా, డాలర్ రూపాయి పోలిక. మోడీగారే గట్టిగా అన్నారు.

کسی اور ملک کی کرنسی نہیں گرتی، بھارت کا روپیہ ہی کیوں گرتا ہے؟ یہ سب سے زیادہ آپ ہی کے دور میں ہے۔

The worst ever fall of rupee in the period of Mr. Modi only. Whole world knows it. ఇది కూడా నేను చెప్పేది కాదు. మన్మోహన్ సింగ్‌గారు వున్నప్పుడు ఒక డాలర్ విలువ 58.6 రూపాయలు ఉండేది. మోడీ గారి హయాంలో ఇప్పుడది 82.6 రూపాయలు. అసలు రూపాయికి ఏమైనా విలువ ఉందా? వంద కూడా దాటిపోతది ఇంక. వారి పీరియడ్ వీరి పీరియడ్ పోలిస్తే 24 రూపాయలు పడిపోయింది అధ్యక్షా. ఇది ఎట్లుందంటే మాకు నోరుంది కాబట్టి గాయి చేస్తాం, లొల్లి పెడతాం మేము ఎట్లా బడితే అట్లా అడ్డగోలుగా మాట్లాడతాం, మందబలముంది, ఏదైనా చేస్తాం ఆయన చాలా మాటలు మాట్లాడతాడు. ఆ ఎకనామిస్ట్ రాశాడు అధ్యక్షా, వీరికి వారికి ఏం తేడా లేదు, దొందూ దొందే అని. అప్పుడు కాంగ్రెసు ముంచింది, ఆశించిన రీతిలో వాళ్ళు చేయలేదు, అంతకన్నా ఈయనది ఇంకా ఘోరంగా ఉన్నది. అప్పుడు లైసెన్సు రాజ్ ఉండే, ఇప్పుడు సైలెన్సు రాజ్ ఉన్నది అని రాశాడు. కాంగ్రెసు గవర్నమెంటులో లైసెన్సు రాజ్, ఈయన గవర్నమెంటులో ఏమీ మాట్లాడడు గానీ అన్నీ జరిగిపోతాయి, సైలెన్సు రాజ్. ఏమీ మాట్లాడకుండానే అదానీ దగ్గర, అంబానీ దగ్గర లక్షల లక్షల కోట్లు. ఎన్.పి.ఏల పేరుమీద 14 లక్షల కోట్లు, దానితోని ఏమి జరిగిందో ఎవరికీ తెలియదు. 20 లక్షల కోట్లు ఎం.ఎస్.ఎం.ఇల లోన్లు మాఫీ చేశామని చెప్పారు. ఎవరికిచ్చారో, ఏమి సంగతో భగవంతునికే తెలియాలి. ఎవరికీ తెలియదు. పారిశ్రామిక మంత్రులు గానీ, ఇంకోడు కానీ ఇంకోడు కానీ ఏ సదస్సులో అడిగినా నో ఆన్సర్. No data available. .. NDA. చిదంబరంగారు చెప్పారు. పార్లమెంటులో మన BRS పార్టీవారు అడిగినా no data available, కరోనా సమయంలో ఎంత మంది చనిపోయారు no data available, ఇంపార్టెంటు అంశాలు ఏమడిగినా NDA. That is NDA. ఈ చక్కదనానికి, ఈ గొప్పతనానికి, ఈ సాధించిన దానికి నిజంగా చాలా బాధ అనిపిస్తుంది అధ్యక్షా. ఇంత పెద్ద సువిశాల భారతదేశం యొక్క ఆర్థిక శాఖా మంత్రి వచ్చి కామారెడ్డిలో ఒక రేషన్ షాపులో నిల్చుండి, ప్రధానమంత్రి ఫోటో లేదని ఆ డీలర్‌తో కొట్లాడితే, ఆ డీలర్ ఏం చేయాలి, చావాల్నా, బ్రతకాల్నా. డీలర్‌తోని దేశ ఆర్థిక మంత్రి కొట్లాడతారా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్:– మా నియోజకవర్గంలోనే జరిగిందది.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:– అచ్చా, మీ దగ్గర బాన్సువాడలో జరిగిందా అధ్యక్షా. రేషన్ షాపు డీలర్‌ను ఆపి అడిగితే వాడు ఎక్కడ చావాలి. నువ్వు పెడతవా పెట్టవా, పెట్టకపోతే నీ సంగతి చూస్తా, ఇదా! ఏమి సాధించిందని మోడీ గారి ఫోటో పెట్టుకోవాలి? ఎంత అన్యాయం అంటే చాలా బాధ అనిపిస్తుంది. మెడికల్ కాలేజీ అడిగితే ఇవ్వలేదు. గిరిజన మంత్రిగారు సత్యవతి రాథోడ్‌గారు నాలుగైదుసార్లు వెళ్ళొచ్చారు. 300 ఎకరాల జాగా హ్యాండోవర్ చేసి ఐదు సంవత్సరాలు అయిపోయింది. నేను వేరే ఉద్దేశ్యంతో చెప్పడం లేదు. బాధ ఎక్కడ కలుగుతుందంటే జాగా ఇచ్చారు అది రాజేందర్ గారికి కూడా తెలుసు. పార్లమెంటులో మన మెంబర్లు ప్రశ్న అడుగుతారు, ఏమైంది మా ట్రైబల్ యూనివర్సిటీ మాకు చట్ట ప్రకారం రావాలి అని అడిగితే మీరాష్ట్రప్రభుత్వం సమాచారం ఇవ్వలేదు అంటారు. ఇలాగే ఉంటుందా, అబద్ధం అని అంటేనేమో మీరు రికార్డుల్లో నుంచి

తీసేస్తారు. ఇంత సత్యదూరంగా మాట్లాడొచ్చునా? ఇంత అన్యాయం ఉంటుందా? మెడికల్ కాలేజీ ఇవ్వకపోతే ఇవ్వకపోయారు, ఆపుణ్యం మీకే దక్కనీయండి. రికార్డులో ఉండిపోతారు మీరు. ఒక్కమెడికల్‌కాలేజీ అడిగితే ఇవ్వలేదు, మేము చెప్పమా మాకు నోరు లేదా, మాకు మైకులు లేవా? ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని బి.జె.పికి ఒక్క ఓటు ఎందుకు వేయాలి తెలంగాణాలో అని మేము అడగమా? మేము అడగమా అధ్యక్షా? ఎందుకేయాలి ఒక్క ఓటు? ఏ కారణం చేత వేయాలనే మాట వస్తుందిగా అధ్యక్షా! ప్రజలడుగుతరు కదా రేపు. ఎందుకడగరండీ? భారతదేశానికి మేము కాంట్రిబ్యూట్ చేస్తున్నాము. భారతదేశానికి కాంట్రిబ్యూషన్ అధ్యక్షా, చెక్కరొచ్చి పడిపోయేంత కాంట్రిబ్యూట్ చేస్తున్నాము. దేశంలో మన జనాభా ఉన్నది 3 శాతం. కానీ భారత GDP కి మనం కాంట్రిబ్యూట్ చేసేది 4.9%. We are one of the feeding States in the country. ఒక్కపని అంటే ఒక్కపనైనా అయిందా అధ్యక్షా. నేనేమీ దురుద్దేశంతోని చెప్పడం లేదు. Fact on record చెబుతున్నాను. పార్లమెంటు కేంద్రప్రభుత్వం ఇచ్చిందే. Why I am telling all this? Only in the process of substantiating my argument that Telangana put to loss by three lakh crores because of the non-performing Government at the Centre. The State has lost three lakh crores which is a high value money. Big big money for a State like Telangana. దాన్ని సబ్‌స్టాన్షియేట్ చేయడానికి నేను ఇవన్నీ చెబుతున్నాను.

మోడీగారు ఏం చెప్పారు అధ్యక్షా. నేను కూడా సమర్థించాను. నేను శాసన సభలోనే సమర్థించాను. డీమానిటైజేషన్ చేసినపుడు నేను ఆయన్ని వ్యక్తిగతంగా కలిశాను. ఆయన చెప్పింది వేరు చేసింది వేరు. ఆయన చెప్పినదాన్ని నమ్మి నేను సమర్థించాను. నల్లధనం పోతది, పైసల చలామణి తక్కువైతది, డిజిటల్ కరెన్సీ, డిజిటల్ ఇండియా వస్తది, టెర్రరిస్టులకు పైసలు దొరకకుండా అయిపోతాయి, మనీ సర్క్యులేషన్ తగ్గిపోతది ఇలా ఏమేమో చెప్పారు. ఉల్టా ఏమైంది అధ్యక్షా? డీమానిటైజేషన్‌కు ముందు 15,16 లక్షల కోట్ల రూపాయల కరెన్సీ సర్క్యులేషన్ ఉంటే,మొన్న వాళ్ళే చెప్పారు 32.43 లక్షల కోట్ల కరెన్సీ సర్క్యులేషన్‌లో ఉందని. రెట్టింపు అయింది. ఏ పాలసీ సక్సెస్ అయింది? మీ డీమోనిటైజేషన్ సక్సెస్ అయిందా, మీది ఏ పాలసీ సక్సెస్ అయింది, ఈ దేశానికి ఏ పాలసీ వల్ల లాభం జరిగింది? అసలు వాస్తవాలు ఈ విధంగా ఉంటే .. మాకు నోరుంది కాబట్టి, మేము అదరగొడతాం కాబట్టి, మంది ఉన్నాం కాబట్టి మేము ఏట్లాబడితే అట్లా మాట్లాడతాం, బిబిసి ని కూడా బ్యాన్ చేయమంటాం, మీరేమన్నా ఎక్కువ మట్లాడితే మిమ్మల్ని జైల్లో వేస్తాం, ఇది చేస్తాం, అది చేస్తాం. ఈ అహంకారాలు, హూంకారాలు ఎంతవరకు కరెక్టు అవుతుంది? కొంతమంది మాట్లాడలేకపోవచ్చు, కొంత మందికి భయం ఉండొచ్చు, కానీ అందరూ భయపడరు కదా! చివరికి దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, దయచేసి ఆలోచన చేయాలి. Very poor infrastructure. అదన్నా ఇంప్రూవ్ అయితదా, అదన్నా కాదు. మన దేశం ఎంత వీక్ ఉందంటే .. సింగపూర్ చుట్టుకొలత 193 కిలోమీటర్లే. The perimeter of Singapore is only 193 Kilometers. That Country has only one single Port. మనదేమో ఏడున్నర నుంచి ఎనిమిదివేల కిలోమీటల కోస్ట్‌లైన్. Number of ports in India. Number of huge ports in India. చెప్పుకుంటే బాధే అధ్యక్షా. సింగపూర్, చైనా హ్యాండిల్ చేసే కంటైనర్లు. చైనా దేశం సంవత్సరానికి 210 – 240 మిలియన్ కంటైనర్లు. Singapore with one single port handling 37.3 Million containers. India 20.7 million containers. ఒక్కపోర్టు ఉన్న సింగపూర్‌కన్నా నామోషీగా ఉంటామా మనం? పారాదీప్, కృష్ణపట్నం పోర్టు, మచిలీపట్నం పోర్టు, మద్రాసు పోర్టు.. ఎన్ని పోర్టులు, ఎన్నివేల కిలోమీటర్ల కోస్ట్‌లైన్. What is happening in this Country. మనం ఎప్పుడు క్యాచ్ అవుతాము. గూడ్స్‌ట్రైన్ స్పీడ్ – సరుకులు గానీ ఇతరత్రా

మౌలిక రంగాలకు సరిపడే ముఖ్యమైనటువంటి సరుకులు రవాణా చేసే గూడ్స్‌రైళ్ళ వేగం average speed of goods trains చైనాలో గూడ్స్‌ట్రైన్ స్పీడు 120 కి.మీ/గంటకి, ఆస్ట్రేలియాలో 80 కి.మీ/గంటకి, అమెరికాలో 78 కి.మీ/గంటకి, ఇంగ్లాండులో 75 కి.మీ/గంటకి, జర్మనీలో 60 కి.మీ/గంటకి ఇండియాలో 24 కి.మీ/గంటకి.

3.50 మ. అధ్యక్షా, ఇదా దేశం? ఇది నిజం కాదా? ఇంక ఈ గొప్పతనానికి అధ్యక్షా, చెప్పకుంటే సిగ్గుపోతది. ఒకటే ఒక్క రైలు వందే భారత్ అని పెట్టారు. అంతకుముందు ఓ శతాబ్ది అని, ఇదని, అదని, రాజధాని, చాలా రైళ్లు ఇంట్రడ్యూస్ అయినాయి. ఎప్పుడూ కూడా ప్రధానమంత్రి రైలును ఇనాగ్యురేట్ చెయ్యలేదు. రైళ్లు ఇనాగ్యురేషన్ చెయ్యరు. ఎప్పుడన్నా అకేషన్ ఉంటే చేస్తారుగాని, పనిగట్టుకుని వచ్చి, చేయరు. ఒక్క వందే భారత్ అని రైలు పెడితే, బర్రె గుద్దుకుంటే పచ్చడిపచ్చడి అవుతుంది. అదేం ఖర్మనో గాని, అనేక పర్యాయాలు అలా జరుగుతూ ఉంటుది. ఎందుకు జరుగుతుందో అర్థం కాదు. ఆ గొప్పతనానికి ఎన్నిసార్లు ప్రారంభిస్తారు అధ్యక్షా ఆ వందే భారత్ రైళ్లని ప్రధానమంత్రి? నేను లెక్కపెడుతా ఉన్నాను. ఇప్పటికి 14 సార్లు అయింది. ఇంత కన్నా ఘోరం ఉంటదా, ఇంతకన్నా అన్యాయం ఉంటదా? వందే భారత్ కన్నా గొప్ప రైళ్లు శతాబ్ది, రాజధాని చాలా వచ్చాయి అంతకుముందే. నడుస్తునే ఉన్నాయి. ఏం కొత్తకత లేదు. 14 సార్లు అంతకుముందు చేసి, మళ్లా మొన్న ఇనాగ్యురేషన్ కొరకు ప్రధానమంత్రి వస్తారని చెప్పారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కి టూత్ పాలిష్ చేశారు, మొఖం కడుక్కుని, పౌడరు వేసుకున్నట్లు. కేంద్ర మంత్రేమో లిఫ్టులను జాతికి అంకితం చేస్తారట. మనుషులకేమో లిఫ్టు ఉండదు, వాళ్లు, లిఫ్టులను జాతికి అంకితం చేస్తారట కేంద్ర కేబినెట్ మంత్రి. ఇదా దేశాన్ని నడిపే పద్ధతి? ఒక దేశం అంటే దాని ప్రొఫైల్ ఎట్లుండాలి? ఎక్స్‌పోర్ట్స్ మీద ఎంత శ్రద్ధ ఉండాలి, ఎంత మథనం ఉండాలి, ఎంత మేథస్సు కరిగించాలి! ఇవన్నీ వాస్తవాలు.

అధ్యక్షా, తక్కువ స్పీడు. అంతర్జాతీయంగా అమెరికాలో 95 నుండి 115 కిలోమీటర్స్ పర్ అవర్. ఇండియాలో 55 కిలోమీటర్ల స్పీడులో పోతుంది. మిగతా చోట్ల 80, 85 ఉంటుంది. మన దగ్గర ఇట్లా. రైల్వే స్టేషన్లు కంజెషన్, రైల్వే ట్రాకులు కంజెషన్, నేషనల్ హైవేలు కంజెషన్, ఎయిర్‌పోర్టులు కంజెషన్, ఢిల్లీ పోతే మన కర్మానికి 40 నిమిషాలు, 35 నిమిషాలు పైన గాలిలో తిరగాలి. ల్యాండింగ్ దొరకదు. కంజెషన్. ఇట్లా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగదు, ఎక్స్‌పోర్టు పెరగదు, ఇండస్ట్రియల్ గ్రోత్ పెరగదు, కాని నిరుద్యోగం మటుకు పెరుగుతుంది. అన్ని రంగాల్లో దేశం కుప్ప కూలుతది. అయినా గాని బజావో, బజావో, డోల్ బజావో

چلو ڈھول بجاؤ۔ جو بجایا ٹھیک ہے ورنہ ہم دیکھ لیں گے۔

ఇదేం పద్ధతి అధ్యక్షా? ఏ రకంగా కూడా కరెక్టు కాదు. అన్నిటినీ మించి ఒకటుంటది అధ్యక్షా. చాలా ముఖ్యమైన పాయింటు. అందరూ చాలా సీరియస్‌గా ఆలోచించాల్సిన పాయింట్.

జనాభా లెక్కలు. Why Modi Government is not undertaking Census? What is the reason? మోదీ ప్రభుత్వం జనాభా గణన ఎందుకు చేపట్టడం లేదు? Why? What is the reason behind it? ఒక దశాబ్దానికి సంబంధించిన సెన్సెస్. 140 సంవత్సరాలుగా, right from 1871 to now ఏ ఒక్కసారి కూడా 140 సంవత్సరాలలో జనాభా గణన ఆగలేదు. రెండుసార్లు ప్రపంచ యుద్ధాలు వచ్చాయి అధ్యక్షా. Two times, two World Wars. కాని జనాభా గణన ఆపలేదు దానికి ఉండే ప్రాధాన్యత దృష్ట్యా, దానికి ఉండే అత్యవసరమైన ప్రాధాన్యత దృష్ట్యా. అది వస్తే కదా అధ్యక్షా, లెక్కలు తెలిసేది. మంచి, చెడ్డ. ఇల్లున్నోడెవడు, గొంగడున్నోడెవడు, దేశం పరిస్థితి ఏంది, ప్రజల పరిస్థితి ఏంది, తెలుస్తది కదా? అది తెలిస్తే బండారం బయటపడతదని వీళ్ల బాధ. లేకపోతే ఎందుకు దాచిపెడతారండి? ఇక్కడ బీసీ కులాల వాళ్లు అడుగుతున్నారు. కులగణన చెయ్యండి, ఎందుకు గణించరు? Why? What is stopping? ఇవ్వాళ ఎస్సీ పిల్లలు

అడుగుతున్నారు. ఎస్సీల పర్సెంటు ఎప్పుడో జమానాలో ఫిక్స్ అయింది. 15 పర్సెంట్ అన్నారు. But definitely I can say with authority అధ్యక్షా, sixteen and half or seventeen and half ఇవ్వొచ్చు పాపం ఎస్సీలకు. కొన్ని రాష్ట్రాల్లో 19 పర్సెంటు కూడా దాటింది. మరి ఇవ్వాళ వాళ్ల లెక్క తేలిస్తే మాకొక రెండు పర్సెంటు పెరుగుతుంది కదా,రాజ్యాంగంలో మేము already scheduled కాబట్టి అని వాళ్లు ఆశ పడుతున్నారు. ఎందుకు కుల గణన చేస్తలేరు? లెక్కలు దొరుకుతయ్ కదా?

ఇంకోటి ఏంటంటే జనాభా గణన లేకుండా, ఏ దేశమైనా పరిపాలన చేస్తుందా అధ్యక్షా ప్రపంచంలో? అంటే ప్రణాళికాబద్ధమైన పరిపాలన జరగాలంటే, ప్రణాళికాబద్ధమైన అప్రోచ్ ఉండాలంటే జనాభా గణన is basic input. Without census you will never have a basic input. అంటే ఏం జరుగుతుంది ఇప్పుడు? చీకట్లోకి బాణం కొడుతుంది నరేంద్ర మోదీ ప్రభుత్వం. లెక్కలేదు, ఆచారం లేదు. మేము మునిగిందే గంగ, మేము చెప్పిందే లెక్క, మేము మాట్లాడిందే మాట, కొడకా వింటే విన్నావు, లేకపోతే అంతే. ఇదేనా భారతదేశాన్ని నడిపే పద్ధతి? ఇదేనా వ్యవహారం? డెమాక్రటిక్ అప్రోచా? ఇది కూడా దయచేసి ప్రజలు ఆలోచన చేయాలి. ఈ విషయాలు ప్రతి అసెంబ్లీలో, పార్లమెంట్‌లో చర్చ జరగాలి. Why Modi Government is not undertaking the census? .....

کیا مطلب ہے اس کا؟ دال میں ضرور کچھ کالا ہے۔ یہ بھی سوچنے کی بات ہے۔

ఇంకా రెండు,మూడు విషయాలు చెప్పాలంటే బాధ కలుగుతుంది. మా రాజేందర్‌గారు మాట్లాడారు. వీళ్లకి ఎట్లున్నదంటే, పాపం వాళ్లు చాలా ప్రయత్నంలో ఉన్నారు, కాని ఎక్కడా వాళ్లకి అవకాశం దొరకడం లేదు. ఏదన్నా దొరికించుకుని, వాళ్లని బద్‌నాం చెయ్యాలి. వీళ్లు గోదావరి నీళ్లు ఎస్సారెస్పికి లిఫ్టు పెట్టి మహారాష్ట్రకి ఇస్తున్నారు, మేం పోరాడాం, యుద్ధాలు చేశాం అంటున్నారు. అధ్యక్షా, The very fact in this Country, most unfortunately ..దురదృష్టవశాత్తు ప్రజలను, ప్రజాప్రతినిధులను అందర్నీ డార్క్‌లో పెట్టింది Government of India, both parties. Congress and BJP. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లు వీళ్లు ఒకళ్లని మించినోళ్లు మరొకరు కాంగ్రెస్ మరియు బీజేపి. దొందూ దొందే. ఒక్క నెహ్రూగారు, ఇంతకుముందు భట్టి విక్రమార్కగారు అన్నారు, ఆ విషయంలో వారితో నేను అంగీకరిస్తాను. ప్రారంభ దశలో నెహ్రూగారు పాపం జైళ్లలో పడి, కష్టపడి, కొట్లాడి, కుటుంబాన్ని, జీవితాన్ని నాశనం చేసుకుని దేశం కోసం కొట్లాడిండు కాబట్టి ఆ తపన ఉండె మనిషిలో. అందువల్ల ఆయన వార్షిక ప్రణాళిక, పంచవర్ష ప్రణాళిక, దేశానికో దారి, దిక్కు, ఓ ప్లానింగు, ఒక ఫౌండింగ్ ఫాదర్ కాబట్టి, ఆయన మీద ఆ బాధ్యత ఉంది కాబట్టి చేసిండు. ఆరోజు అటువంటి కమిటెడ్ ఆఫీసర్లు ఉండిరి. ప్లానింగ్ డిపార్ట్‌మెంటు, ప్లానింగ్ కమిషన్ అంటే గొప్పగా ఉండేది. వాళ్లు చేశారు గాని, ఆయన తరువాత ఆగమైంది. ఈరోజు వరకు మళ్లా కోలుకోలేదు.

మొన్న ఒక సీనియర్ జర్నలిస్టు మిత్రుడు కలిస్తే దిల్లీలో అడిగాను. ఈరోజు భారతదేశం యొక్క లక్ష్యం ఏమిటి? ఉందా దేశానికి లక్ష్యం? లేదు, మనం లక్ష్యం కోల్పోయి బటకాయిస్తున్నామా? Where are we travelling? Where the country is heading towards? దేశానికొక సామూహిక లక్ష్యం ఉండాలి కదా అధ్యక్షా? లక్ష్యం లేనటువంటి సమాజం, లక్ష్యం లేనటువంటి దేశం ఎటువైపు పోతుంది? ఎక్కడ చేరుకుంటుంది? Where it will land ultimately? What is the goal of India today?

4.00 సా. ఏమైనా చేయాలి... కానీ ఎన్నికలు గెలవడమే వారి లక్ష్యం.

دنگا کرو، فساد کرو، کروڑوں روپے تقسیم کرو، شراب تقسیم کرو، لوگوں کو کاٹو، کچھ بھی کرو، الیکشن جیتو۔ الیکشن جیتنا ہی مقصد ہو گیا۔

ఇంత short sighted goalతో వెళితే ఈ దేశం ఎక్కడికి పోతుంది? These are the hard facts which I am trying to bring to the notice of the august House. In this Country the rainfall is about 1,40,000 TMC. వర్షం కురిసేటప్పుడే 70వేల టిఎంసిల నీరు ఆవిరైపోతుంది. ఈ దేశంలో అందుబాటులో ఉన్న శుద్ధమైన నదీజలాలు 70వేల టిఎంసిలు ప్రవహిస్తున్నాయి. These are not my words. This is not my record. This is Central Water Commission of India record. CWC యొక్క రికార్డు. 70వేల నుంచి 75వేల టిఎంసిల నీళ్లు usable water is flowing in the Rivers of India. So far by now the Country has utilized only 20000 to 21000 TMC. Rest of the 50000 TMC is simply going to the sea. Nobody is using it. Why water wars in India? ఒక Sutlej, రావి, Beas నదుల గురించి పంజాబ్, హర్యానా, రాజస్తాన్ వాళ్లు కొట్లాడుకుంటూ ఉంటారు. మహానది నీళ్ల గురించి చత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా ఈ మూడు రాష్ట్రాలు గొడవపడుతూ ఉంటారు. కావేరీ నది గురించి తమిళనాడు, కర్ణాటక ప్రతి సంవత్సరం సుప్రీమ్ కోర్టుకు వెళ్లి కేసులు వేసుకొని కొట్టుకోవడం జరుగుతున్నది. కృష్ణా, గోదావరి నదుల గురించి మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రొద్దున లేచినప్పటి నుంచి గొడవపడుతూనే ఉంటారు.

బాబ్లీ ఇది ఒక రకమైన పంచాయతీ. మన దేశ భూభాగం సుమారు 32లక్షల చదరపు కిలోమీటర్లు ఉంటుంది. భారతదేశ భూభాగాన్ని ఎకరాల్లో పోలిస్తే 83కోట్ల ఎకరాలు ఉంటుంది. అమెరికా దేశం మన దేశంతో పోలిస్తే రెండున్నర టైమ్స్ పెద్దగా ఉంటుంది. కానీ అమెరికాలో 29శాతం మాత్రమే వ్యవసాయ అనుకూల భూమి ఉన్నది. చైనా దేశం మన దేశం కంటే ఒకటిన్నర రెట్లు పెద్దగా ఉంటుంది. కానీ చైనాలో 16శాతం మాత్రమే వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నది. India is only the best Country in the whole globe. సరాసరి 50శాతం.. 41కోట్ల ఎకరాల భూమి బ్రహ్మాండంగా కల్టివబుల్ ల్యాండ్ ఉన్న ఒకే ఒక దేశం మన భారతదేశం. We have three excellent agro-climatic zones. సాగరతీరాల హుమిడ్ వాతావరణం ఉండేటువంటివి ఉన్నాయి. Landlocked States like Telangana, Chattisgadh, Madhya Pradesh, Uttar Pradesh, సముద్ర తీరాలు లేకుండా ఉండే ట్రాపికల్ వెదర్ స్టేట్స్ ఉన్నాయి.

اسی لئے ہندوستان میں سیب بھی اگتا ہے اور آم بھی اگتا ہے۔

We have excellent three agro-climatic zones and the Country has excellent solar incidence. కాశ్మీర్, హిమాచల్ లాంటి శీతల ప్రదేశాలు కలిగిన రాష్ట్రాలు కూడా ఉన్నాయి. శుద్ధమైన నదీజలాలున్నాయి. అద్భుతమైన హ్యూమన్ క్యాపిటల్ ఉన్నది. వీటిని ఇంటిగ్రేట్ చేసినట్లయితే అద్భుతమంటే అద్భుతం జరిగిపోయి ప్రపంచానికే గొప్ప ఫుడ్ చైన్ ఏదంటే అది ఇండియన్ ఫుడ్ చైన్ అయి ఉండాలి. నేడు మన పిల్లలు ఏమి తెచ్చుకుంటావంటే మెక్‌డొనాల్డ్‌కి వెళ్లి బర్గర్ తెచ్చుకుంటాను, సబ్ వేకి వెళ్లి పిజ్జా తెచ్చుకుంటాను అని అంటున్నారు.

ہمارے بچے آج میک ڈونالڈ کے برگر کیوں کھا رہے ہیں؟ ان کا پزا کیوں کھا رہے ہیں؟

ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ పెట్టి బ్రహ్మాండమైన పాలసీలను రూపకల్పన చేస్తే ప్రపంచంలోనే అత్యధిక అద్భుతమైన ఫ్రెష్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ మన ఇండియన్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ అయి ఉండాలి. యువ శాసనసభ్యుడు బాల్క సుమన్‌గారు చెప్పినట్లు బిఆర్ఎస్ స్లోగన్ అందుకే పెట్టాము, అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్, ఆ కిసాన్ సర్కార్ వస్తే తప్ప ఈ సర్కార్లు ఏమి చేయవు. అటు

రైతులు బాగుంటారు. మద్ధతు ధరలు వస్తాయి, పంటలు బాగా పండుతాయి. అదానీలకు, అంబానీలకు కాకుండా ఎవరైతే రైతు కుటుంబాల పిల్లలు ఇంజనీరింగు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న పిల్లలకు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసి నుండి, ఎస్బిఐ నుండి ఆ పిల్లలకు అప్పులు ఇప్పించి అద్భుతమైన లక్షలాది ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ పెట్టించినట్లయితే ప్రపంచానికి అన్నం పెడతాము, దేశం కళకళలాడుతుంది, చాలా అద్భుతంగా ఉంటుంది. ఈ ప్రయత్నమే లేదే? ఇలాంటి విషయాలపై యుద్ధం చేయాలి. ఈ దరిద్రం మీద చేయాలి. ఇలాంటి పనులు చేయడానికి చేత కాదు. వడ్లు కొనుగోలు చేయమని మన రాష్ట్రం నుండి జగదీష్ రెడ్డిగారు, ప్రశాంత్ రెడ్డిగారు, అజయ్‌గారు సుమారు ఏడెనిమిది మంది మంత్రులు కేంద్రానికి వెళితే, వడ్లు కొనుగోలు చేయము,మీరు ప్రజలకు నూకలు తినడం నేర్పండి అంటారు. ఒక కేంద్ర మంత్రి మాట్లాడాల్సిన మాటలు ఇవేనా? రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మీరు నూకలు తినండి అని అనవచ్చా? అంటే అహంకారమా? ఇది మంచి మాటనే అవుతుందా, పద్ధతేనా? వ్యవహారవేత్తలు మాట్లాడే పద్ధతి అదేనా? ఈ పద్ధతులలో దేశాన్ని ఎక్కడికి తీసుకెళుతున్నారు. ఈ దేశం ఎక్కడికి వెళుతుంది?

భారతదేశంలో తెలంగాణరాష్ట్రం లాంటి ప్రభుత్వమే వస్తే, yes I say with proud. మా మీద ఎన్ని కేసులు పెట్టారో, ఎన్ని కుట్రలు చేశారో ఈటల రాజేందర్‌గారికి తెలియదా? ఈ రోజు అధికార పక్షం నుంచి ప్రతిపక్షంలోకి మారి ఉండవచ్చు, కానీ ఎవరెవరు ఎన్ని కుట్రలు చేశారు, కలెక్టరేట్లలో బెంచీలు పగలగొట్టి, కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల పనులు కాకుండా ఎవరు చేస్తున్నారో తెలియదా? ఇది వాస్తవం కాదా? వాటన్నింటిని మేము తట్టుకొని రాష్ట్ర ప్రజలకు బ్రహ్మాండంగా 24 గంటల విద్యుత్తును అందిస్తూ, కష్టపడి నీళ్లు తీసుకొచ్చి చెరువులు నింపి, చెక్‌డ్యామ్‌లు కట్టి పంజాబ్‌ను తలదన్నే పరిస్థితికి వెళుతున్నాము. మన రాష్ట్రం ఇండియాలోనే రెండవ స్థానంలో ఉన్నది. I have no doubt, within a very short period, మొదటి ర్యాంకుకు వెళ్లినా ఆశ్చర్యం లేదు.

(అధికారపార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అయితే కష్టపడిందో, ఏ విధంగా నీళ్ల విషయంలో వ్యవహరించిందో అందరికి తెలుసు. మరొక్క విషయం దయచేసి ఆలోచన చేయండి. మన రాష్ట్రంలో live example మన కండ్ల ముందు ఉంది. కృష్ణా జలాల మీద 2004వ సంవత్సరంలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ను వేస్తే, నేడు 2023 వచ్చింది, సుమారు 20ఏండ్లు అయినప్పటికీ హరీ లేదు, శివ లేదు. ఆ విషయంలో ఎటువంటి స్పందన లేదు. ఆ జడ్జిని ముగ్గురు పట్టుకొచ్చి బెంచి మీద కూర్చోపెడతారు. ఆయన ఏమి తేల్చడు. అంటే నీళ్ల లెక్క ట్రిబ్యునల్ తేల్చడానికి ఇంత సమయం పడుతుంది. ఇదేం ట్రిబ్యునల్? ఇదేం దందా? ట్రిబ్యునల్ అవార్డులు పాస్ చేయడానికి ఇరవై ఏండ్లు, ముప్పై ఏండ్లు పడితే ఆ తర్వాత పర్మిషన్లు ఎప్పుడు రావాలి? ఆ విషయంలో ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ మొదలగు అనేక క్లియరెన్స్‌లు ఎప్పుడు రావాలి? డిజైన్లు ఎప్పుడు ఫైనల్ కావాలి. ప్రాజెక్టు ఎప్పుడు కట్టాలి, ప్రజలకు నీళ్లు ఎప్పుడు అందాలి? ఈ దేశంలో ఇది సాధ్యమయ్యే పనేనా? ఇంత పెద్ద నరేంద్ర మోడీగారు ఇంత మాట్లాడి ఇంత చేస్తే భారత్ మాతా కీ జై అంటే మరి ఏది? జై లేదు, ఏమీ లేదు. అసలు సంగతేమో ఈ విధంగా ఉన్నది. నీళ్ల లెక్కలు తేల్చే చేత కాదా?

اب کی بار کسان سرکار۔

కాంగ్రెస్‌తో కాలేదు, బిజేపీతో కాలేదు. అందుకే నేడు బిఆర్ఎస్ పార్టీ అవతరించింది. మేము సోకులకు చేయలేదు. మేము విసిగి, వేసారి..... ఎందుకంటే మేము, సమాంతరంగా మోడీగారు ప్రధానమంత్రి అయ్యారు. నాలుగైదు రోజుల తేడాతో నేను రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయ్యాను.

చూసిచూసీ విసిగిపోయి రిటైర్డ్ అయ్యే సమయంలో నేను ఇలాంటి నిర్ణయం తీసుకున్నాను. దేశం నాశనం అవుతుంటే చూడబుద్ధికావడం లేదు. నీళ్ల యుద్ధాలు బంద్ కావాలా? Why water wars in India? Excess water ఉంది. అవసరానికి మించి ఎక్కువ నీళ్లు ఉన్నాయి. రాజేందర్‌గారు మీరు కరెక్ట్ ప్రశ్నను అడిగారు నేను అందుకే చెప్పాను. ఒకాయన మాజీ ముఖ్యమంత్రి నన్ను వచ్చి ఏమి అడిగాడంటే, సార్ బాబ్లీ పంచాయతీ తీర్చండి మరొకటి తీర్చండంటే, దానిలో ఎంత ఉంది, దాని పరిమాణం కేవలం 0.4 TMC మాత్రమే, దానికి పంచాయతీ ఏమున్నది, మా కండ్లముందరనే మన రాష్ట్రం నుంచే ఇంద్రావతి, ప్రాణహిత కలిసిన తర్వాత రెండు వేల టిఎమ్‌సిల నీళ్లు ఉత్తగనే సముద్రంలో కలిసిపోతున్నాయి. నేను ముఖ్యమంత్రి అయిన తొమ్మిదేళ్ల నుంచి చూస్తూనే ఉన్నాను. రెండు వేల టిఎమ్‌సిల నీళ్లు సముద్రంలోకి పోతున్నాయంటే 0.4 TMC అని కొట్లాడుకుంటూ ఇదేమన్నా డ్రామానా? ఎందుకు? దమ్ముంటే రండి you come to Hyderabad. ప్రక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులను పిలవండి. కేంద్రప్రభుత్వం వారు ఏమీ చేయరు. మనం మనం మాట్లాడుకొని ఒప్పందం చేసుకుందాం రండి. నేను చేసుకోలేదా, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకోలేదా అని చెప్పి నేను వచ్చాను.

4.10 సా. నేను తెలంగాణ గడ్డ మీద పుట్టినా I am an Indian. భారతదేశంలో ప్రతి ఎకరానికి నీళ్లు రావాలని నేను కోరుకుంటున్నాను. తప్పా అధ్యక్షా? ఎంటైర్ కంట్రీలో నీళ్లున్నాయి నదులలో, ఈ సముద్రంలోకి పోయే బదులు నీరు భూమి మీదకు రావాలి, ప్రజల పంటల పొలాలు పారాలి, ఈ దరిద్రంగొట్టు కరువు తీరాలి, ఆకలి బాధ తీరాలని కోరితే తప్పా? ఒకరికొకరు సహకరించుకుంటే తప్పా? మనం తెచ్చుకోలేదా? ఇదే మహారాష్ట్రముఖ్యమంత్రి దగ్గరికి హరీష్‌రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు 25 సార్లు చక్కర్లు కొట్టి, ఎక్కడికి రమ్మంటే అక్కడికి పోయి, నాగపూర్ రమ్మంటే నాగపూర్ పోయి, బతిమాలి, బామాలి మనం చేసుకోలేదా మహారాష్ట్రతో ఒప్పందం. బాజాప్త ఇవ్వాళ కాళేశ్వరంలో 240 టిఎంసిలు తీసుకుంటలేమా?

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

దేశమంతా కూడా బతకాల్సిందే కదా. నీళ్లు వృధాగా సముద్రానికి పోయే బదులు... అధ్యక్షా, 40 వేల టిఎంసిలు ఇస్తే మొత్తం దేశమంతా సుభిక్షమవుతుంది. No water wars in India. అదేవిధంగా మరో 10 వేల టిఎంసిలు డ్రింకింగ్ వాటర్‌కు, పరిశ్రమలకు వాడితే కూడా, ఇంకొక 25 వేల, 30 వేల సర్‌ప్లస్ ఉంటుంది. ఇండియాలో వాటర్ కొరతే ఉండదు. ఈ నీళ్ల కోసం ప్రపంచ బ్యాంకును అడిగే అక్కరే ఉండదు. అమెరికా కాళ్లు మొక్కే అవసరం ఉండదు. ఎవరినీ బతిలాడే అవసరముండదు. International diplomacy అవసరం లేదు, అవసరముండదు. దీనికి విశ్వ గురువులే అవసరం లేదు, దేశ గురువులుంటే చాలు.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

అందుకే భారత ప్రజలు మాకు ఈ విశ్వ గురువులొద్దు, దేశ గురువులు కావాలి, మీరు బయల్దేరి రమ్మని మాకు చెబుతున్నారు. నేను చెప్పేది వంద శాతం వాస్తవం. ఏదో అవుతుందంటే, ఏమి కాకపోతే ఏం లాభం అధ్యక్షా, నేను గురువైతే ఏంది, కాకపోతే ఏంది? నేను ఒట్టిగనే మాటలతో గురువైతే ఏం లాభం? ఏదైన పని కావాలి. అధ్యక్షా, రెండింటికి రెండూ ఉన్నాయి. మేము చేసి చూపిస్తాము. ఏదైనా చెప్పడానికి కూడా ఆత్మ విశ్వాసం కావాలి మనుషులకు. జోకు లాగే అనిపిస్తుంది. ఆ.. అయితదా, పోతదా అనిపిస్తది, కాని అయితది. వాక్‌శుద్ధి, చిత్తశుద్ధి, సంకల్ప శుద్ధి ఉంటే, నిజంగానే ప్రజల మేలు కాంక్షించే వాళ్లయితే, భగవంతుడు కూడా ఆశీర్వదిస్తాడు.

ఒకనాడు నేను చెప్పినా, ఇక అయిందేదో అయింది, నేను పోతున్న ఢిల్లీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పోతున్న, తెలంగాణ రాష్ట్రంలోనే విమానం దిగుతానని చెప్పాను. ఇక భగవంతుని దయ, మీ అందరి సహకారం, నా అదృష్టం.

నేను చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ నుండి పోయినా, తెలంగాణ రాష్ట్రానికి వచ్చాను. నేను గ్యారంటీగా చెబుతున్నాను. ఈ దేశంలో ఇరిగేషన్ పాలసీ సమూలంగా తీసి బంగాళాఖాతంలో పారేసి new irrigation policy needs to be drafted. అది కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు చేయలేకపోయాయి. కచ్చితంగా రేపు మా ప్రభుత్వమే వస్తుంది, మేము వందశాతం చేసి చూపిస్తాం. ప్రతి ఎకరానికి నీళ్లిస్తాం, మిషన్ భగీరథలాగ భారతదేశ వ్యాప్తంగా 5,6 ఏళ్ల లోపల ప్రతి ఇంటికి నల్లా పెట్టి నీళ్లిస్తాము. వంద శాతం చేసి చూపిస్తాం. మన దగ్గర పుష్కలమైన వనరులను భగవంతుడు ఇచ్చాడు. ఎంత మిగులు నీళ్లున్నాయో, అట్లాగే సర్‌ప్లస్ పవర్, ఎనర్జీ ఉంది మన దగ్గర. ఇంధనం ఉంది. Indian coal reserves are 361 billion tons. 361 బిలియన్ టన్నుల కోల్ రిజర్వ్స్ మన దగ్గర ఉన్నాయి. ఇది భారత ప్రభుత్వం చేసిన లెక్కలే, నా లెక్కలు కావు. 361 బిలియన్ టన్నులలో మనం కోల్ ఎక్స్‌ట్రాక్ట్ చేస్తుంటే 45 నుంచి 50 శాతమే వస్తుంది. మిగతా 50 శాతం రాదు. ఎస్టిమేటెడ్ కోల్ ఎప్పుడూ కూడా సింగరేణి గనులలో గాని, ఇంకో దగ్గర గాని తవ్వుతున్నప్పుడు 45 నుంచి 50 శాతమే వస్తుంది. Even at the rate of 40 percent లెక్క పెడితే కూడా 361 బిలియన్ టన్నుల బొగ్గు భారతదేశ అవసరాలకు సరిపడే విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి 125 సంవత్సరాలకు సరిపోయే అంత బొగ్గు ఉన్నది. ఈ దేశంలో 125 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు నిల్వలు ఉన్నాయి. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి? 3 బొగ్గు గనులకు 230 కిలోమీటర్ల రైల్వేలైన్ వేయమని, వీళ్లని అడగలేదు డబ్బులు కోల్ ఇండియా డబ్బులు డిపాజిట్ చేసింది. అద్భుతమైన నాణ్యత బొగ్గు ఉన్న చత్తీస్‌ఘడ్, ఒడిశా, జార్ఖండ్ వంటి ఈ మూడు రాష్ట్రాల్లో ఒక దగ్గర 50 కిలోమీటర్లు, ఒక దగ్గర 120 కిలోమీటర్లు, ఇంకో దగ్గర 80 కిలోమీటర్లు రైల్వేలైన్ 15 సంవత్సరాలైనా హరి లేదు శివ లేదు. కోల్ ఇండియా డబ్బులు డిపాజిట్ చేయడం లేదు కూడా. కాని on the contrary ఏమి చేస్తున్నారు, 300 మిలియన్ టన్నుల బొగ్గును ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేస్తున్నారు, ఎవరి ప్రయోజనాలను ఆశించండి? అక్కడ రైల్వే లైన్ పూర్తి చేస్తే 300 మిలియన్ టన్నుల బొగ్గు వస్తుంది. ఉద్దేశపూర్వకంగా రైల్వే లైన్‌ను పెండింగులో పెట్టి, వాళ్ల వ్యాపార స్నేహితులకు సహాయం చేయడానికి ఆస్ట్రేలియా నుంచి రూ.3,500లకు, రూ.3,800ల దొరికే టన్ను బొగ్గును రూ.30,000 లకు ఇంపోర్ట్ చేసి రాష్ట్రాల యొక్క జెన్‌కో మెడ మీద కత్తి పెట్టి లేకపోతే మీకు ఫైన్‌లు వేస్తామని బెదిరించి యవ్వారం చేస్తున్నది మోడీ గారి ప్రభుత్వం కాదా? ఇది ప్రజాస్వామ్యమా? ఇది రీజనబులా? నిన్నగాక మొన్న పంజాబ్ ముఖ్యమంత్రి గారు చెబుతున్నాడు. ఆయనకు బెంగాల్‌లో బొగ్గు అలాట్ అయితే రైలులో తీసుకురావచ్చు చీప్ కాస్ట్‌లో. లేదు, లేదు, అదాని గారికి లాభం రావాలి కాబట్టి షిప్‌లో తీసుకువచ్చి అదాని గారి పోర్టులో దించి అక్కడి నుంచి తీసుకోమని చెబుతున్నారు. ఆర్డరే ఇచ్చారు. ఆ విషయాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి గారు ఖమ్మం సభలో చెప్పారు. ఇదేనా దేశాన్ని నడిపించే పద్ధతి? ఇక దేశం బాగుపడుతుందా? దేశానికి కరెంటు వస్తుందా? దమ్మున్న ప్రధానమంత్రి అయితే రాదా అధ్యక్షా, తెలంగాణలో రాలేదా?

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

తెలంగాణలో ఏముండేది. మనందరం 30, 35 ఏండ్లు ఏడవలేదా? కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో ఆ భగవంతునికే ఎరుక? ఇన్వర్టర్‌లు, కన్వర్టర్‌లు, జనరేటర్‌లు, స్టెబిలైజర్‌లతో మంచిగా వర్ధిల్లుతుండే. ఆ దుకాణాలన్నీ ఇప్పుడు మాయమైపోయాయి. దాంట్లో కూడా కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు, మాకు 24 గంటల కరెంటు ఇవ్వాలని సిగ్గు లేకుండా మొన్న ఎవడో అక్కడ ధర్నా చేశాడు. అధ్యక్షా, ఎంత బాధ అనిపిస్తుందంటే... ఐదారేళ్ల నుంచి బ్రహ్మాండంగా 24 గంటలు పవర్ సప్లై ఇస్తున్నాం. కొంతమంది విజ్ఞత లేకుండా ఇంగితం లేకుండా 24 గంటలు వస్తలేదని ఎక్కడనో పడుకొని గడ్డ మీద కూర్చొని మాట్లాడుతావు? నీకు నెత్తా,

కత్తా నీకు బాధ్యత ఉందా?

హయ్యస్ట్ లోడ్‌కి ఒక అంచనా ఉంటుంది. ఇదిగో ఇంత లోడు ఈ సంవత్సరానికి అవసరముంటుంది. విపరీతమైన ఇండస్ట్రీ పెరుగుతోంది, విపరీతమైన ఐటి సెక్టార్ పెరుగుతోంది, వ్యవసాయం కూడా చాలా విస్తరిస్తోంది కాబట్టి మీరు విద్యుత్తు పెంచుకుంటూ పోవాలని నేను విద్యుత్తు శాఖ మంత్రి గారికి, శాఖ అధికారులకు చెబుతూనే ఉన్నాను. నాలుగు రోజుల క్రితం మినిస్టర్‌గారు నాకు చెబితే అసలు ఏం జరుగుతుందని నేను సమీక్ష కూడా చేశాను. నిజానికి ఏం జరుగుతది అధ్యక్షా, గ్రిడ్ కొలాప్స్ కావొద్దంటే, ఆ హెవీ ట్రాన్స్‌మిషన్ లైన్స్ మీద ఎప్పటికీ 50 cycles మెయిన్‌టేన్ చేయాలి. అది షుగర్ బీమార్ లాగ ఉంటుంది. లో షుగర్ కావొద్దు, హై షుగర్ కావొద్దు. కిందికి వచ్చినా గ్రిడ్ కొలాప్స్ అవుతుంది, పైకి వెళ్లినా గ్రిడ్ కొలాప్స్ అవుతుంది. 51 నుంచి 52 దాటొద్దు. ఇటు 48 కన్న కిందికి రావద్దు. 58 దాటకుండా బ్యాలెన్స్ చేస్తుండాలి. ఎప్పుడైతే అనుకోకుండా అనూహ్యంగా లోడ్ వస్తుందో... అందుబాటులో లేకపోతే వాళ్లు ఏం చేస్తారు, టక్ టక్‌మని ఓ రెండు ఏరియాలు కరెంటు తీసేస్తారు. కట్ చేస్తారు. ఓ రెండు గంటలో, మూడు గంటలో కట్ చేసి బ్యాలెన్స్ చేసుకొని మళ్లీ కరెంటు వేస్తారు. అలా కావొద్దు కదా, ఆ ఏరియాల్లో కరెంటు తీయొద్దు కదా అని నేను కోపం చేస్తే, వాళ్లు ఏం చెప్పారంటే, సార్, మాకు బడ్జెట్ పెంచాలని అన్నారు. ఈసారి రూ.1500 కోట్లు పెంచాం. అయినా కూడా సరిపోదు సార్, పర్ డే ఒక రూ.28 కోట్లు కావాలని అంటే, రూ.28 కోట్లు కాదు రూ.38 కోట్లైనా ఇస్తాను, రేపటి నుంచి ఒక నిమిషం కరెంటు పోయిన చంపేస్తానని చెప్పాను. రూ.28 కోట్లు కాదు రూ.38 కోట్లైనా ఇస్తానని మొన్ననే ఫైనాన్స్ సెక్రటరీ గారితో చెప్పి మాట్లాడి మా గవర్నమెంట్ చీఫ్ అడ్వైజర్ రాజీవ్‌శర్మ గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగ్ రావు, విద్యాశాఖ మంత్రి గారు ఇలా అందరితో కూర్చొని చేశాం. ఒక్క నిమిషం కూడా కరెంటు పోదు అధ్యక్షా, వీళ్లేదో ఆశ పడుతున్నారు పాపం.

4.20 సా. కరెంటును పోనివ్వము. సమస్యనే లేదు. అయితే వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఎందుకు కరెంటును పోనిస్తాము. ఏదైనా పొరపాటు దొరుకుతుందేమో, బదనాం చేస్తామన్నట్లుగా మాట్లాడితే ఎలా? అలా ఉంటుందా ప్రజలు గమనించడం లేదా? ఎన్నో రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజేపీ ప్రభుత్వాలు 24గంటల విద్యుత్తును ఇస్తున్నారా? అక్కడంతా గొప్పగా ఉందంటా? ఇక్కడ అర్ధగంట కరెంటు పోతేనే పెద్ద రాద్ధాంతం చేస్తుంటారు. అది కూడా fluctuation లో పోయింది. కేసీఆర్ వచ్చాడు కాబట్టి ఇంక కరెంటు పోదు సమస్య పరిష్కారమయింది. At whatever cost, బ్రహ్మాండంగా చెప్పాము. మొన్న 14,649మెగావాట్ల లోడ్ వచ్చింది, which is never before. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో కూడా రాలేదు, అంత లోడ్ వచ్చింది. Now you be prepared upto 16000 MW. మార్చి నాటికి ఇంకా పెరుగుతుంది. మొన్నటిదాక కూడా కొంత మంది నాట్లు వేశారు. కాబట్టి ప్రిపేర్‌గా ఉండమని చెప్పాము. Now the Government is ready to supply even if the load goes upto the level of 16000 MW per day also. Nothing to be worried. ఆ రకంగా బ్రహ్మాండంగా తీసుకొని పోతాము. నీళ్లు ఉన్నాయి, బొగ్గు ఉన్నది. వీటికి కూడా ఎవరిని బ్రతిమాలాల్సిన అవసరం లేదు. దీనికి international diplomacy అవసరం లేదు. ఏ దేశం వారిని కాళ్లు పట్టుకోవాల్సిన అవసరం లేదు. International treaty అవసరం లేదు. మన ఆర్థికవేత్తలు బ్రహ్మాండంగా చెబుతారు.

ఒక చిన్న మాటను నేను బయట చెబుతున్నా, కానీ సభలో కూడా చెప్పాలని అనుకున్నాను. మనది సువిశాలమైన భారతదేశం. సుమారు 145కోట్ల జనాభాను దాటి ఉన్నది. దేశంలో కరువులను, వరదలను చూస్తాము. ప్రతి సంవత్సరం దేశంలో ఏదో ఒక మూల కరువు, ఏదో ఒక మూల వరదలు వస్తాయి. ఎంతో అద్భుతమైన వర్షపాతం కలిగిన దేశం మన దేశం. ఎన్నో జీవనదులు ఉన్న దేశం మనది. ప్రపంచంలో

అతి పెద్ద 6533 టిఎమ్‌సిలు రిజర్వాయర్ కట్టిన దేశం జింబాబ్వే దేశం. జాంబేజా అనే నది మీద ఖరీబా డ్యామ్ పేరిట 6533 టిఎమ్‌సిల రిజర్వాయర్‌ను కట్టారు. రష్యా దేశంలో అంగారా నదిపైన Bratsk Dam 5,968 టిఎమ్‌సిలు, Ghana దేశంలో ఒల్టా నది మీద Akosombo డ్యామ్ 5085 టిఎమ్‌సిలు, కెనడా దేశంలో మనికుగాన్ నది మీద జాన్‌సన్ డ్యామ్ 4944 టిఎమ్‌సిలు, వెనిజులా దేశంలో కరోని నది మీద గురి డ్యామ్ 4767 టిఎమ్‌సిలు, ఈజిప్టు దేశంలో నైలు నది మీద Aswan High Dam 4661 TMC, కెనడాలో 2600టిఎమ్‌సిల, చైనాలో 1400టిఎమ్‌సిలతో డ్యామ్‌లు ఉన్నాయి. అమెరికాలో Hoover Dam 1200టిఎమ్‌సిలతో ఉన్నది. ఈ విధంగా అనేక దేశాలలో ఇలాంటి రిజర్వాయర్లు ఉన్నాయి. ఇంత విశాలమైన భారతదేశంలో విశాలమైన భూభాగంలో పెద్దఎత్తున జనాభా కలిగి ఉన్నందున ఇలాంటి రిజర్వాయర్లు మన దేశానికి రెండు, మూడు రిజర్వాయర్లు అయినా అవసరం ఉంటాయి కదా? మన దేశంలో అతి పెద్ద రిజర్వాయరే ఇందిరాసాగర్ రిజర్వాయర్ మధ్యప్రదేశ్‌లో ఉన్నది. Only 450 TMC. ఆ తర్వాత అతి పెద్ద రిజర్వాయర్ నాగార్జునసాగర్ రిజర్వాయర్ 403 టిఎమ్‌సిలు, ఇప్పుడు ఆ రిజర్వాయర్ పరిస్థితి 303 టిఎమ్‌సి అయిపోయింది. వంద టిఎమ్‌సిల మేరకు సిల్ట్ వచ్చింది. Now it is only 303 TMC. మధ్యప్రదేశ్‌లో ఉన్న రిజర్వాయర్‌కు కూడా దాదాపు 100 టిఎమ్‌సిల వరకు సిల్ట్ వచ్చింది. కేవలం 350 టిఎమ్‌సిలు మాత్రమే ఉన్నది. కరవు రానీయా? ప్రజలు చచ్చిపోనీయా? మంచి నీళ్లు రాకున్నా పర్వాలేదా? ప్రజల కర్మానికి వదిలేద్దామా? లేకపోతే పైన చెప్పినట్లుగా సుమారు మూడు, నాలుగు రిజర్వాయర్లు రావాలా? కథలు చెప్పి రాష్ట్రాలకు, రాష్ట్రాలకు మధ్య చాటలో తౌడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్లు పెట్టి, తమాషాలు చూసి, పనికిమాలిన ట్రిబ్యునల్ వేస్తున్నారు. ఆ ట్రిబ్యునల్‌ను తీసి పక్కకు పడేసి, కేంద్రం ప్రభుత్వం తలచుకుంటే ఒక్క ఏడాదిలో డిస్ట్రిబ్యూట్ చేయలేరా? మరో ఆరు నెలల్లో త్వరగా క్లియరెన్స్ ఇవ్వలేరా? రెండేళ్లల్లో వర్క్స్ మొదలుపెట్టలేరా? దమ్మున్న ప్రభుత్వం ఉంటే ప్రత్యేకమైన చట్టం తేలేరా? ఇవన్నీ చేయడం కోసమే బిఆర్ఎస్ పార్టీ ఉన్నది.

(అధికారపార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

నీళ్లు ఉంటాయి. ప్రజలు వంచించబడుతారు. త్రాగు, సాగునీళ్లు రావు, కరువుకు అల్లాడాలి, రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉంటుంది. బొగ్గు పుష్కలంగా అపారంగా ఉంటుంది, శతాబ్దాల సరిపడే విధంగా ఉన్నప్పటికీ కరెంటు రాదు. నీళ్లు ఉంటాయి కానీ మంచి నీళ్లు దొరకవు. మరేమి దొరుకుతుంది, ఉపన్యాసాలా? భాషన్ బాజీయా? జబ్బలు చరచుకొనడమా? బస్తీమే సవాలా? తూ కిత్తా అంటే మై కిత్తానా? తూ కిత్తా అంటే మై కిత్తా అంటూ, బస్తీమే సవాల్ అంటూ డెబ్బై ఐయిదేళ్లు గడిచిపోయాయి కదా? కాబట్టి ఈ విషయంలో మార్పు జరగాలి.

తెలంగాణలో డెఫినెట్లీ కొన్ని మంచి పనులు చేశాము. మేము వట్టిగా బాధ్యతారాహిత్యంగా చెప్పడం లేదు. ప్రజలకు తెలియాలని చెబుతున్నాను. Yes, we believe it. మేము ఉల్టా మాటలను చెప్పము. గతంలో ఈ రాష్ట్రంలో కూడా చంద్రబాబునాయుడుగారు ఇంకుడు గుంతలు గురించి చెప్పారు, రాజశేఖర రెడ్డి ఉన్నప్పుడు బొంకుడు గుంతల గురించి చెప్పారు. అవన్నీ ఈరోజు వెళ్లిపోయాయి. ఒక్కొక్క కాలువలో తొమ్మిది, తొమ్మిది నెలలు.. నిండు గర్భిణీలాగా కాకతీయ కాలువ ప్రవహిస్తున్నదనే విషయాన్ని గర్వంగా చెబుతున్నాను. నీళ్లు చూసి ప్రజలు హర్షిస్తూ డ్యాన్స్‌లు చేస్తున్నారు.

(అధికారపార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

ఇది వాస్తవం కాదా? ఇది కనపడడం లేదా, ఇది అసత్యమా? ప్రతి ఇంటిలో కృష్ణా గోదావరి నది జలాలు స్వచ్ఛంగా దుంకె నల్లాలు ప్రతిరోజూ కనపడడం లేదా? ఇది విజయం కదా? అదేవిధంగా అనేక విషయాలు ఉన్నాయి. మరొక విషయం కూడా నేను గర్వంగా చెబుతాను. మొన్న

ప్రభాకర్‌రెడ్డిగారు మెదక్ పార్లమెంట్ సభ్యుడు, హరీష్‌రావుగారు బహుశా ఇక్కడ బిజీగా ఉన్నాడని ఆయనే వెళ్లినట్టు ఉన్నాడు. ప్రాజెక్టుల ద్వారా కాలువలలో నీళ్లు వదలడానికే కష్టంగా ఉన్నప్పటికీ తెలంగాణ అవసరాలే అటువంటివి. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిగారు సార్, వేరేవారు ఎందుకు తమరు వచ్చి నిలబడండి అని చెప్పి చూపించింది. నిజాంసాగర్ నుంచి కాలువలకు నీళ్లు ఇవ్వడమే కష్టమనుకుంటే వాగులకు వదులుతారా? తెలంగాణ రాష్ట్ర రైతాంగం అవసరాలు మాకు తెలుసు కాబట్టి కూడవల్లి, హల్దీ, మంజీరా వాగులల్లో నీళ్లు వదులుతున్నావము. మహబూబ్‌నగర్‌లో శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి మంత్రిగార్ల నాయకత్వంలో ఊకచెట్టువాగులో నీళ్లు వేసి కొంత దూరం నడిపించి అక్కడ నుంచి కాలువలోకి తీసుకోవడం జరుగుతున్నది. దుమ్ములేచి ఎండిపోయిన వాగులు చెక్‌డ్యామ్‌లతో లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా నీళ్లను తెచ్చి ఎంత మేరకు అవసరమో అంత మేరకు వాడుకొని, నదులను కూడా కాలువల లాగా వాడుకొంటున్నాము. నిన్నకాక మొన్న కూడవల్లి, హల్దీ, మంజీరాలోకి నీళ్లు వదలడం జరిగింది. వరంగల్‌లో ఆకేరు వాగు ఈ విధంగా అనేక వాగులలో ఆయా జిల్లా మంత్రులు నేతృత్వంలో దేవాదుల, కాళేశ్వరం నీళ్లు వదలడం జరుగుతున్నది. ఎండాకాలంలో కూడా చెరువులు అలుగులు దుంకేటి వంటి దృశ్యాలు తమరు అందరూ చూస్తున్నారు. ఇవి విజయాలు కావా? మేము ఒకే మాటను చెబుతున్నాము. కాకతీయ కాలువలో హల్దీ, కూడవల్లి, మంజీరా, ఆకేరు, ఊకచెట్టు వాగులో ఏ విధంగానైతే నీళ్లు పారుతున్నాయో రాబోయే ఎన్నికలలో మా డబ్బాలలో ఓట్లు కూడా అలాగే పారుతాయి.

(అధికారపార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

ప్రజలు గ్యారెంటీగా మంచిని హర్షిస్తారు. మేము స్టోరీలు చెప్పడం లేదు. ఇది వాస్తవం. చెక్‌డ్యామ్‌లు కట్టాము. మిత్రులు రాజేందర్‌గారు అన్నట్లు ఒకటో, అరనో కొంత కొట్టుకొని పోవచ్చు. site erosion కావచ్చు. తప్పకుండా వాటన్నింటిని కూడా పూర్తి చేస్తావము. ఒక ఫేజ్ అయిపోయింది. 650పైచిలుకు చెక్‌డ్యామ్‌లను కట్టారు. ఇంకా చెక్‌డ్యామ్‌లు కావాలని ఎమ్మెల్యేలు, వాళ్ల ఏరియాల్లో ప్రజలు బాగా డిమాండ్ చేస్తున్నారు. మొన్న ఫైనాన్స్ మినిస్టర్‌గారు బడ్జెట్‌లో కూడా పెట్టారు. సెకండ్ ఫేజ్ చెక్‌డ్యామ్‌లను కూడా మొదలుపెడతాము. ఎక్కడైనా ఫ్లడ్ డ్యామేజ్ అయినవి ఉంటే వాటిని కూడా వెంటనే పూర్తి చేస్తాము. ఇది వాస్తవం కాదా?

(అధికారపార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

4.30 సా. రైతు వేదికలు ఇండియా మొత్తంలో ఏ రాష్ట్రంలో అయినా ఉన్నాయా? ప్రతి ఐదువేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసరును నియమించాము. 2,601 రైతు క్లస్టర్లు, 2,601 రైతు వేదికలు నిర్మించబడి ఉన్నాయి అవి కళ్లముందు కనిపించడంలేదా? ఇది అసత్యమా? నిజాలు కావా? ఇవన్నీ టిఆర్ఎస్ ప్రభుత్వ విజయాలు కావా? ఇండియాలో ఏ రాష్ట్రంలో అయినా ఇట్లా ఉన్నాయా? రాష్ట్ర వ్యాప్తంగా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు ఏర్పాటు చేశాము.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

భారతరత్న, రాజ్యాంగనిర్మాత, అంబేద్కర్‌గారి ప్రతిష్టను చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్‌గారి పేరు పెట్టుకున్నాము. వివిధ రాష్ట్రాల నేతలు అంబేద్కర్‌గారి గురించి చాలా గొప్పగా మాట్లాడారు కానీ ఏ రాష్ట్రంలోనూ వారి సచివాలయానికి ఆయన పేరు పెట్టలేదు. మాకు ధైర్యం ఉంది, నిజాయితీ ఉంది కాబట్టి అంబేద్కర్‌గారి పేరును రాష్ట్ర సచివాలయానికి పెట్టుకున్నాము, దానికి అంబేద్కర్ తెలంగాణ సచివాలయం అని బోర్డుమీద రాయిస్తాము. పార్లమెంటుకు కూడా అంబేద్కర్‌గారి పేరును పెడితే దేశగౌరవం పెరుగుతుందని చెప్పాము. ఒకసందర్భంలో బహుశా వరల్డ్ ఎకానమిక్ ఫోరంకు వెళ్లినప్పుడు నేనే చెప్పాను, రెడ్ ఇండియన్సును చిత్రహింసలకు గురి చేసి, అవమానపరిచిన అమెరికన్ తెల్లజాతీయులు బరాక్

ఒబామాను అమెరికా అధ్యక్షుడిని చేయడం ద్వారా వాళ్ల పాపాన్ని కడిగేసుకున్నారని చెప్పాను. అట్లాగే ఏ దళిత సమాజాన్ని మనం వివక్షకు గురిచేశామో, వేల సంవత్సరాలు బాధించామో, వాళ్ల కోసం సిద్ధాంతాలు తెచ్చి, వాళ్లకు రిజర్వేషన్లు తెచ్చిన మహనీయుని పేరు భారత పార్లమెంటుకు పెడితే బాగుంటుందని మేము చెప్పాము.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ప్రజలు గెలవాలని మేము చెబుతున్నాము, ఆ మాట కచ్చితంగా నిజం కావాలి. వంద శాతం తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి, ప్రజలు గెలిచారు. ఇందులో మా గెలుపు ఉందని భావించి రెండవసారి కూడా గెలిపించారు. రెండు వందల రూపాయలకు బదులుగా, రెండువేల పదహారు రూపాయల పెన్షన్‌ను తీసుకొని దర్జాగా ఎవరి సహకారం లేకుండా బ్రతుకుతున్న నలభై ఐదు లక్షల మంది గెలిచారు. అన్నమో రామచంద్రా అని అల్లాడి, నిరాదరణకు గురైన పెన్షన్‌దారులు, వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు గెలిచారు. బిందెడు నీళ్ల కోసం వీధి, వీధి తిరుగుతూ భుజాలు అరిగిపోయేదాకా నీళ్లు మోసేటటువంటి వాళ్లు తమ ఇంటి లోపల స్వచ్ఛమైన నల్లా నీళ్లు పొందుతున్న మహిళా లోకం మొత్తం గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

కాలిపోయే మోటార్లు, కూలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లతో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక ఎకరం పొలంలో అర్థ ఎకరం ఎండిపోయి అల్లాడిన రైతులు ఇప్పుడు దర్జాగా కాలుమీద కాలువేసుకొని 24 గంటల కరెంటు పొందుతున్న మా రైతన్నలు గెలిచారు. రైతుబంధు, రైతు బీమా పొందుతూ డెబ్బై లక్షలమంది తెలంగాణ రైతులు, పంజాబ్‌నే తలదన్నే స్థాయికి పంటలు పండించి అద్భుతమైన విజయం సాధించారు. వలసపోవాల్సిన దుర్గతి లేకుండా సొంత జిల్లాలకు వచ్చి, ఇతర జిల్లాల నుంచి కూలీలను రప్పించుకుని పనులు చేయించుకుంటున్న పాలమూరు బిడ్డలు గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

బ్రోకర్లు, దళారీలు, వీఆర్‌వోల అవసరం లేకుండా ధరణి పోర్టల్ తెచ్చుకొని రికార్డులను డిజిటలైజేషన్ చేసుకొని దర్జాగా గుండె మీద చేయివేసుకొని బ్రతుకున్న తెలంగాణ రైతులు గెలిచారు. రోజుల తరబడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ముందు పడిగాపులు పడి ఎన్నో అవసోపాలు పడి, రిజిస్ట్రేషన్ ఒక రోజు, మ్యుటేషన్ ఇంకో రోజు, పాస్ బుక్ ఇంకో రోజు, నెలలు నెలలు తరబడి తిరిగినటువంటి వాళ్లు ఒక్కపదిహేను నిమిషాలల్లో మూడు పనులు ఒకేసారి చేయించుకొని బయటకు వెళ్లిపోతున్న తెలంగాణ రైతు బిడ్డలు గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ధరణి పోర్టల్‌ను తీసేస్తామని భట్టి విక్రమార్క గారు, కాంగ్రెస్ సభ్యులు అన్నారు. తీసేస్తే మీకు చాలా పుణ్యం వస్తుంది. కాంగ్రెస్ హయాంలో బ్రోకర్లు, పైరవీకారులు గెలిచారు. సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుల దగ్గర ప్రజలు గతంలో మూడు రోజులు పడిగాపులు పడాల్సి వచ్చేది. కాంగ్రెస్ రాజ్యం వస్తే మళ్లీ అవే పరిస్థితులు వస్తాయి. నేను మాట్లాడేది ప్రజలు వింటున్నారు, వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో వాళ్లే ఆలోచించుకోవాలి. దేశంలో ఎక్కడాలేని విధంగా తరతరాల అణచివేత నుంచి ఇప్పుడిప్పుడే బయటపడటానికి తెచ్చిన పథకమే దళితబంధు, ఆ దళితబంధును దర్జాగా పొందుతున్న దళితబిడ్డలు కూడా గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మా తండాలో మా రాజ్యమని యాభై ఏండ్లు పోరాటం చేసినా రాకపోతే, బిఆర్ఎస్ హయాంలో 3,500 తండాలలో గ్రామపంచాయతీలు స్థాపించుకొని వాళ్ల గ్రామాలను వాళ్లే ఏలుతున్నటువంటి మా తెలంగాణ గిరిజన బిడ్డలు కూడా గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

తెలంగాణ జనాభా దామాషాకు అనుగుణంగా గతంలో నిరాకరించబడి ఇప్పుడు 10 శాతం రిజర్వేషన్

పొందినటువంటి లక్షలాది మంది ఆదివాసీ, లంబాడా బిడ్డలు కూడా గెలిచారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకుంటూ అద్భుతమైనటువంటి ఫలితాలు సాధిస్తున్నటువంటి ఐదు లక్షలమంది బాలబాలికలు అద్భుతమైన విజయాన్ని సాధించారు. జ్యోతిరావు ఫూలే, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ ద్వారా రూ.20 లక్షల స్కాలర్షిప్ పొంది విదేశాలలో ఉన్నత విద్యను పొందుతున్నటువంటి వేలాదిమంది తెలంగాణ బిడ్డలు గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మాకు నిజాయితీ ఉంది, అసత్యాలు చెప్పము, బిజెపి సభ్యులు ఈటల రాజేందర్గారు నా కేబినెట్లో మంత్రిగా ఉన్నప్పుడు హాస్టల్ పిల్లలకు సన్న బియ్యం అన్నం పెట్టాలని నాకు ఒక సలహా ఇచ్చారు. హాస్టల్లో సన్న బియ్యంతో అన్నం తినుకుంటూ చదువుకుంటున్న విద్యార్థులు అద్భుతంగా గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

చేతినిండా పనిలేక రోజుకు ఏడుగురు, పది, పదకొండు మంది చొప్పున చనిపోయినటువంటి పోచంపల్లి, గద్వాల, సిరిసిల్ల, దుబ్బాక, సిద్దిపేట ప్రాంతాల్లోని చేనేత కార్మికులు గతంలో ఆత్మహత్యలు చేసుకునేవారు. నేడు ఆ దుస్థితి నుంచి బయటపడి బతుకమ్మ చీరల రూపంలో చక్కటి ఉపాధి పొందుతూ, అద్భుతమైన జీతాలు పొందుతూ, ఆత్మహత్యలు నివారించుకోగలిగిన తెలంగాణ చేనేత కార్మికులు గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

చెట్ల రొక్కాన్ని పూర్తిగా మాఫీ చేసుకొని, సమైక్య పాలనలో రద్దు అయినటువంటి సొసైటీలు పునరుద్ధరించుకొని దర్జాగా బార్ అండ్ వైన్ షాపులల్లో 15 శాతం రిజర్వేషన్లు పొందినటువంటి మా తెలంగాణ గౌడన్నలు కూడా గెలిచారు. భారీ ఎత్తున 75 శాతం సబ్సిడీతో లక్షలాది గొర్రెలను ప్రభుత్వం ద్వారా పొంది దేశంలోనే అత్యున్నత గొర్రెలు ఉత్పత్తి చేస్తున్నటువంటి గొల్ల కురుమలు, యాదవ బిడ్డలు కూడా అద్భుతమైన విజయం సాధించారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మంత్రి శ్రీనివాస్ యాదవ్గారి నాయకత్వంలో కోట్లాది చేప పిల్లలు ప్రతి సంవత్సరం చెరువులల్లో వేస్తుంటే, వాటిని పట్టుకొని కోట్ల రూపాయలు సంపాదిస్తున్నటువంటి మా మత్స్యకారులు కూడా గెలిచారు తెలంగాణలో.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

పెళ్లి కావాల్సిన ఆడపిల్ల అంటే గుండెలమీద కుంపటి. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క పాలసీ వల్ల నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికల తల్లిదండ్రులు కళ్యాణలక్ష్మి అనే పథకాన్ని పొంది పన్నెండు లక్షల కుటుంబాలు అద్భుతంగా గెలిచారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

కేసిఆర్ కిట్ రూపంలో మానవీయ కోణంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మాతృవందనం పథకాన్ని స్వీకరించిన పద్నాలుగు లక్షలమంది తల్లులు, చిన్నారులు కూడా అద్భుతమైన విజయం సాధించారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

కంటివెలుగు ఒక అపురూపమైన పథకం, దేశంలో ఏ నాయకుడు అయినా ఆలోచించాడా? కెసిఆర్ కన్నా దొడ్డు, ఎత్తు ఉన్న నాయకులు చాలా మంది వచ్చారు. ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వమైనా కంటివెలుగు గురించి ఆలోచించిందా?

4.40 సా. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ గుళ్లపల్లి నాగేశ్వరరావు అనే అతను ప్రపంచ పేరు గాంచిన ఆప్తమాలజిస్టు, ఒక కార్యక్రమానికి నేను, వారు కలిసి వెళ్లినప్పుడు వారు నాకు చెప్పిందేమంటే.. నేను ఇంత పెద్ద ఆప్తమాలజిస్టును, మా నాన్న గారి పేరు మీద ఇంత పెద్ద ఎల్.వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ను ఏర్పాటుచేసి ప్రజలకు సేవ చేస్తున్నాను, మంత్రి హరీష్రావు గారు కూడా వారి నియోజకవర్గమైన సిద్ధిపేటలో కూడా చేస్తున్నారు, చాలా చోట్ల

చేస్తున్నారు, కానీ టోటల్ బ్లైండ్‌నెస్‌ను ఎరాడికేషన్ చెయ్యాలంటే ఎలా అనే దాని గురించి ఆలోచన చేశాను. సుమారు 150 దేశాలలో జరిగిన కాన్ఫరెన్సులకు నేను అటెండ్ అయినప్పటికీ ఎక్కడా సంపూర్ణమైన సొల్యూషన్ రాలేదు. కానీ అతను నావైపు చూపించుకుంటూ but this man who is the Chief Minister of Telangana has shown the way to the world అని చెప్పారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మన రాష్ట్రంలోని కోట్లాది మందికి "కంటి వెలుగు" ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నాము. ఇప్పుడు చీఫ్ సెక్రటరీగా ఉన్న శాంతి కుమారిగారు అప్పుడు సెక్రటరీగా ఉన్నందున బ్రహ్మాండంగా వారి ఆధ్వర్యంలో "కంటి వెలుగు" కార్యక్రమాన్ని నిర్వహించి అపురూపమైన కంటి అద్దాలను వారికి సరఫరా చేస్తున్నాము. "కంటి వెలుగు" కార్యక్రమం ద్వారా దాదాపు కోటి, కోటిన్నర మంది మసకపోయి వెలుతురు చూడగల్గుతున్నారు. ఆ మేడ్ ఇన్ తెలంగాణ కళ్ల అద్దాలు పొందిన ఆ ముసలి తల్లులు, తండ్రులు అద్భుతంగా గెలవడమే కాకుండా మురిసిపోతున్నారు.

ఇక తెలంగాణలోని అర్చకస్వాముల గురించి చెప్పాలి. ఈ దేశంలో దేవుడిని కొలిచిన వారికి ఆధారం లేదు. మాట్లాడితే "జై శ్రీరాం" అంటారు. But దిల్ మే నహీ . దేశంలోనే ఎక్కడా లేని విధంగా అంటే భగవంతుడికి భక్తులకు అనుసంధానం చేసే పూజారులకు రెగ్యులర్‌గా జీతాలు ప్రభుత్వోద్యోగులకు ఇచ్చినట్లుగా ఇస్తున్న రాష్ట్రం భారతదేశంలోనే ఒకే ఒక్క రాష్ట్రం అది కూడా తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. గతంలో పురోహితులకు పిల్లను ఇస్తే అతను ఎలా పోషించగల్గుతాడని ఎల్లగొట్టేవారు. అటువంటి పరిస్థితుల నుంచి ఇవ్వాళ మా తెలంగాణలోని పురోహితులు కూడా గర్వంగా కాలర్ ఎగరేసుకొని నెలవారీగా జీతాలు పొందుతూ, మా పురోహితులు గెలిచి వారు మనసునిండా మమల్ని ఆశీర్వదిస్తున్నారు.

కొత్త రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా 95శాతం రిజర్వేషన్‌ను స్థానికులకే సాధించుకొని 2లక్షల 40వేల మందికి రిక్రూట్‌మెంటు సాధించుకున్న తెలంగాణ యువకులు కూడా బిఆర్ఎస్‌లో భాగంగా గెలిచారు. గతంలో కవులకు, కళాకారులకు ఆదరణ ఉండేది కాదు. కాళోజీ, దాశరథుల పేర్లతో ప్రతి సంవత్సరం బ్రహ్మాండంగా క్రమం తప్పకుండా అవార్డులు పొందుతున్న తెలంగాణ కవులు, కళాకారులు కూడా గెలిచారు. అదే విధంగా టిఎస్ ఐపాస్ ద్వారా సులభంగా లైసెన్సులు పొందుతున్న పారిశ్రామికవేత్తలు, కార్మికులు గెలిచారు. ఇందాకనే మిత్రుడు బాల్క సుమన్ చెప్పినట్లుగా అద్భుతమైన 30శాతం వాటాను లాభాలలో పొందుతూ ప్రైవేటైజేషన్ బారినుంచి కాపాడుకుంటున్న సింగరేణి బిడ్డలు కూడా గెలిచారు. టిఎస్ బిపాస్ ద్వారా పైరవీల బెడద లేకుండా భవన నిర్మాణ అనుమతులు పొందుతున్న బిల్డర్లు కూడా బ్రహ్మాండమైన గెలుపు గెలిచారు.

ప్రతి గ్రామంలో ఒక పార్కు, ఒక క్రీడా ప్రాంగణం, ఒక వైకుంఠ ధామం, ఒక డంప్‌యార్డు, ఒక చెత్త విసర్జన కేంద్రం, ఒక ట్రాక్టరును ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతిరోజూ చెత్త తీసేసే విధానం, ప్రతి ఇంటికి పరిశుద్ధమైన మంచినీరు, ప్రతి గ్రామంలో పచ్చని చెట్లతో అలరారే పల్లెలు దేశంలోనే ఎక్కడా లేనటువంటి అద్భుతమైన గ్రామీణ ప్రగతిని సాధించిన తెలంగాణ పల్లె గ్రామీణ ప్రజలు యావన్మంది బిఆర్ఎస్ గెలుపులో భాగంగా గెలిచారు. ఇది బిఆర్ఎస్ గెలుపులో ప్రజలు గెలిచిన గెలుపు. పార్టీలు గెలవడం కాదు, ప్రజలు గెలవాలి అంటే ఈ రకంగా ఉంటుంది.

ఇందాక మిత్రుడు బాల్క సుమన్ చెప్పినట్లుగా మైనారిటీల కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో కేవలం 900 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, మన టీఆర్ఎస్ ప్రభుత్వం అదే పది సంవత్సరాలలో 12వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. This is the victory of our Minorities in Telangana. The victory of BRS is the victory of the people.

عوام کو جیتنا چاہئے۔ کوئی پارٹی جیتے یا نہ جیتے، اس میں کوئی فکر کی بات نہیں ہے۔

మాకు మంచిగా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఓవర్‌పాసులు వచ్చాయి. మా సుధీర్‌రెడ్డి గారి నియోజకవర్గమైన ఎల్.బి.నగర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ రావడం వలన ఒక సెకను కూడా ఆగనవసరం లేకుండా మొత్తం ట్రాఫిక్ సీమ్‌లెస్ అయిందని చెబుతారు. మా పార్టీ సిద్ధాంతం ప్రకారం వీరికి, వారికి అనే తేడా లేకుండా, ఒకరికి పెద్దపీట, ఇంకొకరికి చిన్నపీట అనే తేడా లేకుండా Community Halls for all Communities. వేల కోట్ల రూపాయల విలువైన భూములిచ్చి, వందల కోట్ల రూపాయల గ్రాంటులిచ్చి అన్ని సామాజిక వర్గాలకు మా రాజధాని నగరంలో మా భవంతి అని కాలర్ ఎగిరేసి చెప్పుకునే విధంగా భవనాన్ని ఇచ్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ విధంగా అన్ని కులాల ప్రజలు గెలిచారు. ఇది ప్రజల యొక్క సామూహిక గెలుపు. బిఆర్ఎస్ గెలుపు అంటే ఇది గెలుపు. రాజకీయాలలో ప్రజలు గెలిస్తే అది గెలుపు తప్ప ఒక వ్యక్తి గెలిస్తేనో, ఒక పార్టీ గెలిస్తేనో అది గెలుపు కాదు.

(అధికారపక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

తెలంగాణ ఉద్యమ సందర్భంగా నేను చెప్పిందేమిటంటే, తెలంగాణ ధనిక రాష్ట్రం అవుతుంది, భారతదేశంలోనే హయ్యెస్ట్ శాలరీస్ తెలంగాణ ఉద్యోగులకు వస్తాయి, ఆ పరిస్థితిని నేనే కలుగజేస్తానని చెప్పాను, చెప్పిన విధంగా ఆ అదృష్టం నాకే దక్కింది కాబట్టి తప్పనిసరిగా భారతదేశంలోనే హయ్యెస్ట్ శాలరీస్ పెంచుకున్న మా ఉద్యోగులు కూడా గెలిచారని తెలియజేస్తున్నాను. ఒక్క బిఆర్ఎస్ గెలుపుతో ఇన్ని రకాలైన తెలంగాణ సమాజం యొక్క గెలుపులున్నాయి. ఉద్యోగులు బాగా కష్టపడి పనిచేస్తున్నారు, రాష్ట్ర ఆదాయం పెరుగుతున్నందున వారికి భవిష్యత్తులో కూడా ఇంకింత జీతాలు పెంచుతాం, ఉద్యోగులంటే మా బిడ్డలే కాబట్టి తప్పకుండా పెంచుతాం, మళ్లీ పిఆర్‌సి టైం వస్తున్నందున తప్పనిసరిగా మా ఉద్యోగుల కడుపు నింపుతూనే ఉంటాం. అన్నింటిని మించి చిరు ఉద్యోగులుగా అవుట్‌సోర్సు, కాంట్రాక్టు, ఆశా వర్కర్లు, హోంగార్డులుగా పనిచేస్తున్నవారికి కూడా మా రెగ్యులర్ ఉద్యోగులకు 30శాతం జీతం పెంచితే ఆ చిరుద్యోగులకు కూడా వాళ్లతో సమాంతరంగా 30శాతం జీతాలు పెంచడం వలన ఆ చిరు ఉద్యోగులు కూడా బిఆర్ఎస్ గెలుపులో వారి గెలుపు కూడా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఒక మానవీయ కోణంలో అద్భుతంగా పనులు మేం చేసుకుంటూ పోతున్నామనేది అందరు గమనిస్తున్నారు.

నా ప్రార్థన ఏమిటంటే ప్రజాస్వామ్యంలో అందరూ గెలవాలి, సమాజం యొక్క పురోగతి ఉండాలి గాని ఏం చేయకపోయినా డబ్బా కొట్టుకోవడం అనేది కరెక్టు కాదు. ఇప్పటికైనా నేను భారతదేశ ప్రధానమంత్రి గారికి రెండు చేతులు జోడించి తెలంగాణ ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. మీ యొక్క సంకుచితమైన రాజకీయాలతో తెలంగాణ మీద పట్టిన పక్షపాతాన్ని మానుకొని తెలంగాణ రాష్ట్రానికి న్యాయంగా రావలసిన వాటాను ఇవ్వండి. Telangana is a contributor, తప్పకుండా మేం కేంద్రానికి సహకరిస్తాం, మీరు కూడా మాకు సహకరించాలని కోరుతున్నాను.

రెండవది– మిత్రులు రాజేందర్ గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ

اکبرالدین اویسی صاحب نے مسلمانوں کی نمائندگی کے بارے میں کہا۔ یہ سچ بات ہے۔ ہر شعبۂ حیات میں ہر کسی کی نمائندگی رہے تو ہی تلنگانہ ریاست ہے۔ وہی ایک اچھا گلدستہ ہے۔ ہم آپ کی باتوں کی قدر کرتے ہیں۔ میں جلد سے جلد منسٹر جناب کے ٹی راما راؤ سے کہوں گا۔ آپ ان سے ملئے اور بات کیجئے۔ میں جناب ہریش راؤ اور دو چار منسٹرس سے کہوں گا۔ اس کی ایک سب کمیٹی ہے۔ پورے لوگوں کی اور مسلمانوں کی ہر شعبۂ حیات میں نمائندگی بڑھانے کے لئے ہم ہر قدم اٹھائیں گے اور جلد سے جلد اس کا نتیجہ آپ کے سامنے لائیں گے۔ میں آپ کو اس بات کا یقین دلاتا ہوں۔

మిత్రులు భట్టి విక్రమార్క గారు చెప్పినట్లుగా తప్పకుండా మేం వారి బాటను అనుసరిస్తాము, వారు చెప్పిన విషయాల మీద తప్పకుండా పరిశీలన చేస్తాం, Ministers have noted down, వారు చెప్పిన విషయాలన్నింటిని నేను విన్నాను, తప్పకుండా చేస్తాను.

రాజేందర్ గారు డైట్ చార్జీలు పెంచాలని కోరారు. అది న్యాయ సమ్మతమైన కోరిక. నేను హరీష్‌రావు, విద్యాశాఖ మంత్రి సబిత గారు కూడా ఉన్నారు కాబట్టి డైట్ చార్జీల పెంపు గురించి ఏ మేరకు పెంచాలనే దానికి సంబంధించి మనకు విజ్ఞత, సంస్కారం ఉన్నందున కావాలంటే రాజేందర్ గారికి ఫోన్‌చేసి వారిని పిలిపించుకోండి, వారితోబాటు ఎస్.సి, ఎస్‌టి శాఖల మంత్రులను కూడా పిలుచుకొని వారి సలహాలు కూడా తీసుకొని ఎంతమేరకు డైట్ చార్జీలు పెంచాలో అంతమేరకు పెంచి వెంటనే జి.ఓ విడుదల చేయండి.

(అధికారపక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ఇది ప్రజాస్వామ్యం కాబట్టి అందరి సూచనలను కూడా గౌరవించాలి. కాబట్టి డైట్ చార్జీలు ఏ మేరకు పెంచాలో ఆ మేరకు పెంచండి. మనం గతంలో కూడా అడగకుండానే డైట్ చార్జీలనుపెంచాం, ఇప్పుడు కూడా అలాగే పెంచండి.

4.50 సా. అధ్యక్షా, అలాగే ఇంకో పాయింట్ కూడా ఉంది, గతంలో భట్టి గారు కూడా చెప్పారు. ప్రాజెక్టులు కట్టినప్పుడు ఆ నీళ్లు ఎంత ఏరియా విస్తరించి ఉంటాయో సర్వే చేస్తారు. కొన్నిసార్లు ఆ కాంటూర్ లెవల్‌దాకా నీళ్లు పోవు, తక్కువనే పోతాయి, భూమి మిగిలి ఉంటుంది. రైతులు వ్యవసాయం కూడా చేసుకుంటారు. మనం కూడా చూసి చూడనట్లు ఉంటాం. కొన్నిసార్లు మించి పోతుంది. కాళేశ్వరం కోసం కట్టిన బ్యారేజ్‌లల్లో కొన్ని ప్రాంతాలల్లో కొంత ఎక్సెస్ పోతా ఉంది. అక్వైర్ చేయండి, అది న్యాయమని రాజేందర్ గారు చెప్పారు. వెంటనే సర్వే చేయించాలని నేను హరీష్ రావు గారిని కోరుతున్నాను. నిజంగానే ఎక్కడెక్కడైతే నష్టం ఉన్నట్లయితే, వాళ్లు మన ప్రజలే కాబట్టి, ఎక్కడైనా సరే ఇది ఇవ్వాల్సిందే, అది న్యాయమే. అందరికి ఇచ్చినట్లు, వాళ్లకు కూడా ఇస్తాం. అలాగే ఇంతకు ముందు వచ్చినట్లుగా ఇప్పుడు బస్సులు సరిగా బస్సుల ట్రిప్స్ రావడం లేదని వారు చెప్పారు. నేను రవాణా శాఖా మాత్యుల వారిని కోరుతున్నాను. బహుశా అవి పల్లె వెలుగు బస్సులు అనుకుంటున్నాను. వాటి విషయంలో కూడా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని రవాణా శాఖా మంత్రివర్యులను కోరుతున్నాను. ప్రజలకు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

రైతు రుణమాఫీకి ఇప్పటికే బడ్జెట్‌లో నిధులు కేటాయించుకున్నాం. తప్పకుండా ప్రభుత్వం అటెండ్ చేస్తుంది. అది కూడా మాగ్జిమమ్ రీచ్ కావడానికి ప్రయత్నం చేస్తాం. గతంలో కరోనా వచ్చి కొంత ఇబ్బంది కలిగింది. కానీ, ఇప్పుడు ఆ ఇబ్బంది కూడా లేదు. మహిళల రుణాల గురించి కూడా సమస్య ఏమీ లేదు. Budget has been provided. వీలైనంత వరకు వాటిని జీరో డౌన్ చేసి ఫ్రెష్‌గా ఏనెలకానెల ఇస్తే బాగుంటుందని, ఎట్టి పరిస్థితుల్లో బకాయిలు పెట్టవద్దని, దానిని streamline చేయాలని నేను ఆర్థిక శాఖా మాత్యులను కోరుతున్నాను. అదేవిధంగా వారు గెస్ట్ లెక్చరర్స్ గురించి ఏదో చెప్పారు. నాదగ్గర ఆ వివరాలు లేవు. నాకు తెలిసిన మేరకు ఏమిటంటే, if I am wrong, I may be corrected రిక్రూట్ చేయమని విద్యా మంత్రి గారికి ఆదేశాలిచ్చాం. ఉపాధ్యాయులను, లెక్చరర్స్‌ని రిక్రూట్‌మెంట్ చేయబోతున్నారు. ఒకసారి రిక్రూట్‌మెంట్ జరిగితే, అన్ని పోస్టులు భర్తీ అవుతాయి. అప్పుడు ఆ గెస్ట్ లెక్చరర్స్ అవసరం ఉండదు. కానీ, వారు ఉన్నన్ని రోజులు వారికి పూర్తిగా జీతం ఇవ్వడం న్యాయం. కాబట్టి, అది సమంజసమైన కోరికనే. వారి పొట్టగొట్టే ఉద్దేశం మనకు ఉండగూడదు. దానిని కూడా సానుభూతితో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఆ రకంగా గౌరవ సభ్యులు సూచనలు ఇస్తే స్వీకరిస్తాం. సద్విమర్శ ఉంటే, మంచి సూచన ఉంటే, సమాజానికి ఉపయోగపడేది ఉంటే తప్పకుండా ఎవరు చెప్పారనే పక్షపాతం లేకుండా చేస్తేనే అది ఉత్తమమైన గవర్నెన్స్ అవుతుంది. నాకు ఇంత సమయం ఇచ్చి, ఇంత విస్తృతంగా విషయాలు గౌరవ సభకు తెలియజేసే అవకాశం కల్పించినటువంటి తమరికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు, ముగిస్తున్నాను. జై తెలంగాణ, జై భారత్.

THE TELANGANA APPROPRIATION BILL, 2023 (L.A. Bill No.4 of 2023)

MR.SPEAKER:- Reply by the Hon'ble Chief Minister is over.

The question is:

"That the Telangana Appropriation Bill, 2023 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 & 3, THE SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- There are no amend-ments to Clauses 2 & 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 & 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 & 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- I shall now request the Hon'ble Chief Minister to move the Motion for passing the Bill.

SRI T. HARISH RAO, HON'BLE MINISTER FOR FINANCE (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister I beg to move:

"That the Telangana Appropriation Bill, 2023 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

THE TELANGANA APPROPRIATION (NO.2) BILL, 2023 (L.A. Bill No.5 of 2023)

MR.SPEAKER:- Reply by the Hon'ble Chief Minister on Appropriation (No.2) Bill, is also over.

Now the question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2023 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 & 3, THE SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- I shall now request the Hon'ble Chief Minister to move the Motion for passing the Bill.

SRI T. HARISH RAO, HON'BLE MINISTER FOR FINANCE (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2023 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

ANNOUCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that as per the Proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, Answers to 12 Starred Questions, which were not included in the list of Questions till the last day of the meeting i.e., 12.02.2023 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred and Un-starred questions which were admitted and communicated to the Departments, for which answers have not been received, the Ministers concerned are directed to send the answers to the Questions directly to the Members concerned under intimation to the Legislature Secretariat.

STATISTICS FOR THE FOURTH MEETING OF EIGHTH SESSION FROM 03.02.2023 TO 12.02.2023

Number of days for which the Assembly sat	...	7 days
Number of hours for which Assembly worked	...	56 Hrs. 25 Minutes
Number of Starred Questions answered	...	38
Number of answers to Starred Questions placed on the Table of the House on 12.02.2023	...	12
No. of Supplementaries made by the Members	...	78
Number of Speeches made by the Members	...	41
Number of Government Resolutions adopted	...	1
Number of Bills Introduced	...	5
Number of Bills passed	...	5

MR.SPEAKER:- Now with the consent of the House, I adjourn the House *sine die.*

(The House then adjourned at 4.57 P.M. *sine die*)

--------- x ---------

Second Telangana Legislative Assembly

List of Starred Questions for Which Answers Have Been Placed On 12/02/2023

S.No	Q No	Members	Party	Minister	Department	Subject
1	1057	Sri Madhavaneni Raghunandan Rao	BJP	Home	Home	Release of prisoners
2	1146	Sri Korukanti Chander	AIFB	Home	Home	Reservation to Ex-Servicemen
3	1164	Sri Guvvala Balaraju	BRS	Forests & Environment	Environment Forest Science & Technology	Allotment of Forest Lands to Temples and Dargahs in the State
4	1211	Sri Kaleru Venkatesh Sri Ashannagari Jeevan Reddy, Smt. Ajmera Rekha, Smt. Padma Devender Reddy M	BRS	Forests & Environment	Law	Welfare of Advocates in the State
5	1051	Sri Muthireddy Yadagiri Reddy	BRS	Medical & Health	Health, Medical & Family Welfare	Insurance claim on the lines of Aarogyasri
6	1084	Sri Aroori Ramesh Sri Bigala Ganesh, Sri Nallamothu Bhaskar Rao	BRS	Agriculture	Agriculture & Cooperation	Implementation of eNAM in the State
7	1152	Sri Korukanti Chander	AIFB	Prohibition & Excise	Youth Advancement Tourism and Culture	Tourism Development in Godavari River Basin
8	1118	Dr. Anand Methuku	BRS	Roads & Buildings	Transport, Roads and Buildings	Flyovers and Road Over Bridges in the State
9	1053	Sri Madhavaneni Raghunandan Rao	BJP	Finance	Health, Medical & Family Welfare	Shortage of Doctors in the State
10	1111	Dr. Anand Methuku	BRS	Backward Classes Welfare	Food and Civil Supplies and Consumer Affairs	Issuance of Ration Cards
11	1112	Sri Anjaiah Yelganamoni Sri K.P. Vivekanand, Sri Guvvala Balaraju, Sri Bigala Ganesh	BRS	Transport	Transport, Roads and Buildings	Increase of Suburban Buses
12	1188	Sri Bollam Mallaiah Yadav Sri Peddi Sudarshan Reddy, Sri Kale Yadaiah	BRS	Transport	Transport, Roads and Buildings	Cargo Parcel and Courier Services by TSRTC

*1057-Q.- Sri Madhavaneni Raghunandan Rao:- Will the Minister for Home be pleased to state:

(a) the number of under trial prisoners in Telangana Jails, as on 31st August, 2022;

(b) the steps taken to release them; the details thereof?

A-(a) A total of 4549 (Male 4274 + Female 275) under trial prisoners were in the Telangana State Jails (as on 31st August 2022).

(b) the steps taken to release them and the details are;

(1) The Hon'ble Courts are conducting "Jail Adalaths"in the respective prisons regularly and releasing the under-trials either on bail or acquittal or on completion of sentence.

(2) Regular monitoring system is evolved inside the prisons to identify such prisoners who required legal aid and bring to the notice of the Honb'le Courts concerned by the Prison authorities.

(3) The under trial prisoners are being produced before Hon'ble Courts regularly and also monitoring the Escorts for regular production before the Hon'ble Courts for facing trails for speedy disposal.

(4) The Hon'ble Dist. and Sessions Judge concerned are conducting Co-ordination committee meetings to being down the number of under trial prisoners every month.

(5) The District Legal Services Authority is created in the State to look into the problems of under-trial and legal aid is being provided for the poor inmates which are contributing to bring down the population of under-trials.

(6) The District Legal Services Authorities are visiting all the jails regularly in their jurisdiction and providing free legal aid facilities and appointing advocates to the needy under-trial prisoners and ensure that quick disposing of the cases of the under trial prisoners.

*1146-Q.- Sri Korukanti Chander:- Will the Minister for Home be pleased to state:

(a) whether the Government is providing any reservation to the Ex-Servicemen in Government jobs in the State;

(b) if so, details thereof;

(c) if not, whether the Government now consider to provide reservation in Government jobs to them on par with the other states;

(d) if so, the time by which the action will be initiated in this regard?

A-(a) Yes, Sir.

(b) Government vide G.O.Ms.No. 196, General Administration (Ser.D) Department, Dt. 28-05-2016 have issued orders providing 2% reservation to Ex-Servicemen in the case of appointments to a post under Direct Recruitment i.e. the 13th and 37th turns in each unit of hundred vacancies shall be reserved for ex-servicemen.

(c) Does not arise.

(d) Does not arise.

*1164-Q.- Sri Guvvala Balaraju:- Will the Minister for Forests and Environment be pleased to state:

(a) whether the Government has received any requests for the allotment of forest lands to the Temples and Dargahs in the state;

(b) if so, whether the Government will consider to allot forest land to the Maddimadugu, Lingamaiah Temples and Mannanur Niranjan Dargah in Achampet constituency;

(c) if so, the measures being taken in this regard?

A-(a) & (b) The Endowment Department has submitted the proposal for the Maddimadugu which is under process as per Forest Conservation Act, 1980. Regarding Lingamaiah Temple and Mannanur Niranjan Dargah in Achampet Constituency, no proposals are received.

(c) Proposals will be examined as per prescribed rules and guidelines under Forest Conservation Act, 1980.

*1211-Q.- Sarvasri Kaleru Venkatesh, Ashannagari Jeevan Reddy, Smt. Ajmera Rekha and Smt. M. Padma Devender Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government is committed for the welfare of Advocates in the State;

(b) if so, the measures being taken so far in this regard;

(c) the quantum of funds being spent for the said purpose;

(d) the details thereof?

A-(a) Yes, Sir.

(b,c,d) The Telangana State Advocates Welfare Trust has been created for the welfare of the Advocates in the State with Rs. 100 Crore. Out of the interest accrued from the said amount, the following are the welfare schemes undertaken till the date for the welfare of Advocates and to their families in the State:

(1) One time financial assistance to the 98 Bar Associations in the State from Rs.50,000/- to Rs. 5,00,000/- depending on the number of members in the Bar Association.

(2) One time financial assistance of Rs.10,000/- to the 270 young Advocates for setting up their Library and office.

(3) Training to the Young Advocates at NALSAR University.

(4) Providing Group Medical Health Policy to 20,000 Advocates in the State covering medical assistance upto Rs. 2,00,000/- for self, spouse and two children. In addition to that, the Government released an amount of Rs. 6 Crore for providing the Health Insurance during the year 2022.

(5) Providing Group Accidental Insurance Policy to 20,000 Advocates in the State covering insurance of Rs. 10,00,000/- in case of accidental death. During Covid-19 pandemic, a total number of 14,886 Advocates have been provided with Financial Assistance of Rs. 16,000/- each and total number of 1,054 Advocate Clerks have been provided with Financial Assistance of Rs. 8,000/- each to the total tune of Rs. 24,71,48,000/-.

The total expenditure for the above schemes so far was Rs. 81,01,21,159/-.

*1051-Q.- Sri Muthireddy Yadagiri Reddy:- Will the Minister for Finance & Medical & Health be pleased to state:

(a) whether the Government is contemplating to provide facilities in Government Hospitals by claiming Insurance on the lines of Aarogyasri;

(b) if so, the details thereof?

A-(a) No Sir.

(b) Does not arise.

*1084-Q.- Sarvasri Aroori Ramesh, Bigala Ganesh and Nallamothu Bhaskar Rao:- Will the Minister for Agriculture & Marketing be pleased to state:

(a) whether, it is fact that, the Government of Telangana has won the Prime Minister's Award for Excellency for implementation of e-NAM (National Agriculture Markets) in the State;

(b) if so, the details thereof;

(c) the number of AMCs linked to e-NAM Portal in the State;

(d) the present Status of e-NAM implemented in the State?

A-(a) Yes Sir.

(b) The Telangana State won Prime Minister Award for Excellence in implementation of e-National Agricultural Market (e-NAM) twice;

(i) AMC, Nizamabad for the year 2016.

(ii) AMC, Kesamudram for the year 2019.

(c) 57 Agricultural Market Committes.

(d) The status of e-NAM from 14th April, 2016 to 31st December, 2022;

1. Quantity Traded	:	52.54 LMTS
2. Volume	:	17712 crores
3. Traders registered	:	5,865 (Members)
4. Commission Agents registered	:	4771 (Members)
5. Farmers utilized	:	18,23,840 (Members)

*1152-Q.- Sri Korukanti Chander:- Will the Minister for Prohibition, Excise,Tourism and Culture be pleased to state:

(a) whether there is any proposal to develop tourist centres in the areas of Godavari River basin in the State;

(b) if so, whether any places have been identified for this purpose; and

(c) the measures being taken in this regard?

A-(a) Yes Sir.

(b) (1) Medigadda Barriage (Lakshmi Barriage)

(2) Annaram Barriage (Saraswathi Barriage)

(3) Sundilla Barriage

(4) Yellampally Reservoir

(5) Kannepally Pump House (Lakshmi Pump House)

(6) Annaram Water Canal (Kannepally to Annaram (14km stretch)

(7) Kaleshwaram Temple Area

(8) Ramagundam

(9) Bhadrachalam

(10) Parnashala and Seethamma Vagu.

(c) (a) The Government have allocated budget for Rs. 750.-- Crores for Kaleshwaram Tourism Circuit for the financial year 2022-23.

(b) Development of Godavari River Basin within the Region of Ramagudam from Sundila Barriage to Yellampally Project as Tourist Place with an amount of Rs. 59.85 Crores is also under examination.

(c) Government of India have sanctioned an amount of Rs. 41.38 Crores for Development of pilgrimage infrastructure at Bhadrachalam, Bhadradri Kothagudem District of Telangana under Prashad Scheme.

*1118-Q.- Dr. Anand Methuku:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that flyovers and road over bridges are being constructed keeping in view of increasing traffic problems in the State;

(b) if so, the number of such flyovers and road over bridges constructed in the State after its formation;

(c) whether the Government will take immediate action for quick completion of railway bridge works in Vikarabad Headquarters;

(d) whether the Government wiall contemplate to construct bridge between Barwad and Mala Somavaram road in Bantwaram Mandal in Vikarabad Constituency, which provides link road to its surrounding villages and also to Karnataka State;

(e) if so, the time by which the said works will takenup?

A-(a) Yes Sir.

(b) 23 Nos RoBs/RUBs were completed and no. Flyover was taken up.

(c) Yes, Sir.

(d) No, such proposals at present.

(e) Does not arise.

*1053-Q.- Sri Madhavaneni Raghunandan Rao:- Will the Minister for Finance, Medical and Health be pleased to state;

(a) the number of Family Planning Operations done so far in the State;

(b) whether it is a fact that, there is shortage of Doctors and Hospital Staff for the said surgeries;

(c) if so, the number of vacancies of said positions; the details thereof?

A-(a) Sir, 11,66,901 family planning surgeries done in the State from 2014 to January 2023.

(b) No Sir.

(c) Does not arise.

*1111-Q.- Dr. Anand Methuku:- Will the Minister for Backward Classes Welfare and Food, Civil Supplies and Consumer Affairs be pleased to state:

(a) the number of families existing in Telangana State as per the latest records;

(b) the number of families that are having ration cards;

(c) the number of BPL Ration Cards issued therein;

(d) the number of Food Security Cards therein;

(e) whether the Government will consider to issue new Ration Cards;

(f) if so, the time which they will be issued?

A-(a) As per the Intensive Household Survey (Samagra Kutumba Survey-2014), 1,03,95,629 number of families are existing in the State.

(b) As of now 89,98,078 families having Food Security cards.

(c) 89,98,078 number of BPL ration cards (Food Security Cards) issued therein.

(d) 89,98,078 number of Food Security cards therein.

(e) It is under examination of the Government.

(f) A decision will be taken in this regard at an early date.

*1112-Q.- Sri Anjaiah Yelganamoni:- Will the Minister for Transport be pleased to state:

(a) whether there is any proposal to extend sub-urban buses, as the Hyderabad City is expanding rapidly;

(b) if so, the details of areas to which Sub-urban buses are extended; and

(c) the time by which Sub-urban buses will be extended up to Shadnagar Town?

A-(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

*1188-Q.- Sarvasri Bollam Mallaiah Yadav, Peddi Sudarshan Reddy and Kale Yadaiah:- Will the Minister for Transport be pleased to state:

(a) the revenue generated through the Cargo Parcel and Courier Services being operated by the TSRTC;

(b) whether there is any proposal to further increase of these services;

(c) if so, the details thereof;

(d) the other measures being taken to generate income of the Corporation and its Financial stability?

A-(a) Rs. 181.03 Crore.

(b) Yes Sir.

(c) The following steps have been taken to increase the Cargo Parcel Service:

1. Expansion of Parcels, Covers, Cargo (PCC) agent network.

2. Tie up with e-commerce firms.

3. Tie up with small scale traders for their goods distribution in particular routes.

4. Tie up with Agriculture sector to transport their produce.

5. Introduction of "Express Parcel Service" (AM2PM) for speedy delivery.

(d) Following other measures are taken up to generate the income of the Corporation and financial stability:

1. Training Programmes for employees of the Corporation to motivate them to take more passengers and increasing ridership.

2. Digital Marketing for dissemination of information on services, introduction of new services, schemes, discounts etc.

3. Replacement of the present fleet of Super Luxury buses with new buses with passenger safety features.

4. Induction of A/C Sleeper Coaches and Non-A/C Sleeper and Sleeper-cum-seater buses for the convenience of long distance passengers.

5. Mobile App for TSRTC bus tracking for tracking Airport buses and 1800 services under advance reservation.

6. Liberalization and on-line booking of Bus on Contract for marriages, functions, pleasure trips etc., without need for a security deposit.

7. Provision of Special Entry Darshan to 1000 pilgrims daily travelling by TSRTC buses to Tirumala.

8. Leasing out vacant lands to Oil Marketing Companies for establishment of Fuel Outlets, erection of cell towers etc.

"PUBLISHED UNDER RULE 347 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATIVE ASSEMBLY AND PRINTED AT ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD."